12-11Pg1exHMNWJQEPRCK:Layout 1 1/1/02 6:52 AM Page 1


## శుభాకాంక్షలు

దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

- డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

సెలవు: పండుగ సందర్భంగా ఆదివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 14వ తేదీ మంగళవారం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 283, పేజీలు : 16 వెల : 8.00


గాజాలో దాడులు ఉధృతం..
హమాస్ కీలక కమాండర్లు హతం 5లో

14 గంటల్లో 800 భూ ప్రకంపనలు

# మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట



శనివారం విజయవాడలో మైనార్టీ ప్రముఖులకు అవార్డులు అందిస్తున్న సిఎం జగన్

## గత 53 నెలల్లో భారీగా నిధుల కేటాయింపులు

## రెండో అధికార భాషగా ఉర్దూ అమలు

### దేశానికి అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేం: సిఎం జగన్

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా అబుల్ కలాం అజాద్ సేవలందించారని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్లాఘించారు. భారత రత్న మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని జాతీయ విద్యా, మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. పేద వాడిని గుండెల్లో పెట్టుకుని వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నారన్నారు. మైనార్టీ సంక్షేమానికి రూ.23000 కోట్లు ఖర్చు పెట్టామన్నారు, ఉర్దూను రాష్ట్రంలో రెండవ అధికార భాషగా చేసామన్నారు. హజ్‌యాత్రీకులకు విజయవాడ నుంచి విమాన సౌకర్యం కల్పించామన్నారు. తాను వారినొక్కటే కోరడం జరిగిందన్నారు. తన ప్రభుత్వం కోసం దువా చేయమన్నానన్నారు.

శనివారం విజయవాడ ఇందిరా గాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా, మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికపై ఏర్పాటు చేసి మౌలానా అబ్దుల్ కలామ్, వైఎస్ రాజశేఖరరెడ్డిల విగ్రహాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ వేదిక ముస్లిం మతపెద్దలు సిఎం జగన్‌కు చేతికి ఇమాంజామీన్‌ను కట్టారు. సంప్రదాయకంగా టోపి, వస్త్రాన్ని ఇచ్చి సత్కరించారు. సంప్రదాయక దుస్తులు అందించారు. ఈ కార్యక్రమం అనంతరం సిఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ ఈ రోజు నిజంగా మంచి రోజు, ముస్లిం మైనార్టీలందరి సంతోషం నడుమ ఈ ఉత్సవాలల్లో పాల్గొనే అవకాశం వచ్చినందుకు. అందరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. భారత దేశం తొలి విద్యాశాఖా మంత్రిగా అజాద్ సేవలు మరువలేనివన్నారు. దేశంలోనే ముస్లింలకు రిజర్వేషన్ తొలిసారి కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అన్నారు. తన తండ్రి ముస్లిముల సంక్షేమానికి తాను ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.

గత ప్రభుత్వంలో ముస్లింలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ అయిన అంజాద్ భాషాను ఉపముఖ్యమంత్రిగా చేయగలిగామన్నారు. తమ పార్టీ ద్వారా నలుగురు ముస్లిం ఎంఎల్ఎలను, ఎంఎల్‌సిలను గెలిపించుకున్నామన్నారు. ముస్లిం మహిళా ఎంఎల్‌సిని శాసన మండలి ఉప చైర్మన్ చేసారు. రాష్ట్రంలో నామినేటేడ్ పదవుల్లో 55శాతందాకా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు అవకాశం కల్పించామన్నారు. అన్ని రంగాల్లో సాధికారితను కార్యచరణలో చూపామన్నారు. భారతదేశం అంటేనే ≫6

## ఆగిన 'రంగుల రాట్నం'

### విలక్షణ నటుడు చంద్రమోహన్ ఇక లేరు



### 900 పైగా చిత్రాలలో నటించి అగ్రశ్రేణి నటునిగా ఖ్యాతి

### సోమవారం హైదరాబాద్‌లో అంత్యక్రియలు

**హైదరాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త :** ప్రముఖ సినీ నటుడు చంద్రమోహన్ ఇకలేరు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన..సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఏడాది క్రితం గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. అప్పటి నుంచి ఇంటి దగ్గరే ఉంటున్నారు. ఈ క్రమంలోనే మరింత అనారోగ్యానికి గురైన చంద్రమోహన్‌ను కుటుంబ సభ్యులు హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం కన్నుమూశారు. చంద్రమోహన్ వయస్సు 82. ఆయనకు భార్య జలంధర, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం హైదరాబాద్‌లో అంత్యక్రియలు జరుగుతాయి. చంద్రమోహన్ మొత్తం 932 సినిమాల్లో నటించారు. 175 సినిమాల్లో హీరోగా నటించారాయన. చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖరరావు. సినిమాల్లోకి వచ్చిన తర్వాత తన పేరును చంద్రమోహన్‌గా మార్చుకున్నారు. తెలుగు సినిమా రంగంలో ఎన్నో విలక్షణమైన పాత్రలు పోషించిన నటుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణా జిల్లాలోని పమిడిముక్కలలో 1943లో జన్మించారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో బిఎస్సీ పూర్తిచేసి..కొంతకాలం ఏలూరులో పనిచేశారు. సినిమాల్లో నటించాలనే ఉత్సాహంతో మద్రాసు వెళ్లారు. హీరోగా రంగులరాట్నం ≫2

## పోలీసులు సిఎం ప్రైవేటు సైన్యమా?

### -టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర

**అమరావతి, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారం తలకెక్కిన అహంకారంతో జగన్‌రెడ్డి పోలీసులను ప్రైవేటు సైన్యంగామార్చారని, ఆ సైన్యం సాయంతోనే చంద్రబాబు ఇతర టిడిపి నేతలపై తప్పుడుకేసులు పెట్టి, అన్యాయంగా జైలుకు పంపారని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు.. జగన్‌సర్కార్ టిడిపి నేతల కిలారు రాజేష్‌ను టార్గెట్ చేసిందని అన్నారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. హైకోర్టులో చాలాస్పష్టంగా రాజేష్ నిందితుడు కాదు,, కేవలం సాక్షి మాత్రమే అని ప్రభుత్వ న్యాయవాది చెప్పినా, ఎపి సిఐడి తన వెబ్‌సైట్‌లో రాజేష్‌ను మోస్ట్ వాంటెడ్ పర్సన్‌గా పేర్కొని లుక్‌ఔట్ నోటీసులు ఇవ్వటాన్ని ఏమనాలని నరేంద్ర ప్రశ్నించారు.. రాజేష్ కేవలం సాక్షి మాత్రమేనని, అక్టోబర్ 16న విచారణకు రావాలని సెక్షన్ 160 కింద అక్టోబర్ 10న నోటీసులు ఇచ్చి, నోటీసులకు భిన్నంగా అదే తేదీన రాజేష్‌ను మోస్ట్ వాంటెడ్ పర్సన్‌గా సిఐడి తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొనటం చట్టవిరుద్ధం కాదా? అని ప్రశ్నించారు. రాజేష్‌ను విచారించే విషయంలోకోర్టు ఆదేశాల ప్రకారమే నడుచుకుంటామని చెప్పిన సిఐడి, మరలా రాజేష్‌పై లుక్ ఔట్ నోటీసు ఇవ్వటం ≫2



శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఎస్సీ విశ్వరూప మహాసభలో ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంద కృష్ణమాదిగ

# ఎస్సీ వర్గీకరణపై త్వరలో కమిటీ

● మాదిగల పోరాటానికి న్యాయం చేస్తాం ● 30 యేళ్లుగా పోరాటం సాగిస్తున్న మంద కృష్ణ అసలైన యోధుడు ● ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్11:** మాదిగలకు అన్యాయం జరిగిందని తాము భావిస్తున్నామని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. మాదిగల పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీల హక్కుల సాధనలో తమ తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈ క్రమంలోనే ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నామని త్వరలోనే కమిటీ వేసి మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. శనివారంనాడు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభకు ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యారు. ఎంతో ప్రేమతో నన్ను ఈ సభకు ఆహ్వానించారు. మందకృష్ణ నా చిన్న తమ్ముడు. ఇంత ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు' తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేయాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సామాజిక న్యాయానికి మేం కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

స్వాతంత్ర్య వచ్చాక అనేక ప్రభుత్వాలను చూశారు. ఆ ప్రభుత్వాలకు, మా ప్రభుత్వానికి తేడా గమనించాలి. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్... అనేది మా విధానం' అని పేర్కొన్నారు. బంగారు లక్ష్మణ్ తమ పార్టీకి అధ్యక్షుడిగా పని చేశారని తెలిపారు. ఆయన కిందగతంలో తానుపనిచేశానని గుర్తుచేసుకున్నారు. బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నానన్న పిఎం... ఆయనను గురువుగా భావిస్తానన్నారు. బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నానన్న పిఎం... ఆయనను గురువుగా భావిస్తానన్నారు. ఈ క్రమంలోనే మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా తాను మాదిగలతో కలిసి పని చేస్తానని వెల్లడించారు.

30 ఏళ్ల పోరాటానికి నాయకత్వం వహిస్తున్న మందకృష్ణ నిజమైన యోధుడని కొనియాడారు. మందకృష్ణ తల్లిదండ్రులు ధన్యులని అభివర్ణించారు. ఇంతకాలం పాటు అహింసా మార్గంలో పోరాడటం గొప్ప విషయమని ఆయన అభివర్ణించారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తించానని, గౌరవిస్తానని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనే మా ప్రథమ ప్రాధాన్యం,న్యాయం చేస్తామని అనేక పార్టీలు మిమ్మల్ని వాడుకున్నాయి. మీరంతా వన్‌లైఫ్. వన్ మిషన్‌లా పోరాటం చేస్తున్నారు. మీ బాధలు పంచుకునేందుకు నేను ఇక్కడకు వచ్చా అని పేర్కొన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణానికి కలిసి పనిచేద్దాం, మీ పోరాటానికి అండగా ఉంటానని పూర్తి భరోసా ఇస్తున్నాని ప్రకటించారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తోందని ప్రధాని మోడీ ఆరోపించారు. దళిత నేతను సిఎం చేస్తామని బిఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక కెసిఆర్ సిఎం కుర్చీలో కూర్చున్నారు' అని పేర్కొన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్,కాంగ్రెస్ ≫2

## పారిశ్రామిక ప్రగతిలో 3వ స్థానంలో ఎపి

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధిరేటు 2018-19లో 3.2 శాతం ఉండగా, 2021-22 నాటికి 12.8 శాతానికి పెరిగిందని ప్రస్తుతం పారిశ్రామిక వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే 3వ స్థానంలో ఉందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వెల్లడించారు. శనివారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలు ప్రస్తావించారు. గత చంద్రబాబు పాలనలో 22వ స్థానంలో ఉందని, ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌నే ఎందుకు సిఎం కావాలన్న వాదనకు ఇదే సరైన సమాధానమని ఆయన తెలిపారు.

ప్రభుత్వం చేస్తున్న కృషితో రోడ్డు ప్రమాదాల్లో 34.5శాతం తగ్గింపుతో రోడ్డు భద్రతలో వైజాగ్ భారతదేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఈ అద్భుతమైన ఫలితం సాధించడంలో విశాఖ పోలీసులు, జివిఎంసి కృషి ఆమోఘమైనదన్నారు. భద్రతా మౌలిక సదుపాయాలు ≫2

# తమిళనాడు ఆర్టీసీ, ప్రైవేట్ బస్సు ఢీ

## ఆరుగురు దుర్మరణం

**కుప్పం, నవంబరు 11 ప్రభాతవార్త:** కుప్పం సరిహద్దు తమిళనాడులోని తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి చెన్నై - బెంగళూరు హైవేలో శనివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈసంఘటనలో ఆరుమంది దుర్మరణం చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వంకు చెందిన ఎస్ఇటిసి బస్సు చెన్నై నుంచి బెంగళూరుకు ప్రయాణీకులతో బయలుదేరింది. మార్గ మధ్యంలో వాణియంబాడి వద్ద హైవేలో బెంగళూరు వైపు నుంచి వస్తున్న ఓమ్నీ ప్రైవేట్ బస్సును ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో వాణియంబాడికి చెందిన మహ్మద్ ఫైరోజ్ (37), చెన్నైకు చెందిన రితిక (32), కల్లకురుచ్చికి చెందిన బస్సు డ్రైవర్ ఏలుమలై (47), చిత్తూరు జిల్లాకు చెందిన అజిత్ (25), కర్ణాటకలోని కోలారుకు చెందిన ముంతాజ్ (42)లతో పాటు ఓమ్నీబస్సు డ్రైవర్ సయ్యద్ సైతం ≫2

# రాష్ట్రంలో మరిన్ని ట్రామాకేర్ సెంటర్లు

### జాతీయ రహదారులకు పక్కన ఉండే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు

### రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్సలు: మంత్రి విడదల రజని



**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జాతీయ రహదారుల పక్కగా ఉండే అన్ని సావియిల ప్రభుత్వ ఆస్పత్రుల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సందర్భంలో క్షత గాత్రులకు ఈ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్యసేవలు అందుతాయని తెలిపారు. జాతీయ రహదారులు వెంబడి ఉండే ఆసుపత్రులు, ప్రమాదాలు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రుల్లో బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు, రక్తం అందుబాటులోఉండేలా ఏదైనా నూతనవిధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషిచేస్తామన్నారు. చిలకలూరిపేట, నరసరావుపేటలోని ఆసుపత్రుల్లో ట్రామాకేర్ సెంటర్ల ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపివివిపి పిరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకురాగలిగామని, అందుకు అధికారులు బాగా కృషి చేశారని తెలిపారు. న్యూట్రీషన్ రిహాబిలిటేషన్ సెంటర్లను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్కులు, పిహెచ్‌సీలు, సిహెచ్‌సిలతోసహా అన్ని స్థాయిల ఆస్పత్రుల అభివృద్ధికి రూ.2532కోట్లుపై వ్యయంతో నిర్మిస్తున్నారు. అతిత్వరలోనే నూతన ≫2









మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడ్నవిస్

# ట్రామాకేర్ సెంటర్లు

≫ భవనాలు అందుబాటులోకి తీసుకుని రానున్నారు. ఈ అంశానికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక సమాచారాన్ని వెల్లడించింది. ఈ విషయాన్నిఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని తెలిపారు. సిఎం జగన్మోహనరెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైద్యరంగంలో సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనానికి ఒక విలువ దక్కాలంటే వైద్య సిబ్బంది నిజాయితీగా కష్టపడి పనిచేయాలని తెలిపారు. సిఎం ఆలోచనలకు అనువైన తగిన న్యాయం దక్కుతుందనిచెప్పారు. ఆస్పత్రులను పత్తుల్లో శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, డైట్, సెక్యూరిటీ ఏజెన్సీలపై నిబంధనలు అమలు జంగా పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఎక్కడైనా సరే నిబంధనలకు అనుగుణంగా ఏ ఏజెన్సీ పనిచేయక పోయినా బిల్లులు ఆపేయాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే వారికి ఎవరూ అండగా నిలవొద్దని చెప్పారు. ఏపీవివిపికింద 173 సిహెచ్‌సీలు, 53 ఏరియా వైద్య శాలలు, 17 జిల్లా ఆసుపత్రులు, 2 ఎంసిహెచ్‌లు నడుస్తున్నాయని తెలిపారు. మరో చెస్ట్ డిసీజ్ ఆసుపత్రి కూడా నడుస్తున్నదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 251 ఆసుపత్రులు ఏపివివిపి కింద ఉన్నాయని, మొత్తం మీద 16,340 పడకల సామర్థ్యంతో ఈ ఆసుపత్రులు నడుస్తున్నాయని తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యేవరకు ఈ ఆసుపత్రుల్లో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంలో ఉండేదని తెలిపారు. ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైద్య వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేశామని చెప్పారు. జిల్లా రాష్ట్రంలోని అన్ని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రుల్లో 8 మంది డాక్టర్ల సహా మొత్తం 31 మంది సిబ్బంది ఉండాలని తెలిపారు. 50 పడకల ఆసుపత్రిలో 11 మంది డాక్టర్లు సహా మొత్తం 43మంది, 100 పడకల సిహెచ్‌సి, 150 పడకల ఏరియా ఆసుపత్రుల్లో 23 మంది డాక్టర్లు సహా మొత్తం 95 మంది సిబ్బంది, 150 పడకల జిల్లా వైద్యశాలల్లో 128 మంది, 200 పడకల వైద్యశాలల్లో 154 మంది, 300 పడకల వైద్యశాలల్లో 180 మంది, 400 పడకల జిల్లా ఆసుపత్రుల్లో 227 మంది సిబ్బంది పనిచేస్తారని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వైద్యశాలల్లోను ఇలానే ఏకరీతిగా సిబ్బంది ఉంటారని, మరో 2,3 నెలల్లోనే సిబ్బంది మొత్తం ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికే దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దీనివల్ల ప్రజలకు మెరుగైన వైద్య అందుబాటులోకి వస్తుందని వివరించారు. రాష్ట్రంలోని ఏపివివిపి ఆసుపత్రులను నాడు - నేడు కార్యక్రమం కింద ఏకంగా రూ.1220 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈ ఏడాది చివరికల్లా పూర్తి వసతులతో ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## ఆగిన 'రంగుల రాట్నం'

≫ (1966) తొలిచిత్రం. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూడలేదు. హీరోగా, సహ నాయకుడిగా, హాస్య నటునిగా, క్యారెక్టర్ యాక్టర్‌గా ఎన్నో వైవిధ్యమైన పాత్రలుపోషించారు. నాన్నపాత్రలు, తాతయ్య పాత్రల ద్వారా చంద్రమోహన్ ప్రేక్షకులకు చిరకాలం గుర్తుంటారు.

**చంద్రమోహన్ మరణం చిత్ర పరిశ్రమకు తీరని లోటు: సినీ ప్రముఖుల సంతాపం..**

నటుడు చంద్రమోహన్‌మరణంతో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలుఅలుముకున్నాయి. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సామాజికమాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

"చంద్రమోహన్ పరమపదించారని తెలిసి ఎంతో విచారించా. నాటిచిత్రాలు మొదలుకొని నిన్నమొన్నటి చిత్రాల వరకూ నటుడిగా వారి ప్రాధాన్యత ఎనలేనిది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను"అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు.

"దశాబ్దాలుగా తెలుగు ప్రేక్షకులను చంద్రమోహన్ అలరించారు. చంద్రమోహన్ మృతి తెలుగు చలన చిత్ర పరిశ్రమకు తీరని లోటు. చంద్రమోహన్ స్ఫూర్తితో ఎందరో నటీనటులుగా ఎదిగారు" అని సిఎం కెసిఆర్ తన సంతాపాన్ని ప్రకటించారు.

"ప్రముఖ నటుడు చంద్రమోహన్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూయడం బాధాకరం. తెలుగు, తమిళ భాషల్లో వందలాది సినిమాల్లో నటించి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేశారు. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా కోరు కుంటున్నా"అని సిఎంజగన్ తెలిపారు.

"సిరిసిరిమువ్వ, శంకరాభరణం, రాధాకళ్యాణం, నాకు పెళ్లాం కావాలి లాంటి అనేక అణిముత్యాలాంటి చిత్రాల్లో తన వైవిధ్య నటనా కౌశలంతో తెలుగువారి మనసులో చెరగని ముద్ర వేసిన సీనియర్ నటుడు. కథానాయకుడు చంద్రమోహన్ గారు ఇక లేరన్న వార్త ఎంతో విషాదకరం. నా తొలి చిత్రం ప్రాణం ఖరీదులో ఒక ముగావాడి పాత్రతో అత్యద్భుతమైన నటన ప్రదర్శించారాయన. ఈ సందర్భంగా ఏర్పడిన మా తొలి పరిచయం, ఆ తర్వాత స్నేహంగా మారింది.గొప్ప అను బంధంగా మారింది.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా"అనిచిరంజీవి అన్నారు.

"సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి బాధాకరం. హీరో, కమెడియన్, సహాయ నటుడిగా విభిన్న పాత్రలు అలవోకగా పోషించిన ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు.

"చంద్రమోహన్ మృతి చెందారని తెలిసి బాధపడ్డా. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చంద్ర మోహన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" అని ప్రముఖ నటుడు వెంకటేశ్ అన్నారు.

"చంద్రమోహన్ గారి ఆకాల మరణం బాధాకరం. వారి కుటుంబసభ్యులకి నాప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా"అని ప్రముఖ నటుడు ఎన్టీఆర్ తెలిపారు.

'ప్రముఖ నటుడు చంద్రమోహన్ కన్నుమూశారని తెలిసి ఆవేదన చెందానని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పరమేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన్ను తెరపైచూడగానే మనకుటుంబ సభ్యుడిలా ఉన్న వ్యక్తిగా, మన బంధువులా చూస్తున్నట్లు అనిపించేది. కథనాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనదైన నటనను చూపించారని అన్నారు. పదహారేళ్ల వయస్సు, సిరిసిరి మువ్వ, సీతామాలక్ష్మి, రాధా కళ్యాణం లాంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించారని' అన్నారు.

## అచ్చెన్నాయుడు, బాలకృష్ణ దీపావళి శుభాకాంక్షలు

**అమరావతి, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జీవితంలోని చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే దీపావళి సందర్భంగా తెలుగు వారందరికీ శుభాకాంక్షలు అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.. దీపావళి అంటేనేసరదాలు, సంబరాలు, దీపాల వెలుగులు, బాణసంచా జిలుగుల అన్నారు. కుటుంబం అంతా కలిసి సంతోషంగా జరుపుకునే ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు విరజిమ్మాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

**ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి: బాలకృష్ణ**

నరకాసురుని వధించి నరులందరి జీవితాల్లో వెలుగును నింపిన మాతా సత్యభామ శౌర్యానికి ..వెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి అని ప్రముఖ సినీనటుడు, హిందూపురంఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. కారుచీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లే.. దీపావళి పండగ మీ కష్టాలను తరిమేయాలని అన్నారు. కష్టాల చీకట్లుతొలగిపోవాలని, సంతోషాలవెలుగులు ప్రస రించాలన్నారు.

ప్రకృతికి ఎక్కువ హాని చేయకుండా పండుగ చేసుకుందామని, ఈ దీపావళికి వెలిగించే దీపాలు మీజీవితాల్లో వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, తెలుగుప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు అంటూ బాలకృష్ణ పేర్కొన్నారు.



అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా శనివారం న్యూఢిల్లీలో నివాళులర్పిస్తున్న పలువురు ప్రముఖులు

## గవర్నర్, సిఎం దీపావళి శుభాకాంక్షలు

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళి పర్వదినం సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్ నుంచి శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో దీపావళి పండుగ అంటే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు. శాంతి, మత సామరస్యానికి, నవసమాజ నిర్మాణానికి దీపావళి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దీపావళి యొక్క దైవిక కాంతి మనందరికీ శాంతి అన్నారు. విషత్తులను జయించడానికి,మత సామర సన్నిని నింపిన సమాజం కోసం మనం కృషి చేయాలన్నారు. ఈ పండుగ అందరికి సర్వేశ్వరుని ఆశీర్వాదాలు లభించాలని ఆకాంక్షించారు.

**ముఖ్యమంత్రి జగన్ దీపావళి శుభాకాంక్షలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ దుష్టశక్తులపై దైవం, చీకటిపై వెలుగు,చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతి బింబం దీపావళి పర్వదినమన్నారు. ఈ శుభదిన సందర్భంగా ప్రజలందరికీ సకలశుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలన్నారు. దీపావళికి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకుని వస్తాయని అన్నారు. ఈ ఏడాది దీపావళి ప్రతి ఇంట నవ్వుల వెలుగులు పూయించాలన్నారు. పర్యావరణానికి ఇబ్బంది కలుగకుండా,ఇతరులకు ఇబ్బంది లేకుండా దీపావళిని నిర్వహించుకోవాలన్నారు.

## సిఎం ప్రైవేటు సైన్యమా?

≫ ముమ్మటికీ రాజకీయ కక్షసాధింపే అని పేర్కొన్నారు. సిఐడిని గౌరవించి, వారిచ్చిన నోటీసుకు స్పందించి టిడిపినేత రాజేష్ వెళ్లే.. అంతకు రాష్ట్ర ఇంటలిజెన్స్ డిజి పిఎస్‌ఆర్ ఆంజనేయులు, సిఐడి డిజి రఘురామిరెడ్డిలు తాము చెప్పినట్లు చేయాలని బెదిరించటం ఏమిటని నిలదీశారు. తాము చెప్పినట్లు చెప్పకపోతే ఇబ్బందులు ఎదుర్కొంటావని రాజేష్‌నువారు భయపెట్టటం, హైదరాబాద్ మహానగరంలో రాజేష్‌ను కొందరు అంగతకులు బైక్‌పైవెంబడించటం, వారిలోఒకతను మరలా రాజేష్‌ను బెదిరించటం జగన్‌రెడ్డి అరాచకపాలనకు, అతని దాసోహమైన పోలీసు వ్యవస్థ అసమర్థతకు నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. తనకు, తన కుటుంబానికి ఏమైనా జరుగుతుందేమోనన్న భయంతో రాజేష్ తనను వెంబడించిన ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. అక్కడ పోలీసు విచారణలో రాజేష్‌ను హైదరాబాద్‌లో వెంబడించిన వారిలో ఆంజనేయులు ఒక దని, ఆతను కౌంటర్ ఇంటలిజెన్స్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడని నిర్ధారించటం వాస్తవం కాదా?అని నిలదీశారు. సిఐడి, ఇతర విభాగాల పొలిటికల్ బాస్ అయిన జగన్‌రెడ్డి కళ్లలో ఆనందం చూడటానికి పిఎస్‌ఆర్ ఆంజనేయులు, సిఐడి డిజి రఘురామిరెడ్డి తాము తప్పులు చేయటమే కాకుండా తమకింద సిబ్బందితో చట్టవిరుద్ధమైన పనులు చేయిస్తున్నారని నరేంద్ర ఆరోపించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 895247
2nd Prize Rs.7000/- 67250
3rd Prize Rs.3500/-
04741 09223 09267 16304 21547
27776 58525 62816 67784 87456
4th Prize Rs.200/-
0576 0897 4481 4533 4558 6090 7039
7327 8366 8600
5th Prize Rs.100/-
0426 0563 0665 1255 3096 3510 5797
6268 6479 7619
6th Prize Rs.50/-
0060 2247 3799 5500 6628 7759 8899
0219 2317 3808 5548 6689 7782 8934
0256 2332 4044 5680 6722 7843 9014
0293 2438 4515 5681 6739 8048 9119
0787 2552 4715 5713 6813 8065 9169
0792 2570 4724 5789 6817 8176 9434
0881 2651 4730 5841 6828 8293 9615
0901 2928 4912 5929 6911 8326 9705
1190 3181 4915 6206 7007 8334 9937
1203 3321 4943 6316 7028 8653 9991
1382 3356 4983 6373 7149 8832
1629 3454 5007 6399 7188 8839
1670 3476 5175 6430 7226 8847
2124 3479 5190 6520 7370 8885
2149 3588 5370 6608 7541 8887

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 128939
2nd Prize Rs.7000/- 08633
3rd Prize Rs.3500/-
20336 23360 38163 41826 45445
45919 57993 64782 70173 99169
4th Prize Rs.200/-
0895 1882 1885 3077 3157 4885 5430
6862 7264 8919
5th Prize Rs.100/-
0381 1092 2713 4914 4925 5722 5972
7359 7591 9644
6th Prize Rs.50/-
0127 1401 3195 4755 5900 7639 8841
0130 1416 3340 4810 6007 7645 8893
0206 1426 3349 4921 6186 7723 8904
0376 1560 3521 4990 6312 7740 9170
0455 1865 3735 5162 6385 8005 9196
0474 1904 3898 5369 6400 8050 9212
0647 2009 3919 5380 6979 8096 9360
0952 2154 3928 5529 7119 8113 9596
1065 2160 4117 5573 7251 8256 9638
1079 2367 4141 5637 7314 8342 9725
1139 2418 4284 5721 7392 8431
1203 2650 4322 5756 7401 8561
1293 2798 4413 5835 7493 8691
1355 2847 4591 5840 7503 8815
1381 3073 4689 5872 7589 8827

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 388774
2nd Prize Rs.7000/- 94500
3rd Prize Rs.3500/-
01297 02553 10843 29664 34308
39582 46216 73430 74546 93372
4th Prize Rs.200/-
1738 1775 3509 4071 4594 5006 6857
6912 8459 8614
5th Prize Rs.100/-
0229 3465 4873 5037 5125 5136 6865
7854 7872 8300
6th Prize Rs.50/-
0030 2012 3008 4528 5905 7864 9438
0106 2059 3231 4677 6267 8112 9491
0107 2208 3323 4690 6385 8288 9521
0334 2229 3349 4872 6414 8624 9587
0377 2241 3551 4940 6425 8844 9633
0750 2367 3562 5105 6441 8908 9854
0879 2417 3655 5108 6497 9019 9888
0976 2544 3676 5257 6619 9062 9904
1158 2660 3679 5400 6639 9086 9923
1270 2722 4004 5447 6926 9138 9969
1339 2741 4013 5602 6950 9143
1417 2768 4065 5847 6962 9171
1603 2926 4292 5849 7420 9211
1647 2961 4331 5869 7737 9303
1774 2975 4469 5885 7856 9408

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 651218
2nd Prize Rs.7000/- 35897
3rd Prize Rs.3500/-
15898 20314 20925 33251 57016
82686 86725 90757 96939 99643
4th Prize Rs.200/-
0026 0715 0776 1465 1737 3209 4441
4803 5826 8191
5th Prize Rs.100/-
0645 0712 2874 3020 3298 3929 4843
7253 8958 8995
6th Prize Rs.50/-
0081 1561 3234 4986 6418 7629 8818
0089 1664 3327 5051 6612 7674 9054
0188 1776 3331 5175 6720 7754 9180
0273 1964 3614 5238 6796 7790 9208
0462 2016 3662 5387 6817 7803 9406
0563 2223 3720 5515 6824 7941 9455
0643 2272 3925 5547 6927 8264 9531
0767 2313 3983 5632 7015 8295 9650
0813 2443 4236 5648 7243 8327 9860
1077 2469 4250 5676 7274 8374 9965
1155 2580 4437 5927 7337 8472
1227 2651 4482 5957 7356 8526
1248 2672 4664 6243 7477 8671
1262 2764 4684 6269 7549 8756
1306 2923 4880 6281 7588 8778

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 523940
2nd Prize Rs.7000/- 98766
3rd Prize Rs.3500/-
13193 16272 18294 20085 24576
28130 37403 51012 78078 95183
4th Prize Rs.200/-
0441 1385 2499 3178 4072 4188 4473
5515 5964 8705
5th Prize Rs.100/-
1085 2823 3700 5240 6217 8397 8416
9270 9532 9935
6th Prize Rs.50/-
0272 1204 2531 4156 5939 7467 8929
0308 1471 2580 4217 5940 7475 9070
0315 1491 2604 4251 6087 7516 9173
0431 1532 2820 4291 6139 7637 9428
0439 1555 2929 4449 6142 7829 9541
0511 1917 2935 4504 6358 7832 9562
0514 1999 3148 4717 6527 7939 9575
0520 2129 3154 4806 6624 7971 9577
0588 2139 3465 4933 6711 8041 9807
0659 2181 3475 5025 6917 8329 9883
0786 2201 3701 5091 7019 8469
1054 2231 3749 5720 7066 8483
1084 2266 3851 5748 7071 8595
1149 2383 3961 5787 7245 8633
1181 2433 3998 5882 7421 8744

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 965776
2nd Prize Rs.7000/- 15641
3rd Prize Rs.3500/-
11676 13565 23027 41847 53527
60915 69237 72762 80368 91826
4th Prize Rs.200/-
0364 1835 2728 3349 4191 5673 6020
6757 6780 9397
5th Prize Rs.100/-
0325 0576 3549 3731 4250 4805 4982
6775 7547 8992
6th Prize Rs.50/-
0121 1436 2187 4171 5936 7519 9201
0296 1508 2238 4769 5946 7545 9203
0352 1517 2304 4771 6022 7550 9251
0551 1582 2328 5033 6155 7718 9515
0844 1645 2353 5043 6195 7839 9519
0863 1649 2396 5045 6564 7978 9539
0989 1705 2721 5261 6611 7998 9554
1027 1765 2986 5301 6612 8301 9649
1047 1805 3144 5319 7078 8468 9673
1133 1839 3152 5377 7218 8580 9720
1137 1840 3234 5396 7279 8620
1273 2000 3668 5424 7386 8715
1370 2137 3806 5592 7429 9053
1386 2139 3860 5764 7446 9145
1431 2177 4072 5890 7500 9175

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 561772
2nd Prize Rs.7000/- 72480
3rd Prize Rs.3500/-
18843 23813 44189 53264 58899
73189 75511 75688 84738 89392
4th Prize Rs.200/-
1663 2016 4491 4986 5116 5292 5656
6900 7005 8849
5th Prize Rs.100/-
0658 0862 1680 2028 3886 4908 6461
6878 8439 8477
6th Prize Rs.50/-
0158 1496 2736 5105 6027 7231 8826
0243 1505 2744 5138 6081 7257 8884
0354 1714 2904 5197 6118 7295 9333
0462 1956 2950 5209 6199 7524 9365
0557 2027 3412 5237 6220 7556 9483
0574 2041 3596 5312 6423 7655 9500
0585 2058 3761 5368 6438 7660 9543
0632 2144 4067 5389 6510 7762 9657
0680 2263 4346 5443 6623 7897 9706
0729 2388 4395 5610 6808 7939 9986
0929 2445 4549 5667 6960 7962
1092 2446 4657 5692 7038 8209
1166 2499 4778 5839 7078 8223
1253 2529 4825 5864 7119 8512
1424 2572 4881 5890 7211 8573

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 913363
2nd Prize Rs.7000/- 46695
3rd Prize Rs.3500/-
03321 09127 26797 44576 48368
50700 79637 80567 87698 95401
4th Prize Rs.200/-
0844 1011 2807 4138 5409 5960 6200
6755 6945 7111
5th Prize Rs.100/-
0505 0826 3677 5497 6310 7229 7241
7901 8190 8549
6th Prize Rs.50/-
0111 1743 2712 3965 5677 7122 8792
0115 1756 2855 4056 5716 7420 8998
0208 1764 3081 4140 5728 7475 9081
0242 1806 3150 4588 5856 7528 9332
0454 1871 3282 4599 5927 7606 9356
0620 2021 3307 4682 6208 7728 9381
0631 2147 3328 4736 6301 7729 9455
0690 2168 3576 4738 6431 7810 9530
0804 2185 3613 4771 6445 7812 9644
0836 2191 3634 4804 6475 7818 9767
0903 2294 3642 4866 6483 8047
0912 2329 3737 4976 6608 8050
1474 2497 3757 5010 6749 8224
1617 2596 3803 5284 6768 8315
1646 2642 3835 5628 6970 8681

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 423855
2nd Prize Rs.7000/- 34904
3rd Prize Rs.3500/-
14018 14082 48773 53323 65215
73195 90470 92949 93003 94218
4th Prize Rs.200/-
2839 3152 4170 4482 5774 6258 7230
7778 8028 9949
5th Prize Rs.100/-
0585 0843 4085 4086 5486 6532 7050
8058 8474 9427
6th Prize Rs.50/-
0280 1665 3149 4306 5722 7271 8531
0578 1751 3236 4474 5832 7296 8601
0598 1889 3299 4515 5939 7364 8629
0670 1901 3517 4555 6084 7415 8739
0808 1927 3548 4637 6116 7458 8889
1067 2115 3579 4671 6146 7593 8958
1073 2191 3634 4783 6202 7652 9071
1137 2259 3667 4836 6223 7805 9386
1219 2611 3753 4846 6352 7925 9458
1317 2829 3757 4878 6545 8007 9671
1387 2933 4025 5058 6761 8041
1397 2966 4040 5078 6816 8235
1453 3076 4143 5178 6817 8253
1482 3100 4236 5542 6933 8343
1606 3108 4272 5709 7087 8447

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 248306
2nd Prize Rs.7000/- 65831
3rd Prize Rs.3500/-
27457 28607 31291 45235 54316
67573 78610 82310 89676 93441
4th Prize Rs.200/-
1964 2147 2685 5146 5515 5892 6128
7187 8242 9699
5th Prize Rs.100/-
0687 3412 3630 4583 5158 6522 7750
8331 9741 9931
6th Prize Rs.50/-
0148 1362 3566 5401 6206 7617 8825
0287 1548 3611 5496 6270 7632 8885
0392 1849 3634 5502 6283 7774 8964
0448 2251 3747 5506 6397 7859 8992
0510 2338 3823 5560 6480 7932 9100
0551 2369 3986 5603 6598 8019 9685
0660 2579 4139 5669 6605 8041 9698
0716 2588 4157 5764 6718 8057 9750
0922 2689 4468 5810 7008 8096 9833
1029 2692 4657 5861 7071 8166 9843
1030 2800 4837 5890 7203 8311
1068 2809 5052 5905 7331 8374
1171 3394 5109 6023 7343 8384
1197 3404 5204 6099 7465 8455
1223 3505 5369 6148 7509 8669

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 735901
2nd Prize Rs.7000/- 81413
3rd Prize Rs.3500/-
13506 24330 35417 46519 57628
68143 68775 79443 81883 92515
4th Prize Rs.200/-
1080 1881 5714 6475 7624 7644 7706
7857 8672 9033
5th Prize Rs.100/-
0716 0783 1545 2447 3752 5200 6307
6330 7866 9715
6th Prize Rs.50/-
0169 1946 3808 5132 6639 8178 9500
0207 2145 3884 5205 6872 8258 9506
0356 2231 4187 5286 6984 8288 9509
0503 2504 4212 5318 7135 8461 9579
0515 2523 4346 5322 7204 8549 9615
0554 2667 4347 5406 7237 8673 9714
0831 2668 4355 5576 7418 8757 9777
1052 2704 4487 5753 7682 8769 9783
1198 2965 4604 5915 7701 8807 9962
1349 3014 4737 5976 7725 8949 9969
1499 3046 4738 5985 7819 9126
1774 3168 4844 6120 7827 9130
1829 3419 4977 6136 7898 9196
1933 3674 5051 6505 8054 9234
1944 3780 5080 6568 8174 9251

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 523282
2nd Prize Rs.7000/- 45138
3rd Prize Rs.3500/-
12420 23642 34369 45996 56986
78218 78435 89113 89943 91619
4th Prize Rs.200/-
1640 2199 2889 3303 4398 5032 5059
5239 7273 8424
5th Prize Rs.100/-
0622 3261 4113 5401 5670 6303 6655
7028 7308 9236
6th Prize Rs.50/-
0040 1425 2240 3281 5141 6889 8322
0251 1442 2258 3299 5175 6894 8407
0409 1513 2296 3704 5201 7003 8916
0494 1520 2301 4105 5243 7237 9107
0499 1667 2319 4217 5270 7357 9307
0550 1677 2390 4445 5564 7394 9702
0580 1738 2509 4573 5709 7508 9785
0583 1843 2588 4601 5769 7724 9831
0593 1875 2751 4612 5789 7749 9878
0616 2004 2888 4648 6118 7775 9944
0859 2024 2923 4674 6149 7911
0910 2112 3003 4693 6215 8098
1127 2146 3056 4871 6423 8230
1274 2203 3073 4915 6698 8247
1358 2206 3221 5001 6723 8292

## మంత్రి బొత్సకు విజయవంతంగా బైపాస్ సర్జరీ

**విజయనగరం, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్య నారాయణకు బైపాస్ సర్జరీ విజయవంతంగా పూర్తయింది. హైదరాబాద్‌లోని స్టార్ గచ్చిబౌలి ఆస్పత్రిలో ఆయనకు శనివారం బైపాస్ సర్జరీ చేశారు. మూడురోజుల క్రితం ఆయన విశాఖ నుంచి నేరుగా హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆస్పత్రిలో చేరిన ఆయనకు ముందుగా వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించారు. అనంతరం శనివారం ఉదయం పది గంటలకు ప్రారంభమైన సర్జరీ సాయంత్రం నాలుగు గంటల వరకూ జరిగింది. మంత్రి బొత్సకు చేసిన బైపాస్ సర్జరీ విజయవంతంగా పూర్తయిందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన సుమారు పదిహేను రోజుల పాటు ఆస్పత్రిలోనే విశ్రాంతి తీసుకుంటారని, అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉంటారని పేర్కొన్నారు.

## ప్రైవేట్ బస్సు ఢీ

≫ మృతి చెందాడు. మరో అరవైమందికి పైగా గాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం వెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాల, వాణియంబాడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని తిరుపత్తూరు జిల్లా కలెక్టర్ భాస్కర్ పాండియన్, ఎస్పీ అల్బర్ట్ జాన్, వాణియంబాడి ఎమ్మెల్యే సెంధిల్ కుమార్‌లు పరిశీలించారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగ్రాతుల్ని పరామర్శించారు. వాణియం బాడి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 3వ స్థానంలో ఎపి

≫ పెంచడం, ప్రజలతో సన్నిహితంగా ఉండటం ఉత్తమ ఫలితాలనిచ్చిందన్నారు. గుడ్ గవర్నెన్స్‌కు ఇదీ చక్కటీ ఉదహరణ అన్నారు. గ్రామ స్వరాజమే లక్ష్యంగా మౌలికసదుపాయాలు కల్పించి దేశానికే సిఎం ఆదర్శమయ్యారన్నారు. 15వేలకు పైగా గ్రామ సచివాలయాలు, 10,778 రైతు భరోసా కేంద్రాలు, 10032 విలేజ్ క్లినిక్‌లు, 542 అర్బన్ హెల్త్ కేర్ సెంటర్లు గ్రామ స్వరాజ్యంలో సిఎం జగన్‌తెచ్చిన పెనుమార్పులని ఆయన పేర్కొన్నారు.

## త్వరలో కమిటీ

≫ ఒకరినొకరు పోటీ పడుతున్నట్లు నటిస్తున్నారు. ఈ రెండూ అవినీతి పార్టీలే' అని చెప్పారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలు కలిసి అవినీతి చేస్తున్నారని, అవకాశవాద రాజకీయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను ఎన్నికల్లో రెండు సార్లు ఓడించింది, పార్లమెంట్ సెంట్రల్ హాలులో అంబేడ్కర్ చిత్రపటంకూడా కాంగ్రెస్ పార్టీ పెట్టలేదన్నారు. అంబేద్కర్‌కు భారతరత్నకూడా ఇవ్వలేదని, మేం వచ్చాక అంబేద్కర్ ఫోటో పెట్టామని, భారతరత్న ఇచ్చామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అమావాస్య మ.2.57
విశాఖ రా.3.22, వ.ఉ.8.34-10.12
దు.మ.12.14-12.59
2) మ.2.30-3.16
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** మౌఖిక ఒప్పందాలు జరుగవలసిన చోట అగ్రిమెంట్స్ జరుగుతాయి. ధనలాభ సూచన.

**వృషభం :** నష్టం రావలసిన చోట నష్టం రాకపోవడం మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

**మిథునం :** టెండర్స్, కాంట్రాక్టర్స్ లభిస్తాయి. ఫోన్ సంభాషణలు అధికంగా సాగిస్తారు.

**కర్కాటకం :** మీకు రావలసిన ధనం కొంత మేరకు చేతికందుతుంది. శుభవార్తలను వింటారు.

**సింహం :** ఇతరులకు మీరు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకుంటారు. వ్యాపారస్తులకు అనుకూలం.

**కన్య :** ప్రైవేటు సంబంధమైన లీజులు లైసెన్సులు పొడిగింపబడతాయి. బుద్ధిబలంతో వ్యవహరిస్తారు.

**తుల :** ఆత్మీయవర్గ సహాయ సహకారాలు లభిస్తాయి. ఇచ్చి పుచ్చుకోవడంలో జాగ్రత్తలు అవసరం.

**వృశ్చికం :** ప్రచార సాధనాల వల్ల పరోక్షంగా లాభపడతారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు :** అందరి నుండి సలహాలు తీసుకుంటారు. మీ మనస్సుకు తోచిందే చేస్తారు. ధనలాభం.

**మకరం :** ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుంది. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

**కుంభం :** ఏ విధంగా సాగుతాయో అనుకున్న పనులు లాభించే విధంగా సానుకూల పడతాయి.

**మీనం :** నత్త నడకన ఉన్న పనులలో వేగం కనబడుతుంది. రాజకీయ సభలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 12-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
చతుర్ధశి మ.2.46, స్వాతి రా.2.51
వ.ఉ.7.37-9.18
దు.సా.4.01-4.47
శుభసమయం లేదు,
స్వాతి కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఉన్నత విద్యాభ్యాసానికి మార్గాలు సుగమం అవుతాయి. ఉపాధి మార్గాలు కలిసి వస్తాయి.

**వృషభం :** సంగీత సాహిత్యాలపట్ల శ్రద్ధను కనబరుస్తారు.ఆలోచనలలో స్పష్టత ఏర్పడుతుంది. ధనలాభం

**మిథునం :** రాజకీయ వ్యాపార రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. ఆర్థికంగా బాగుంది.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా కాలాన్ని గడుపుతారు. యోగా చేయండి.

**సింహం :** ఒకానొక విషయంలో మీది కేవలం భ్రాంతేనని తేలిపోతుంది. ధనలాభ సూచన.

**కన్య :** దైవదర్శనం చేసుకుంటారు. విదేశీయాన వ్యవహారాలు సానుకూల పడతాయి. దైవదర్శనం

**తుల :** కఠినమైన మనస్తత్వం కలిగిన వారితో కలిసి పనిచేయవలసి వస్తుంది.

**వృశ్చికం :** అందరిలోనూ ప్రత్యేకతను సాధించుకోవాలనే మీ కోరిక నేడు నెరవేరే సూచనలున్నాయి.

**ధనుస్సు :** పరోపకార బుద్ధి కలిగి ఉండటం వలన మీ ఔన్నత్యం మరింతగా పెంపొందుతుంది.

**మకరం :** అలంకారసంబంధమైన వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. శుభవార్తాశ్రవణం

**కుంభం :** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. ముక్కుసూటితనంగా వ్యవహరిస్తారు. వాహన యోగం.

**మీనం :** క్రయవిక్రయాలలో లబ్ధిని పొందుతారు. బంధుమిత్రుల ప్రశంసలను అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రమోహన్ మృతికి గవర్నర్, సీఎం జగన్ సంతాపం

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** విలక్షణ నటుడు చంద్రమోహన్ మృతికి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్‌లు వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు. తెలుగులో అత్యధిక చిత్రాల్లో నటించిన చంద్రమోహన్ నటనకు నిర్వచమని ఏపీ గవర్నర్ రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో వ్యాఖ్యానించారు. ఆయన మరణం చలనచిత్ర రంగానికి తీరని లోటన్నారు. సీఎం జగన్ వై వేదిక చంద్రమోహన్ ఆకస్మిక మృతిపై ట్వీట్ చేస్తూ ఇది ఆశనిపాతమన్నారు. 1000 వరకు చలనచిత్రాల్లో నటించిన చంద్రమోహన్ గొప్ప నటుడన్నారు. తెలుగులో ఇటువంటి నవరసాలను పండించగలిగిన నటుడు లేడంటే జీర్ణించుకోలేని పరిస్థితి అన్నారు. సమాచారశాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాల్ కృష్ణ చంద్రమోహన్ మృతి పట్ల తీరని లోటన్నారు. చంద్రమోహన్ మృతిపట్ల మంత్రులు ఆర్కే రోజా, జోగిరమేష్, ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర సంతాపం తెలిపారు.

# కల్యాణకట్టలో వేధింపులు మానుకోవాలి

## పదిరోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే పరిపాలన భవనం ముట్టడి: అఖిలపక్షంనేతలు



**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించేందుకు కల్యాణకట్టకు విచ్చేస్తుంటారు. వీరికి సేవలందిస్తున్న కల్యాణకట్టలోని క్షురకులను పలు రకాలుగా టిటిడి విజిలెన్స్ అధికారులు వేధిస్తుండటాన్ని కల్యాణకట్ట నాయీబ్రాహ్మణసంఘం, సిఐటియు తీవ్రంగా ఖండించింది. క్షురకులను ఇబ్బందిపెట్టడం, పలు రకాలుగా వేధింపులు మానుకోవాలని, కెఓడి పద్ధతిని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పదిరోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే టిటిడి పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని పేర్కొన్నారు. కల్యాణకట్టలో క్షురకుల సమస్యలపై శనివారం తిరుపతి వేమనవిజ్ఞానకేంద్రంలో పలువురు వక్తలు రౌండ్‌టేబుల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ తిరుమలలో పనిచేసే కల్యాణకట్ట క్షురకులను టిటిడి అధికారులు, విజిలెన్స్ వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. కల్యాణకట్టలో 849మంది క్షురకులు పనిచేస్తున్నారని, కెఓడి పేరుతో 49మందికి డ్యూటీలు ఇవ్వకుండా తొలగించడం అన్యాయమన్నారు. తొలగించిన వారిని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిటిడి బోర్డుసభ్యుడు యానాదయ్య మరికొందరు టిటిడి అధికారులకు అనుకూలంగా మాట్లాడటం దారుణమని విమర్శించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న ఈ రోజుల్లో మహిళలను చేతులతో తాకటం, బట్టలిప్పి తనిఖీ చేయడం సిగ్గుచేటని అన్నారు. క్షురకులను అదే పనిగా వేధిస్తున్నారని, దీన్ని మానుకోవాలన్నారు. తొలగించినపీస్‌రేట్ క్షురకులను విధుల్లోకి తీసుకోవాలన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే 21న ఆందోళన తీవ్రతరం చేస్తామని వక్తలు హెచ్చరించారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్మికుల, క్షురకుల సమస్యలపై సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి.నాగరాజు, శ్రీవారి కల్యాణకట్ట నాయీబ్రాహ్మణసంఘం కార్యదర్శి ప్రసాద్, రాష్ట్రపతి అవార్డుగ్రహీత రాధాదేవి, రాష్ట్ర క్షౌరవృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంగులప్ప, నాయీబ్రాహ్మణసంఘం నేతలు సదాశివం, బుజ్జి, రాము, సుధాకర్, సురేష్, శ్రీహరి, సుమతి, బాలసుబ్రమణ్యం, టి.సుబ్రమణ్యం, నాగవెంకటేష్, వేణుగోపాల్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## నేడు గోవిందుని ఆలయంలో దీపావళి ఆస్థానం

**తిరుమల, నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం (నేడు)దీపావళి ఆస్థానం నిర్వ హిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయం లోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. నేటి ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఆల యంలోపల ఘంటా మండపంలో ఈ దీపావళి ఆస్థానం చేవడతారు. వేంకటేశ్వరస్వామి మూల మూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టు వస్త్రాలు అలం కరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరు డా ళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థా నం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయం త్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్ర దీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటా క్షిస్తారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో కల్యాణోత్స వం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మో త్సవం సేవలు రద్ద య్యాయి. తోమాల, అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

### 17న నాగులచవితి ఆ రాత్రికి పెద్దశేషవాహనసేవ



కార్తీక మాసంలో ప్రత్యేక పర్వదినం దీపావళి తరువాత నాల్గ వరోజు నాగు లచవితి వేడుకలు శాస్త్రో క్తంగా జరిప స్తారు. ఆ రోజు రాత్రి తిరుమలలో శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి ఉత్సవర్లు ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసు కుని ఆలయ మాఢవీధుల్లో విహరించను న్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాధునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలం దిస్తున్నారు. స్వామి దాసభక్తికి మారు రూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కలిసి విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. 17వ తేదీ శుక్రవారం రాత్రి 7గంటల నుండి 9గంటల

# ఒంటరిగా వెళ్లాను!

## పోలీసులు అడ్డుకోలేదు

## జనసేన, టిడిపి ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు

## డిసిసి అధ్యక్షుడు కామన ఫైర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 11, ప్రభాతవార్త :** కేశవరం కుర్రవాని మెట్ట విషయం అటు వైసిపి, ఇటు టిడిపి, జనసేనలు హైడ్రామా చేస్తున్నారని అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన మీడియా సభ్యులతో కేశవరం కుర్రవాని మెట్ట వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఒక్కడినే ఒంటరిగా ఇక్కడికి వచ్చానని అయినా తనను పోలీసులు ఎవరూ అడ్డుకోలేదన్నారు. గత వారం రోజులుగా కేశవరం గ్రామంలో కుర్రవారి మెట్టలో గ్రావెల్ దోపిడీ చేస్తున్నారన్నారు. రోజుకు 100 లారీలు గ్రావెల్ తవ్వకాలు జరిగి రవాణా జరుగుతుంటే కేవలం 20 లారీలు మాత్రమే జగనన్న కాలనీకి వెళు తున్నాయని ఆయన వివరించారు. మిగిలిన 80 లారీలు జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నాయన్నారు. అక్కడ కాంట్రాక్టరు ఏర్పాటు చేసుకున్న చెక్‌పోస్టు సిబ్బందిని గ్రావెల్ తరలింపుపై ఆరా తీయగా 80 లారీలు చెల్లూరు గ్రామం తరలి వెళ్తున్నట్లు చెప్పారు. దీంతో ఆయన చెల్లూరు వెళ్ళి తనిఖీ చేశారు. అక్కడ కేవలం 28 లారీలు మాత్రమే అన్‌లోడ్ జరిగినట్లు తెలుస్తుందన్నారు. మిగిలిన 52 లారీలు ఎక్కడికి వెళ్లాయో అర్థం కాకుండా పోయిందన్నారు. ఈ విధంగా రోజుకు లక్షలాది



రూపాయలు అక్రమంగా గడిస్తున్నారని డిసిసి అధ్యక్షుడు వివరించారు. కేశవరం గ్రామంలో జరుగుతున్న ఈ అక్రమ దోపిడీ అరికట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరానని ఆయన అన్నారు. ఇసుకమట్టి గ్రావెల్ దోపిడిలో ముగ్గురు ఘనులే నని కామన వ్యాఖ్యానించారు.

ఎవరికి ఎవరు సాటికారని ముగ్గురు మహామేగాళ్ళని ఆయన అన్నారు. 2014 నుంచి నేటి వరకూ నియోజకవర్గంలో ఇసుక గ్రావెల్ మట్టి అక్రమ తవ్వకాలపై విచారణకు ప్రత్యేక అధికారుల బృందాన్ని నియమించాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ విధంగా ప్రతీ ర్యాంపులోనూ ప్రతీ కొండపైన గుట్టపైన విచారణ జరిపితే మట్టిని ఇసుకను గ్రావెల్‌ను తిన్న వారెవరో ప్రజలకు విధితమవుతుం దన్నారు. కేశవరం నుండి గ్రావెల్ రవాణా చేసున్న వాహనాలకు జిపిఎస్ సిస్టం ఏర్పాటు చేసి ట్రాకింగ్ చేస్తే ఎక్కడ దిగుమతి జరుగుతుందో ప్రజలందరికీ తెలుస్తుందని పేర్కొన్నారు.

# బద్రినారాయణిగా పెద్దశేషవాహనంపై పద్మావతీదేవి



**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతికి సమీపంలోని తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారు కార్తీకబ్రహ్మోత్సవాల్లో రెండవరోజు శనివారం ఉదయం బద్రినారాయణి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఏడుతలల పెద్దశేషవాహనంపై అమ్మవారిని ఆలయ అర్చకులు కొలువుదీర్చారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చి వాహనాన్ని ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. దేవలోకం వైకుంఠంలో ఆదిశేషుని శేషతల్పంపై కొలువుదీరిన వైనాన్ని గుర్తుచేస్తూ కార్తీక బ్రహ్మోత్సవాల్లో విహరించారు. వాహనం ముం దు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతు లతో ఆనందజీవులవుతారని విశ్వాసం. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్‌ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సుభాష్‌గణేష్, భక్తులు పాల్గొన్నారు. రాత్రి అమ్మవారు హంసవాహనంపై భక్తులను కటాక్షించారు.



# 13 కళాబృందాలు, 320మంది కళాకారులు

**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి పద్మావతిదేవి కార్తీక మాస బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం పెద్దశేషవాహనసేవలో వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన కళాబృందాలు అద్భుత ప్రదర్శనలిచ్చాయి. టిటిడి హెచ్‌డిపిపి ఆధ్వర్యంలో 13 కళాబృందాలు, 320మంది కళాకారులు పాల్గొని తమ సంగీత నృత్యప్రదర్శనలతో భక్తులను పరవశింపజేశారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ విఎన్‌ఆర్‌ఎస్ నాట్యాలయంకు చెందిన 20మంది కళాకారుల బృందం ప్రదర్శించిన అన్నమయ్య సంకీర్తనలకు భరతనాట్య ప్రదర్శన నయనానందకరంగా సాగింది. కేరళరాష్ట్రం పలక్కడ్‌కు చెందిన 16మంది మహిళల బృందం చండి మేళం ప్రదర్శన కనువిందుచేసింది. అనంతపురం శ్రీకృష్ణ నాట్యాలయంకు చెందిన 20 మంది యువతులు ఒణి నృత్యరూపకం, గౌరీపట్నం చెందిన సురేష్ బృందం కలశం డ్యాన్స్ నేత్రపర్వంగాసాగింది. తమిళనాడుకు చెందిన భరతకళా ఆకాడమీకళాకారులు మహాలక్ష్మి అష్టాంగం, చెన్నైకిచెందిన రాగిణి సంగీత నృత్యాలయం కళాకారులు ఖదిగ నృత్యం కను విందుచేసింది.

# 13 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు : 15 వేల పాఠశాలలు విలీనం : ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు



రాజవొమ్మంగిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు

**రాజవొమ్మంగి, నవంబర్ 11ప్రభాతవార్త:** రాష్ట్రంలో 13 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన యుటిఎఫ్ ద్వితీయ జిల్లా కౌన్సిల్ సమావేశానికి వచ్చారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 35 వేల ప్రాథమిక పాఠశాలల్లో 15 వేల పాఠశాలలు విలీనం చేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 11 పిఆర్సీ, ఏఇయర్స్, డిఏ, సరండర్ లీవులు కలిపి రూ.50 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు బకాయిలు ఉన్నాయన్నారు. ఆరేళ్ళుగా ఒక డియస్సీ కూడా వేయలేదన్నారు. యుపి స్కూల్స్‌లో స్కూల్ అసిస్టెంట్లు లేరన్నారు. సబ్జెక్ట ఉపాధ్యాయులుతో బోధన చేయిస్తూ గొప్పగా చెబుతున్నారని ఆరోపించారు. అల్లూరి జిల్లాలో సబ్జక్టు టీచర్లు కొరత ఎక్కువగా ఉందన్నారు. పాఠశాల విద్యలో ఖాళీపోస్టులు ఎన్ని ఉన్నాయనే లెక్కలు సరిగా లేవన్నారు. సమగ్ర శిక్ష సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు లేవని వెల్లడించారు. కేంద్రప్రభుత్వ నూతన విద్యావిధానాన్ని రాష్ట్రం నెత్తన ఎత్తుకుని మోస్తుందన్నారు. పాఠశాలల భవనాలకు రంగులు, హంగులు తప్ప విద్యాప్రగతి లేదన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్, అల్లూరి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు వై.విల్సన్‌బాబు, గౌరవ అధ్యక్షులు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు, జిల్లా సహ అధ్యక్షురాలు ఎం.కవిత, జిల్లా సహఅధ్యక్షులు సి.హెచ్.నాగేశ్వరరావు, రాజవొమ్మంగి యంఇఒ.2 సూరయ్యరెడ్డి, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ ఉపాధ్యక్షులు అరుణ కుమారి, రాష్ట్రకౌన్సిలర్ మఠం ఉదయ్, సొర్లం రాజబాబు, హెచ్.ఎం గోపాలకృష్ణ, మండల యుటిఎఫ్ అధ్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ పాల్గొన్నారు.

# గోదావరి వంతెన మరమ్మతుల పనులను పరిశీలించిన: కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 11, ప్రభాతవార్త:** రాజమండ్రి రోడ్ కం రైలు వంతెన రహదారి మార్గంలో నిర్దేశించిన విధంగా వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం గోదావరి వంతెనపై చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బి అధికారులు ఉదయం 9గంటల నుంచి గోదావరి వంతెన నుంచి వాహనాలను అనుమతించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత జరిగిన మరమ్మత్తు పనుల వివరాలపై సమాచారం తెల్సుకున్నారు. తదుపరి వంతెన రహదారి నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్లు వద్ద అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. లైట్ వెయిట్ వాహనాలు, మోటార్ సైకిళ్లు, కార్లుతో పాటు లగేజీ గ్యారేజ్ లేని ఎపిఎస్ ఆర్టీసీ, టిఎస్ ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులేను అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ మాధవీలత పేర్కొన్నారు. ఆ మేరకు ఆయా సంస్థలకు, డిపో మేనేజర్‌లకు ముందస్తు సమాచారం అందజేయాలని మాధవీలత పేర్కొన్నారు. రహదారి



మరమ్మతుల నేపథ్యంలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అధికారులు తెలిపారు. చాగల్లుకి చెందిన చిరుద్యోగి సిహెచ్ జానీ మాట్లాడుతూ నెల పదిహను రోజుల పాటు మరమ్మతుల కోసం వాహనాలు ట్రాఫిక్ నియంత్రణ పాటించి, నేడు వాహనాల ట్రాఫిక్ అనుమతించడం పట్ల ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరమ్మతు అనంతరం ప్రయాణం చాలా బాగుందని మెచ్చుకున్నారు. గతంలో గోతుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కానీ ఈ రోజు వంతెనపై ప్రయాణం చాలా బాగుందని తెలియజేశారు. ఈ సందర్భంలో కలెక్టర్ వెంట ఆర్‌అండ్‌బి డిఈ బివివి మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.


CSB Bank

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders in general are hereby informed that on account of non-repayment of Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non- recourse" basis through e-auction portal https://gold.samil.in on 20th November 2023 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed off by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 09-11-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 201 | ANAKAPALLE | JANGALA RAMESH | 4554852 | 2 | 358882.07 | 87.9 |
| 202 | ANAKAPALLE | AYITHI BAGYALAKSHMI | 4556787 | 1 | 85896.49 | 18.6 |
| 203 | ANAKAPALLE | INDALA DASARAJU | 4564265 | 1 | 98668.9 | 21.5 |
| 204 | ANAKAPALLE | SARAMPUDI SUNILPEETER | 4564452 | 1 | 28874.59 | 6.3 |
| 205 | ANAKAPALLE | KOSURI SESHU KUMAR | 4571178 | 2 | 906944.77 | 196.1 |
| 206 | ANAKAPALLE | MADDILA DORABABU | 4574332 | 1 | 56262.7 | 12.2 |
| 207 | ANAKAPALLE | BHASKARLA SATYA SRINIVAS | 4602246 | 1 | 16225.24 | 3.6 |
| 208 | ANAKAPALLE | BOTTA YAMUNA | 4606558 | 1 | 105188.74 | 22.7 |
| 209 | ANAKAPALLE | BETHA PRASAD BABU | 4609249 | 1 | 192696.01 | 41.7 |
| 210 | ANAKAPALLE | PANDURI ESWARAMMA | 4610511 | 1 | 109938.58 | 23.8 |
| 211 | ANAKAPALLE | BUDDHA DILEEP | 4611528 | 1 | 175057.54 | 39.4 |
| 212 | ANAKAPALLE | PICHIKILA RAJYALAXMI | 4615752 | 1 | 33062.64 | 7.2 |
| 213 | ANAKAPALLE | KOPPULA SEETHA MANI DEVI | 4616325 | 1 | 132691.13 | 28.9 |
| 214 | ANAKAPALLE | YELLETI HEMANTH | 4621090 | 1 | 134381.09 | 29 |
| 215 | ANAKAPALLE | TIRUMALA KISHORE VEGI | 4621183 | 1 | 217816.5 | 47.1 |
| 216 | ANAKAPALLE | KANNEPALLI RAJESWARI | 4622168 | 1 | 152844.85 | 33 |
| 217 | ANAKAPALLE | KOTNALA PADMA KUMARI | 4622809 | 1 | 87329.44 | 18.9 |
| 218 | ANAKAPALLE | PILLA USHA RANI | 4643847 | 1 | 210814.51 | 49.8 |
| 219 | ANAKAPALLE | YELUSURI RAMYA NANDINI | 7343250 | 1 | 517304.59 | 112.1 |
| 220 | ANAKAPALLE | KADAM CHANDRAKANTH | 7344139 | 2 | 397986.69 | 95.4 |
| 221 | ANAKAPALLE | DUBASI APPALA NAIDU | 7351533 | 1 | 261682.96 | 56.2 |
| 222 | ANAKAPALLE | MAYAKANNAN . | 7362973 | 1 | 163131.11 | 35.4 |
| 223 | ANAKAPALLE | DEVARA VENKATA APPARAO | 7373031 | 1 | 26041.53 | 5.7 |
| 224 | ANAKAPALLE | PATCHIGOLLA SAMPATH | 7373208 | 1 | 330644.75 | 71.5 |
| 225 | ANAKAPALLE | KANDREGULA SOMESWARARAO | 7377181 | 1 | 391967.73 | 85.3 |
| 226 | ANAKAPALLE | KARRI ATCHIYA NAIDU | 7383327 | 1 | 347110.9 | 82 |
| 227 | ANAKAPALLE | KOILADA PRIYANKA | 7387996 | 1 | 857265.46 | 264.8 |
| 228 | ANAKAPALLE | MALLA SIVA GANESH | 7388943 | 1 | 2266408.17 | 494.2 |
| 229 | ANAKAPALLE | VAKADA GURUNAGAANUSHA | 7406714 | 1 | 236403.74 | 51.2 |
| 230 | ANAKAPALLE | PEDAPATI KALYANI | 7420669 | 3 | 1031690.21 | 224.5 |
| 231 | ANAKAPALLE | KANDREGULA SRINU KAMESHWARA APPARAO | 7427112 | 1 | 252081.88 | 66 |
| 232 | ANAKAPALLE | KONATHALA KASI ANNAPOORNA | 7443091 | 1 | 2051117.17 | 448.9 |
| 233 | ANAKAPALLE | PENTAKOTA SHANMUKHESWARA RAO | 7475600 | 1 | 718776.4 | 155.3 |
| 234 | ANAKAPALLE | KONATHALA SATISH | 7479332 | 1 | 23180.2 | 5.5 |
| 235 | ANAKAPALLE | ANGULURI RAGHAVAN | 7486642 | 1 | 165004.18 | 36 |
| 236 | ANAKAPALLE | SARAGADAM SRINIVASA RAO | 7505020 | 1 | 43772.14 | 10.3 |
| 237 | ANAKAPALLE | MOSURI ESWARAMMA | 7508311 | 3 | 1231396.66 | 268 |
| 238 | ANAKAPALLE | ADI MANI KUMAR | 7530359 | 1 | 166515.71 | 36.3 |
| 239 | ANAKAPALLE | THATIPAMULA DURGARAO | 7567612 | 1 | 274398.64 | 63.3 |
| 240 | ANAKAPALLE | NANEPALLI RAVI KUMAR | 7575218 | 1 | 888877.08 | 192.7 |
| 241 | ANAKAPALLE | DANGETI SITARATNAM | 7586842 | 1 | 1087499.8 | 235.8 |
| 242 | ANAKAPALLE | KOLLURU HARI | 7589552 | 2 | 1055882.04 | 228.2 |
| 243 | ANAKAPALLE | YARRAMSETTY SAROJANI | 7610077 | 1 | 141489.24 | 30.7 |
| 244 | ANAKAPALLE | DEGALA TRINAD | 7629949 | 1 | 328554.33 | 72.7 |
| 245 | ANAKAPALLE | CHINNI LAKSHMANA RAO | 7630710 | 1 | 132607.76 | 28.5 |
| 246 | ANAKAPALLE | ALANKA GIRIJA KUMARI | 7634806 | 1 | 375590.55 | 81.3 |
| 247 | ANAKAPALLE | A RAMALAKSHMI | 7635169 | 1 | 1855021 | 403.4 |
| 248 | ANAKAPALLE | SANAPATHI MOHAN | 7648258 | 2 | 741243.95 | 160.5 |
| 249 | ANAKAPALLE | POLAMARASETTY KUMAR SWAMY | 7654048 | 1 | 141418.63 | 31 |
| 250 | ANAKAPALLE | SENAPATHI SEKHAR | 7671328 | 1 | 2146864.16 | 468.4 |
| 251 | ANAKAPALLE | KALYANAPU RADHA RANI | 7693660 | 1 | 238091.12 | 52.5 |
| 252 | ANAKAPALLE | PEDDHADA SOMESH | 7698289 | 1 | 360912.87 | 78.6 |
| 253 | ANAKAPALLE | MARRA RAMANA | 7702147 | 1 | 709376.45 | 153.1 |
| 254 | ANAKAPALLE | BOTTA SATYANARAYANA | 7704327 | 1 | 174341.14 | 37.7 |
| 255 | GAJUWAKA | KUPPILI RANI | 4359271 | 1 | 408066.98 | 88.6 |
| 256 | GAJUWAKA | MEESALA KALAVATHI | 4361543 | 1 | 158750.21 | 34.8 |
| 257 | GAJUWAKA | VURUKUTI SURENDRA | 4366345 | 1 | 180254.54 | 39.2 |
| 258 | GAJUWAKA | KANDIPALLI SATYA | 4370918 | 1 | 32304.8 | 7 |
| 259 | GAJUWAKA | BENNABATHULA BRAHMAJI | 4372877 | 1 | 27086.26 | 5.9 |
| 260 | GAJUWAKA | SHAIK MOHIDDIN | 4552026 | 2 | 85442.09 | 19 |
| 261 | GAJUWAKA | MAMIDI SRINIVASARAO | 4607747 | 2 | 498188.01 | 109.6 |
| 262 | GAJUWAKA | MARADAPUDI RANI | 7373817 | 1 | 205415.08 | 44.5 |
| 263 | GAJUWAKA | KANDIPILLI CHINNATHALLI | 7388972 | 2 | 277766.65 | 60.3 |
| 264 | GAJUWAKA | DHANA LAKSHMI BADDEM | 7390223 | 3 | 397458.84 | 87.1 |
| 265 | GAJUWAKA | PASUPULETI LAVANYA | 7393100 | 1 | 194599.68 | 42.1 |
| 266 | GAJUWAKA | BHAGATI ASHA LATHA PATRO | 7398565 | 3 | 310840.83 | 67.9 |
| 267 | GAJUWAKA | NIMMAKAYALA LAVANYA | 7399581 | 1 | 37468.56 | 8.2 |
| 268 | GAJUWAKA | RONGALI SRI DEVI | 7400076 | 1 | 111072.92 | 24.3 |
| 269 | GAJUWAKA | NIMMAKAYALA JYOTHI | 7400176 | 1 | 60496.13 | 14 |
| 270 | GAJUWAKA | PALLE VASUDEVARAO | 7401125 | 1 | 144562.37 | 31.5 |
| 271 | GAJUWAKA | DARLA ATCHUTA RAO | 7413931 | 1 | 156797.69 | 34.8 |
| 272 | GAJUWAKA | ADIREDDI SURYANARAYANA | 7432310 | 1 | 49097.34 | 10.9 |
| 273 | GAJUWAKA | BATHULA DHARMA | 7435141 | 3 | 919019.53 | 200.3 |
| 274 | GAJUWAKA | VADDI VENUGOPAL | 7436822 | 1 | 32090.77 | 7.3 |
| 275 | GAJUWAKA | NALLA PARAMATAYYA | 7500690 | 1 | 15671.6 | 3.5 |
| 276 | GAJUWAKA | BURLE MADHAV | 7506132 | 2 | 37827.51 | 8.4 |
| 277 | GAJUWAKA | DEVUPALLI SRAVAN KUMAR | 7506423 | 1 | 89340.51 | 19.3 |
| 278 | GAJUWAKA | REYYI SOMASEKHAR | 7517742 | 1 | 165016.31 | 35.9 |
| 279 | GAJUWAKA | GONDESI REVATHI | 7529760 | 2 | 356578.58 | 78 |
| 280 | GAJUWAKA | PEELA DHANALAXMI | 7547555 | 1 | 499179.11 | 108.3 |
| 281 | GAJUWAKA | THIPPALA LAXMI | 7558791 | 2 | 229659.64 | 50.5 |
| 282 | GAJUWAKA | BANDI APPALARAJU | 7582787 | 1 | 260838.57 | 58 |
| 283 | GAJUWAKA | UPPADA KANAKACHALAM | 7589268 | 1 | 9911.88 | 2.2 |
| 284 | GAJUWAKA | GONDESI APPARAO | 7617755 | 1 | 109167.97 | 23.7 |
| 285 | GAJUWAKA | GORLI PYDIRAJU | 7634819 | 1 | 105045.57 | 22.9 |
| 286 | GAJUWAKA | DHARMALA APPALAREDDY | 7639568 | 1 | 59505.29 | 13 |
| 287 | GAJUWAKA | PALIKILA VARA LAKSHMI | 7659477 | 1 | 32214.36 | 7 |
| 288 | GAJUWAKA | SAMBANGI RAMU | 7677551 | 1 | 116660.67 | 25.2 |
| 289 | GAJUWAKA | VADRA RANJIT KUMAR | 7679670 | 1 | 152400.34 | 33.5 |
| 290 | GAJUWAKA | PITANI NOOKARATNAM | 7680189 | 2 | 228223.6 | 49.4 |
| 291 | GAJUWAKA | THANI KANAKARAJU | 7682112 | 2 | 91568.47 | 19.9 |
| 292 | GAJUWAKA | LAXMI KARNAM REDDY | 7684009 | 1 | 31097.16 | 6.9 |
| 293 | GAJUWAKA | PERLA NAVEEN | 7689826 | 1 | 21978.5 | 4.8 |
| 294 | GAJUWAKA | BADI RAJU | 7690746 | 1 | 126807.26 | 28.9 |
| 295 | GAJUWAKA | DUDDUPUDI LATHA | 7698661 | 1 | 30008.08 | 6.7 |
| 296 | GAJUWAKA | PALLA PAPARATNAM | 7703709 | 1 | 211518.37 | 45.9 |
| 297 | CHODAVARAM | BAVIRISETTI RAVI GANESH | 4370941 | 1 | 29516.29 | 7.24 |
| 298 | CHODAVARAM | SHAIK SHAJAHAN | 4401767 | 1 | 119844.44 | 27.44 |
| 299 | CHODAVARAM | NAIDHANA GANESH | 4402965 | 1 | 46475.54 | 9.97 |
| 300 | CHODAVARAM | YELISETTY VARAPRASAD | 4403481 | 1 | 110822.93 | 24.12 |
| 301 | CHODAVARAM | YERRA GOWTHAM | 4421825 | 2 | 123161.56 | 26.77 |
| 302 | CHODAVARAM | APPIKONDA SURENDRA | 4432792 | 2 | 83052.49 | 18.43 |
| 303 | CHODAVARAM | GOLLI APPALANAIDU | 4471376 | 1 | 65398.65 | 14.26 |
| 304 | CHODAVARAM | CHELLURI ESWARARAO | 4475043 | 1 | 92406.57 | 20.2 |
| 305 | CHODAVARAM | POTNURU JAYARAJU | 4475447 | 1 | 103566.49 | 22.91 |
| 306 | CHODAVARAM | AMUJURU SANTHOSH KUMAR | 4478661 | 1 | 524779.48 | 113.6 |
| 307 | CHODAVARAM | PANDURU BALAJI RAO | 4482246 | 2 | 174188.4 | 37.88 |
| 308 | CHODAVARAM | NADUPURI VARALAKSHMI | 4494515 | 1 | 143043.92 | 32 |
| 309 | CHODAVARAM | CHAMANTHULA DURGA RAO | 4500130 | 1 | 25800.11 | 9.45 |
| 310 | CHODAVARAM | BANTU VASU | 4505960 | 1 | 38690.33 | 8.63 |
| 311 | CHODAVARAM | KOVILA DIVYA VANI | 4508050 | 1 | 96833.61 | 21.55 |
| 312 | CHODAVARAM | SANEDA GOVINDA | 4516637 | 1 | 132780.96 | 28.89 |
| 313 | CHODAVARAM | BODI VARAHALAMMA | 4522298 | 1 | 42940.02 | 11 |
| 314 | CHODAVARAM | NAMBARU SRINIVASARAO | 4523212 | 2 | 285727.04 | 64.47 |
| 315 | CHODAVARAM | PEELA SRINU VASU RAO | 4524593 | 1 | 13107.14 | 2.83 |
| 316 | CHODAVARAM | KURMADASU SRINU | 4558564 | 1 | 25324.9 | 5.62 |
| 317 | CHODAVARAM | PADALA VENKATA RAMANAMMA | 4599169 | 1 | 98804.49 | 26.13 |
| 318 | CHODAVARAM | BURE RAMUNAIDU | 4599991 | 1 | 22302.05 | 5.39 |
| 319 | CHODAVARAM | JANAPAREDDI SHIVA | 4608084 | 1 | 53521.73 | 11.61 |
| 320 | CHODAVARAM | SAKALA RAMANA | 4609767 | 1 | 159514.58 | 35.47 |
| 321 | CHODAVARAM | KOMMANAPALLI KANAKA RAJU | 4610604 | 1 | 144503.18 | 31.24 |
| 322 | CHODAVARAM | BANDI DURGA BHAVANI | 4611032 | 1 | 174738.88 | 46.37 |
| 323 | CHODAVARAM | POTNURI VINAY KUMAR | 4613467 | 1 | 16008.93 | 3.45 |
| 324 | CHODAVARAM | CHINNAM RAJESH | 4613766 | 1 | 149966.01 | 35.76 |
| 325 | CHODAVARAM | KODI TULASI DEVI | 4614992 | 1 | 159999.67 | 39.54 |
| 326 | CHODAVARAM | PENIREDDY VENKATA LAXMI | 4619127 | 1 | 90737.4 | 19.96 |
| 327 | CHODAVARAM | JANAPAREDDI VARAM | 4620218 | 1 | 107030.76 | 23.18 |
| 328 | CHODAVARAM | SIRISETTI RAMU | 4620768 | 1 | 76433.95 | 17.57 |
| 329 | CHODAVARAM | DARMISETTI ESWARA RAO | 4621077 | 1 | 105829.51 | 23.21 |
| 330 | CHODAVARAM | PEELA SRAVANI | 7428600 | 1 | 69548.6 | 16.79 |
| 331 | CHODAVARAM | SILAPARASETTY PRASAD | 7562015 | 1 | 740510.5 | 164.2 |
| 332 | CHODAVARAM | VECHALAPU NARASIMHA NAIDU | 7566006 | 2 | 451861.91 | 97.53 |
| 333 | CHODAVARAM | YERRA DEVI | 7582860 | 1 | 79221.79 | 18.59 |
| 334 | CHODAVARAM | ADAPA HYMA VARALAXMI | 7691841 | 1 | 13249.45 | 2.89 |
| 335 | CHODAVARAM | MARISETTY MAHALAXMI | 7700282 | 1 | 1228267.1 | 266.4 |
| 336 | PEDAGUMMALURU - ADDAROAD | SADIREDDY ANANDARAO | 4376146 | 1 | 488185.99 | 112.5 |
| 337 | PEDAGUMMALURU - ADDAROAD | GOSALA TATHA RAO | 4377714 | 1 | 76433.95 | 16.5 |
| 338 | PEDAGUMMALURU - ADDAROAD | PIKKI VENKATESWARARAO | 4391477 | 2 | 95965.16 | 20.8 |
| 339 | PEDAGUMMALURU - ADDAROAD | CHINDADA JAGADEESU | 4399977 | 1 | 114110.33 | 26.1 |
| 340 | PEDAGUMMALURU - ADDAROAD | BODDAPU SRINIVASA RAO | 4404909 | 1 | 84060.81 | 18.2 |
| 341 | PEDAGUMMALURU - ADDAROAD | SARIPALLI NOOKARATHNAM | 4428420 | 1 | 159381.24 | 34.6 |
| 342 | PEDAGUMMALURU - ADDAROAD | PENKEY RAMA KRISHNA | 4444242 | 1 | 19843.15 | 4.3 |
| 343 | PEDAGUMMALURU - ADDAROAD | PEERLA DEVATHA | 4472317 | 1 | 18723.53 | 4.1 |
| 344 | PEDAGUMMALURU - ADDAROAD | BODAPATI NARENDRA | 4510001 | 2 | 29656.74 | 6.6 |
| 345 | PEDAGUMMALURU - ADDAROAD | DONI CHITTIBABU | 4564812 | 1 | 27484.92 | 6 |
| 346 | PEDAGUMMALURU - ADDAROAD | DONI PARVATHI | 4595342 | 1 | 109688.07 | 24.3 |
| 347 | PEDAGUMMALURU - ADDAROAD | BADI LAXMI | 4598544 | 1 | 193971.93 | 42.4 |
| 348 | PEDAGUMMALURU - ADDAROAD | PAPPALA CHIRANJEEVI | 4600768 | 1 | 11228.52 | 2.4 |
| 349 | PEDAGUMMALURU - ADDAROAD | KARE DEMUDU | 4601646 | 1 | 143800.49 | 31.4 |
| 350 | PEDAGUMMALURU - ADDAROAD | SUDHULA RAMBABU | 4601664 | 1 | 25336.22 | 5.5 |
| 351 | PEDAGUMMALURU - ADDAROAD | BODAPATI MAHESH | 4602382 | 1 | 61963.91 | 13.5 |
| 352 | PEDAGUMMALURU - ADDAROAD | BODDA BHAVANI | 4603048 | 2 | 377388.31 | 81.6 |
| 353 | PEDAGUMMALURU - ADDAROAD | KARRI RAMYA KALYANI | 4604854 | 1 | 220190.13 | 48.1 |
| 354 | PEDAGUMMALURU - ADDAROAD | PILLA NARAYANA RAO | 4604859 | 1 | 219858.52 | 47.5 |
| 355 | PEDAGUMMALURU - ADDAROAD | PIKKI TATAJI | 4605243 | 1 | 152274.96 | 33.6 |
| 356 | PEDAGUMMALURU - ADDAROAD | SARIPALLI APPALARAJU | 4605911 | 1 | 27694.22 | 6 |
| 357 | PEDAGUMMALURU - ADDAROAD | CHINDADA AJAY KUMAR | 4606082 | 3 | 184004.21 | 40 |
| 358 | PEDAGUMMALURU - ADDAROAD | PRAGADA KUMARI | 4607327 | 1 | 138830.17 | 30.5 |
| 359 | PEDAGUMMALURU - ADDAROAD | NELAPUDI KUMARI | 4614233 | 1 | 74195.15 | 16.2 |
| 360 | PEDAGUMMALURU - ADDAROAD | POCHINA PRASAD | 4615282 | 1 | 161421.42 | 35.1 |
| 361 | PEDAGUMMALURU - ADDAROAD | UGGINA SRINU BABU | 4615612 | 1 | 146826.15 | 31.95 |
| 362 | PEDAGUMMALURU - ADDAROAD | GOWDU PADMAVATHI | 4616565 | 1 | 184971.7 | 40.3 |
| 363 | PEDAGUMMALURU - ADDAROAD | GARIKINA GOVINDU | 4616924 | 1 | 150408.1 | 32.7 |
| 364 | PEDAGUMMALURU - ADDAROAD | PAMPOTHI RAJU | 4619692 | 2 | 79863.92 | 17.4 |
| 365 | PEDAGUMMALURU - ADDAROAD | BANGARI SUDHULA | 4619899 | 1 | 103760.46 | 22.5 |
| 366 | PEDAGUMMALURU - ADDAROAD | DEVARA SRINU | 4621605 | 1 | 40488.35 | 8.8 |
| 367 | PEDAGUMMALURU - ADDAROAD | BOTTA GANGADHAR | 4621687 | 1 | 48106.51 | 10.4 |
| 368 | PEDAGUMMALURU - ADDAROAD | KOTA ASHOK | 4625011 | 1 | 143917.11 | 32.1 |
| 369 | PEDAGUMMALURU - ADDAROAD | ARJILLI DHANARAJU | 7384123 | 1 | 184843.63 | 41 |
| 370 | PEDAGUMMALURU - ADDAROAD | KOPPISETTI LOVAKUMAR | 7396572 | 1 | 316021.56 | 68.3 |
| 371 | PEDAGUMMALURU - ADDAROAD | VADAMADULA TATARAO | 7399917 | 1 | 74215.47 | 16.3 |
| 372 | PEDAGUMMALURU - ADDAROAD | GODDU PYDIRAJU | 7411240 | 1 | 225419.67 | 49.2 |
| 373 | PEDAGUMMALURU - ADDAROAD | VADAMADHULA SIMHADRI | 7415725 | 1 | 490220.68 | 106 |
| 374 | PEDAGUMMALURU - ADDAROAD | PRASADULA GANESH | 7416248 | 1 | 154353.6 | 33.4 |
| 375 | PEDAGUMMALURU - ADDAROAD | YELAMANCHILI VENKATA RAO | 7425289 | 3 | 441241.1 | 96.1 |
| 376 | PEDAGUMMALURU - ADDAROAD | DEVARA RADHIKA | 7449872 | 2 | 681404.56 | 148.1 |
| 377 | PEDAGUMMALURU - ADDAROAD | BONDA NARESH | 7577455 | 1 | 81809.47 | 17.7 |
| 378 | PEDAGUMMALURU - ADDAROAD | KARRI SUBBAJI | 7587437 | 2 | 343945.69 | 74.6 |
| 379 | PEDAGUMMALURU - ADDAROAD | NEELI KUNDI SRINIVASA RAO | 7696906 | 3 | 1365349.23 | 297.1 |
| 380 | SABBAVARAM | SIMMA JAGGA RAO | 4372116 | 2 | 212939.03 | 46.1 |
| 381 | SABBAVARAM | BOKAM RAMARAO | 4400037 | 1 | 13334.96 | 2.9 |
| 382 | SABBAVARAM | SAROJA SUSHMITHA NAMBURI | 4400095 | 3 | 512122.67 | 110.5 |
| 383 | SABBAVARAM | GARIMELLA SOMAYAJI SHARMA | 4400321 | 1 | 100760.02 | 21.7 |
| 384 | SABBAVARAM | MAMIDI VENKATA RAO | 4410991 | 1 | 34919.06 | 7.5 |
| 385 | SABBAVARAM | VADESALA BHASKAR RAO | 4419946 | 1 | 131119.55 | 28.2 |
| 386 | SABBAVARAM | SHEK BULAKI | 4452084 | 1 | 25911.4 | 5.6 |
| 387 | SABBAVARAM | PATNALA SRINIVAS | 4453001 | 1 | 59439.15 | 12.8 |
| 388 | SABBAVARAM | KAKKALA MANGAMMA | 4456171 | 1 | 25927.42 | 5.6 |
| 389 | SABBAVARAM | VENNALA SANDYA | 4467570 | 2 | 323182.87 | 70.3 |
| 390 | SABBAVARAM | GOLLA SAI KIRAN | 4481261 | 3 | 180122.33 | 39.2 |
| 391 | SABBAVARAM | SHAIK MERABEE | 4484234 | 1 | 207028.92 | 45.2 |
| 392 | SABBAVARAM | SARAGADAM RAJA RAVI CHANDRA | 4485454 | 1 | 106355.19 | 22.9 |
| 393 | SABBAVARAM | MEDARAMETLA RAMBABU | 4485458 | 1 | 170377.11 | 36.7 |
| 394 | SABBAVARAM | CHALUMURI PUSHPA | 4500217 | 1 | 144970.88 | 31.3 |
| 395 | SABBAVARAM | GANDI SRIDHARA BABU | 4532817 | 1 | 103953.42 | 22.4 |
| 396 | SABBAVARAM | NUNABARTHY PADMA | 4533138 | 1 | 21987.5 | 5.1 |
| 397 | SABBAVARAM | NADISETTI NAGARAJU | 4544710 | 1 | 96270.63 | 20.8 |
| 398 | SABBAVARAM | YENNETI RAMANA | 4555963 | 1 | 142211.54 | 30.7 |
| 399 | SABBAVARAM | YENDAPALLI KRISHNAVENI | 4558327 | 2 | 15326.28 | 3.4 |
| 400 | SABBAVARAM | KARRI SRINIVASARAO | 4563161 | 1 | 21008.38 | 5 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

VISHAKHAPATNAM | 12 November 2023

12-11Pg4 :Layout 1 1/1/02 5:45 AM Page 1




నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభం కాగా,10వ తేదీన ముగిసింది. ఈనెల 13న నామినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా ఈనెల 15వరకు ఉప సంహరణకు గడువు విధించారు. నామినేషన్ల పరిశీలన,నామినేషన్ల ఉపసంహరణ,తర్వాత అభ్యర్థులు ఎంతమంది బరిలో ఉన్నారో తేల నుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులుకలిపి2,644 నామినేషన్లు దాఖలుచేశారు.బిఆర్ఎస్ తరపునముఖ్యమంత్రి కెసిఆర్ 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాలు పూర్తి చేశారు. బహిరంగ సభలన్నింటిలోనూ పాల్గొన్నారు.దీపావళిపండుగ తర్వాత రెండో విడత ప్రచారానికి షెడ్యూల్ కూడా విడుదల చేశారు. ఇందులో మరో 42 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేయనున్నారు.అదీగాక బిఆర్ఎస్ అభ్యర్థుల మద్దతుగా మంత్రులు కెటిఆర్,హరీశ్‌రావు చెరొక50 స్థానాల్లో ప్రచారంచేశారు. ఇదిలావుండగా, కాంగ్రెస్ కూడా ప్రచారహోరు చేపట్టింది.రాష్ట్రంలో సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ,రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ ఎన్నికలప్రచారం చేస్తున్నారు.ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలప్రచారాలు ఉండటంతోకాంగ్రెస్ అగ్రనేతలు అక్కడికి వెళ్లి వస్తున్నారు. 15వ తేదీనుంచి 28వరకు కాంగ్రెస్‌అగ్రనేతలు రాష్ట్రంలోనే మకాంవేయనున్నారు. బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంచేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా రంగంలోకి దిగారు. తాజాగా హైదరాబాద్‌లో బిజెపి బీసీ ఆత్మగౌరవ సభకు హాజరై బిజెపి అధికారంలోకి వస్తే బీసీని సిఎం చేస్తామని హామీఇచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ శనివారంనాడు పరేడ్‌గ్రౌండ్స్‌లో మాదిగల ఉపకులాల విశ్వరూపబహిరంగసభకు హాజరైప్రసంగించారు.ఎస్సీలలో ఏబీసీడి వర్గీకరణకుమద్దతు పలికారు.ఇదే సమయంలో కేంద్రహోమ్ మంత్రి అమిత్‌షా, బిజెపిజాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా, పలువురు కేంద్రమంత్రులు,పలురాష్ట్రాల ముఖ్యమంత్రులుతెలంగాణ రాష్ట్రానికివచ్చి బిజెపిఅభ్యర్థులకుమద్దతుగా ఎన్నికలప్రచారం చేస్తున్నారు.

# జోరందుకున్న ఎన్నికల ప్రచార హోరు

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌కు మరో 18రోజులే గడువు ఉంది. కీలకమైన నామినేషన్ల దాఖలు ఘట్టం ముగియడంతో ఎన్నికల ప్రచారహోరు మరింత జోరందుకోనుంది. ఏకాదశి సందర్భంగా గురువారం ప్రధాన పార్టీలకు చెందిన చాలామంది అభ్యర్థులు (1133 మంది) నామినేషన్ వేయగా మిగిలిన వారందరూ చివరిరోజు భారీగా (శుక్రవారం ఒక్కరోజే 2327మంది) నామినేషన్ పత్రాలు దాఖలుచేశారు. మొత్తం ఇప్పటివరకు 4355 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో ఉద్దండులైన వారు నామినేషన్లు వేయకపోవడం ఈసారి ఎన్నికల్లో చెప్పుకోదగ్గ విశేషం. మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత కె.జానారెడ్డి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ,మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, గీతారెడ్డి, నాగం జనార్ధనరెడ్డి,చిన్నారెడ్డి,మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల బరి నుంచి స్వచ్ఛందంగా తప్పుకున్నారు.ఈసారి ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు, సారథులు పోటీ చేస్తున్న స్థానాలివే...బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నుంచి టీపీసీసీ చీఫ్ ఎ.రేవంత్ రెడ్డి కొడంగల్‌తో పాటు కామారెడ్డిలో కేసీఆర్‌ను ఢీకొంటున్నారు. బీఎస్పీచీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ నుంచి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి, సిపిఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు నుంచి బరిలో ఉండగా, బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్ కేసీఆర్ పోటీలో ఉన్న గజ్వేల్‌తో పాటు హుజూరాబాద్ నుంచి రంగంలో ఉన్నారు. కాంగ్రెస్,బిజెపి, బిఎస్పీ పార్టీలలో చివరి వరకు బీఫాంల విషయంలో స్పష్టత లేక కార్యకర్తలు,నేతల్లో గందరగోళం నెలకొంది. నామినేషన్ల చివరిరోజు చిత్రవిచిత్రాలు జరిగాయి. టికెట్లు ప్రకటించిన పలువురు అభ్యర్థులకు బి ఫామ్‌లు దక్కలేదు. టిక్కెట్లు దక్కినప్పటికి మరికొందరు అభ్యర్థులు బరిలో నుంచి తప్పుకున్నారు. సొంతపార్టీ టిక్కెట్లు దక్కని వారు అప్పటికప్పుడు ఇతర పార్టీల నుంచి బి ఫామ్‌లు తీసుకొని పోటీలో నిలబడటం ఇంకోవిశేషం. టిక్కెట్లు దక్కుతాయనే భరోసా ఉన్నప్పటికీ రాకపోవడంతో పలువురు అభ్యర్థులు కంటతడి పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేతపార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు జి.చిన్నారెడ్డికి టికెట్ ప్రకటించి తూడి మేఘారెడ్డికి బీ ఫాం అందజేశారు. అలాగే, వనపర్తి బీజేపీ టికెట్ ఆర్టీసీ నేత అశ్వత్థామ రెడ్డికి ప్రకటించారు. కానీ చివరి క్షణంలో ఆయనను తప్పించి అనుగ్నారెడ్డికి ఇచ్చారు. అలంపూర్ బీజేపీ టికెట్‌ను తొలుత మేరమ్మకు ప్రకటించి ఆ తరువాత రాజగోపాల్‌కు బీ ఫాం ఇచ్చారు.బెల్లంపల్లి టికెట్‌ను మాజీఎమ్మెల్యే శ్రీదేవికి కేటాయించారు. బీజేపీ అధిష్టానం మనసు మార్చు



కుని కొయ్యల ఏమాజీకి బీఫాం ఇచ్చారు. తర్వాత ఆ వెంటనే మళ్లీ శ్రీదేవినే పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. వేములవాడ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా తొలుత ఈటల రాజేందర్ వర్గానికి చెందిన తులఉమను ప్రకటించారు. కానీ,నామినేషన్ల దాఖలుకు చివరి రోజయిన మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు తనయుడు వికాస్ రావుకు బీఫాం అందించి ఖంగు తినిపించారు. అదే విధంగా సూర్యాపేట కాంగ్రెస్ టికెట్ దక్కుతుందని పటేల్ రమేశ్‌రెడ్డి ఆశించారు. కానీ, అధిష్టానం మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి కేటాయించడంతో రమేశ్‌రెడ్డితో పాటుమొత్తం కుటుంబ సభ్యులు కూడా బోరున విలపించింది. పటాన్‌చెరు కాంగ్రెస్ టికెట్‌ను నీలం మధుకు ప్రకటించారు. కానీ, అక్కడ బీ ఫాం మాత్రం కాట శ్రీనివాసగౌడ్‌కు ఇచ్చారు. దీంతో నీలం మధు అప్పటికప్పుడు బీఎస్పీలో చేరి నామినేషన్ వేయడం విశేషం.మరోవైపు ఇందుకు భిన్నంగా టికెట్లు దక్కించుకుని స్వచ్ఛందంగా ఇతర నేతలకు బీ ఫాంలు ఇప్పించి సంచలనం సృష్టించారు. కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎంపీసురేశ్‌షెట్కార్‌కు నారాయణ్‌ఖేడ్ టికెట్ ప్రకటించగా, ఆయన మాత్రం తనకు టికెట్ వద్దు బాబోయ్ అంటూ మరోనేత పట్లోళ్ల సంజీవరెడ్డికి బీఫాం ఇప్పించి త్యాగంచేశారు. అదేవిధంగా ఇంకో త్యాగధనుడు కూడా ఉన్నారు. చాంద్రాయణగుట్ట బీజేపీ టికెట్ ఊరడి సత్యనారాయణకు ఇవ్వగా పలుకారణాలవల్ల ఆయన తప్పుకుని కె.మహేందర్‌కు టికెట్ ఇప్పించారు. సంగారెడ్డి టికెట్‌ను ముందుగా బీజేపీ నుంచి రాజేశ్వర్ దేశ్‌పాండేకు ప్రకటించారు. కానీ, బీ ఫాం మాత్రం పులిమామిడి రాజుకు కేటాయించారు. తనకు సీటు ఇచ్చి బీఫాం ఇవ్వకపోవడంతో పార్టీ అధిష్టానంపై దేశ్‌పాండే ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి కన్నీరు పెట్టుకున్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొడంగల్‌తోపాటు కామారెడ్డిలో పోటీ చేస్తున్నారు. ఈ మేరకు కామారెడ్డిలో నామినేషన్ల ఆఖరు రోజు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, పార్టీ నేతలతో కలిసి విఆర్వో కార్యాలయానికి వెళ్లి నామినేషన్‌పత్రాలు అందజేశారు. పిసిసి అధ్యక్షుడి నామినేషన్ సందర్భంగా కామారెడ్డిలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీర్యాలీ నిర్వహించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నామినేషన్ వేశారు. ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి విఆర్వో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలు సమర్పించారు. మెదక్‌జిల్లా నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. నర్సాపూర్‌లో రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి అభివృద్ధి కొనసాగాలంటే కారుకు ఓటేయాలని కోరారు.యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న గొంగిడి సునీత... ఆలేరులో బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దాస్యం వినయ్‌భాస్కర్... వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామపత్రాలు దాఖలు చేశారు. గద్వాలలో బిఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి సరిత నామినేషన్లు వేశారు. రంగారెడ్డిజిల్లా మహేశ్వరం అభ్యర్థి మంత్రిసబితాఇంద్రారెడ్డి నామినేషన్ సందర్భంగా భారీర్యాలీ నిర్వహించారు. ఖర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన సబిత,తీగల కృష్ణారెడ్డితో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ క్రమంలో ట్రాఫిక్‌లో చిక్కుకున్న మంత్రిప్రచారరథం దిగి వాహనాలను మళ్లించారు.నామినేషన్ గడువు ముగుస్తుండటంతో ఆమె వ్యక్తిగత సిబ్బంది దాఖలుచేశారు. సూర్యాపేటజిల్లా హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్‌నేతఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా మందుల సామేలు,కామారెడ్డి జిల్లా బాన్సువాడలో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి నామినేషన్ వేశారు.నల్లగొండ జిల్లా చండూరులో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థికోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నామినేషన్‌వేశారు. సనత్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థికోట నీలిమ నామినేషన్ సందర్భంగా మోండా మార్కెట్‌నుంచి సికింద్రాబాద్ మున్సిపల్ కార్యాలయంవరకు కాంగ్రెస్‌శ్రేణులు ర్యాలీ నిర్వహించారు.కొత్తగూడెం కాంగ్రెస్ టికెట్ దక్కకపోవటంతో ఆ పార్టీనేత జలగం వెంకట్‌రావుఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్‌నుంచి నామినేషన్ వేస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి నామినేషన్ సందర్భంగా పట్టణంలో ఆపార్టీ కార్యకర్తలు భారీర్యాలీ నిర్వహించారు. శుక్రవారంనాడు బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ సిఎం కెసిఆర్ ఉదయంగజ్వేల్‌లో, మధ్యాహ్నం కామారెడ్డిలో నామినేషన్లు దాఖలు చేశారు.గజ్వేల్‌లో రెండుసెట్ల నామినేషన్లనుఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.కామారెడ్డిలో ఆర్డీవో కార్యాలయంలో కెసిఆర్ నామినేషన్ వేశారు. గురువారం ఉదయం సిరిసిల్లా జిల్లాకువ వెళ్లి సిరిసిల్ల అభ్యర్థిగా రాష్ట్రమంత్రి కెటిఆర్ నామినేషన్ దాఖలు చేశారు. సనత్‌నగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జిహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఎల్బీనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జీహెచ్ఎంసీ ఈస్ట్‌జోన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలుచేశారు.సిద్ధిపేట బిఆర్ఎస్ అభ్యర్థిమంత్రి హరీశ్‌రావు నామినేషన్‌వేశారు.విద్యుత్‌శాఖ మంత్రిజగదీశ్‌రెడ్డిసూర్యాపేటలో నామినేషన్ వేశారు.నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నామినేషన్‌వేశారు.ఇటీవల ఎన్నికల ప్రచారంలో దుబ్బాక కత్తిపోటుకుగురై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు మంత్రి హరీశ్‌రావు సిద్ధిపేటలో నామినేషన్ దాఖలు చేశారు. ●

# సీట్ల కీచులాట!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలలో గెలుపు–ఓటమి సహజమే అయినా కొన్ని గెలుపులు, కొన్ని ఓటములు కొత్త వివాదాలను సృష్టిస్తుంటాయి. ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అనే తూకం వేయడంలో ఈ వివాదాలే ప్రధానపాత్ర పోషిస్తుంటాయి. మహారాష్ట్రలో గతవారం జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలను చూస్తే అదే అభిప్రాయం కలుగుతుంది. ఎవరు గెలిచారు, ఎవరు ఓడారు అనేది పక్కన పెట్టి ఎవరికెన్ని సీట్లు వచ్చాయనే విషయంపై అక్కడ తగాదా నడుస్తోంది. అధికారులు చెప్పే మాటలను కూడా పట్టించుకోకుండా ఆయా పార్టీలు సవాళ్లు విసురుకోవడం ఆశ్చర్యం కలిగించే అంశం. సాధారణంగా ఏ పార్టీ బలం ఎంత? అని ప్రశ్నించుకున్నప్పుడు ఆ పార్టీలకు వచ్చిన సీట్లనే ప్రమాణంగా తీసుకొంటారు. ఓట్ల శాతం కంటె సీట్ల సంఖ్యకే ప్రాధాన్యమిస్తారు. ఒక్కొక్కసారి ఓట్ల శాతం అధికంగా కనిపించినా సీట్లు తక్కువగా వస్తాయి. ఓట్లశాతం తక్కువగా ఉన్నా సీట్లు అధికంగా రావడం కూడా ఒక్కొక్కసారి కనిపిస్తుంది. కానీ రెండుపార్టీలు ఒకే విధంగా ఒకే రకమైన ఓట్లు, సీట్లు పేర్కొనడంతో మహారాష్ట్రలో ఇప్పుడదో వివాదంగా మారింది. గతవారం జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో బిజెపి నాయకత్వంలోని 'మహా యుతి కూటమి' కాంగ్రెస్ నాయకత్వంలోని 'మహావికాస్ అఘడి' (ఎంవిఎ) ప్రధానంగా తలపడ్డాయి. మొత్తం 2359 గ్రామపంచాయతి సీట్లలో ఎంవైఎకు 1,138 రాగా, ఎంవిఎకు 1,312 సీట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అంటే మహా యుతికూటమి కంటె ఎంవిఎకు 174 సీట్లు ఎక్కువగా వచ్చాయన్న మాట. ఈ లెక్కల ప్రకారం కాంగ్రెస్ నాయకత్వంలోని ఎంవైఏదే మెజారిటీ అని చెప్పాలి. కానీ ఎక్కువ స్థానాలు లభించిన పార్టీగా కాంగ్రెస్ కంటె బిజెపి ముందు ఉండడంతో విజయం తమదే అని ఆ కూటమి ప్రకటించుకొంటోంది. బిజెపికి 743 సీట్లు రాగా కాంగ్రెస్‌కు 721 మాత్రమే వచ్చాయి. అయితే కూటమిగా కాంగ్రెస్ నాయకత్వంలోని ఎంవిఎకు వచ్చిన సీట్లే ఎక్కువ. దానితో ఇదొక కొత్త వివాదంగా మారింది. ముఖ్యమంత్రి షిండే నాయకత్వంలోని మహా యుతి కూటమిలో బిజెపి, శివసేన (షిండే వర్గం), ఎన్‌సిపి (అజిత్ పవార్‌వర్గం), శివసేన (యు బిటి) ప్రధానంగా ఉన్నాయి. షిండే నాయకత్వంలోని కూటమిలో బిజెపికి 743 సీట్లు రాగా, శివసేనకు 240 సీట్లు, అజిత్ ఎన్‌సిపికి 371 సీట్లు లభించాయి. కానీ బిజెపి గ్రూపు కాంగ్రెస్ గ్రూపులోని వివిధ పార్టీలకు చాలా తక్కువగా ఓట్లు వచ్చాయని చెబుతోంది. ప్రభుత్వం వారి చేతుల్లో



ఏక్‌నాథ్ షిండే

ఉండడంతో వారు చెప్పిందే ఫైనల్‌గా భావించాలని కూడా ఆ నాయకులు భావించడం గమనించవలసిన అంశం. వారి లెక్కల ప్రకారం శివసేనకు 102 సీట్లు, కాంగ్రెస్‌కు 167 సీట్లు, పవార్ ఎన్‌సిపికి 178 సీట్లు మాత్రమే వచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఈ లెక్కలను కాంగ్రెస్ పూర్తిగా తిరస్కరిస్తోంది. ఈ ఎన్నికల ఫలితాలు చూస్తుంటే రెండు కూటములు కూడా తమకే ఆధిక్యమని ఎవరికి తోచినట్లు వారు ప్రకటించడం కనిపిస్తుంది. 15 నెలల క్రితం ఉద్ధవ్‌థాకరే నాయకత్వంలోని శివసేన–కాంగ్రెస్ కూటమి ప్రభుత్వాన్ని రెండుగా చీల్చినప్పుడు కొందరు ప్రాబల్యంగల ఎమ్మెల్యేలు షిండే వైపు రావడంతో థాకరే నాయకత్వంలోని శివసేన ఆ మేరకు బలహీనపడిందనే చెప్పాలి. ఆ చీలిక తర్వాత జరిగిన స్థానిక ఎన్నికలు ఇవే కావడంతో రెండు గ్రూపులు కూడా తమ సర్వశక్తులు సమీకరించి ఎన్నికల్లో తలపడ్డాయి. షిండే గ్రూపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనే డిమాండ్ కూడా ఎక్కువే ఉంది. ఆ విషయం సుప్రీం కోర్టుకు ఎక్కింది కూడా. దీనిపై సుప్రీంకోర్టు స్పీకర్ నిర్ణయానికి వదిలివేస్తూ, త్వరగా తగిన నిర్ణయం తీసుకోవాలంటూ సూచన చేసింది. కానీ స్పీకర్ ఇంత వరకు నిర్ణయం తీసుకొనకపోవడంతో అది కూడా వివాదంగా మారింది. ఏ క్షణంలోనైనా స్పీకర్ నిర్ణయం తీసుకొని షిండే గ్రూపు ఎమ్మెల్యేలపై వేటు వేస్తే ప్రభుత్వం పడిపోవడం ఖాయం. ఆ ప్రమాదం లేకుండా ఉండేందుకే అజిత్‌పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి గ్రూపును బిజెపి ఆకర్షించినట్లుగా కనిపిస్తుంది. అజిత్ గ్రూపు ఎంవైఎ కూటమిలోకి వచ్చినా గ్రామపంచాయతి ఎన్నికల్లో తగిన ప్రభావం చూపలేకపోయింది. కానీ ముఖ్యమంత్రి నాయకత్వంలోని శివసేన గ్రూపునకు కేవలం 102 సీట్లు మాత్రమే వచ్చాయి. కానీ అజిత్ శివసేనకు 371 సీట్లు రావడంతో తమ ఆధిక్యతను ఆ గ్రూపు బాహాటంగానే ప్రదర్శిస్తోంది. షిండే గ్రూపుపై అనర్హతవేటు పడితే అజిత్ శివసేన ఆ స్థానంలోకి రావచ్చని భావిస్తున్నారు. బిజెపి తర్వాత అజిత్ ఎన్‌సిపికే ఎక్కువ సీట్లు లభించినందున ముఖ్యమంత్రి అవకాశం కూడా ఆయనకే రావచ్చని తెలుస్తోంది. ఈ గ్రామపంచాయతి ఎన్నికలతో ఏ పార్టీ బలం ఏమిటో అందరికి అర్థమైంది గనుక త్వరలోనే పెను రాజకీయ మార్పులు సంభవించవచ్చని కూడా పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ఎలాంటి ప్రచారం చేసినా ఆధిక్యత తమదేనని, పంచాయతి ఎన్నికలలో వచ్చిన ఫలితాలే త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కనిపిస్తాయనీ బిజెపి నేతలు అంటున్నారు. బిజెపి తప్పుడు లెక్కలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసగిస్తున్నదనీ, ఆధిక్యత తమదేనని పిసిసి చీఫ్ నానాపటోల్ చెబుతున్నారు. ఫలితాలు వివాదాస్పదమైతే ప్రజలు సందిగ్ధానికి గురవుతారు గనుక, ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి అసలు గణాంకాలు వెల్లడి చేయవలసి ఉంది. ఎంవిఎ, ఎంవైఎ మధ్య ఉన్నపోరు అందరికి తెలిసినదే అయినా, ఈ విధమైన తగాదా మాత్రం అభిలషణీయం కాదని గ్రహించాలి. ●

# కొంత ఊరట!

ఇజ్రాయెల్

**గన్ని మోహన్**

పశ్చిమాసియాలో హమాస్–ఇజ్రాయెల్ మధ్య సాగుతున్న పోరు ప్రాంతీయ యుద్ధంగా పరిణమించకుండా ఆపలేమా? అమెరికాసహా పలు అగ్రరాజ్యాలు ప్రస్తుతం అహరహం ఈఅంశం మీదనే దృష్టిని కేంద్రీకరించాయి. అయితే ఈ యుద్ధాన్ని ఆపగలిగిన 'కీ' ఇప్పుడు హమాస్ వద్ద లేదు.నెతన్యాహు వద్దనే ఉంది. ఇప్పుడు వెనక్కి తగ్గితే, తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే ఒక్క ఆలోచనతోనే ఆయన ఈ యుద్ధాన్ని కొనసాగిస్తున్నట్లుగా కనిపిస్తుంది. నెల రోజుల క్రితం గాజామిలిటెంట్ల 'హమాస్' యుద్ధాన్ని ప్రారంభించిన నాటిపరిస్థితి వేరు, ఇప్పటి తీవ్రరూపం దాల్చిన పరిస్థితి వేరు. హమాస్, ఇజ్రాయెల్ దళాలు పోరును తీవ్రం చేసిన సమయంలోనే అంటే మూడు వారాల కిందట అగ్రరాజ్యాలు పూనుకొనిమధ్యవర్తిత్వం వహించి ఉంటే ఇంతటి హింసాత్మక పరిస్థితులు ఏర్పడి ఉండేవికాదేమో అనిపిస్తుంది.అమెరికా, బ్రిటన్ చైనా, రష్యా తొలుత చోద్యం చూశాయి. తర్వాత రెండు వైపులా ఎగదోశాయి. ఇప్పుడు విచారించి ప్రయోజనం లేదని తెలియడంతో నష్టనివారణ చర్యలు ఆలోచిస్తున్నాయి.అయితే ఇప్పటికైనా మించిపోయింది లేదనే చెప్పాలి.జరగవలసిన అపారనష్టం జరిగిపోయింది.ఉభయ ప్రాంతాల్లోను ఎక్కడ చూసినా రక్తపు టేరులే, శిధిల భవనాలే. అందుకే కాబోలు! అమెరికా గతవారం కాస్తముందుకువచ్చి రోజుకు నాలుగు గంటలపాటు కాల్పుల విరమణ పాటించేలా ఇజ్రాయెల్‌ను ఒప్పించింది. వైట్‌హౌస్ ప్రతినిధి జాన్‌కిర్బి ఒకప్రకటన చేస్తూ రోజూ కొద్దిసేపు కాల్పులకు విరామం ఇవ్వడానికి నెతన్యాహు అంగీకరించారనీ,ఇది ఒక శుభసూచకమనీ అనడం గాజాప్రాంతీయులకు ఊరట కలిగించిందనే చెప్పాలి. అయితే ఈ ఒప్పందం అమలు జరుగుతుందా? అన్నది సందేహమే. ఎందుకంటే కిర్బి ఆ ప్రకటన చేసిన కొద్ది గంటలలోనే నెతన్యాహు ప్రతినిధి మరో ప్రకటన చేస్తూ తమసైన్యం నియంత్రణ పాటించాలంటే హమాస్ మిలిటెంట్లు ముందుగా బందీలందరిని విడుదల చేయాలని షరతు విధించారు. దీనిపై హమాస్ ప్రతిస్పందిస్తూ ఇజ్రాయెల్ వద్ద ఉన్న తమ బందీలను ముందుగా విడుదల చేయాలంటూ షరతు పెట్టారు.ఇప్పుడు విషయం బందీలవైపు వెళ్ల, కాల్పుల విరమణ పక్కకుమళ్లింది.ఈ పరిస్థితిలో పశ్చిమాసియాలో శాంతిగంటలు మోగుతాయా?అనే సందేహం కలుగుతోంది. ఉత్తర గాజాప్రాంతాన్ని ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే తమఅధీనంలోకి తీసుకొనడంతో,అక్కడఇంకా బతికి ఉన్నపౌరులు దక్షిణ గాజావైపు తరలిపోతున్నారు. నిజానికి అక్కడ కూడా సురక్షిత పరిస్థితి ఏమీ లేదు. ఉత్తరగాజాలో 80శాతం ఇళ్లు బాంబుదాడుల్లో నేలమట్టమైతే, దక్షిణ గాజాలో 45శాతం దాకా ధ్వంసమయ్యాయి.ఐక్యరాజ్యసమితి హ్యూమానిటేరియన్ కార్యాలయం ఉత్తర గాజాను 'భూమిపై నరకం'గా అభివర్ణించిందంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉన్నదో అర్థమవుతుంది. 'విరామం' ఇచ్చిన సమయంలో పౌరులు దక్షిణ ప్రాంతానికి తరలిపోవచ్చనీ, బాంబుదాడులు ఆ సమయంలోజరగవనీ ఇజ్రాయెల్ అధికారులు ప్రకటించినప్పటికి, అది సక్రమంగా అమలు జరగడం లేదనే యుఎన్ అధికారులు పేర్కొంటున్నారు.పౌరులు దక్షిణ గాజాకు ప్రాణాలు అరచేతపెట్టుకొని పరుగులిడుతుండగా గత ఐదురోజుల్లో మూడుసార్లు బాంబులు పడ్డాయనీ,'విరామ' సమయంలో కూడా కొన్నిడజన్ల మంది మరణించారనీ వారుఅంటున్నారు. ఇక శిధిలాల కింద ఎన్నివేల మందిఉన్నారో అంతుచిక్కడంలేదు.అమెరికా మధ్యవర్తిత్వంలో కుదిరిన ఈ ఒప్పందం సరిగా అమలవుతున్నదో లేదో పర్యవేక్షించేవారు లేరు. అమెరికా ఒకసారి అటు,మరోసారి ఇటు మాట్లాడుతూ ఇజ్రాయెల్‌ను నొప్పించకుండా తప్పించుకొంటోంది. ఇది అదనుగా ఇరుగు పొరుగు దేశాల్లో మరికొన్ని మిలిటెంట్ గ్రూప్‌లు రెచ్చిపోవడం తాజాగా గమనించవలసిన అంశం. లెబనాన్ కేంద్రంగా పనిచేస్తున్న మరో కీలక ఉగ్రసంస్థ హెజ్బుల్లా హమాస్ ఇజ్రాయెల్ సమరంలో తలదూర్చి కొత్త సమస్యలు సృష్టిస్తోంది. హమాస్‌కు మద్దతునిస్తున్నట్లుగా కనిపిస్తూ హెజ్బుల్లా రెచ్చిపోవడంతో ఇజ్రాయెల్ తన దళాలను లెబనాన్‌వైపు కూడా నడుపుతోంది.ఇరాన్ మద్దతుతో పనిచేస్తున్న హెజ్బుల్లా దళాలు ఇజ్రాయెల్‌లోకి కూడా ప్రవేశిస్తున్నాయి. సరిహద్దుల వద్ద జరిగిన పోరులో గత నాలుగు రోజుల్లో 60మంది మరణించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా సిరియాలోని మరోమిలిటెంట్ సంస్థతో కూడా ఇజ్రాయెల్ దళాలు పోరాడుతున్నాయి. ఇలా యుద్ధాన్ని పెంచుకుంటూవెళ్తే అదిప్రాంతీయ యుద్ధంగాను, ఇంకా ముదిరితే ప్రపంచ యుద్ధంగా కూడా మారే ప్రమాదం కనిపిస్తోంది. రోజుకు నాలుగు గంటలు గాక, మూడు నాలుగు రోజులు వరుసగా కాల్పుల విమరణ పాటిస్తే పరిస్థితులు చాలావరకు అదుపులోకి వస్తాయని ఐక్యరాజ్యసమితి సూచిస్తోంది కానీ, దానిని పట్టించుకునే వారేలేరు.హమాస్‌మిలిటెంట్లు, దానిపై ఇజ్రాయెల్ ప్రతీకారచర్యల వద్ద పాలస్తీనాలోని మిగిలిన సాధారణ పౌరులు 'ఇంకా ఎందుకు ఇక్కడ ఉన్నామా?అని విచారిస్తున్నారు. దౌత్యపరంగా పాలస్తీనా, ఇజ్రాయెల్ అధినేతలు ముఖాముఖి చర్చలు జరపడం ఒక్కటే దీనికి సరైనపరిష్కారం.కానీ ఆ దిశగా జరుగుతున్నప్రయత్నాలేవీలేవు.పాలస్తీనా అథారిటీ అధీనంలోఉన్న వెస్ట్ బ్యాంకులో గాజాను తిరిగివిలీనంచేసి మొత్తం ప్రాంతాన్ని అబ్బాస్‌పర్యవేక్షణలోకి తేవాలనే ప్రతిపాదనకూడా ఉంది. ఇజ్రాయెల్‌కు హమాస్‌పైనే ఆగ్రహం కానీ అబ్బాస్‌పై కాదు.అందువల్ల ఆ ప్రతిపాదనకార్యరూపంలోకి వస్తే యుద్ధవిరమణకు అవకాశం ఏర్పడుతుంది. కనీసం ఈదిశగానైనా నెతన్యాహు ఆలోచించి అందుకు ఓరూట్ మ్యాప్‌ను రూపొందిస్తే పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్యమళ్లీ శాంతియుత పరిస్థితులు ఏర్పడవచ్చు. ఏది ఏమైనా బంతి ప్రస్తుతం నెతన్యాహు చేతిలోనే ఉంది. ఆయన తలుచుకొంటే మిగిలిన పాలస్తీనీయులైన ప్రాణాలు దక్కించుకొంటారు. ●



బెంజిమెన్ నెతన్యాహు

# ఊపిరిని ఉరికంబమెక్కిస్తున్న వాయుకాలుష్యం



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచం వివిధ రంగాల్లో ఎంతగానో అభివృద్ధి చెందింది. సాంకేతిక పరిజ్ఞానం కొంగ్రొత్త పుంతలు తొక్కింది. సమాచార వ్యవస్థ విస్తృతంగా వ్యాప్తి చెందింది. విద్య, వైద్య ఆరోగ్యసదుపాయాలు అందరికీ అందుబాటులోకి వచ్చినా,వాటిని అందుకునే స్తోమత అందరికీ లేని మాట వాస్తవం. ముఖ్యంగా ప్రైవేట్ వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా, గగన కుసుమంలా మారిందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. వైద్యరంగంలో ఎన్ని విప్లవాత్మక మార్పులొచ్చినా,వైద్యం శాఖోపశాఖలుగా విస్తరించినా, ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రుల సంఖ్య గణనీయంగా పెరిగినా, పెరిగిన ఆస్పత్రులతోపాటు రోగాలు కూడాపెరిగి, ఆస్పత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి.ఆర్థిక స్తోమత లేని వారు అరకొర వైద్యంతో ఆయువును అనంతవాయువుల్లో కలిపేస్తున్నారు.అయితే రోగాల సంఖ్య పెరగడానికి కారణమేమిటి?రోగాలకు చికిత్స అందించడం ఒక ఎత్తయితే రోగాలకుమూలకారణం అన్వేషించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం మరొక ఎత్తు. ప్రస్తుత రోగాలకు కారణమైన పరిస్థితులు అధ్యయనం చేసి, విశ్లేషిస్తే సకల సమస్యలకు వివిధ రోగాలకు మూలకారణం 'కాలుష్యం' అని అర్థమవుతుంది.ఇకనైనా మేల్కొనాలి. పర్యావరణ హితాన్ని కాంక్షించాలి. పర్యావరణానికి సకల జీవరాశుల మనుగడకు అత్యంత ప్రధానం. అలాంటి ప్రధానమైన పర్యావరణాన్ని మానవ దుష్కృత్యాలతో, స్వార్థ ప్రయోజనాల కోసం ప్రమాదంలో పడేయడం కూర్చున్న చెట్టు కొమ్మను నరుక్కోవడమే.కాలుష్యం పర్యావరణాన్ని ఛిద్రం చేస్తున్నది. కాలుష్య కారకాలవలన అనారోగ్య సమస్యలుఏర్పడుతున్నాయి.వాయుకాలుష్యం, జలకాలుష్యం జనజీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.ముఖ్యంగా వాయుకాలుష్యం వలన అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్ వంటి వాయువులు వాతావరణంలో పరిమితిని దాటి పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతల పెరుగుదలకు కార్బన్ డై ఆక్సైడ్ ప్రధాన కారణమవుతున్నది. బొగ్గు, సహజ వాయువు, చమురు వంటి శిలాజ ఇంధనాల వలన వివిధ జీవ వ్యర్థ పదార్థాల వలన సిమెంట్ పరిశ్రమ, విద్యుత్ ఉత్పత్తివలన, రవాణాకు వినియోగిస్తున్న వాహనాల నుండి వెలువడుతున్న హానికరమైన పదార్థాల వలన గాలి కాలుష్యం పెరిగిపోతున్నది. మిథేన్ నైట్రస్ ఆక్సైడ్, హైడ్రోక్లోరో ఫ్లోరో కార్బన్స్, హైడ్రోఫ్లోరో కార్బన్స్ వంటి గ్రీన్‌హౌస్‌వాయువుల వలన వాతావరణంలో తీవ్ర పరిణామాలు సంభవిస్తున్నాయి.రిఫ్రిజరేటర్లు ఎయిర్ కండిషనర్ల నుండి వెలువడే ఫ్లోరినేటెడ్ వాయువుల అత్యంత శక్తివంతమైన హరిత గృహవాయువులు. ఇవి వాయుకాలుష్యకారకాలు. మానవ జీవితంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. పరిశ్రమల నుండి, శిలాజ ఇంధనాల నుండి వెలువడుతున్న రసాయన కారకాలు వాయుకాలుష్యానికి కారణభూతమవుతున్నాయి. ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బులు, గుండె సంబంధిత సమస్యలు, చర్మవ్యాధులు, కేన్సర్ వంటి రోగాలు, వాయుకాలుష్యం వలన తలెత్తుతున్నాయి.ఆస్తమా, బ్రోంకైంటీస్ వంటి వ్యాధులతో అనేక మంది బాధింపబడుతున్నారు.కేన్సర్ న్యుమేనియా వంటి వ్యాధులతో అనేక మంది నరకం చవిచూస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 99 శాతం మంది ప్రజలు వాయుకాలుష్య ప్రభావానికి గురవుతున్నారు. పరిసరాల వాయుకాలుష్యం వలన, గృహ సంబంధిత పరికరాల వలన వెలువడే హానికరమైన పదార్థాల వలన ప్రతియేటా ఆరున్నర మిలియన్ల మంది ప్రజలు అకాల మరణాలకు గురవుతున్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి.వర్తమానంలో ప్రజలు దుమ్ము ధూళి, వాహనాల నుండి వెలువడే కర్బన ఉద్గారాలు, జీవ వ్యర్థాలతో కలుషితమైన గాలిని పీల్చుకుని పలు అనారోగ్య సమస్యల బారినపడి, భవిష్యత్తును తలచుకుని భీతిల్లుతున్నారు. సహజ సిద్ధమైన జీవన విధానాన్ని వదలి, పలు రకాల ఇంధన వనరులను ఉపయోగిస్తూ ప్రపంచాన్ని ముందుకు తీసుకుపోతున్నామని భ్రమించిన మనకు ప్రస్తుత కాలుష్యపరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి.కాలుష్యానికి కేరాఫ్‌అడ్రస్‌గా మారినపెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాధారిత వాహనాలు వెలువరించే కలుషితాల వలన మనం పీల్చేగాలి స్వచ్ఛత కోల్పోయి విషతుల్యంగా మా



రింది. కనీసం దశాబ్దకాలం ముందైనా ప్రపంచం మేల్కొని ఉంటే ప్రస్తుతం నెలకొంటున్న అవాంఛనీయ వాయుకాలుష్య పరిణామాలకు ఆస్కారం ఉండేది కాదు.పర్యావరణ సంబంధిత సమస్యలే కాకుండా తరిగిపోతున్న సాంప్రదాయ ఇంధన నిక్షేపాలనుకాపాడుకుని ఉండేవారం. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో పయనించాలన్నా, అందరికీ ఉపాధి అవకాశాలు కావాలన్నా మనకు ఆయా దేశాల్లో పారిశ్రామిక,సాంకేతిక,రవాణా వ్యవసాయ సేవారంగాల్లో విప్లవాత్మక మార్పులు రావాలి. ప్రతీరంగాన్ని ముందుకు నడిపించడానికి ఇంధనం అవసరం.ఇంధన వనరులపైనే మన అవసరాలన్నీ ఆధారపడి ఉన్నాయి.ఈ అవసరాలను గుర్తించే మన శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు జరిపి మనకు విభిన్నరకాలైన ఇంధన వనరులను వినియోగంలోకి తెచ్చారు.వారి పరిశోధనల పర్యవసానమే అన్నిరంగాలు ముందంజలో దూసుకుపోతున్నాయి. రవాణా రంగం రకరకాలుగా మార్పులు చెంది ప్రజలకు చేరవయింది. ఒకటేమిటి సర్వవ్యవస్థలు ఇంధనం మీదనే నడుస్తున్నాయి. అయితే ఇలాంటి ఇంధనాల వాడకంవలన మనం పీల్చేగాలి విషతుల్యమై, నరకాన్ని చవిచూపిస్తున్నది.దీపావళి పండుగ సమయంలో మనం ఆనందంగా కాల్చేక్రాకర్స్ ప్రభావం మనఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపిస్తుంది. దీపావళి ఆనందం ఆ ఒక్క రోజుకే పరిమితమైనా క్రాకర్స్ కాల్చడం వలన ఏర్పడి వాయు కాలుష్య ప్రభావం చాలా రోజులవరకు ఉంటుంది.ప్రాణాధారిత వాయువు క్రాకర్స్ పొగలతో ప్రాణాంతకంగా మారుతుంది. క్రాకర్స్ వినియోగం అనంతరం వాటి అవశేషాల వలన ఏర్పడే విషప్రభావం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.టాపాసులు కాల్చడం వలనవాయుకాలుష్యం, శబ్ధకాలుష్యం విపరీతమైన ప్రభావానికి గురిచేస్తున్నది. బాణాసంచా కాల్చడంవలన గాలి నాణ్యత తగ్గిపోవడం గమనించాలి. శ్వాసకోశ వ్యాధులకు ఊతమిస్తున్న టపాసులు,క్రాకర్స్‌ల విషయంలో ప్రభుత్వాలు విధించే నియమ నిబంధనలు పాటించడం వలనకాలుష్యాన్ని కొంతవరకు తగ్గించవచ్చు.డబ్ల్యుహెచ్ఓ అంచనాల ప్రకారం భారతదేశంలో యేటా1.2మిలియన్ల మంది ప్రజలు మృత్యువాతపడుతున్నారు. 2022వ సంవత్సరపు గణాంకాల ప్రకారం భారతదేశం అత్యంతకాలుష్యం గల ప్రపంచ నగరాల్లో 8వస్థానం ఆక్రమించింది. అంతకుముందు సంవత్సరంతో పోల్చి చూస్తే భారతీయ నగరాల్లో కాలుష్యం కొంతమేర మెరుగైనట్లు ఫలితాలు సూచిస్తున్నా, వాయుకాలుష్య ప్రభావం గణనీయంగా తగ్గించవలసిన అవసరం ఏర్పడింది. ప్రపంచం లోని 131దేశాల్లో వాయుకాలుష్యానికి సంబంధించిన సర్వే నిర్వహించగా, గాలి నాణ్యతా ప్రమాణం లోపించడంవలన సుమారు 20లక్షల మంది మరణించినట్లు తెలుస్తున్నది.పాకిస్థాన్‌లోని లాహోర్ వాయుకాలుష్యంలో మొదటిస్థానం, చైనాలోని హోటన్ నగరం రెండవస్థానం ఆక్రమించాయి.ప్రపంచంలోని 100అత్యంత కాలుష్యనగరాల్లో 65 నగరాలు భారతదేశానికి సంబంధించినవి కావడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం ఢిల్లీనగరాన్ని చుట్టుముట్టిన వాయుకాలుష్యం వలన ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం తీవ్రరూపం దాల్చడానికి హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలను విరివిగా దగ్ధంచేయడమే ప్రధాన కారణం. కర్బనఉద్గారాల వలనఏర్పడిన ఈ పరిస్థితులు చక్కబడాలంటే మేఘమథనమే సరైన చర్యగా ఢిల్లీప్రభుత్వం భావించింది. ఇందుకోసం కాన్పూర్ ఐఐటిబృందం ఢిల్లీలో తలెత్తిన కాలుష్య సమస్య నియంత్రణ కోసం కృషి చేస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లోని వివిధ నగరాలకుచెందిన ప్రజలు కూడా గాలిలో నాణ్యత లేకపోవడంవలన వాయుకాలుష్యానికి గురై అనేకఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊపిరి పీల్చుకోవడంలో నానా ఇబ్బందులుపడుతూ, శ్వాసకోశ సంబంధమైన రోగాలతో సతమతమవుతూ, వాయుకాలుష్యంతో శాపగ్రస్తుల్లా జీవితం గడుపుతున్న జనజీవితాలకు స్వాంతన లభించేదెప్పుడు?మిజోరం రాజధాని ఐజ్వాల్ అత్యంత స్వచ్ఛమైన వాయువుతో కాలుష్యరహిత నగరంగా పేరొందింది. భారతదేశంలో ఢిల్లీగ్రేటర్ నోయిడా,ఫరీదాబాద్‌లు తీవ్రమైనవాయుకాలుష్య పీడితనగరాలుగా పరిగణించబడగా, కర్ణాటకలోని కొన్ని నగరాలు వాయుకాలుష్యానికి దూరంగా ఉన్నాయి.మనం ఇప్పటివరకు పరిశుభ్రమైన తాగునీరు ను కొనుక్కోవడం చూశాం.అయితే ఇదే తరహాలో మనం పీల్చేగాలిని కూడా కొనే రోజులు దాపురిస్తున్నాయి. ఇప్పటికే కొన్నిదేశాల్లో స్వచ్ఛమైన గాలిని సీసాల్లో నింపి విక్రయిస్తున్న విషయం వాస్తవం.ఇలాంటి పరిస్థితులకు ఆదిలోనే అడ్డుకట్టవేయాలి.వాయుకాలుష్యాన్ని అరికట్టే విషయంలో ప్రణాళికబద్ధంగా పనిచేయాలి. సాంప్రదాయ బద్ధంగా ఉపయోగించే బాణాసంచాకు బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలి.కౌన్సిల్ ఆఫ్ సైంటి ఫిక్ అండఇండస్ట్రియల్ రీసెర్చ్ వారి సూచనలతో గ్రీన్ క్రాకర్స్‌ను వినియోగించడం ద్వారా వాయుకాలుష్యాన్ని కొంతవరకు నిలువరించవచ్చు. ●

12-11Pg5exHNWMJQE:Layout 1 1/1/02 6:53 AM Page 1



# గాజాలో ఇజ్రాయెల్ దాడులు ఉధృతం

## మరో ఇద్దరు హమాస్ కీలక కమాండర్లు హతం



**జెరూసలేం, నవంబరు 11:** గాజాలో దాడులను కొనసాగిస్తోన్న ఇజ్రాయెల్ సైన్యం తాజాగా మరో ఉగ్రవాదుల స్థావరంపై దాడి చేసింది. ఈ దాడుల్లో గతనెల 7న ఇజ్రాయెల్‌పై దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు హతమయ్యారు. హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం గాజాలో భీకర దాడులకు పాల్పడుతోంది. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7 నాటి దాడుల్లో పాల్గొన్న హమాస్ నక్బా యూనిట్ లోని ఉగ్రవాదుల్ని ఇజ్రాయెల్ రక్షణ దళం హతమార్చింది. మృతి చెందిన వారిలో నక్బా యూనిట్ కమాండర్ అహ్మద్ మూసా, పశ్చిమ జబాలియా లోని ఉగ్రవాదుల బృందానికి కమాండర్‌గా వ్యవహరిస్తున్న ఒమర్ అల్హంది ఉన్నట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. ఇజ్రాయెల్ నిఘా విభాగం దిశానిర్దేశంతో ఈ దాడులు చేసినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్‌పై దాడికి సిద్ధమవుతోన్న 19 మంది ఉగ్రవాదులపై శుక్రవారం రాత్రి ఐడిఎఫ్‌కు చెందిన 252వ డివిజన్ సైనిక బృందం దాడి చేసింది. అలాగే, సముద్ర తీరంలో 20 రాకెట్ లాంచర్లున్న కంటైనర్‌ను తమ 401వ ఆర్మోర్డ్ బ్రిగేడ్ కంబాట్ యూనిట్ గుర్తించి, ధ్వంసం చేసినట్లు ఐడిఎఫ్ పేర్కొంది.

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం కారణంగా గాజా స్ట్రిప్‌లో ఆరోగ్యవ్యవస్థ కుప్పకూలుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తంచేసింది. అక్కడి 36 ఆస్పత్రులు నిరుపయోగంగా మారాయని వెల్లడించింది. ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అథనామ్ ఐరాస భద్రతా మండలిలో మాట్లాడుతూ గాజాలో పరిస్థితుల్ని వివరించారు. 'క్షతగాత్రులు, రోగులతో ఆస్పత్రుల కారిడార్లు నిండిపోతున్నాయి. శవాగారాల్లోకి మృతదేహాలు వస్తూనేఉన్నాయి. అనస్థీషియా లేకుండా శస్త్రచికిత్సలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. నిరాశ్రయులైన వేలాది మంది ఆస్పత్రుల్లో ఆశ్రయం పొందుతున్నారు. అక్కడి ఆరోగ్య వ్యవస్థ మొత్తం కుప్పకూలిపోతోంది. ప్రస్తుతం ఏదో ఒకవిధంగా గాజాలోని ప్రజల ప్రాణాలు కాపాడేందుకు అవసరమైన సాయాన్ని కొనసాగిస్తున్నాయి' అని టెడ్రోస్ తెలిపారు.

**గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అంధకారమయం**

గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అల్ షిఫా వద్ద ఇజ్రాయెల్ హమాస్ మధ్య భీకర పోరు సాగుతోంది. దీంతో ఆస్పత్రిలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయి రోగులు అవస్థలు పడుతున్నారు. ఉత్తర గాజాలో భీకరంగా భూతల దాడులు సాగిస్తున్న ఇజ్రాయెల్ దళాలు.. ఈ ప్రాంతంలోని అతిపెద్ద అల్ షిఫా ఆస్పత్రిని చుట్టుముట్టాయి. హాస్పిటల్‌వద్ద హమాస్ ఉగ్రవాదులతో ఐడిఎఫ్ తీవ్రంగా పోరాడుతోంది. బాంబులతో విరుచుకుపడుతోంది. దీంతో అల్‌షిఫాఆస్పత్రి అంధకారంలో చిక్కుకుపోయిందని వైద్యులు వెల్లడించారు. ఇంధనంలేక చివరిజనరేటర్ కూడా నిలిచిపోవడంతో ఓ పసికందు సహా ఐదుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఈ ఆస్పత్రివద్ద వేలమంది పౌరులున్నారు. హమాస్ ప్రధాన కమాండ్‌సెంటర్ ఈ ఆస్పత్రి కింద ఉందని, దానిని గుర్తించామని ఇజ్రాయెల్ సైన్యం ఇటీవల వెల్లడించింది. ఇక్కడ సామాన్య పౌరులను హమాస్ మానవ కవచాలుగా వాడుకుంటోందని ఆరోపించింది. ఈ క్రమంలోనే ఆస్పత్రివద్ద దాడులను మరింత పెంచింది. 'ప్రస్తుతం ఇక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మెడికల్ పరికరాలు కూడా అందుబాటులో లేవు. రోగులు, ముఖ్యంగా ఇంటెన్సివ్ కేర్‌లోఉన్నవారు ఒక్కొక్కరుగా ప్రాణాలు విడుస్తున్నారు.'అని అల్ షిఫాఆస్పత్రి డైరెక్టర్ మహ్మద్ అబు సెల్మియా ఫోన్‌లోచెప్పినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇంధనం లేకపోవ డంతో చివరి జనరేటర్ కూడా పనిచేయడం ఆగిపోయింది. దీంతో ఐసియులో ఉన్న ఐదుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని అబ్బాస్ తెలిపారు.

# మా కుటుంబంలో 68 మందిని కోల్పోయా

## పాలస్తీనా శరణార్థి ఆవేదన

**మసాచుసెట్స్, నవంబరు 11 :** హమాస్ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు గాజాలో ఇజ్రాయెల్ దళాలు జరుపుతున్న భీకర దాడుల్లో వేలాది మంది పాలస్తీయులు ప్రాణాలు కోల్పోవడం ప్రపంచవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఈ దాడుల్లో తాను 68 మంది కుటుంబ సభ్యులను కోల్పోయానని అగ్రరాజ్యంలో శరణార్థిగా ఉన్న ఓ పాలస్తీనా మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. గాజలో కాల్పుల విరమణ జరిగేలా చూడాలని మసాచుసెట్‌ససేనేటర్ ఎలిజబెత్ వారెన్ ముందు విలపించారు. మసాచుసెట్స్ సెనేటర్ ఎలిజబెత్ ఇటీవల బాస్టన్‌లోని ఓ రెస్టారెంట్‌కు వెళ్లారు. అక్కడ సెనెటర్‌ను గుర్తించిన ఓ మహిళ ఆమె వద్దకు వెళ్లి తాను పాలస్తీనా శరణార్థినంటూ పరిచయం చేసుకున్నారు. ఆ తర్వాత గాజాలో నెలకొన్న పరిస్థితి గురించి ఎలిజబెత్‌కు వివరించే ప్రయత్నం చేశారు. నేను గాజా నుంచి వచ్చిన శరణార్థిని మీ ప్రాంతంలోనే ఉంటున్నా. గత మూడు వారాలుగా జరుగుతున్న ఇజ్రాయెల్-హమాస్ పోరులో మా కుటుంబానికి చెందిన 68 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ యుద్ధం ఆగేవరకు ఇంకా ఎంత మంది చనిపోతారో తెలియదు. కాల్పుల విరమణ కోసం మీరు పిలుపు నివ్వడానికి ఇంకా మా కుటుంబంలో ఎన్ని ప్రాణాలు పోవాలి? అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాస్టన్‌లో పాలస్తీనా సంతతివారు అధికంగా ఉన్నారు. ఇటీవల కూడా సెనెటర్ ఎలిజబెత్ హాజరైన ఓ కార్యక్రమం వద్ద పాలస్తీనాకు మద్దతుగా కొందరు నిరసన వ్యక్తం చేశారు. గాజాలో కాల్పుల విరమణ జరిగేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో సామాన్యపౌరులు మరణించడంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మానవతా దృక్పథంతో గాజాలో కాల్పుల విరమణకు నిర్ణయం తీసుకోవాలని ఇజ్రాయెల్‌ను పలు దేశాలు అభ్యర్థిస్తున్నాయి. అయితే, ఇజ్రాయెల్ మాత్రం కాల్పుల విరమణ ప్రసక్తే లేదని తేల్చి చెబుతోంది. హమాస్ వదనద ఉన్న బందీలను విడిచిపెట్టేదాకా ఈ దాడులు ఆగబోవని ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలో అడుగుపెట్టిన ఇజ్రాయెల్ దళాలు.. భీకరంగా భూతలదాడులు చేస్తున్నాయి. హమాస్ సొరంగాలను లక్షనయంగా దాడులకు పాల్పడుతున్నాయి.

## సిసోడియాకు ఆరు గంటల బెయిలు

### భార్యను చూసి తిరిగి జైలుకు వెళ్లిన ఆప్ నేత

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఎనిమిది నెలలుగా తీహార్ జైల్లో వున్న ఆప్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా శనివారం ఆరు గంటల బెయిలుపై విడుదలయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన సతీమణి సీమను చూసేందుకు అనుమతించాలని సిసోడియా దాఖలు చేసిన పిటిషన్‌ను పరిగణలోకి తీసుకున్న ఢిల్లీ సిటీ కోర్టు ఆయనకు ఆరు గంటల పాటు ఇంటికి వెళ్లేందుకు తన భార్యను చూసేందుకు ప్రత్యేకంగా అనుమతిని ఇచ్చింది. పోలీసు బందోబస్తుతో సిసోడియాను ఆయన ఇంటికి తీసుకువెళ్లి ఆరు గంటల తరువాత తిరిగి తీహార్ జైలుకు తరలించాలని కోర్టు ఆదేశించింది. దీంతో తీహార్ జైలు అధికారులు శనివారం ఉదయం పది గంటల సమయంలో సిసోడియాను జైలు నుంచి బందోబస్తుతో ఆయన ఇంటికి తరలించారు. అనంతరం ఆయన తన భార్య సీమను పరామర్శించి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంట్లో వున్న తరువాత తిరిగి జైలు అధికారులతో కలిసి జైలుకు వెళ్లారు. గత ఫిబ్రవరి నెల నుంచి సిసోడియా తీహార్ జైల్లో రిమాండు ఖైదీగా వుండడం తెలిసిందే. సిసోడియా జైలుకు వెళ్లాక ఆయనభార్య ఆ రోగ్యం క్షీణించింది. గతంలో తన భార్యనుచూసేందుకు కోర్టు అవకాశం ఇచ్చినా సమయం కుదరక పోవడంతో వీలుకాలేదు.

# 14 గంటల్లో 800 భూ ప్రకంపనలు!

## ద్వీపదేశం ఐస్‌ల్యాండ్‌లో ఎమర్జెన్సీ ప్రకటన



**ఐస్‌ల్యాండ్, నవంబరు 11:** మన ప్రపంచ చరిత్రలో ఎన్నో విపత్తులు సంభవించాయి. భారీ భూకంపాలు, ప్రళయాలువంటివి చాలా చోటుచేసుకున్నాయి. కానీ, కేవలం 14 గంటల వ్యవధిలోనే 800 భూకంపాలు సంభవించడాన్ని ఎప్పుడైనాచూశారా? ఈ విపత్కర పరిణామం ఐరోపాకు చెందిన ద్వీప దేశం ఐస్‌లాండ్‌లో వెలుగుచూసింది. ఉదయం నుంచి సాయంత్రంవరకు వరుస భూప్రకంపనల కారణంగా ఆ ప్రాంతం వణికిపోయింది. ఈ దెబ్బకు ఎంతో ఆస్తినష్టం జరిగింది. దీంతో.. మరో దారి లేక ఆదేశం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. తొలుత శుక్రవారం తెల్లవారుజామున ఐస్‌లాండ్‌లో భూమి కంపించింది. ఇక అప్పటి నుంచి ఈ ప్రకంపనాల పర్వం కొనసాగింది. శుక్రవారం సాయంత్రం రాజధాని నగరం రెక్జావిక్‌కు 40 కిలోమీటర్ల దూరంలో రెండు బలమైన ప్రకంపనలు సంభించాయి. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంపాల తీవ్రత 5.2గా నమోదైంది. ఈ దెబ్బకు రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాంతో.. అధికారులు ఆ ప్రాంతంలో రాకపోకల్ని నిలిపివేశారు. ఈ నేపథ్యంలోనే.. 'జాతీయ పోలీసు చీఫ్ పౌర రక్షణ కోసం అత్యవసర పరిస్థితిని ప్రకటించారు' అని సివిల్ ప్రొటెక్షన్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాదు.. మరింత పెద్ద భూకంపాలు సంభవించే ప్రమాదం ఉందని, ఫలితంగా భారీవిస్ఫోటనానికి దారి తీయొచ్చని కూడా హెచ్చరించింది.

రానున్న రోజుల్లో అగ్నిపర్వత విస్ఫోటం సంభవించే ప్రమాదం ఉందని ఐస్‌లాండ్ వాతావరణ విభాగం కూడా అంచనా వేసింది. దాదాపు ఐదు కిలోమీటర్ల లోతులో శిలాద్రవం భూగర్భంలో పేరుకుపోయిందని, అది ఉపరితలం వైపు కదలడం ప్రారంభిస్తే, అగ్నిపర్వత విస్ఫోటనానికి దారితోయొచ్చని పేర్కొంది. అయితే.. శిలాద్రవం పైకి చేరడానికి రోజుల సమయం పడుతుందని, కాబట్టి ఆలోపే తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని సూచించింది. మరోవైపు.. గ్రిండావిక్ ప్రాంతంలోనూ భూకంపం రావడంతో.. అక్కడ నివసిస్తున్న 4 వేల మంది ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. పరిస్థితులు గంభీరంగా ఉన్నప్పటికీ.. ప్రజల ప్రాణాల్ని రక్షించాలన్న ఉద్దేశంతో అధికారులు తరలింపు కార్యక్రమం చేపట్టారు.

ఇదిలా ఉండగా.. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో ఉన్న ఈ ఐస్‌లాండ్‌లో భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటాలు చోటుచేసుకోవడం సాధారణమే. అక్కడ 33 క్రియాశీలక అగ్నిపర్వత వ్యవస్థలున్నాయి. 2010లో ఈ ద్వీపానికి దక్షిణాన ఉన్న ఐజాఫ్జల్లాజోకుల్‌లో అగ్నిపర్వతం వద్ద భారీ విస్ఫోటనం సంభవించడంతో.. 1,00,000 విమానాల్ని రద్దు చేశారు. దాంతో 10 మిలియన్‌ల మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. అక్టోబరు నెల ఇప్పటి దాకా (40 రోజులు) ఈ ద్వీప దేశంలో 24 వేల భూకంపాలు నమోదయ్యాయంటే.. అక్కడి పరిస్థితులేమిటో మీరే అర్థం చేసుకోండి. అయితే.. 14 గంటల వ్యవధిలో ఇలా 800 సార్లు భూప్రకంపనలు సంభవించడం మాత్రం ఇదే తొలిసారి.

# 51 ఘాట్‌లలో 24 లక్షల దీపాలు

## ప్రపంచ రికార్డుకు సిద్ధమైన అయోధ్య





**అయోధ్య, నవంబరు 11:** లక్షలాదిదీపాల వెలుగులో ఈ సాయంత్రం అయోధ్య నగరి ధగధగలాడనుంది. సరయూనదీ తీరంలో 24 లక్షల దివ్వెలతో అంగరంగవైభవంగా 'దీపోత్సవ్'ను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యధిక దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు నమోదు చేసేందకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యనగరం సిద్ధమైంది. ఏటా సరయూ నదీ తీరాన దీపావళికి ఒకరోజుముందే నిర్వహించే 'దీపోత్సవ్' కార్యక్ర మాన్ని శనివారం సాయంత్రం నిర్వహించనున్నారు. సరయూ తీరం లోని 51ఘాట్‌లలో ఒకేసారి 24 లక్షల దీపాలను వెలిగించనున్నారు. ఈ సాయంత్రం 6.30గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ నదీతీరంలో సరయూ హారతి నిర్వహించనున్నారు. ఆ తర్వాత నది ఒడ్డున 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని సీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 వేలమంది వాలంటీర్లు24 లక్షల దీపాలను వెలిగించనున్నారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల బృందం హాజరై డ్రోన్ కెమెరాతో దీపాలను లెక్కించనుందని అధికారులు వెల్లడించారు. అయోధ్య రామమందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతు న్నవేళ.. ఈఏడాది ఈ దీపోత్సవ్ మరింత ప్రత్యేకత సంతరిం చుకుంది. 50దేశాలకు చెందిన రాయబారులు, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్ర మానికి హాజరుకానున్నారు. దీపోత్సవ్‌కు ముందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీపోత్సవం అనంతరం ప్రత్యేక లేజర్‌షో ఏర్పాటు చేశారు. 2017లో యూపీలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏటా అయోధ్యలో ఈదీపోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

## ఢిల్లీలో భూకంపం

**న్యూఢిల్లీ, నవంబరు 11:** ఢిల్లీలో మరోసారి భూమి కంపించింది. శనివారం ఢిల్లీలో 2.6 తీవ్రతతో మధ్యాహ్నం 3.36 గంటలకు భూకంపం సంభవించింది. నార్త్ డిస్ట్రిక్ట్‌లో భూమికి 10 కిలోమీటర్ల దిగువన భూకంప కేంద్రం ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. ప్రాణ, ఆస్తినష్టం జరిగినట్లు ఎలాంటి నివేదికలు అందలేదు. ఇటీవల కాలంలో దేశరాజధాని ఢిల్లీలో పలుమార్లు భూమి కంపించింది.

హిమాయాలు, ముఖ్యంగా నేపాల్ ప్రాంతంలో భూకంపం సంభవించినప్పుడల్లా ఢిల్లీలో ప్రకంపనలు ఏర్పడ్డాయి. కొద్ది రోజుల క్రితం నేపాల్‌లోని పశ్చిమ ప్రాంతంలో 5.6 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఆ సమయంలో ఢిల్లీతో పాటు ఉత్తర భారతదేశంలో ప్రకంపనలు వచ్చాయి.

# తెలంగాణ బరిలో 4798 మంది అభ్యర్థులు

## మొత్తం 5716 నామినేషన్లు, పలువురు అదనపు సెట్లు దాఖలు

### కెసిఆర్ బరిలో ఉన్న గజ్వేల్‌లో 145 మంది, కామారెడ్డిలో 92 మంది పోటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబరు11:** రాష్ట్రంలో నామినేషన్ల దాఖలు ఘట్టం ముగిసింది. దీంతో ఇప్పటి వరకు 4798 మందిలో బరిలో దిగినట్లు రికార్డులో తేలింది. పలువురు అదనపు సెట్లు దాఖలు చేయడంతో మొత్తం 5716 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల పత్రాలను స్వీకరించారు. మద్యలో ఆదివారం రోజు నామినేషన్లు స్వీకరించలేదు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పోటీ చేస్తున్న గజ్వేల్‌లో 145 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిఎం పోటీ చేస్తున్న కామారెడ్డిలో 92 మంది పోటీ చేస్తున్నారు. మంత్రి కెటిఆర్ పోటీ చేస్తున్న సిరిసిల్లలో 36 మంది బరిలో ఉండగా, మంత్రి హరీశ్‌రావు పోటీ చేస్తున్న 62 మంది బరిలో ఉన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్న కొడంగల్‌లో 23 మంది పోటీ చేస్తున్నారు. మొత్తం రాష్ట్రంలో అత్యల్పంగా నారాయణపేటలో 13 మంది పోటీ చేస్తున్నారు. ఏకాదశి సందర్భంగా గురువారం ప్రధాన పార్టీలకు చెందిన చాలా మంది అభ్యర్థులు (1133 మంది) నామినేషన్ వేయగా మిగిలిన వారందరూ చివరి రోజు భారీగా (శుక్రవారం ఒక్కరోజే 2327మంది) నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈనెల 13న నామినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా... ఈనెల 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు. నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, తర్వాత అభ్యర్థులు ఎంత మంది బరిలో ఉన్నారో తేలనుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 2,644 నామినేషన్లు దాఖలు చేశారు.

# గాజాపై దాడులు ఆపాలన్న మెక్రాన్..

## తీవ్రంగా స్పందించిన ఇజ్రాయెల్

**పారిస్,నవంబరు 11 :** గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడిని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యూయేల్ మేక్రాన్ ఖండించారు. దీనిని ఇజ్రాయెల్ సీరియస్‌గా తీసుకుంది. ప్రపంచ దేశాలు ఖండించాల్సింది తమ చర్యల్ని కాదని బదులిచ్చింది. ఇజ్రాయెల్-హమాస్ పోరుతో గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతోంది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. గాజాపై ఇజ్రాయెల్‌చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ పిలుపు నిచ్చారు. ఓ అంతర్జాతీయ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విధంగా స్పందించారు. దీనిపై ఇజ్రాయెల్ నుంచి ఘాటు స్పందన వచ్చింది. 'ఈ దాడుల ఏమాత్రం సమర్థనీయం కాదు. కాల్పుల విరమణ ఇజ్రాయెల్ ప్రయోజనం చేకూర్చుస్తుంది. ఉగ్రవాద చర్యలను ఫ్రాన్స్ ఏమాత్రం సహించదు. ఇజ్రాయెల్‌కు తనను తాను రక్షించుకునే హక్కు ఉంది. అదే సమయంలో ఆ దేశం గాజాలో బాంబు దాడులను అపాలని మేం కోరుతూ ఉన్నాం' అని మేక్రాన్ అన్నారు. కాల్పుల విరమణ కోసం యూఎస్, బ్రిటన్ కూడా తమతో కలసి వస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. గాజాలోని పరిస్థితులపై పారిస్‌లో మానవతా సదస్సు జరిగిన నేపథ్యంలో మేక్రాన్ నుంచి ఈ స్పందన వచ్చింది. అయితే మేక్రాన్ ఇచ్చి పిలుపుపై ఇజ్రాయెల్ తీనరవంగా బదులిచ్చింది.

ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్‌ను కాదు. హమాస్ చర్యల్ని ఖండించాలి. హమాస్‌ఈ రోజు గాజాలో పాల్పడిన నేరాలు.. రేపు పారిస్, న్యూయార్క్‌లోనూ జరగొచ్చు అని ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉంటే. ఇజ్రాయెల్ భీకర దాడులతో ఎంతోమంది పాలస్తనీయులు ప్రాణాలు కోల్పోయారని, అక్కడి ప్రజలను రక్షించడానికి, మానవతా సాయం అందించడానికి మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. భారత్-అమెరికా రక్షణ, విదేశాంగ మంత్రుల ఐదో విడత 2+2 చర్చలు శుక్రవారం ఢిల్లీలో జరిగాయి. ఈ క్రమంలో బ్లింకెన్ స్పందించారు. ఈ చర్చల అనంతరం ఇరు దేశాల మంత్రులు సంయుక్త ప్రకటన విడుదలచేశారు. 'ఉగ్రవాదం పోరు విషయంలో ఇజ్రాయెల్‌కు బాసటగా నిలుస్తున్నాం. పౌనేలపే రక్షించే విషయంలో అంతర్జాతీయ మానవతా చట్టానికి కట్టుబడాలి. బందీలను వెంటనే విడుదల చేయాల్లి' అని ప్రకటనలో పేర్కొన్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో ఉరివేసుకుని చనిపోయిన అక్కాచెల్లెళ్లు

**లక్నో,నవంబరు 11:** ఆగ్రాలోని జగ్నేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో ఇద్దరు సోదరీమణులు శుక్రవారం అర్ధరాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్యకు ముందు అక్కాచెల్లెళ్లు ఆశ్రమంలోని వాట్సాప్ గ్రూప్‌లో సూసైడ్ నోట్‌లు పంపారు. తమ ఆత్మహత్యకు నలుగురు ఉద్యోగులను బాధ్యులను చేశారు. మెసేజ్ చూసి కుటుంబ సభ్యులు ఆశ్రమానికి చేరుకున్నారు. అప్పటికే అక్కాచెల్లెళ్లిద్దరి మృతదేహాలు సీలింగ్ ఫ్యాన్‌ల హుక్స్‌కు వేలాడుతూ కనిపించాయి. జగ్నేర్ నివాసితులైన ఏక్తా, శిఖా చాలాకాలంగా బ్రహ్మకుమారి ఆశ్రమంలో ఉంటున్నారు. నాలుగేళ్ల క్రితం జగ్నేర్‌లోని బసాయి రోడ్డులో బ్రహ్మకుమారి ఆశ్రమం నెలకొల్పిన తర్వాత అక్కడే నివాసం ఉంటున్నారు. అయితే, రాత్రి 11.18 గంటలకు రూపావాస్‌కు చెందిన బ్రహ్మకుమారి ఆశ్రమం తన సోదరీమణులు వాట్సాప్‌లో సూసైడ్ నోట్ పంపినట్లు ఏక్తా, శిఖాల సోదరుడు సోను పోలీసులకు తెలిపారు. ఏక్తా, శిక్షా పంపిన సూసైడ్ నోట్‌తో భయపడిన కుటుంబసభ్యులు ఆశ్రమానికి పరుగులు తీశారు. అక్కాచెల్లెళ్లిద్దరూ ఉరివేసుకుని ఉండటం చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు.

# రాజస్థాన్‌లో నాలుగేళ్ల చిన్నారిపై ఎస్సై అత్యాచారం






**జైపూర్, నవంబరు 11:** రాజస్థాన్‌లో సభ్య సమాజం తలదించుకునే ఘటన చోటు చేసుకుంది. న్యాయం కోసం వచ్చిన వారికి రక్షణ కల్పించాల్సిన పోలీస్ అధికారే నీచానికి పాల్పడ్డాడు. చట్టాన్ని కాపాడాల్సిన వ్యక్తే వక్ర బుద్ధి చూపించాడు. నాలుగేళ్ల బాలికపై ఓ పోలీస్ అఘాయిత్యానికి పాల్పడిన అమానుషం వెలుగు చూసింది. దౌసా జిల్లాలోని లాల్‌సోట్ మండలం రాహువస్ పోలీస్ స్టేషన్‌లో భూపేంద్రసింగ్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నాడు. తన ఇంటి సమీపంలో నివసిస్తున్న నాలుగేళ్ల బాలికను మాయ మాటలు చెప్పి గదిలోకి తీసుకెళ్లాడు. అక్కడ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడు. అనంతరం బాలిక ప్రవర్తనలో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు ఆమెను నిలదీయగా జరిగిన విషయాన్ని వివరించింది. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, స్థానికులంతా రాహువస్ పోలీస్ స్టేషన్ ఎదుట పెద్దఎత్తున గుమిగూడి ఎస్సైకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితుడిని పోలీస్ స్టేషన్ వద్దే చితకబాదారు.

ఈ ఘటనపై ఎఎస్పీ రామచంద్ర సింగ్ మాట్లాడుతూ నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. బిజెపి రాజ్యసభ ఎంపి కిరోడి లాల్ మీనా కూడా సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లాల్‌సోట్ బాలికపై పోలీస్ అత్యాచారం ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. అశోక్ గహ్లోత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగా పోలీసులు నిరంకుశంగా మారుతున్నారని విమర్శించారు.

## కల్తీ మద్యం తాగి 19 మంది మృతి

**చండీగఢ్, నవంబరు 11 :** హరియాణాలో కల్తీ మద్యం ఏరులై పారుతోంది. కల్తీ మద్యం సేవించి తాజాగా 19 మంది మృతి చెందడంతో రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు ప్రధాన నిందితులుగా గుర్తిస్తూ 7 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. కల్తీ మద్యం సేవించి తాజాగా 19 మందిమృతి చెందడం రాష్ట్ర రాజకీ యాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు ప్రధాన నిందితులుగా గుర్తిస్తూ 7 మందిని పోలీ సులు అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం .. యమునానగర్‌లోని మండేరి,పంజేటోకా మజ్రా,ఫ్రూస్ గడ్, సరస్ గ్రామాలు, పొరుగున ఉన్న అంబాలా జిల్లా గ్రామాల్లోని పలు షాపులకు కల్తీ మద్యం సరఫరా చేశారు. అది తాగిన 19 మంది తీవ్ర అస్వస్థకుగురయ్యారు. వారిని సమీపం లోని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.

# దాల్ సరస్సులో అగ్నిప్రమాదం..

## ఐదు హౌస్ బోట్‌లు దగ్ధం

**శ్రీనగర్, నవంబరు 11 :** ప్రముఖ ప్రాంతం దాల్ సరస్సులో అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. ఓహౌస్ బోట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన సరస్సులోని ఐదు హౌస్‌బోట్‌లు కాలి బూడిదయ్యాయి. ఘాట్ నంబరు 9 వదనద నిలిపి ఉన్న హౌస్‌బోట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఓ బోట్‌లో మంటలు వేగంగా వ్యాప్తి చెంది. పక్కనే ఉన్న మరికొన్ని పడవలకు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదు హౌస్‌బోట్‌లు పూర్తిగా దగ్ధ కాగా.. పలు పడవలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో పడవలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఆస్తి నష్టం రూ.కోట్లలోనే ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే, ఈ ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. విద్యుద్ఘాతం కారణంగానే మంటలు చెలరేగి ఉండొచ్చని అధికారుల భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

12-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:45 AM Page 1



## 17న కులగణనపై ఉభయ గోదావరి జిల్లాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం: కలెక్టర్ మాధవీలత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 11, ప్రభాతవార్త :** నవంబర్ 17వ తేదీ శుక్రవారం రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న కుల గణనకు సంబంధించిన ఉభయ గోదావరి జిల్లాల ప్రాంతీయ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని 5 జిల్లాలకు చెందిన మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పి చైర్మన్‌లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మేధావి వర్గం, తదితరులతో సమావేశం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని హోటల్ మంజీరా నందు నవంబర్ 17వ తేదీ శుక్రవారం సాయంత్రం 3గంటల నుంచి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్న దృష్ట్యా తప్పక హాజరై తమ విలువైన సూచనలు, సలహాలు ఇవ్వడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రాంతీయ స్థాయిలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులగణనపై సూచనలు సలహాలు ఇచ్చే వ్యక్తులు, ప్రతినిధులు ముందస్తుగా ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులకు సమావేశంలో ప్రసంగించడానికి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కుల గణన ప్రక్రియ ఫలవంతం అయ్యే విధంగా తమ విలువైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉభయ తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలోని పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్లు , స్థానిక సంస్థల ప్రతినిధులు, వివిధ కులాలకు , తెగలకు చెందిన సంఘ నాయకులు, ప్రతినిధులు, వివిధ కులాల కార్పొరేషన్‌లకు (56) చెందిన చైర్మన్లు, సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సామాజిక వర్గాల మేధావి వర్గంకు చెందిన వ్యక్తులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని వారి విలువైన సూచనలు ఇవ్వడం కోసం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



క్రీడాకారుల గౌరవవందనం స్వీకరిస్తున్న కమిషనర్ సురేష్‌కుమార్

## పాఠశాల క్రీడలకు ప్రాధాన్యం: కమిషనర్ సురేష్‌కుమార్

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పాఠశాల క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని సమగ్రశిక్ష ద్వారా క్రీడలకు రూ.7కోట్లు నిధులు మంజూరు చేసినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. పాఠశాల క్రీడాసమాఖ్య 67వ రాష్ట్రస్థాయి 14సంవత్సరాలలోపు బాలబాలికల హ్యాండ్‌బాల్, 14, 17, 19 సంవత్సరాలలోపు బాలికల సెపక్ తక్రా పోటీలను శనివారం ఉదయం విజయవాడలోని కెబిసి బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సురేష్‌కుమార్ క్రీడాకారుల నుండి గౌరవవందన స్వీకరించారు. ఈసందర్భంగా క్రీడాకారులనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ అంతరజిల్లాల క్రీడాపోటీల్లో పాల్గొనే విద్యార్థులకు యూనిఫాం, రవాణా భత్యాలు, భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని మహిళా వ్యాయామోపాధ్యాయులను జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శిగా నియమించేందుకు 33శాతం రిజర్వేషన్ కల్పించమని చెప్పారు. ప్రతిపాఠశాల నుండి కనీసం ఒక్క విద్యార్థి అయినా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేలా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. విద్యా ర్థులకు క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కల్పలత మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనపరచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంటుందని గుర్తుచేసారు. విద్యార్థిదశ నుండి క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకుని మంచి క్రీడా కారులుగా తయారు అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఏఎస్పీడి డాక్టర్ కెవి.శ్రీనివాసులురెడ్డి, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల డిఈఓలు సివి.రేణుక, తాహెరాసుల్తాన్, స్కూల్‌గేమ్స్ కార్య దర్శి జి.భానుమూర్తిరాజు, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి, తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దీపం పరబ్రహ్మ స్వరూపంగా ఆరాధించే హిందువులకు విశిష్టమైన దీపావళి పండుగ సందర్భంగా జనసేన పక్షాన, తన పక్షాన ప్రజలకు పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. చీకటి నుంచి వెలుగుల వైపు నడిపించేది దీపజ్యోతి..అటువంటి ఈ దీపాల పండుగ ప్రజలందరికీ సౌభాగ్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్టు దుష్టశిక్షణ, శిష్ట రక్షణ సారమే హిందూ పండుగల పరమార్ధమన్నారు. దుర్మార్గుడైన నరకాసురని అంతంతో కలిగిన సంతోషానికి ప్రతీకగా మనం దీపావళిని జరుపకుంటున్నామని పవన్ గుర్తుచేశారు. ప్రజలను పట్టి పీడించే ఆధునిక నరకాసురుల బెడద తొలగిపోవాలని, ప్రజలు నిర్భయంగా నిర్భీతితో నడయాడే మంచిరోజులురావాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్టు పవన్‌కళ్యాణ్ ప్రకటనలో తెలిపారు.

# కవులు,కళాకారులకు ప్రభుత్వం అండ

### ఏపీ సాహిత్య అకాడెమీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి పిల్లంగోళ్ళ

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** కవులు,కళాకారులు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని ఏపీ సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మిపిల్లంగోళ్ళ స్పష్టం చేసారు.సాహిత్య,కళా, సామాజిక సేవా రంగాల్లో ప్రతి ఏటా వివిధ ప్రాధాన్యతా దినాల్లో భారీ నగదు ప్రోత్సహం అందజేస్తుందన్నారు..తెలుగు,.మాతృభాషా దినోత్సవం,ఉగాది, సంక్రాంతి,పలువురు ప్రసిద్ధ కవుల జయంతి సందర్భాల్లో సీఎం జగన్ ప్రోత్సాహంతో అవార్డులను అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్ రూ.10లక్షల వరకు వైఎస్సార్ జీవనసాఫల్య నగదు పురస్కారాలను అందిస్తున్నారన్నారు. విజయవాడ ఠాగూర్ లైబ్రరీలో ఏపీ సాహిత్య అకాడమి సహకారంతో జాతీయ క్రైస్తవసాహిత్య అకాడమి సర్వమత సేవా,కళా,సాంస్కృతిక మహోత్సవాన్ని. జాతీయ విద్యాదినోత్సవాన్ని నిర్వహించాయి.ఏపీ మేథావుల ఫోరం అధ్యక్షుడు,ఎన్‌సీఎల్‌ఏ ప్రధాన కార్యదర్శి జి.విజయకుమార్ అధ్యక్షతన ఈ సందర్భంగా జరిగినసభలో పిల్లంగోళ్ళ ప్రసంగించారు. కవులు, కళాకారులు కులమతాలకతీతంగా సామాజికన చైతన్యం కలిగించాల్సిన అవసరం సమకాలీన వ్యవస్థలో ఉందన్నారు.సమాజ అభ్యుదయం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళడంతో పాటుగా,సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. జాతీయ క్రైస్తవ సాహిత్య అకాడమి అధ్యక్షుడు మట్టా ప్రభాత కుమార్ ఆధ్వర్యంలో పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి ఆంధ్రా, తెలంగాణ ,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 30మంది కవులు,రచయితలు, సామాజిక సేవకులను కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.ప్రసిద్ధ కవులు బంగారురాజు కంఠ, కొమ్మవరపు విల్సన్‌రావు, శిఖాకాష్,సరికొండ నరసింహరాజు,ఐఆర్‌ఎస్ అధికారి జల్ది విద్యాధరరావు, వి.ఉమామహేశ్వరి, ఐఅండ్‌పీఆర్ ఏడి స్వర్ణలత, తదితరులు సభా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఏపీఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్‌బాబు, శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా, పర్యాటక,సాంస్కృతికశాఖా మంత్రి ఆర్కే రోజ సందేశాలను పంపించారు.



జాతీయ క్రైస్తవ అకాడమీ పురస్కార గ్రహీతలతో ఏపీ సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి పిల్లంగోళ్ళ

# మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట

≫ రెండు రంగాల ఇంద్ర ధనస్సు అంటారు.మన దేశంలో అనేక మతాలు,కులాలు ఉన్నాయన్నారు. అన్ని ఉన్నా అందరం ఇంద్ర ధనస్సు అన్నారు. మైనార్టీ,మేజార్టీ వర్గాల సమన్వయంతో ఉంచడం వైఎస్ రాజశేఖరరెడ్డి,జగన్ లక్ష్యం అన్నారు.53 నెలల కింద రాష్ట్రంలో ప్రభుత్వ విధానంలో ఎన్నడులేని రీతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు,అగ్రవర్గ పేదలను నా అంటూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నారు.ప్రతి అక్కచెల్లెమ్మ 2.40లక్షల కోట్లు డిబిటీ ద్వారా అందించామన్నారు.గతం ప్రభుత్వం ఇదేందుకు చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ పాఠశాలలు, కళాశాల్లో అబ్దుల్ కలాం అజాద్ స్పూర్తితో ప్రాథమిక విద్య నుంచి వర్సిటీ విద్య వరకు అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు. విద్యావ్యవస్థలో అబుల్ కలాం అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఎన్నో ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలను అబుల్ కలాం హయాంలో స్థాపించారన్నారు.ఆయనను గౌరవిస్తూ తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. చదువు మనిషి జ్ఞానాన్ని ఇస్తుందన్నారు.విద్యార్థులకు మనం అందించే ఆస్తి విద్య అన్నారు.నేటి తరం విద్యాపరంగా రాణిస్తే రేపటి సమాజం అభ్యున్నతిని సాధిస్తుందన్నారు.విద్య విషయంలో తమ ప్రభుత్వం వెనుకంజ వేసే పరిస్థితి లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి నిరుపేద విద్యార్థులకు మంచి చదువు అందించేలా నాడు-నేడు కార్యక్రమం అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తెలిపారు. ఇంగ్లీష్ మీడియం అందించేలా మార్పులు చేస్తున్నామన్నారు. ఉన్నత విద్య చదువుకునే విద్యార్థులకు వసతి దీవెన అందిస్తున్నామని, మైనార్టీలకు సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ. నాలుగు వేలకోట్లు అందించినట్లు వెల్లడించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.2585కోట్లు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, గోరుముద్ద,సంపూర్ణపోషన్ ద్వారా ముస్లిములకు అందే ప్రయోజనం రూ.843కోట్లు అన్నారు. అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని సిఎం జగన్ అన్నారు, త్వరలోనే పెళ్లి కానుక అమలు చేస్తామని పేర్కొన్నారు. వైఎస్సార్ పెళ్లికానుకగా రూ.లక్షను ముస్లిం చెల్లెమ్మలకు అందజేస్తామన్నారు. ఇమాంలు, మౌజమ్‌లకు గౌరవ వేతనం అందజేస్తున్నామన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రణాళికలో స్పష్టం చేసామన్నారు.అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే ఈ పథకాన్ని అమలు చేసామన్నారు.ముస్లిం మైనార్టీల ఉపప్రణాళికను పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. వక్ఫ్ ఆస్తులను డిజిటలైజ్ చేస్తున్నామని తెలిపారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. క్రిస్టియన్ మిషనరీ ఆస్తులను కూడా ప్రభుత్వం కాపాడుతుందని భరోసా ఇచ్చారు. మదర్సాలకు అమ్మ ఒడిని అనుసంధానించామన్నారు.వక్ఫ్‌బోర్డు.ముస్లిం మైనార్టీలకు సంబంధించి స్థిర-చర ఆస్తులను రీసర్వే చేయించి పూర్తి స్థాయిలో శాశ్వత ప్రాదిపదికన వాటిని పరిరక్షిస్తూ,స్థిర ఆస్తులను డిజిటలైజ్ చేయించి, ఆయా వర్గాల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. ఇమామ్‌లకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. తమ ప్రభుత్వం అన్ని వేళల్లో మైనార్టీలకు అండగా ఉంటుందన్నారు.,వారి సంక్షేమాన్ని ప్రభుత్వం చేస్తోందన్నారు. తమ ప్రభుత్వం 900ల మదర్సాల్లో చదివే 33వేలమంది పిల్లలకు మధ్యాహ్న భోజనం వర్తింపచేస్తున్నామన్నారు. ఆధునిక విద్యను అందిస్తున్న మదర్సాలకు అమ్మఒడితో పాటు జగనన్న విద్యాకానుక పథకాలను అందిస్తున్నట్లు వివరించారు,గత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని రాజకీయం చేసిందన్నారు,తాము మొత్తం ముస్లిం మైనార్టీ వర్గాలకు మంచిని చేస్తోందన్నారు.పేదవాడికి ఇంటి వద్దకే వైద్యం అందుతుందన్నారు. రూ.12,375 కోట్లు డిబిటీ ద్వారా,నాన్ డిబిటీ ద్వారా రూ.10.800 అందించామన్నారు. షాదీతోఫాలో 10తరగతి కనీస విద్యార్హత పెట్టామన్నారు..ఇది ఎన్నికల రీత్యా ఇబ్బంది అన్నారు,.అయితే నేను విద్యను ప్రతి చెల్లికి అవకాశం కల్పించామన్నారు.పాఠశాలల విద్యలో ఆంగ్లమాధ్యమం తీసుకుని రావడంతో పాటు డిజిటలైజేషన్.ఐఎస్‌బి.అంతర్జాతీయ స్థాయితో కూడిన విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.53 నెలల కాలంలో దేవుని దయతో ఎన్నో పథకాలు అమలు చేసామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిము విద్యావేత్తలు, పెద్దలు, రచయితలకు వివిధ అవార్డులను సిఎం జగన్ అందజేసారు. సిఎం జగన్‌ను ఉపముఖ్యమంత్రి అంజాద్‌భాషా తదితరులు ఘనంగా సన్మానించారు.

## సభలో మందకృష్ణ మాదిగ కంటతడి: భుజం తట్టి ఓదార్చిన ప్రధాన మంత్రి నరేంద్రమోడి



**హైదరాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త:** ఎస్సీ ఉపకులాల మహాసభలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కన్నీటి పర్యంతం అయ్యారు. ఎస్సీ ఉపకులాల మహాసభకు ప్రధాన మంత్రి నరేంద్రమోడితో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, నేతలు బండి సంజయ్‌కుమార్, ఈటల రాజేందర్, లక్ష్మణ్‌తోపాటు పలువురు నేతలు హాజరు అయ్యారు. ఈ సభలో మందకృష్ణ మాదిగ భావోద్వేగంలో కంట తడి పెట్టుకున్నారు. ప్రధాని మందకృష్ణ వీపును తడుతూ ఓదార్చారు.

# మీ అసమర్ధ పాలనకు ఇంకెంతమంది బలికావాలి

### జగన్ నాటకాలకు యువత బలి, ఆరు నెలలు ఓపిక పట్టండి.. టిడిపి ప్రభుత్వం వస్తుంది.

### మీ ఉద్యోగ, ఉపాధికి భరోసా నిస్తుంది: నారా లోకేష్ వ్యాఖ్య



**అమరావతి, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి వేలకోట్ల ఆర్టీసీ ఆస్తులపై ఉన్న శ్రద్ధ కొత్త బస్సుల కొనుగోలు, నిర్వహణపై లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. విజయవాడ ఆర్టీసీ బస్టాండ్లఓ బస్సు ఫ్లాట్‌పామ్‌పైకి దూసుకెళ్లి ముగ్గురు అమాయకులు బలైన దుర్ఘటన జరిగి మూడురోజులైనా కాలేదని, తాజాగా భీమవరం సమీపంలోని వీరవాసరంలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి కాజా శ్రీనివాసరావు (52) అనే ధాన్యం వ్యాపారి బలయ్యాడని అన్నారు.. ప్రమాదానికి గురైన బస్సు బ్రేకుల్లో సమస్య ఉన్నట్టు డ్రైవర్లు ముందుగా చెప్పినా, స్పేర్ పార్టులకు డబ్బుల్లేవనిమరమ్మతులతో సరిపెట్టిందన్నారు. దివాళాకోరు ప్రభుత్వం మెయింటెనెన్స్ లోపం కారణంగా ప్రమాదం సంభవించినట్టు స్పష్టమవుతున్నందున ఇది కచ్చితంగా సర్కారీ హత్యే అన్నారు. మృతుడి కుటుంబానికి సరైన పరిహారం అందజేసి, ఇకనైనా దున్నపోతు ప్రభుత్వం కళ్లుతెరచి ఆర్టీసీ గ్యారేజీల్లోమెయింటెనెన్స్‌కు నిధులు విడుదల చేయాల్సిందిగా కోరుతున్నానని పేర్కొన్నారు.

**జగన్ నాటకాలకు యువత బలి:** జగన్ నాటకాలకు యువత బలవుతోందని లోకేష్ పేర్కొన్నారు. జగన్ మాయమాటలు నమ్మి మోసపోయిన యువత బలవన్మరణాలకు పాల్పడుతోందని లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు.. ఎపిలోనిరుద్యోగ యువత ఆత్మహత్యలన్నీ జగన్ చేసిన హత్యలే అని పేర్కొన్నారు. ఏటా జనవరి 1నే ఇస్తాన్న జాబ్ క్యాలెండర్ లేదని, నాలుగున్నరేళ్లకి పైగా జగన్ పాలనలోటీచర్ పోస్టుల భర్తీకి ఒక్క ప్రకటనారాలేదన్నారు.. ఏటా 2 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తానని మోసగించారన్నారు.. ఉద్యోగాలు రాక, ఉపాధి లేక ఉసూరుమంటున్న యువత ఆత్మహత్యలకు ముమ్మాటికీ జగనే కారకులన్నారు. ఉద్యోగం రాలేదని మనస్థాపంతో అనతపురంజిల్లా కుందుర్పికిచెందిన శ్రీకాంత్ అనేనిరుద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసి తీవ్ర విషాదంలో మునిగిపోయానని పేర్కొన్నారు. ఈ ఆత్మహత్యలకి కారకులైన జగన్‌కి మాత్రం చీమకుట్టినట్టయినా లేదన్నారు. నిరుద్యోగ యువతకి చేతులెత్తి నమస్కరిస్తూ విన్నవించుకుంటున్నానని, ఉద్యోగాలు రాలేదని అఘాయిత్యాలకు పాల్పడొద్దని అన్నారు. ఒక్క ఆరు నెలలు ఓపిక పట్టండి.. టిడిపి ప్రభుత్వం వస్తుంది.. మీ ఉద్యోగ, ఉపాధికి భరోసా నిస్తుందన్నారు.

# జానపద గాయని స్నేహాలత మురళీ ఇకలేరు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 11, ప్రభాతవార్త:** ప్రముఖ గాయనీ, స్వరకర్త, సంగీత దర్శకురాలు స్నేహాలత మురళీ(59) కేన్సర్‌తో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. తెలుగు భాషా ఉద్యమ నాయకులు గిడుగు రామమూర్తి మనమరాలు అయిన స్నేహాలత మురళీ, గిడుగు రాజేశ్వరరావు కుమార్తె. జానపద పాటలకు ముఖ్యంగా పెళ్లి పాటలు పాడటంలో మేటి గాయకురాలిగా ఎంతో పేరుప్రఖ్యాతలను సంపాదించారు. పెళ్లి వేడుకల్లో పెళ్లి సంప్రదాయ పాటలు పాడుతూ పాటకు తగినట్లుగా నటిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. జానదప కళారంగానికి స్నేహాలత మురళీ తీరనిలోటు అని చెప్పవచ్చు. తెలంగాణ జానపద కళాకారుల సంఘానికి ఉపాధ్యక్షురాలిగా విశేషంగా సేవలందించారు. ఆంధ్రప్రదేశ్‌లో అద్భుత జానపద గాయనిగా అత్యుత్తమ పురస్కారం 'రాజీవ్ ప్రతిభ పురస్కారం' అందుకున్నారు. హంస, కళారత్న లాంటి మరెన్నో పురస్కారాలు అందుకున్నారు. కనుమరుగు అయిపోయిన పెళ్లి పాటల సంప్రదాయాన్ని వెలుగులోకి తీసుకొచ్చి బహుప్రాచుర్యం కల్పించారు.



స్నేహాలత మురళి (ఫైల్)

# తెలుగు చిత్రసీమలో రికార్డులు సృష్టించిన హీరో చంద్రమోహన్

### దక్షిణ భారత దేశంలో ఐదు తరాల కథానాయకులతో సహ కథానాయకుడు

**విజయకుమార్ ఘంటా/ విజయవాడ**

తెలుగు చలన చిత్ర సీమ ఒక విలక్షణ నటుడిని కోల్పోయింది.అన్ని వర్గాల ప్రేక్షకులను ఆలరించిన మహానటుడు చంద్రమోహన్ దివిలోని తారల చెంతకు చేరారు.ప్రపంచ చలన చిత్ర చరిత్రలో ఇంచుమించు అయిదు దశాబ్దాల పాటు కథానాయకునిగా నటించి మెప్పించిన నటుడు చంద్రమోహన్.ఇది ఒక నటునికి ఉన్న అరుదైన రికార్డు ఆయనకు దక్కింది.అయిదు తరాల కథానాయకులతో కలిసి,ఆయన సైడ్ హీరోగాను,సెకండ్ హీరోగాను పోటీపడి నటించారు.ఎన్టీఆర్,అక్కినేని,కృష్ణ,శోభన్‌బాబు మొదలుకుని అనంతరం నాలుగు,అయిదు తరాలకు చెందిన రాజేంద్రప్రసాద్,ఆలీల వరకు ఆయన సహ కథానాయకునిగా నటించారు. కథానాయకునిగా నటిస్తునే గుణచిత్ర నటునిగా నటించారు.పాత తరం నటుల్లో కళా వాచస్పతి జగ్గయ్యతో దాదాపు ఆనాటి హీరోలందరితో సహ కథనాయకునిగా,ప్రతి నాయకునిగా నటించి ఒక రికార్డు సృష్టిస్తే చంద్రమోహన్ ఆ రికార్డును తారుమారు చేసారు.1966లో రంగుల రాట్నం నుంచి 2006 వరకు ఆయన పలువురితో కలిసి సహ కథానాయకుని నటించారు.క్రమంగా గుణచిత్ర నటునిగా స్థిరపడినా, ఆయన ఆ పాత్రల్లోను రాణించారు. చంద్రమోహన్ రంగుల రాట్నం హీరో నటించిన తరువాత హీరో వేషాలకు కట్టుబడి ఉండలేదు. దొరికిన ప్రతి అవకాశాన్ని ఆయన వినియోగించుకుని అందులో తన విలక్షణతను చాటుకునే వారు.విజయలలిత,జ్యోతి లక్ష్మి లాంటి నర్తకీమణులు పిస్టల్‌వాలాలుగా నటిస్తే, వారి సరసన ఆయన అనేక చిత్రాల్లో నటించారు.ఆయన నటనలో అనేక మంది హాస్యానికి మంత్ర ముగ్ధులైతే,రౌద్రం,కాఠిన్యం ఆయన పాత్రల్లో కన్పించే ఆకరిషితులయ్యేవారు. లక్ష్మణరేఖ చిత్రంలో ఆయన నట విశ్వరూపానికి నిదర్శనం .ప్లేబోయ్ తరహాలో ఆయన ఈ సినిమాలో నటించారు.పైకి రాముడి మంచి బాలుడు అన్న చందంగా ఈ చిత్రంలో కన్పించి,విలన్‌గా విశ్వరూపం చూపిస్తాడు.జయసుధను అమాంతం తారపథంలో సూపర్ హీరోయిన్‌గా ఈ చిత్రం చేస్తే బాబోయ్ చంద్రమోహన్ ఇలా కుడా నటించగలరా? అన్పించారు,థీగ్లామరైజ్డ్ రోల్స్‌లోను ఆయన మెప్పించారు.ముఖ్యంగా ఆయన ప్రఖ్యాత దర్శకుడు కెవిస్ ప్రకాశరావు దాదాపు చివరి సారిగా దర్శకత్వం వహించిన "కొత్తనీరు" చిత్రంలో అంతగా ఎదగని అమాయకునిగా నటించి మెప్పించారు.ఈ చిత్రంలో భార్య ఆఖరి నిమిషంలో పరాయి పురుషునితో ఉన్న దృశ్యాన్ని గమనించి,ఆ బాధతట్టుకోలేని వ్యక్తి పాత్రలో ఆయన మెప్పించారు..ఈ చిత్రానికి ఒక తమిళ చిత్రం మూలం.అందులో నేటి తమిళ హీరోస్ సూరయ్య,కార్తీల తండ్రి శివకుమార్ కథానాయకునిగా నటించారు.అదే పాత్రను కొత్తనీరులో చంద్రమోహన్ పోషించారు.ఈ చిత్రాన్ని చూసిన శివకుమార్ చంద్రమోహన్‌ను ఆలింగనం చేసుకుని,ఆనంద బాష్పాలు రాల్చారంటారు.ఆయన ఇద్దరి కుమారులతోను చంద్రమోహన్ నటించారు. ఇక చంద్రమోహన్ పదుహారు ఏళ్ళ వయస్సులో తమిళ్‌లో కమలహసన్ నటించిన పాత్రను పోషించారు.కమల్ సైతం మంత్ర ముగ్ధులయ్యే రీతిలో చంద్రమోహన్ నటించారు.ఈ చిత్రంతో జాతీయ నటిగా గుర్తింపు తెచ్చుకునే స్థాయికి కథానాయికి శ్రీదేవి ఎదిగింది,ఇక ప్రతిఘటన చిత్రంలో ఆయన అసమర్ధుడైన భర్తగా నటించారు.ఈ పాత్ర సైతం ఆయనకు గుర్తింపు తెచ్చింది. ఈ చిత్ర కథనాయక విజయశాంతికి సూపర్‌స్టార్ ఇమేజ్‌ను తీసుకుని వచ్చింది. విశ్వనాథ్ దర్శకత్వంలో ఆయన నటించిన సిరిసిరిమువ్వల్లో ఆయన నటన అద్భుతం. జయప్రద ఈ చిత్రంతో ఆల్ ఇండియా స్థాయి నటిగా గుర్తింపు పొందింది, శంకారభరణం, శుభోదయం వంటి చిత్రాలు చంద్రమోహన్ నటనకు మచుతునకలు, చంద్రమోహన్ సరసన నటించిన తారలంతా అగ్ర కథానాయికలుగా మారారు. ఆయన పక్కన నటించాలనే ఆసక్తి ఆ సెంటిమెంట్‌తో మా ధవి,రాధిక వంటి నటీమణులు ఆయన పక్కన హీరోయిన్ ఛాన్స్‌లు అడిగి తీసుకున్నారంటారు. ఇక చంద్రమోహన్ నటనకు మచ్చుతునక.కురుక్షేత్రంలో ఆయన పోషించిన అభిమన్యుని పాత్ర.ఈ పాత్రతో ఆయన అపారమైన గుర్తింపు తెచ్చింది. కాలధర్మం, కాలచక్రం చిత్రాలు ఆయనకు మంచి గుర్తింపు తెచ్చాయి. మళయాళ హీరో ప్రేమనజీర్ తరువాత 500లకు పైగా చిత్రాల్లో హీరోగా.



సహాహీరోగా నటించిన రికార్డు చంద్రమోహన్‌కే దక్కింది.వీటిలో ఆయన నేరుగా హీరోగా నటించిన చిత్రాలు 182 వరకు ఉన్నాయి. చలనచిత్రాల్లో నటిస్తునే ఆశయం వంటి సాంఘిక నాటకాలను ఆయన రంగస్థలంపై ఆడేవారు.ఎన్ని రికార్డులు సాధించినా ప్రచారం కోరుకొని నటుడు చంద్రమోహన్.బహుశా ఈ తరంలో చంద్రమోహన్ వంటి నటులు మళ్లీ కన్పించకపోవచ్చు.

# బిసి డిక్లరేషన్‌లో బిసి బిల్లు ప్రస్తావన ఏదీ?

### ● రిజర్వేషన్లపై కాంగ్రెస్ స్పష్టమైన వైఖరి ప్రకటించాలి: ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బిసి డిక్లరేషన్‌లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బిసిబిల్లు ప్రస్తావనే లేదని బిసిసంక్షేమసంఘం జాతీయ బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈమేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. బిసిబిల్లు ప్రస్తావన లేకుండా బిసిడిక్లరేషన్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. దేశంలో బిసిలందరూ రాజ్యాధికారంలో వాటా కోరుకుంటన్నారని, చట్టసభలోన్ల రిజంర్వేషన్లు కల్పిస్తే అధిపత్యం పోయి 50శాతం ఎమ్మెల్యే,ఎంపి సీట్లు వస్తాయన్నారు. లేకపోతే ప్రతి ఎన్నికల ముందు బిసిలు టికెట్లు కోసం, ఉద్యమాలు, పోరాటాలు, సభలు పెట్టి ఒత్తిడి చేయాల్సి వస్తుందన్నారు. ఇలా గత 76ఏళ్లుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. కామారెడ్డిలో బిసిడిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ప్రతిపార్లవమెంట్‌లో 2సీట్లు మొత్తం 34 సీట్లు అని చెప్పి కేవలం 20సీట్లే కేటాయించిందన్నారు.

బిసిడిక్లరేషన్‌లో రాజకీయ రిజర్వేషన్లు పెడితే ఆపార్టీపై ప్రజలకు నమ్మకం ఏర్పడేద న్నారు. కాంగ్రెస్-బిజెపి పార్టీలు బిల్లుపెట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదో బిసిలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజాస్వామ్య దేశంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి బిసిలకు అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించినప్పుడే న్యాయం జరుగుతుందని కృష్ణయ్య పేర్కొన్నారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త





# విశాఖ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## -తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపి ఎంవివి సత్యనారాయణ

విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త



స్వచ్ఛభారత్ మిషన్ 2.0 మార్గదర్శకలో భాగంగా కేంద్ర గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల మం త్రిత్వ శాఖ సూచనలకు అనుగుణంగా దీపావళి పండుగను స్వచ్ఛ దీపావళి శుభ్ దీపావళిగా జరుపుకో వాలని, ప్రతి ఒక్కరికీ వెలుగుల నిచ్చే దీపావళి ప్రతి కుటుంబానికి వెలుగల దారి వెలుగుల నిచ్చే దీపావళి ప్రతి కుటంబానికి వెలుగుల దారి చూపాలని చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను విశాఖ ప్రజానీకం చేసుకోవాలని విశాఖ పార్లమెంటు సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఆకాంక్షిస్తూ తెలుగు ప్రజానీకానికి దీపావళీ శుభాకాంక్షలు తెలిపారు. లాసన్స్ బే కాలనీ విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజక వర్గం వైసీపీ క్యాంప్ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు.

# మల్కాపురం ఏరియాలో బాణసంచా కాల్చడం నిషేధం

## -డీసీపీ-2 ఆనందరెడ్డి



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

మల్కాపురం ఏరియాలో పెట్రో కెమికల్స్ కంపెనీలు ఎక్కువగా ఉండడం వల్ల తారాజువ్వలు, రాకెట్ బాంబులు, ఇతర బాణ సంచా/టపాసులను కాల్చడం నిషేధించినట్టు డీసీపీ-2 ఆనందరెడ్డి శనివారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టపాసులను పేల్చిన యెడల పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్న కారణముగా ఆ ప్రాంతంలో బాణసంచా నిషేధించామన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి మల్కాపురం ప్రాంతంలో బాణసంచా పేల్చితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని డిసిపి-2 పేర్కొన్నారు.

# పారిశ్రామిక ప్రగతిలో ఏపీకి 3వ స్థానం

## -అందుకే రాష్ట్రానికి జగన్ కావాలి

## -రోడ్డు ప్రమాదాల నియంత్రణలో విశాఖ అగ్రగామి - ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

ఏపీ పారిశ్రామిక వృద్ధిరేటు 2018-19లో 3.2 శాతం ఉండగా, 2021-22 నాటికి 12.8 శాతానికి పెరిగిందని, ప్రస్తుతం పారిశ్రామిక వృద్ధి రేటులో ఏపీ దేశంలోనే 3వ స్థానంలో ఉందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వెల్లడించారు. శనివారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలు ప్రస్తావించారు. గత చంద్రబాబు పాలనలో 22వ స్థానంలో ఉందని, ఏపీకు జగనే ఎందుకు సీఎం కావాలన్న వాదనకు ఇదే సరైన సమాధానమని ఆయన తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న కృషితో రోడ్డు ప్రమాదాల్లో 34.5శాతం తగ్గింపుతో రోడ్డు భద్రతలో వైజాగ్ భారతదేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఈ అద్భుతమైన ఫలితం సాధించడంలో విశాఖ పోలీసులు, జీవీఎంసీ కృషి ఆమోఘమైనదన్నారు. భద్రతా మౌలిక సదుపాయాలు పెంచడం, ప్రజలతో సన్నిహితంగా ఉండటం ఉత్తమ ఫలితాల నిచ్చిందన్నారు. గుడ్ గవర్నర్స్‌కు ఇదీ చక్కటి ఉదహరణ అన్నారు. గ్రామ స్వరాజమే లక్ష్యంగా మౌళికసదుపాయాలు కల్పించి దేశానికే సీఎం ఆదర్శమయ్యారన్నారు. 15 వేలకు పైగా గ్రామ సచివాలయాలు, 10,778 రైతు భరోసా కేంద్రాలు, 10032 విలేజ్ క్లినిక్‌లు, 542 అర్బన్ హెల్త్ కేర్ సెంటర్లు గ్రామ స్వరాజ్యంలో సీఎం జగన్ తెచ్చిన పెనుమార్పులని ఆయన పేర్కొన్నారు.



# ఆజాద్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి

## -అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, లౌకిక వాది అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో దేశ్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జ్యోతి వెలిగించి ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న కలాం భారతదేశ తొలి విద్యామంత్రిగా పనిచేశారని, ఆయన రూపొందించిన విద్యా విధానం దేశ అభివృద్ధికి తోడ్పడిందన్నారు. సమైక్యతా వాదైన ఆజాద్ దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. మతసామరస్యాన్ని అందరూ పాటించాలని ఆయన ఆచరించి చూపించారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి మాట్లాడుతూ కలాం భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న నాయకులలో ఒకరుగా అభివర్ణించారు. ఆయన 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారని చెప్పారు. ఆయన గొప్ప రచయిత, పాత్రికేయుడు, ఉర్దూ కవి అని కొనియాడారు. కలాం వంటి గొప్ప వ్యక్తులను గూర్చి తెలుసుకుని వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కలక్టరేట్ పరిపాలనాధికారి ఎ.శ్రీనివాసరావు, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా విస్తరణ అధికారి ఎఎస్ విస్తరణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి

## - హాజరైన మేయర్ గొలగాని హరివెంకటకుమారి




విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధులు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ మన దేశానికి అందించిన సేవలు మరువలేనివని ఆదర్శనీయమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర కార్యక్రమమైన మైనారిటీల సంక్షేమ దినోత్సవ అబుల్ కలాం ఆజాద్ జయంతిని జివిఎంసీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ జివిఎంసీ అధికారులు, ఉద్యోగులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత ప్రభుత్వ ప్రధమ విద్యాశాఖా మంత్రిగా పని చేశారని వారి అసలు పేరు మొహిముద్దీన్ అహ్మద్ అబుల్ కలాం అనేది బిరుదని ఆజాద్ కలం పేరని తెలిపారు ఆయన 1888నవంబర్ 11 మక్కాలో జన్మించారని భారత స్వాతంత్ర్య సమర ముఖ్యనాయకులులో ఒకరని అన్నారు. అరబిక్ ఇంగ్లీసు, ఉర్దూ, హిందీ, పెర్షియన్ బెంగాలి మొదలగు అనేక భాషలలో మంచి ప్రావీణ్యులని, విద్యాశాఖ మంత్రిగా పని చేసారన్నారు. వారి ఆదర్శ స్ఫూర్తిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి పేద ఇంటిలో గల విద్యార్థినీ, విద్యార్థులు వున్నత శిఖరాలను అధిరోహించాలనే - మిగతా 11లో

# మన్యంలో చలిపంజా

## - వణికిపోతున్న ప్రజలు - వాహన చోదకులకు తప్పని ఇక్కట్లు




పాడేరు, నవంబర్ 11, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉష్ణోగ్రత క్రమేపీ తగ్గుతూ వస్తుంది. మన్యంలో చలితీవ్రత ఎక్కువ కావడంతో మన్యంలో నివసిస్తున్న ప్రజలు చలికి వణుకుతున్నారు. ప్రతీ రోజూ ఉదయం తెల్లవారుజాము నుంచి చలి తీవ్రంగా ఉండటంతో పాటు చలిమంచు కురుస్తూ ఉంది. దీంతో మన్యంలో నివసిస్తున్న ప్రజలు చలిని తట్టుకోవడానికి ఉపశమనంగా మంటలు వేసుకుంటూ కొంతవరకూ బాడీని వేడి చేసుకుంటున్నారు. అలాగే చలితీవ్రత ఎక్కువ కావడంతో ప్రజలు జర్కినీలు, స్వెట్టర్లు, ఊలుబనీయన్లు, మంకీ టోపీలు, శాలువాలు ధరిస్తూ ఉదయం సాయంత్రం వేళల్లో వారి దినసరి పనులు చేసుకుంటున్నారు. ఉదయం తొమ్మిది అవుతున్నా .. మంచు వీడకపోవడంతో వాహన చోదకులు వాహనాలను లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా నడుపుతున్నారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా మంచు కారణంగా ఎదు రుగా వస్తున్న వాహనాలు దగ్గరకు వస్తేనే గానీ కనిపించవు దీంతో వాహన చోదకులు ఎంతో అప్రమత్తంగా వాహనాలు నడుపుతున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చేతులు, కాళ్లు తిమ్మిరి ఎక్కుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులైతే చలికి తట్టుకోలేకపోవ డంతో ఇళ్లకే పరిమితమవుతున్నారు. అలాగే సాయంత్రం నాలుగు గంటలు దాటితే చాలు చలిగాలులు వీస్తూ ఉండటంతో శరీరమంతా చల్లగా అవుతూ చలికి తట్టుకోలేని స్థితిలో ప్రజలు ఉన్నారు. ఇదిలా ఉండగా శనివారం తెల్లవారుజామున విపరీతమైన మంచు కురవడంతో రోడ్లన్నీ వర్షం పడితే ఏవిధంగా ఉంటుందో అదేవిధంగా రోడ్లు తడిచి ముద్దయి దర్శనమిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత జీరోస్థాయిలో పడిపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# విశాఖిలో మద్యం లారీ బోల్తా

మద్యం సీసాల లారీ బోల్తా పడింది..
రోడ్డంతా మద్యం సీసాలతో
చెల్లాచెదురుగా మారింది... ఒక్కసారిగా
జనం గుమిగూడారు... అయితే డ్రైవర్‌కి
ఏమైనా గాయాలయ్యాయి.. ఆస్పత్రికి
తరలిద్దామన్న ఆలోచనే ఎవరికీలేదు..
వారి దృష్టంతా మద్యం బాటిళ్లపైనే ఉంది,
ఇంతకంటే బంపర్ ఆఫర్ మళ్లీరాదని
బాటిళ్లకు బాటిళ్లు పట్టుకెళ్లారు...ఈ
ఘటన శనివారం మధురవాడ
కొమ్మాదిలో చోటుచేసుకుంది.


11లో

- బాటిళ్లను ఎగబడి ఎత్తుకెళ్లిన జనం

# ఉపమాక క్షేత్రంలో నరకచతుర్ధి


11లో

# ఫ్రీ డివాళీ ఈవెంట్ సన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎకో-ఫ్రెండ్లీ, గ్రీన్ ఫ్రీ దీపావళి



11లో

# సేవా కార్యక్రమాల నిర్వహణే లక్ష్యం

## -హెటిరో ప్రతినిధులు-రాజయ్యపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన


8లో

# మౌలానా అబ్దుల్ కలాం ఆదర్శణీయుడు

## - అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్


12లో

# బైరెడ్డి పోతన్న రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ శిబిరం

విశాఖపట్నం, నవంబర్ 11,

ప్రభాతవార్త



స్థానిక 20వ వార్డు అధ్యక్షుడు బైరెడ్డి పోతన్న రెడ్డి ఆధ్వర్యంలో విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలో పెదవాల్తేరు గాంధీ సెంటర్ వద్ద ఓటర్ శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభీరామ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ చాలా మంది ఓట్లు గల్లంతు అయ్యాయి అని అలాగే జగన్మోహన్‌రెడ్డి బుద్ధ చెప్పాలి అంటే మన ఆయుధం ఓటు అని యువత అందరూ ఓటు నమోదు చేసుకోవాలి అని కోరారు. ఎమ్మెల్యే ప్రజలందరికీ దీపావళీ శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారు 150 కొత్త ఓట్లు నమోదు చేశారు. కార్యక్రమంలో జివి రామచంద్రరావు, శివరెడ్డి, చిన్ని పల్లి, నరేంద్ర, వాసుకుమార్, జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భార్యను హతమార్చిన భర్త అరెస్టు!

## రిమాండ్ నిమిత్తం తరలించిన పోలీసులు

కొయ్యూరు, నవంబర్11, ప్రభాతవార్త



తాగుడు మానాలంటూ హితవుపలికి భార్యపై తాగినమైకంలో విచాక్షణారహితంగా కర్రతోదాడిచేసి కొట్టిచంపిన భర్తను ఎట్టకేలకు శనివారం పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. మండలంలోని మూలపేటపంచాయితీ, పాలమామిడి గ్రామానికి కొర్రాసత్తిబాబు తన భార్య కొర్రాలక్ష్మిని ఈ గురువారం రాత్రి కర్రతో కొట్టిహతమార్చిన సంగతి విధితమే. ఈమేరకు మృతురాలు తల్లి డౌనూరుకు చెందిన కొల్లోసీత ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసిన పోలీసులు విచారణచేపట్టారు. ఈమేరకు సిఐ స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు తమసిబ్బంది గ్రామానికివెళ్లి సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. లక్షిన మృతదేహానికి పంచనామా నిర్వహించి,పోస్టుమార్టంనకు తరలించారు. అయితే భార్య లక్ష్మని హత్యచేసి పరారైన కొర్రాసత్తిబాబును శనివారం అరెస్టుచేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.

# రక్తదానశిబిరం నిర్వహణ ఎంతోఉత్తమం!

## అల్లూరిసేవాసంఘం అధ్యక్షుడు మల్లేసుకు అభినందనలు

కొయ్యూరు, నవంబర్11, ప్రభాతవార్త



నిత్యం ఏదోఒక సేవాకార్యక్రమం నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ప్రయత్నంచేసే అల్లూరి యువగిరిజనసేవా సంఘం అధ్యక్షుడు టి.మల్లేసు హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో మదర్‌బ్లడ్‌బ్యాంకు వారిచే శనివారం ఏజన్సీ ముఖద్వారమైన నర్సీపట్నంలో రక్తదానశిబిరం నిర్వహించడంపై పలువురు అభినందిస్తున్నారు. ఈమేరకు డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, వైసిపినేతలు పెట్లగాంధీ, ఉల్లిరామ్మూర్తి తదితరులు మల్లేసును కలిసి ప్రత్యేకంగా అభినందించారు. కాగా ఈ రక్తదానశిబిరంలో పలువురితోపాటు అరకుపార్లమెంటు తెలుగుయువత కార్యదర్శి కురుజుశ్రీనుబాబు రక్తదానం చేసారు. కార్యక్రమంలో అతిధులు డా.మల్లికార్జునరావు, వివిఎస్‌నర్సింగ్‌హోం డాక్టర్ జివిరాజు పాల్గొనగా టిడిపినేత శివరామరాజు, సురబోయిన శ్రావణ్‌కుమార్,ధర్మరాజు, యేర్లసింహాచలం తదితర సేవాబృందం పాల్గొని తమవంతు సహాయసహకారాలు అందించారు.

# ఎవరిగోల వారిదే..సామాజికసమస్యలు గాలికే..!

## 'స్పందన'లో రికార్డుస్థాయిలో నమోదైన వ్యక్తిగతసమస్యలు



కొయ్యూరు,నవంబర్11, ప్రభాతవార్త

గతంలో మా గ్రామం, మా సమస్యలు అంటూ అధికారుల చుట్టూ తిరిగే ప్రజలు రానురాను నాఇల్లు, నా సమస్య అనే ధోరణి లోనికి మారి పోయినట్టు కనబడుతోంది. ప్రస్తుతం ఎవరి వ్యక్తిగత సమస్యల గోలవారిదే తప్పా సామాజికసమస్యలపై ప్రజలు పెద్దగా స్పందించిన దాఖలాలు కనబడటంలేదు. ఈ శుక్రవారం మండలకేంద్రంలో 'జగనన్నకు చెబుదాం' పేరుతో స్వయానా జిల్లాకలెక్టర్, ఇతర జిల్లాస్థాయి అధికారులు మండలకేంద్రానికి విచ్చేసి 'స్పందన' కార్యక్రమం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ స్పందనకు సుమారు 318 వినతులు అధికారులకు అందాయి. ఇంతవరకు బాగానే ఉంది. ఈయొక్క వినతుల్లో ఎక్కువగా వ్యక్తిగతసమస్యలే ఉండటం గమనార్హం. ఎవరో కొంతమంది నాయకులు వీరిలో ఎంపిపి బడుగురమేష్, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, కొయ్యూరు సర్పంచ్ బాలరాజు, కినపర్తిసర్పంచ్ రేమెలశ్రీనువాస్ తదితర కొద్దిమందినేతలు మాత్రమే సామాజికసమస్యలపై అధికారులుకు వినతులు అందించారు తప్పా, మిగతా ప్రజలనుండి ఎక్కువగా వ్యక్తిగతసమస్యలే నమోదయ్యాయి. మండలకేంద్రమైన రాజేంద్రపాలెం, కొయ్యూరులలో కోతులసమస్య అధికంగా ఉంది. అలాగే మండలకేంద్రంలో బస్‌కాంప్లెక్సు,సులభ్‌కాంప్లెక్సు అవసరత ఎంతోఉంది, అలాగే వందల ఎకరాల ఆయకట్టుప్రాంతంగల శనివారపుపాడు వెళ్లేందుకు కాలువపై వంతెన ఎంతో అవసరం, అలాగే మండలకేంద్రంలో ప్రభుత్వజూనియర్‌కళాశాల, ప్రభుత్వఐటిఐల ఏర్పాటు ఎంతో ముఖ్యం. అలాగే పలుగ్రామాల్లో చెక్‌ఢ్యాంలు నిర్మాణం, పలుగ్రామాలకు రోడ్లు,డ్రైనేజీలు, తాగునీటి, విద్యుత్‌సౌకర్యాలు తదితర సామాజిక సమస్యలు ఉన్నా, ఆయాగ్రామాల ప్రజలు పెద్దగా వీటిప్రస్తావనే తేలేదు, బూదరాళ్ల పంచాయితీనుండి మాత్రమే వివిధగ్రామాల గిరిజనులు ఎక్కువగా సామాజిక సమస్యలపై వినతులు ఇచ్చినట్టు కనబడుతోంది. ప్రస్తుతం ప్రజలనుండి వచ్చిన సమస్యలను పరిష్కరిం చడంలో ప్రస్తుత జిల్లాకలెక్టర్, ఐటిడిఏపిఓలు ఎక్కువ చొరవచూపుతున్న విషయం తెలిసిందే. ఇటు వంటి ఉన్నతాధికారులు ఉన్నసమయంలో కూడా ప్రజలు సామాజికసమస్యలను పరిష్కరించుకోవడానికి పెద్దగా శ్రద్ధచూపకుండా, వ్యక్తిగతసమస్యలపైనే ప్రజలు దృష్టిసారించడం విడ్డూరంగా కనబడుతోంది.

# తాటిపూడి పైపులైనుకు మరమ్మత్తులు

## శాశ్వత పరిష్కారం చూపాలంటున్న స్థానికులు





గోపాలపట్నం, నవంబరు 11, ప్రభాతవార్త

ఇక్కడి పెట్రోలుబంకు జంక్షన్ దరిప్రధాన రహదారికి ఆనుకుని వున్న తాటిపూడి పైపులైను కు మర మ్మత్తు పనులను శని వారం చేపట్టా రు. ఆక్రమ ణల ఒత్తిడి కారణంగా నగరానికి త్రా గునీటిని సరఫరా చేస్తున్న తా టిపూడి పైపులైను శుక్రవారం రాత్రి పగిలి పోయి గ్యాలన్ల కొద్దీ నీరు ఏరులై ప్రవహా పారిన విషయం విది తమే. దీంతో టిఎన్ఆర్ కాంప్లెక్స్ లోని జివిఎంసి రిజర్వా యర్కు నీటి సరఫరాను కూడా నిలిపివేసిన అధి కారులు యుద్ధ ప్రాతిప దికన మరమ్మత్తుల పనులు చేపట్టారు. జెసిబి సాయంతో పెద్ద గుంత తవ్విహా ణిజ్య సము దాయాల కింద వున్న పైపులైను జా యిం ట్లను ప్రత్యేక వెల్డర్ల సాయంతో అతికించే పనులు చేపట్టారు.

**ఆక్రమణలను తొలిగించాలి:**

కాగా త్రాగునీటి పైపులైనుపై వున్న ఆక్రమణలను తొలగించి పైపులైను ఒత్తిడికి గురికాకుండా చూడాలని స్ధానికులు గత కొన్నేళ్ళుగా డిమాండ్ చేస్తున్నారు. నిబంధనల ప్రకారం త్రాగునీటి పైపులైనుపై ఎటువంటి ఆక్రమణలు వుండరాదు. కనీసం రహదారికి కూడా వినియోగించరాదని నిబంధన వుంది. అయితే ఇక్కడ ఏకంగా పైపులైనుపైనే వాణిజ్యసముదాయాలను నిర్మించేసారు. దీంతో పాటు మరుగుదొడ్లను, బోర్లను ఏర్పాటుచేసుకున్నారు. నగరానికి త్రాగునీరందించే పైపులైనుపై మరుగుదొడ్లను నిర్మించినప్పటికి అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తుండటం తీవ్ర విమర్శలకు తెరలేపుతుంది. రాజకీయ ఒత్తిడి, భారీ మొత్తంలో మాముళ్ళు ఈ వ్యవహారాన్ని పక్కదారి పట్టిస్తున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పైపులైనుపై వున్న ఆక్రమణలను తొలగించాలని, ఆ ప్రాంతాన్నంతా పార్కింగ్ కోసం వినియోగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


ప్రభాత వార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటున్నాం. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974


# అమీనాబాద్ ఆశ్రమపాఠశాలలో నీటి సమస్య

## : విద్యాప్రమాణాలను పరిశీలించిన యంపిడిఓ

రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో రెండు చేతిపంపులు పనిచేయడం లేదని 10తేదీన యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్. యాదగిరేశ్వ రరావు, సర్పంచ్ కించు వెంకటలక్ష్మిలు ఆకస్మిక తనిఖీలో హెచ్ఎం వెల్లడించారు. 80 మంది గిరిజన విద్యార్థినులు విద్యాబ్యాసం చేస్తున్నారు. ఆశ్రమపాఠశాల చుట్టూ గడ్డి విపరీతంగా పెరిగిపోయిందని, గ్రావెల్ వేయించాలని ప్రధానోపాద్యాయులు విక్టోరియా ప్రమీలారాణి యంపిపి, యంపిడిఓ దృష్టికి తెచ్చారు. సమస్యను ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి తీసుకుని వెళ్తానని యంపిడిఓ అన్నారు. అనంతరం పదోతరగతిలో విద్యాప్రమాణాలపై యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు పరిశీలించారు. ఇంకా విద్యాప్రమాణాలు మెరుగుపడాల్సి ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, డిఏ చెక్కా రమేష్, ప్రధానోపాద్యాయులు కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, వార్డెన్ కుమారి ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# మానమ్మకం నువ్వేజగన్ కార్యక్రమం

రాజవొమ్మంగి, నవంబరు 11 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ సచివాలయం సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అద్యక్షతన మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా యంపిపి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఆపార్టీల వాళ్ళకే ఇచ్చేవారని, నేడు అందరికీ 25 సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేయడం జరుగుతుందన్నారు. మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ మరలా జగన్ననే ఎందుకు కావాలంటూ అనే విషయంపై వివరించారు. ప్రతిపక్ష పార్టీల వారు కూడా సంక్షేమ పథకాలను పొందుతున్నారని ,కాని వారు అధికారంలో ఉన్నప్పుడు పథకం పొందాలంటే జన్మభూమి కమిటీలు అనుమతితో ఇచ్చేవారన్నారు.కాని ఈప్రభుత్వంలో ఎన్నికలకు ముందు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కరోనా లాంటి విప్కతర పరిస్థితుల్లో పథకాలను కొనసాగించడం జరిగిందని రామకృష్ణ వివరించారు. సీనియర్ నాయకులు జాన్‌బాబు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ఆఫీసులకు వెళ్ళకుండా సమస్యలు పరిష్కారం కావడం జరుగుతుందని అన్నారు. వలంటీరు, సచివాలయ వ్యవస్థను ఏర్పాటుతో చాలా మంది నిరుద్యోగులకు ఉపాధికల్పన జరిగిందన్నారు. వైసిపిజిల్లా కార్యదర్శి వెంకటేష్‌రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ ప్రకటనలకే పరిమితం అయ్యిందని, నేడు ఇచ్చిన హామీలకు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. గతపాలన, నేటిపాలనపై వివరించారు. సచివాలయాల కన్వీనర్ కొంగర మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే చూసి ఓర్వలేక పప్పు, బెల్లంలా పంచుతున్నామని ఆరోపిస్తున్న ప్రతిపక్ష పార్టీ నేతలు వారి అధికారంలోకి వస్తే అనేక పథకాలను కొనసాగిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ అభివృద్ధిపై విమర్శలు చేస్తే ప్రతీ ఒక్కరూ ప్రశ్నించాలని మురళీకృష్ణ ప్రజలకు పిలుపునిన్నారు. నాలుగేళ్ళపాటు జరిగిన అభివృద్ధి పథకాల లబ్ధిదారుల సంఖ్యను యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు ప్రజలకు వివరించారు. అమీనాబాద్ పంచాయతీలో నాలుగేళ్ళ పాలనలో అందించిన పథకాలు, లబ్ధిదారులు సంఖ్య, నగదు మొత్తం వివరాలతో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లేని యంపిపి ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచ్‌లు కించు వెంకటలక్ష్మి, కొంగర మురళీకృష్ణ, ఏపియం ఆదినారాయణ, ఉపసర్పంచ్ చేదూలూరి నాగరాజు, చేదులూరి అర్జుబాబు, ముంగారి నాని, కొప్పు రామకృష్ణ, నేశం నాగేశ్వరరావు, గ్రేడ్ 5 కార్యదర్శి కొచ్చా రాంబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ పప్పుల శివకుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బీరబోయిన గణపతి, వ్యవసాయ సహాయకులు కమిలి దుర్గాభవాని, ఎఎన్ఎమ్ దబ్బా మల్లేశ్వరి, ప్రజలు, సచివాలయ వలంటీరు, గృహసారథులు, సచివాలయ కన్వీనరుల్ల పాల్గొన్నారు.

# దీపావళి మందుగుడు సామాగ్రి అమ్మకాల వద్ద జాగ్రత్తలు పాటించండి

## సిఐ షేక్ బాజీలాల్

రాజవొమ్మంగి, నవంబరు 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడ వరం డివిజన్ రాజవొమ్మంగిలో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసి మందుగుడు సామాన్ల షాపులను రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ శనివారం తనిఖీలను చేసారు. లైసెన్స్‌లను చూసారు. ప్రమాదాల నివారణ అవసరమైన నీరు, ఇసుక, గ్యాస్, ఫైర్ సేఫ్టీ మిషను పనితీరును సిఐ చూసి పలుసూచనలు చేయడం జరిగింది. అమ్మకాలు జరిగే ప్రాంతంలో మందుగుడు సామాగ్రి కాల్చకుండా చూసుకోవాలన్నారు. సమయానికి షాపులు మూసి వేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు ఎస్. వెంకయ్య, టి.రఘునాధరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజారక్షణబేరి యాత్రను విజయవంతం చేయండి



రాజవొమ్మంగి, నవంబరు 11, ప్రభాతవార్త

ఈనెల 15 తేదీన విజయవాడలో జరిగే సిపి యం ప్రజారక్షణ బేరి బహిరంగసభను విజయ వంతం చేయాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల సిపియం నాయకులు మేలిన రమేష్ అన్నారు. శనివారం రాజవొమ్మంగి వారపు సంతలో బహిరంగసభపై కరపత్రాలను పంపిణీ చేసారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ నేటికీ విభజన హామీలు అమలు చేయలేదన్నారు. విశాఖ రైల్వేజోన్, స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ ఆపాలన్నారు. ఈకార్యక్రమంలో పొత్తూరి సత్యనారాయణ, తాటితూరి శ్రీనివాస్, మణుగుల రాజు, మేలిన మురళి, సురేష్, వీరబాబు పాల్గొన్నారు.

# ఈస్టర్న్ ఫ్లీట్ కమాండ్‌గా రాజేష్ ధంఖర్

విశాఖసిటీ నవంబర్ 11, ప్రభాతవార్త




రియర్ అడ్మిరల్ రాజేష్ ధంఖర్ రియర్ శనివారం రియర్ అడ్మిరల్ గుర్చరణ్ సింగ్ ,ఎన్ఎమ్ నుండి తూర్పు నౌకాదళ కమాండ్ యొక్కస్వోర్డ్ ఆర్మ్ , ఈస్టర్న్ ఫ్లీట్ యొక్క కమాండ్‌ని నావల్‌డాక్‌యార్డు లో స్వీరించారు. రియర్ అడ్మిరల్ రాజేష్ ధంఖర్ 1990జూలై1 న భారత నావికాదళంలో చేరారు. నావిగేషన్ అండ్ డైరెక్షన్ లో ఆయన నిపుణుడు. ఫ్లాగ్ ఆఫీసర్ ప్రతిష్టాత్మక నేవల్ అకాడమీ, డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజీ పూర్వ విద్యార్థి జపాన్‌లో తన ఉన్నత విద్యా కమాండ్‌ను పూర్తి చేసారు. ఫ్లాగ్ ఆఫీసర్‌గా తన 33 సంవత్సరాల సుధీర్ఘ కెరీర్‌లో పాండిచ్చేరి , గోదావరి , కోరా మైసూర్ యుద్దనౌకలలో నిపుణుల నియామకాలను అద్దెకు తీసుకున్నారు. ఐఎన్ఎస్ ఢిల్లీలో ఎగ్జిక్యూటివ్ అధికారి ముంబై విక్రమాదిత్య ఐఎన్ఎస్ ఘరియాలోలో కమాండింగ్ అధికాగా పనిచేసారు. ఫ్లాగ్ అధికారి గా 2015 లో ఏడెన్ , భారతీయ పౌరుల నాన్ కంబాటెంట్ ఎవాక్యుయేషన్ ఆపరేషన్ (ఎన్ఈఓ) కోసం నావో సేవ మెడల్ (శౌర్యం) ఆయన కు వరించింది. గత 11 నెలలగా ఈస్టర్న్ ఫ్లీట్ రియర్ అడ్మిరల్ గుర్చరణ్‌సింగ్ ఆధ్వర్యంలో ఎన్ఎమ్ చాలా ఉన్నత స్థాయి పోరాటసంసిద్ధతను కార్యాచరణ టెంపోను నిర్వహించారు.

# 1993 ఏడాదికి ముందు నియమితులైన వారిని క్రమబద్ధీకరిస్థాం!!

## ఉద్యోగులు సమైఖ్య చైర్మన్ కాకర్లవెంకటరామిరెడ్డి హామీ!!

నక్కపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త



993ఏడాదికి ముందు నియమితులైన వారిని క్రమబద్ధీ కరిస్థామని రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు సమైఖ్య చైర్మన్ కాకర్లవెంకటరామిరెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వం 56వ జాతీయగ్రంధాలయ వారోత్సవాలు ప్రతిఏటా నవంబర్ 14నుండి 20వరకూ ఎంతోప్రతిష్టాత్మికంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించడం, గ్రామీణ గ్రంధపాలకులు యూనియన్ అధ్యక్షులు జినాగభూషణం, కన్వీనర్ కెజనార్ధన్ కలసి రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్యచైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డివారికి వెలగపూడిలో రాష్ట్రసచివాలయంలో కలసి వినతిపత్రం స్వయంగా అందచేసారు. పౌరగ్రంధాలయ పరిధిలోని జిల్లాగ్రంధాల య సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణగ్రంధాల యాల్లో పనిచేసే ఫుల్‌టైమ్ వర్కర్సు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కేవలం 32మంది మినిమం టైమ్ స్కేల్ (ఎంఎస్‌టి)తో రెగ్యులర్ ఉద్యోగులవలే గత 38 సంవత్సరాలు పైబడి పనిచేస్తున్నా మని చాలామంది గ్రామీణగ్రంధపాలకుల 60ఏళ్ళకే పదవీవిరమణ చేసారని 60నుండి 62సంవత్సరాలు పెంచకపోవ డంవలన పదవీవిరమణ చేసిన వారికి ఎటువంటి ఫించన్ గాని ఆర్థిక సహా యంగాని పొందలేక ఇబ్బందులు పడుతు న్నారని యూని యన్ ప్రతి నిదులు తెలిపారు. యూనియన్ విజ్ఞప్తి మేరకు రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు సమాఖ్యచైర్మన్ కాకర్లవెంకటరా మిరెడ్డి మాట్లాడుతూ 1993 నవంబర్ 25ముందు నియమితులైన వారి సర్వీసులు క్రమభద్దీ కరిస్థామని హామీ ఇచ్చినందుకు గ్రామీణగ్రంధపాలకులు అందరూ ధన్యవాదాలు తెలియచేసినట్లు తెలిపారు. అనంతరం వెంకటరామిరెడ్డి వారికి గ్రామీణ గ్రంధ పాలకులు జినాగభూషణం(అనంతపురం) కెజనార్ధన్, కోటీ శ్వరరావు, బివెంకటరమణ, శాలువతో చిరుసత్కారం చేసారు.

# సేవా కార్యక్రమాలు నిర్వహించడమే మా లక్ష్యం

## - హెటిరో ప్రతినిధులు - రాజయ్యపేటలో పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు

నక్కపల్లి,నవంబర్11,ప్రభాతవార్త:



పరిశ్రమ చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడమే లక్ష్యంగా హెటిరో సంస్థ పనిచేస్తుందని, ఆ సేవా కార్యక్రమాలు సంస్థ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్ధరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని హెటిరో ప్రతినిధులు జి.వి.సుబ్బారెడ్డి, ఎస్.కుల్లయ్యరెడ్డి, సీనియర్ మేనేజర్ ఎన్. రాజారెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని మత్స్యకారుల గ్రామమైన రాజయ్యపేటలో గ్రామానికి ఉపయోగపడే సుమారు 50 లక్షల రూపాయలు ఖర్చుతో చేపట్టే ఆర్.ఓ వాటర్ ప్లాంట్ చరిత్ర కలిగిన గుడి అభివృద్ధి పనులకు ఫైనాన్స్ జి.ఎం జి.వి.సుబ్బారెడ్డి, సేఫ్టీ విభాగపు జి.ఎం. కుల్లయ్యరెడ్డి, హెచ్.ఆర్. సీనియర్ మేనేజర్ ఎన్.రాజారెడ్డిల చేతులమీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హెటిరో సంస్థ పరిశ్రమను ఆనుకొని ఉన్న గ్రామాల్లో ప్రజలకు అవసరమైన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఛైర్మన్ బండి పార్ధసారధిరెడ్డి ఆధ్వర్యంలో విద్యా, వైద్యం, త్రాగునీరు పరిశ్రమలతో పాటు రహదారుల నిర్మాణాలు చేపట్టాలనే ఏకైక లక్ష్యంతో ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రధానంగా స్వచ్ఛమైన త్రాగునీరు కోసం ఉచితంగా ఆర్వోప్లాంట్‌లను ఏర్పాటు చేసి అందజేయడం అందజేయడం జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగా రాజయ్యపేట గ్రామంవలో మత్స్యకారుల విజ్ఞప్తి మేరకు 40 లక్షల ఖర్చుచేసే వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకున్నామని ఇదే కాకుండా చరిత్ర కలిగిన నూకతాత ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్‌లో అనేకమైన సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నామని, ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. జెడ్పిటిసి గోసల కాసులమ్మ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చిన హెటిరో యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిక్కి అప్పలనర్స, ఎంపిటిసి పిక్కి సత్తయ్య, పిక్కి కామేశ్వర్రావు, గంగరాజు, పిక్కి కోదండరావు, రాంబాబు, ఎరిపిల్లినగేష్, నూకరాజు, పిక్కి స్వామిలతో పాటు నూకతాత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, హెటిరో ప్రతినిధి సి.హెచ్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వ పనితీరు

## ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు



రాజవొమ్మంగి, నవంబరు 11, ప్రభాతవార్త

పాఠశాలలను నిర్వీర్యంలో చేసేదిశగా ప్రభుత్వ పనితీరు ఉందని ఉభయ గోదావరి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి అల్లూరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ రెండో జిల్లాకౌన్సిల్ సమావేశం జిల్లా అద్యక్షులు విల్సన్‌బాబు అద్యక్షతన జరిగింది. ముందుగా జాతీయ పతాక ఆవిష్కరణను నడింపల్లి విశ్వనాథరాజు, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని పల్లా సత్యనారాయణ, యుటిఎఫ్ పతాన్ని పొట్టబోయిన మంగరాజు ఆవిష్కరించారు. తదుపరి రాజవొమ్మంగి గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు ఎమ్మెల్సీ పూలమాలలను వేసారు. జిల్లా నలుమూలలనుండి వచ్చిన ఉపాద్యాయులుతో రాజవొమ్మంగి రహదారులు కిక్కిరిసి పోయాయి. అనంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా యుటిఎఫ్ అద్యక్షులు విల్సన్ బాబు అద్యక్షతన సభ జరిగింది.యుటిఎఫ్ ఉద్యసారధుల చిత్రపటాలకు ఎమ్మెల్సీ ఐవెంకటేశ్వరరావు, రాష్ట్ర, జిల్లా నాయకులు పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. కార్యక్రమంలో కేంద్ర ప్రవేశపెట్టిన నూతన విద్యావిదానంతో తీవ్రనష్టం చేకూరేలా ఉందన్నారు. మద్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ అల్లూరి స్ఫూర్తితో ఉద్యమ పోరాటాలను సాగించాలన్నారు. గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ సమస్యలపై నిరంతరం పోరాటాలను చేసే ఏకైక సంఘం యుటిఎఫ్ అని అన్నారు. రాష్ట్ర గౌరవఅద్యక్షులు కె.శ్రీనివాసరావు, ఎస్టిఎఫ్ఐ రాష్ట్ర ఉపాద్యక్షురాలు అరుణకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావులు మాట్లాడారు. ఈకార్యక్రమంలో యంఇఓ సూరారెడ్డి, హెచ్ఎం.గోపాలకృష్ణ, యుటిఎఫ్ నాయకులు ఉదయ్ మనోహర్, పి.మంగరాజు, కె.కృష్ణ, ఎం.కవిత, కె.ఆదిరెడ్డి, కె.ఆంధ్రయ్య, టి.చిట్టిబాబు, పి.రమణ, పైడిమల్లి, జిల్లాలో గల అన్ని ప్రాంతాల నుండి ఉపాద్యాయులు పాల్గొన్నారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా ఉదయ్, వెంకటలక్ష్మిలు ఎంపికయ్యారు.

# ఆన్‌లైన్ అప్పు..ప్రాణాలకు ముప్పు

## రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య

రాజవొమ్మంగి, నవంబరు 11, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం దూసర పాము గ్రామంలో శనివారం ఎస్ఐ వెంకయ్య ఆధ్వ ర్యంలో ఆన్‌లైన్ అప్పు ప్రాణాలకు ముప్పు అనే కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ వెంకయ్య మాట్లాడుతూ ఆన్‌లైన్ అప్పు తీసుకోవడంలో రుణం చెల్లించినా తిరిగి మరలా అడిగి ఇబ్బం దులకు గురి చేస్తారన్నారు. సారా, గంజాయి జోలికి పోవద్దని, అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తే చట్టపరంగా చర్యలను తీసుకుంటామని ఎస్ఐ అన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్లకు ఖాకీ షర్టులు అందచేసిన కార్పొరేటర్ వురికిటినారాయణ



జగదాంబ, నవంబర్ 11, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం29వ వార్డులో ఆల్లపరిషత్‌జంక్షన్లో వైఎస్సార్సీపి సీనియోనాయకుఉ సీతంరాజుసుధార్ ఆర్థిక ఎసహాయంతో కార్పొరేటర్ వురికిటి నారాయణచేతుల మీదుగా సుమారు 150 మంది ఆటోడ్రైవర్లకు ఖాకీ షర్టులు అందచేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వురికూటి నారాయణ మాట్లాడుతూ వార్డులో నాలుగు ఆటో స్టాండ్ ఆటో సోదరులు ఖాకీ షర్టులు కావాలని తనను సంప్రదించగా వెంటనే సీతంరాజు సుధాకర్‌ని సంప్రదించగా ఆయన ంటనే స్పందించి ఆటో సోదరులకు షర్టులు అందచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే స్పందించి కాకి షర్టులను అందచేసిన కార్పొరేటర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు,వైఎస్సార్సీపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం జగన్మోహనరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డా.జాన్‌వెస్లీ



జగదాంబ, నవంబర్ 11, ప్రభాతవార్త

విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన మైనార్టీ వెల్ఫేర్ డే, నేషనల్ ఎద్యు కేషన్ డే సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఏపి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొ రేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. తనపై నమ్మకం ఉంచి రెండోసారి చైర్మన్‌గా భాధ్యతలు అప్పగించిన సిఎం జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రెండేళ్లలో క్రైస్తవుల అభివృద్ధికి మరింత మెరుగైన సేవలందిస్తానని తెలిపారు.

# కొత్తపాలెంలో తేదేపా భవిష్యత్తుకు గ్యారంటీ

గోపాలపట్నం, నవంబరు 11, ప్రభాతవార్తః



స్థానిక కొత్తపాలెం గ్రామం లో శనివారం సాయంత్ర్యం బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారంటీ అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా పశ్చిమ ఎమ్మెలే పి.గణబాబు ప్రసంగిస్తూ సూపర్ సిక్స్ పథకాల అమలుకు సంబంధించి తెలుగుదేశం పార్టీ బాండ్ల రూ పంలో వాగ్ధానం చేస్తుందన్నారు. వచ్చే ఏడాది జూన్ నుంచి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాం లో హామీలు అమలుకు నోచుకుంటాయన్నారు. రానున్న ఎన్నికలలో ముందు చూపుతో పాటు పరిపాల నా దక్షత వున్న చంద్రబాబునాయుడును గద్దెనెక్కించాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేయించు కున్న స్థానికులందరికి బాండ్లు అందజేసారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# చెక్కపై దివాళి చిత్రీకరణ

## శిల్పిశిల్పకళాచాతుర్యం పట్ల ప్రశంసలు




నక్కపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త

దీపావళి పండుగ పురస్కరించుకుని నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన శిల్పకళా కారుడు దార్లరవి చెక్కపై దివాలిపేరుతో రెండుదీపాల మధ్య ఉండేవిధంగా చెక్కిన శిల్పకళానైపుణ్యం పట్ల చూపరులు ప్రశంసల వర్షంకురిపించారు. దీపావళిపండుగకు శుభాకాంక్షలు తెలి యచేస్తూ చెక్కిన రూపకానికి తనకు 1గంట సమయం పట్టినట్లు శిల్పిదార్లరవి ఈసంధర్భంగా తెలియచేసారు.

## కృష్ణ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

డాక్టర్ బిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ప్రతి సంవత్సరం నవంబర్ 11న స్వాతంత్ర సమరయోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత ప్రభుత్వానికి శాఖకి చేసిన సేలను ఈ సందర్భంగా కోనియాడారు. అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి .జయ, జాతీయ సేవ పథకాం అధికారులు డాక్టర్ టి శామ్యూల్ డేవిడ్ రాజ్, డాక్టర్ బి లక్ష్మి, డాక్టర జీవీప్రతాప్, ఉన్నత్ భారత్ అభయాన్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ వి రామారావు, ఎన్సిసి అధికారులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి



విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో మైనారిటీస్ వెల్ఫేర్ డే ను నవంబర్ 11న ఘనంగా నిర్వ హించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ ఈసందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యసమర యోధుడుగా భారత్ ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ నిర్విరామంగా పనిచేసి జాతీయాభివృద్ధి కి విద్యారంగాన్ని బలోపేతంచేసేందుకు విశేషంగా కృషి చేసార న్నారు. అటువంటి మహనీయుని జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గాను మైనారిటీస్ వెల్ఫేర్ డే గాను నిర్వహించుకుంటు న్నామన్నారు. తొలి విధ్యాశాక మంత్రిగా మౌలాన అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన విద్యారంగానికి చేసిన సేవలకు గుర్తుగా 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతదేశ అత్యున్నత పైర పురస్కారమైన భారతరత్న ఇచ్చి గౌరవించిం దన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ బి ఎస్పి బి అంజిబాబు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలను సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీసు కార్యాలయం అనకాపల్లి, విశేషంగా కృషి చేసారన్నారు. అటువంటి మహనీయుని జన్మది నాన్ని జాతీ య విద్యా దినోత్సవం గాను మైనారిటీస్ వెల్ఫేర్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇతర పోలీసు అధికా రులు, ఇతర సిబ్బంది, పాల్గొని మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలను సమర్పిం చిఘనంగా నివాళులు అర్పించారు.

## పెదమడక శ్రీరామాలయ పునర్నిర్మాణం స్థలం సందర్శించిన ఎమ్మెల్యే తిప్పల



అగనంపూడి, నవంబర్ 11, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు ఏడు గ్రామాల పాత మేజర్ పంచాయితీ అయినా పెదమడక రామాలయం నిర్మించి సుమారు 40సంవత్సరాలు అయినది వర్షం వచ్చినప్పుడు గర్భగుడి లీక్ అవ్వడం జరుగుతు న్నది కావున రామాలయం మండలపం పునర్నిర్మాణం చేయలని సంకల్పంతో ఇటీవల వాటిని తొలగిం చడం జరిగింది. తిప్పల నాగిరెడ్డి పునర్నిర్మాణం స్థలమును సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 7గ్రామలు ఆరాధ్య దైవంగా కొలిచే రామాలయం ఎంత అవసరమని నిర్మాణ పనులు ఎక్కువ నిధులు అవసరమని కావున రామానలయం మండపం నిర్మాణానికి ఆర్ధికంగా సహకరించమని టీటీడీ బోర్డుకి లేక రాయడం జరిగిందని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని మతాల దేవాలయాలకు పెద్దపీట వేయడం జరుగుతుందని ప్రనజల అభిరుచి వారి మనోభావాలకి అనుగుణంగా ఎన్నో కోట్ల నిధులు కేటాయించడం జరుగుతుందని రామాలయ పూర్ణ నిర్మాణం కు సంపూర్ణ సహకారం అందజేస్తానని అన్నారు. గాజువాక నియోజకవర్గం పుర ప్రజలకు దీపావళీ శుభాకాంక్షలు తెలియజేశారు. 85వ వార్డు వైసీపీ ఇంచార్జి ఇల్లపు ప్రసాద్ మాట్లాడుతూ ఎమె ్మల్యే తిప్పల నాగిరెడ్డి ఇచ్చిన లెటర్ ను ఈ నెలాఖరులో తిరుపతి వెళ్లి టీటీడీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డికి ఇస్తామని రామాలయ పునర్నిర్మాణ ఆయనకి వివరించి నిధులు కేటాయించమని అడుగుతామని అన్నారు. మోటూరు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి పూర్ణానంద శర్మ ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ దువ్వాడ రైల్వే స్టేసన్ ఎస్‌సిసి మెంబర్ కొలిపాక అప్పారావు, స్థానిక నియకులు విందుల నారాయణరావు, నెల్లి శ్రీను, మజ్జి శ్రీను దానాల బుజ్జి బలిరెడ్డి సన్నీ మరిసా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడిపి జనసేన ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలి

### -జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్



అగనంపూడి, నవంబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చన్న నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి ఆతీ ్మయ సమావేశాలు ఏర్పాటు కు అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాలు ఇన్చార్జిలు చర్యలు తీసుకోవాల్సిందిగా అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు బుద్ద నాగజగదీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు నవంబర్ 14వ తేదీన ఎలమంచిలి నియోజకవర్గంలో పాయకరావుపేట నియోజకవర్గంలో 15వ తేదీన అనకాపల్లి నియోజకవర్గం మాడుగల నియోజకవర్గం పెందుర్తి నియోజకవర్గంలో 16వ తేదీన చోడవరం నియోజకవర్గం నర్సీపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి ఆత్మీయ సమావేశంలను జనసేన నాయకులను సమన ్వయం చేసుకొని విజయవంతంగా నిర్వహించాలని నియోజకవర్గం ఇన్చార్జిలను జిల్లా అధ్యక్షులు నాగజగదీష్ కోరారు.

## నేవీ డే వేడుకలల్లో భాగంగా రక్తదాన శిబిరం

విశాఖసిటీ నవంబర్ 11, ప్రభాతవార్త

ఈ ఏడది నేవీ డే వేడుకలల్లో భాగంగా డాక్‌యార్డులో రక్తదాన శిబిరాన్ని డాక్టర్ ఎన్‌టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో శనివారం నిర్వహించారు. నేవల్ కమాండ్ రియల్ అడ్మిరల్ ఆర్. విజయ్‌శేఖర్, ఎన్‌ఎమ్. అడ్మిర ల్ సూప రిటెం డెంట్ ఆధ్వర్యం లో ఈ సిబిరాన్ని సర్జన్ రియర్ అడ్మ్ఆర్ రవి కమాండ్ మెడికల్ అధికారి హెచ్‌క్యూస్ ఈస్టర్న్ లో ప్రారంభించారు. డాక్‌యార్డ్ అప్రెంటిస్ సర్వీస్, డిఫెన్స్ సివిలియన్ సిబ్బంది , పాఠశాల సిబ్బంది సుమారు 219 మంది రక్తదాశిబిరంలో పాల్గొన్నారు.





## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన


అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి కావాలి

### ఎన్నికలలో జనసేన టిడీపీ ఘనవిజయం ఖాయం

### తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్



విశాఖసిటీ నవంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు దేశ ప్రధానిగా ప్రజలు చూడాలని ఆకాంక్షిస్తున్నారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.విరామ్ అన్నారు. తెలుగుశక్తి ఇటీవల విడుదల చేసిన తెలుగువీరలేవరా బాబుకోసం కదలిరా ఆడియా సక్సెస్ మీట్ ను నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం తిరుగులేని ప్రజాదరణ కలిగిన చంద్రబాబు నాయుడు అవసరం ఆంధ్రప్రదేశ్ కన్నా దేశానికి ఎక్కువగా ఉందన్నారు. ఈ నేపధ్యంలోనే చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇక రాష్ట్రంలో వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అత్యంత అద్వానంగా ఉందని రాబోయే ఎన్నికలలో తమ గెలుపు పై తమకే నమ్మకం లేక రాష్ట్రానికి వైయస్ జగన్‌మెహన్‌నుడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అంటూ థర్డ్ పార్టీ చేయాల్సిన ప్రచారాన్ని ఆపార్టీ చెందిన అగ్ర నాయకులే చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 30 వేల మంది మహిళలు అదృశ్యం అయినందుకా మద్యనిషేదాన్ని దసలవారీగా అమలు చేస్తామని చెప్పి మాటతప్పినందుకా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆధ్వానంగా ఉన్న రహదారులకు కనీసం మరమ్మత్తులు చేయనందుకా ఒక ఉద్యోగం కూడా కిల్పంచనందుకా ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలా అని రామ్ ప్రశ్నించారు. ఏ తప్పు చేయకుండా చంద్రబాబు నాయుడు జైలులో నిర్బంధించిన తర్వాత రాజమండ్రి నుంచి ఉండవల్లి లోని కరకట్ట వరకు చం ద్రబాబునాయుడు ప్రయాణిస్తున్న రహదారిలో పాతిక లక్షలమంది ప్రజలు తెల్లవార్లు నిరీక్షించారన్నారు. కానీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తున్న సామాజిక బస్సు యాత్రకు ప్రజాస్పందన కరువైందన్నారు. మరో వైపు అధికార పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజా స్పందన కరువైందన్నారు.

## వైసీపీకి రైతు సమస్యలు అంటే చిన్న చూపు

### -అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

### -టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ డిమాండ్



అగనంపూడి, నవంబర్ 11, ప్రభాతవార్త

కరువు పరిస్థితుల్లో కష్టాలో ఉన్న రైతులను ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి గాలికొదిలేశారని సామాజిక సాధికారత ముసుగేసుకుని బస్సు యాత్రల పేరుతో మంత్రులు విహారయాత్రలు చేస్తున్నారని టీడీపీ జిల్ల అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ వైసీపీ తీరుపై మండిపడ్డారు. అనకాపల్లి మండలం శంకరం గ్రామ పంచాయితీ బోజ్జన్న కొండ పరిసరాల్లో ఎండిపోయిన వరి పోలాలను శనివారం బుద్ధ రైతులతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లా లో కరువు పరిస్థితులు వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యధోరణిని ఎండగట్టారు. గత జూన్ నెల నుంచి ఇప్పటివరకు జిల్లాలోని 19మండలాలల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వర్షాలు లేక ఖరీఫ్ సాగు చేపట్టిన రైతులు త్రీవంగా నష్టపోయారన్నారు. ఖరాఫ్ సీజన్ ప్రారంభం నుంచి వర్షాలు లేవని వైసీపీ ప్రభుత్వానికి తెలిసినా కనీసం పట్టించుకోలేదన్నారు అనకాపల్లి ,కసింకోట , రాంబిల్లి, ఎలమంచిలి మునగపాక , నక్కపల్లి,బుచ్చయ్యపేట మండలాల్లో వరి పోలాలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు. వర్షాలు లేక రైతులు కరువు కటకాలతో అల్లాడిపోతుంటే జగన్‌రెడ్డి ప్రభుత్వం కనీసం ప్రత్నామా న్నయ చర్యలు చేపట్టక పోగా కరువు లేదని రైతులను అవమానపరిచే విధంగా ప్రకటనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అనకాపల్లి జిల్లాలో 24మండలాల్లో 20వేల ఎకరాల కు పైగా వరి పైరు ఎండిపోయిందన్నారు. ప్రభుత్వ ం మాత్రం 700ఎకరాలు మాత్రమే వరి పైరు స్వల్పంగా ఎండిపోయిందని అనకడం సరికాదున్నారు. వర్షాలు సరిగ్గాపడక పంటలు ఎండిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటుంటే సీఎం జగన్‌రెడ్డి తో సహా జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు గుడివాడ అమర్నాధ్, బూడి ముత్యాలనాయుడు, ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. అప్పులు చేసి వేసిన వరి పంట ఎండలకు కళ్ళముందే మాడిపోతుంటే మంత్రులు కనీసం ఒక్క రైతుని కూడా పరామర్శించకపోవడం సిగ్గుచేటన్నారు. టీడీపీ హాయాంలో జలాశయాలు ఆధునీకరణకు నిధులు మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక పెద్దేరు రైవాడ కోణం జలాశయాలకు ఒక్కపైసా కేటాయించలేదని తెలిపారు. శారదాగ్రోయిన్లు పంట కాలువల ఆధునీకరణ పనులు పూర్తిగా పడేకేశాయని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు స్పందించి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లాను కరువు ప్రాంతం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు బారినపడి నష్టపోయిన రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేయాలని ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను ప్రభుత్వం చూపాలని సూచించారు ఇప్పటికైనా జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు స్పందించి అనకాపల్లి జిలాను కరువు జిల్లా గా ప్రకటించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బుద్ధ డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు కనీసం 20వేలు నష్టపరిహారారం చెల్లించాలని జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించకపోతే త్వరలోనే అన్ని మండలాల్లో టీడీపీ ఆధ్వర్యంలో రైతలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు కుప్పిలి జగన్మోహన్‌రెడ్డి బోడి వెంకటావు గుడాల సత్యనారయాణ మల్ల శివన్నారాయణ పూడి త్రినాద్ సాలాపు నాయుడు మల్ల గణేష్ బుద్ధ భువనేశ్వర్ విల్లూరి రమణబాబు కరణం వెంకటరమణ కరణం సత్యారావు పసుపులేటి నూకేశ్వరరావు తోట గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## వంజంగి హిల్స్ ప్రకృతి అందాలు అదరహో

### వంజంగి హిల్స్‌పై కిక్కిరిసిన పర్యాటకులు







పాడేరు, నవంబర్11, ప్రభాతవార్త:

ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతి చెందిన పాడేరు వంజంగి హిల్స్ ప్రకృతి అందాలను, మంచు కురుస్తున్న దృశ్యాలను..అలాగే మంచు మేఘాల మద్య నుంచి తెల్లవారు జామున మంచును చీల్చుకుంటూ వచ్చే సూర్య కిరణాలు అందాలను తిలకించడానికి వివిద మైదాన ప్రాంతాలు వివిద రాష్ట్రాల నుంచి వస్తున్న పర్యాటకులతో వంజంగి హిల్స్ పోటెత్తిపోతుంది. వంజంగి హిల్స్ కొండలపై ఎక్కడ ఏ మూల చూసినా పర్యాటకులతో కిటకిటలాడుతూ ఉంది. ఈ ప్రకృతి అందాలను, మేఘాల నుంచి వెలువరుతున్న సూర్యకిరణాల అందాలను తిల కిస్తూ పర్యాటకులు వారివారి సెల్ ఫోన్లలో బందిస్తూ సెల్ఫీలు తీసుకుంటూ వంజంగి హిల్స్ పై ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో శనివారం తెత్తవారు జామునుంచే పార్యటకులు వంజంగి కొండపైకి రావడంతో పర్యాట కులతో కిక్కిరిసిపోయింది. అలాగే పాడేరు నుంచి వంజంగి హిల్స్ కు వెళ్లే రహదారంతా వాహనాలతో కిక్కిరిపో యింది. ఆదివారం కూడా పర్యాటకులు తాకిడి ఎక్కువుగా ఉండే అవకాశాలు ఉన్నాయి. వంజంగి హిల్స్ అందా లను తిలకించడానికి వస్తున్న పర్యాటకులు ఈ ప్రకృతి దృశ్యాలను తిలకిస్తూ ఎంతో ఎంజాయ్ చేస్తున్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి



జగదాంబ, నవంబర్ 11, ప్రభాతవార్త

దీపాలు వెలిగె-చీకట్లుతొలగె, గోపాలుడొచ్చె-మన ఇళ్ళకు దీపాలు వెలిగే, లోకాలకు దివ్యదీపాలు వెలిగె-లోకాలకు దివిలో దేవుని ముద్దుబిడ్డలె- భుమిలో మానవులు ఈ అమృత తేజములు అని ప్రముఖ కవి, న్యాయవాది కొయ్య హరిహరరెడ్డి తన కవితా చతురతతో దీపావళిని వివరించారు. హూలోకములో ధర్మసా ్థపనై-సత్యకృష్ణులు అరుదెంచి నరకాసురిని వంచించి-సర్వజగతిని రక్షించించి మునులు, జనులు సంతసించగా-ప్రకృతి మాత పరవసించగా, అమరలోకంలో అంబర వీధిలో పూజలందుకొను పూర్వీకులకు ఫలములతో పుష్పధలములతో ధూ దూపదీపాలతో, భక్తిభావాలతో పర్వదినాన ప్రార్థన చేయుచు-ప్రార్థన చేస్తు, అమరుల దీవెన అహ్రుత ధారలై పసిడి పంటలతో ఇళ్ళ నిండగా సిరి సంపదలతో రపజల పండుగ ప్రతి టను-పిల్లల చిందులు , ఎటుచూసిన తీయని విందులు అవి మరపురాని కనువిందులు, అమరలోకమును అవనిలో నిలిపె కన్నుల పండగ దీపావళి పండగ-దీపావళి పండగ అని న్యాయవాది కొయ్య హరిహరరెడ్డి తన కవితలో పొందుపరిచారు.

## హాయి గొలిపిన ఘంటసాల సుమధుర స్వరాల సినీ గీతాలు



జగదాంబ, నవంబర్ 11, ప్రభాతవార్త

ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శుక్రవారం సాయంత్రం సుమధుర స్వరాలు సంస్థ నిర్వహించిన సినీ సంగీత విభావరి సంగీతాభిమానులకు హాయిని నింపింది. చిగురులు వేసిన కలలన్నీ అనే గీతాన్ని నరసింహమూర్తి, భాగ్యలక్ష్మి, ఏమో...ఏమో అయినది అంటూ సాంబశివరావు, రాజేశ్వరి...మానవుడే మహనీయుడు గీతాన్ని పిబి ఖాన్ పాడగా...సంస్థ అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి పిబి ఖాన్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని రైటర్స్ అకాడమి అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి పిబి ఖాన్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని రైటర్స్ అకాడమి అధ్యక్షులు వివిరమణమూర్తి, సామాజిక విశ్లేషకులు సన్‌మూర్తి, మహమ్మద్‌ఖాన్, కిరణ్‌కుమార్, ఫనిస్వామి, ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ తదితరులు పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఒకైకే పాన్ బనారస్‌వాలా అంటు హుషారైన గీతంతో ఆంజనేయులు, పాతకొత్త గీతాలతో భూపతి, పెమ్మిరాజురామ్, కెనాగేశ్వరరావు, సత్యనారా యణ, నరసింహారావు, భయ్యాశ్రీనివాస్ వివిచారి, నాగు,యాదగిరి, రాము తదితరులతో గాయనీమణు లు సత్యవతి, మాధురి, మను, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పలు సినీ గీతాలను ఆలపించారు.

## రెడ్ క్రాస్ సేవలు అమోఘం....

### -ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే చనిపోయిన ఓ అనాధ..



విశాఖపట్నం నవంబర్ 11, ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.వై. శివనాగేందర్ రెడ్డి ఆదేశాలు మేరకు చేస్తున్న సేవలు ఇతను వయసు సుమారు 57సంవత్సరాలు అనా రోగ్యంగా బాధపడుతూ ఉంటే ఎవరో ఒక మహాను భావుడు అతన్ని తీసికొని వచ్చి కేజీహెచ్ సేవ వార్డులో ట్రీట్మెంట్ తసీఉకుంటూ అతను తుది శ్వాస విడిచాడు. కేజీ హెచ్ సూపర్డెంట్ అశోక్‌కుమార్ , సిఎస్ఆర్ఎంఓ వాసుదేవ్ రెడ్‌క్రాస్ సంస్థకి సమాచారం అందించారు. రెడ్ క్రాస్ సంస్థ సిబ్బంది అక్కడికి చేరుకొని అనాధ శవాన్ని జ్ఞానపురం లో ఉన్న స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. రెడ్ క్రాస్ సంస్థ చేసిన సేవలను కేజీహెచ్ సిబ్బంది అభినందనులు తెలియపరిచారు.

## గీతంలో పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాఖపట్నం నవంబర్ 11, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం హైదరాబాద్ బెంగళూరు ప్రాంగణాలలో 2023-24విద్యా సంవత్సరానికి గాను పిహెచ్ డి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గీతం రీసెర్చి అండ్ కన్సల్టెన్సి డైరెక్టర్ రాజా ఫణి పప్పు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ సైన్స్ ఫార్మశీ మేనేజ్‌మెంట్ లా, పబ్లిక్ పాలసీ మరియు సామాజిక శాస్త్ర విభాగాలలో పిహెచ్‌డి ఫుల్‌టైమ్ ప్రవేశాలకు రీసెర్చి ఎంట్రన్స్ టెస్ట్ (ఆర్‌సెట్) ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో లభించే మార్కుల ఆధారంగా వ్యక్తిగత ఇంటర్వ్యూలను నిర్వహించి అర్హులైన వారికి ప్రవేశం కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు గీతం వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని డిసెంబర్ 2వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాల్సిందిగా సూచించారు..

**ఎమ్.వి.వి.ఎస్.మూర్తి రీసెర్చి ఫెలోషిప్:**

గీతం పిహెచ్‌డి ప్రవేశాలు పొందిన వారిలో ప్రతిభ గల వారిని ఎంపిక చేసి వారికి నెలకు రూ. 40వేల చొప్పున డాక్టర్ ఎమ్ వి వి ఎస్ మూర్తి ఎక్సలెన్స్ రీసెర్చి ఫెలోషిప్‌నున అలాగే గీతం జూనియర్ ఫెలోషిప్‌గా 25వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు.

## మట్టిలో మాణిక్యం చంద్రమోహన్



విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

కృష్ణాజిల్లా పమిడి ముక్కలలో 23 మే 1945లో పుట్టిన చంద్రమోహన్ (82) ఇకలేరు. శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో హృద్రోగంతో కన్నుమూశారు. సోమవారం హైదరాబాద్ లో అంత్యక్రియలు జరుగుతాయి. మేడూరు బాపట్ల లో చదువుకున్నారు. కె విశ్వనాథ్‌కి దగ్గరి బంధువు 1966లో రంగుల రాట్నంతో ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. చంద్రమోహన్ భార్య జలంధర్ రచయిత్రి మధుర మీనాక్షి , మాధవి ఇద్దరు కుమార్తెలు ఇద్దరికీ వివాహాలు అయ్యాయి. రెండవ కుమార్తె మాధవి డాక్టర్ చైన్నై లో వుంటున్నారు. 2005లో పదహారేళ్లవయసు సినిమాలో నటించినందుకుగానూ ఫిల్మ్‌ఫేర్ అవార్డు వచ్చింది. రంగుల రాట్నం, పదహారేళ్ల వయసు, సీతామాలక్ష్మి రాధకళ్యాణం, రెండు రెళ్ల ఆరు, చందమామ రావే రామ్ రాబర్ట్ రహీమ్ చిత్రాలతో మంచి ఫేమస్ ఆయ్యారు గత కొన్నాళ్లుగా షుగర్ తో బాధపడుతన్న చంద్రమోహన్ కొన్నాళ్లుగా కిడ్నీ డయాలసిస్ కొన్నాల్లుగా కిడ్నీ డయలసిస్ జరుగుతుంది. కేరక్టర్ ఆరిస్టుగా చాలా సినిమాలు చేశారు. తమిళంలోనూ చాలా సినిమాలు చేశారు.


**ఇండియన్ బ్యాంక్** సీతమ్మపేట శాఖ, 47-7-32, సూర్య గార్డెన్స్, 4వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.22-11-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.03-11-2023 నాటికి రూ.48,75,274.25/- (అక్షరాలా నలభై ఎనిమిది లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల డెబ్బై నాలుగు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొIIనవి. ఋణగ్రహీత : మెస్సర్స్ ఓమ్ ట్రేడింగ్, (ప్రాతినిధ్యం వహిస్తున్నది 1) శ్రీ మేకా శ్రీనివాస్ (మేనేజింగ్ పార్ట్‌నర్), తండ్రి : ఎమ్.వి.వి. సత్యనారాయణ, డోర్ నెం.1-81-9/7, ఎమ్ఐజి-2, సెక్టార్-3, ప్లాట్ నెం.97, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ బంగ్లా ఎదురుగా, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం - 530017. 2) శ్రీ గగ్గర రాజేష్ (పార్ట్‌నర్), తండ్రి : వెంకటరావు, డోర్ నెం.10-275/1, కృష్ణ అపార్ట్‌మెంట్స్ దగ్గర, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ బంగ్లా ఎదురుగా, విశాలాక్షి నగర్ - 530043, విశాఖపట్నం. హామీదారు : శ్రీమతి పార్వతి జానకి రత్నం, భర్త : పి. వీర వెంకట సత్యనారాయణ, పూలగుంత గ్రామం, రాయవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533261.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ రూరల్ పంచాయితీ, తిమ్మాపురం గ్రామ పంచాయితీ, ఎస్.నెం.47/1 (విస్తీర్ణం ఎ.1.04.1/2 సెంట్లు) మరియు ఎస్.నెం.48/3 (విస్తీర్ణం ఎ.1.28.1/2 సెంట్లు, మొత్తం ఎ.2.33 సెంట్లు), డిటిసిపి ఎల్.పి. నెం.56/96 యొక్క ప్లాట్ నెం.44 లోని 202 చIIగIIలు లేదా 169 చIIమీIIల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి పర్వతిని జానకి రత్నం గారికి చెందినది. ఖాళీ స్థలమునకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.28, దక్షిణం : 40 అIIల వెడల్పు రోడ్డు, పడమర : 33 అIIల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.43. | రూ. 17.98 లక్షలు (అక్షరాల పదిహేడు లక్షల తొంభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) | రూ.1.80 లక్షలు (అక్షరాల ఒక లక్షా ఎనభై వేల రూపాయలు మాత్రమే) | 22-11-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంIIల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం. : ఐడిఐబి1279 పి1 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.21.11.2023 & సాయంత్రం గం.5:00 నిIIలకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం, తేది : 04-11-2023 సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట శాఖ, విశాఖపట్నం.

## ఘనంగా సుభాష్ పత్రీజీ జయంతి వేడుకలు.. గణపర్తిలో మొక్కలు నాటిన ధ్యానులు



మునగపాక, నవంబర్ 11, ప్రభాతవార్త

ధ్యాన గురువు మహర్షి సుభాష్ పత్రీజీ జయంతి వేడుకలను నాగులపల్లి చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో శనివారం నిర్వహించారు. దేశానికి ధ్యానాన్ని పరిచయం చేసి ఎంతోమందిని ధ్యానం ద్వారా ఆదర్శంగా తీర్చిదిద్దిన మహానుభావుడు పత్రీజీ అని జ్ఞాన గురువు సుజాత కొనియాడారు. పత్రీజీతో ధ్యాన అనుభవాలను ధ్యాన గురువులు పంచుకున్నారు. కేంద్రంలో జయంతి వేడుకలు నిర్వహించి అనంతరం గణపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ శాఖ గ్రంథాలయం వద్ద మొక్కలు నాటారు. ఎస్సై మహమ్మద్ అలీషరీఫ్‌కు ధ్యానం గురించి వివరించడంతోపాటు ప్రచార కార్యక్రమంలో భాగంగా పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచి చదరం గణేష్ నాయుడు ఆధ్వర్యంలో గ్రంథాలయం వద్ద, ప్రభుత్వ పాఠశాల వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శశికళ భగవతి మల్లిక విజయ, గ్రంథాల ఇన్చార్జి అప్పలనరస తదితరులు పాల్గొన్నారు.

### వెలగా వీరినాయుడు మాస్టారు ద్వితీయ వర్ధంతి సందర్భంగా

## 14న కొత్త పరిమళం నాటిక ప్రదర్శన : పోస్టర్ ఆవిష్కరించిన బొడ్డేడ ప్రసాద్

మునగపాక, నవంబర్ 11, ప్రభాతవార్త



మండల కేంద్రమైన మునగపాకలో తులసి కళా వేదిక నందీశ్వర ప్రాంగణంలో 14న శ్రీకాకుళం వారిచే కొత్త పరిమళం అనే నాటిక ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. స్వర్గీయ వెలగా వీరునాయుడు మాస్టారు ద్వితీయ వర్ధంతి వేడుకల్లో భాగంగా నాటిక నాటిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. దీనికి సంబందించిన పోస్టర్‌ని వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ఆవిష్కరించారు. వైసీపీ మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురామ్, గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు, పిఏసిఎస్ కొనపల్లి రామ్మోహన్ రావు, దాడి ముసిలినాయుడు, వెలగా శ్రీను, ఆడారి రామ అప్పలనాయుడు, టెక్కలి వీర కొండలరావు, రాజనా బుజ్జి, ఆడారి కాశీబాబు, మళ్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

### బియ్యం, నిత్యావసరాల వితరణ -ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో కార్యక్రమం

ఎస్.రాయవరం, నవంబర్ 11, ప్రభాతవార్త



మండలం ధర్మవరం అగ్రహారంలో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ బాసటగా నిలిచింది. గురువారం గ్యాస్ లీకై జరిగిన ప్రమాదంలో ఓ కుటుంబం రోడ్డున పడింది. ప్రమాదంలో రూ.1లక్ష రూపాయల నగదు,20 తులాల వెండి, బంగారం కాలిపోయింది. బాధిత కుటుంబానికి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బంగారు చిట్టి ఆధ్వర్యంలో శనివారం యాభై కేజీల బియ్యం, నిత్యావసరాలు అందించారు. బంగారు చిట్టి మాట్లాడుతూ బాధిత కుటుంబ ఆవేదన తనను కలచి వేసిందన్నారు. మరికొన్ని సేవా సంఘాలు ముందుకొచ్చి వారికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. సీపీఎం నేత అప్పలరాజు, దూడ నూకరాజు పాల్గొన్నారు.

## సీతంలో ఘనంగా జరిగిన జాతీయ విద్యా దినోత్సవం

మాధవధార, నవంబర్ 11, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం గురజాడ విజయనగరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీకుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య అనేది ప్రాథమిక హక్కు అని దీనిని ప్రతి విద్యార్థి సక్రమమైన పద్ధతిలో నేర్చుకుని భావితరాలకు ఉపయోగకరంగా ఉండాలని తెలిపారు. కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ఒక వ్యక్తి ఒక శక్తిగా మారాలంటే దానికి విద్య అనేవది ఒక ఆయుధంగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వీరామ మూర్తి మాట్లాడుతూ సమాజం ఎదుగుదలలో విద్యార్థి, విద్య అనేవి ప్రధాన భూమికగా పోషిస్తాయని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి వెంకట లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో నవభారత నిర్మాణానికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలో ఉత్తమ వక్తలకు ముఖ్యఅతిథి డాక్టర్ శ్రీకుమార్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి డాక్టర్ లెంక సత్యవతి,వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహియుద్దిన్ అహ్మద్ జయంతి

మాధవధార, నవంబర్ 11, ప్రభాతవార్త



భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా, 11సం.లు అదే పదవిలో కొనసాగి, అల్ – హిలాల్, అల్ – బలాగ్ వంటి పత్రికలను స్థాపించి, జాతీయ కాంగ్రెస్‌లో ఎన్నో కీలక పాత్రలను పోషించి, స్వాతంత్ర్య సమర యోధుడిగా, కవిగా, పండితుడిగా ఎన్నో విలక్షణ పాత్రల్లో ఒదిగి మరణానంతరం భారతరత్న బిరుదును పొందిన మొహియుద్దీన్ అహ్మద్ జయంతిని మైనారిటీ వెల్ఫేర్ డేగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా గైస్ కళాశాల నందు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గైస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.వీ.రమణ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాలను సమర్పించి మరియు మైనారిటీ స్టూడెంట్స్‌ను వేదిక పైకి పిలిచి వారి అభిప్రాయాలను తెలపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కెమికల్ విభాగాధిపతి డా.బి.వి లక్ష్మణరావు, అధ్యాపకులు కుమార్, కుమారి, జ్యోతి, ఇన్ ఛార్జ్ ఓ.ఎస్ సాయి లక్ష్మి పాల్గొన్నారు.

## భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలు : ఆదివాసీ జేఏసీ

ఏటపాక, నవంబర్ 11, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం భగవాన్ బిర్సాముండా 149వ జయంతి సందర్భంగా నవంబర్ 14,15న ఏఎస్ఆర్ జిల్లా పాడేరులో రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ ఆదివాసి సదస్సు సాంస్కృతిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఏటపాక మండలం మేడువాయిలో ఆదివాసీ జేఏసీ మండల కో కన్వీనర్ కాక రాజు ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ అవగాహన యాత్ర చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ కేంద్ర కమిటీ సభ్యులు మడివి నెహ్రూ మాట్లాడుతూ ముఖ్య అతిథిగా ఐక్యరాజ్యసమితి, ఆదివాసి సమస్యల శాశ్వత ఫోరం సభ్యులు ఫూల్మన్ చౌదరి నేపాల్ నుండి, గౌరవ అతిథి మహారాష్ట్ర చంద్రాపూర్ (చంద్రపూర్) గోండ్ రాజా వీరేంద్ర షా ఆత్రం హాజరుకానున్నారని, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న వివిధ జాతీయ ఆదివాసి సంఘాల ప్రతినిధులు, ఆదిమ జాతుల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, కావున రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఆదివాసీ సంఘాల, ఆదిమ జాతుల ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏపీ మహిళా ఉపాధ్యక్షులు గుజ్జా సీతమ్మ, సున్నం లక్ష్మీ, మిడియం సీతయ్య, వెట్టి వినోద్, వెట్టి భద్రమ్మ, మడకం శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ సందర్శించిన సూపరిటెండెంట్ కె దిరాజ్

పెదబయలు, నవంబర్ 11, ప్రభాతవార్త



పోలీసు స్టేషన్ సందర్శించిన సూపరిటెండెంట్ కె దిరాజ్ స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం అల్లూరి జిల్లా డివిజ నల్ పోలీసు అధికారి కె.దిరాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుత మద్య కాలంలో పోలీసు స్టేషన్స్ పరిశీలించడం జరుగుతుంద న్నారు. రోడ్డు ప్రమాదల నివారణ చర్యలను సేవరించాలన్నారు. మం డలంలో గంజాయి పంట సాగు నిర్మూలన అంతర్జాల మొసాల గూర్చి వివరించారు. సిఐ సత్యనారాయణ ఎస్ఐ పులి మనోజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

యలమంచిలి, నవంబర్ 11, ప్రభాతవార్త



యలమంచిలి మండలం లైను కొత్తూరు గ్రామంలో శుక్రవారం రాత్రి పల్లె నిద్ర అనంతరం శనివారం ఉదయం ఎంపీపీ బోదుపు గోవింద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవింద మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రస్తుతం అమలుపరిచిన అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా కొత్తవి రావాలన్నా తిరిగి ఆంధ్రప్రదేశ్‌కి జగనే ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. నేరుగా లబ్ధిదారులను జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఏవిధంగా అందుతున్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు బ్రినాథ్ వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ న్యూమోనియా దినంపై అవగాహన : డా.కుప్పిలి సురేష్ బాబు

పీఎం పాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త



ప్రపంచవ్యాప్తంగా కరోనా కరాళ నృత్యం చేస్తున్న సమయంలో నిమోనియా వ్యాధిని త్వరగా గుర్తించి నివారించాలని ది పీ ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖ జిల్లా సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబుపై వ్యాధిపై అవగాహన కలిగించారు. ఈ వ్యాధి ముఖ్యంగా ఐదు సంవత్సరముల లోపు చిన్నారులకు, 60సం.లు పైబడిన వారిలో ప్రాణాంతకమైన ఊపిరితిత్తులకు వచ్చే వ్యాధి ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతియేటా 450 బిలియన్ అనగా 45 కోట్లు మంది ఈ వ్యాధిని పడుతున్నారు. అందులో నాలుగు మిలియన్ల మంది ప్రజలు మరణిస్తున్నారు ఈ వ్యాధి పరిస్థితి కోవిడ్ కారణంగా మరింత దిగజారింది. మరణించిన వారు ఎక్కువ శాతం నిమోనియా తోనే జరుగును. దీనికి ఇంత ప్రమాదకరమైన వ్యాధికి నివారణ వ్యాక్సిన్ ఇవ్వడమే. ఊపిరితిత్తుల్లో గల ఆల్విల్ అనే గదులలో అన్ని గదులు గాలితో నిండడానికి బదులు వైరస్‌తో కూడిన ద్రవపదార్థము చేరడం వలన మనం గాలి పీల్చుకోవడం కష్టతరం, అవడమే కాకుండా ఆ గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గును, దీని వలన ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉండడం కాక దగ్గు జ్వరము ఆయాసము మొదలగునవి వచ్చును. కారణాలు ఏమనగా నిమోనియా పలురకాలైన అంటువ్యాధి రకాలైన బాక్టీరియాలు, వైరస్,వలన వస్తుంది, సమాజంలో ఇతర వ్యక్తులు నుండి ఒక హాస్పిటల్ ద్వారా గాని, ఇతర కారణాల ద్వారా గానీ, శరీరంలో ప్రారంభమగును. కనీసం 50 శాతం వరకు మరి కారకాలు ఏమనగా సాధారణంగా ఇది ఏ వయసులోనైనా రావచ్చు. ఇది రెండు సంవత్సరములు పైబడి 45 సంవత్సరాలు దాటిన వారికి హైరిస్క్ క్యాటగిరీలు అంటారు ఇతర వ్యాధులతో బాధపడేవారు, స్టెరాయిడ్స్, క్యాన్సర్ మందులు వాడిన వారు, తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వారు, ఆస్తమా, మధుమేహం, గుండె వ్యాధులు, వంటివి కలిగినవారు మద్యపానం ధూమపానం చేసేవారు, ఎలర్జీ కారకాలైన కాలుష్యం, కెమికల్, పొగల బారిన పడుతున్న వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ వ్యాధి లక్షణాలు ఏమనగాలి దగ్గినప్పుడు ఆకుపచ్చ లేదా పసుపు రంగులో కళ్లె పడటం, గుండె వేగము, శ్వాస వేగం పెరగడం, జ్వరం రావడము, చలి రావడము, నీరసము, ఒళ్ళు నొప్పులు, ఆయాసము, చాతి నొప్పి, తలనొప్పి వాంతులు అవ్వడం, కుదురుగా ఉండలేకపోవడం, ఊపిరి అందకపోవడం. నిర్ధారణ పరీక్షలు ఏమనగా కొన్ని రకాల రక్త పరీక్షలు, ఊపిరితిత్తుల ఎక్స్రే, సిటీ స్కాన్, పల్స్ ఆక్సీ మీటర్ ద్వారా ఆక్సిజన్ శాతం, కళ్లె పరీక్ష, కల్లె కల్చరు, ఊపిరితిత్తుల నుండి నీటి ద్వారా తీసిన ద్రవపదార్థము పరీక్షించడం, నివారణ, చికిత్స ఏమనగా యాంటీబయాటిక్స్ వాడటం, యాంటీవైరల్ డ్రగ్స్ దగ్గు మందు, చిన్నారులకు వయసు మళ్ళిన వారికి ఏడాదికి ఒకసారి ఇన్ఫ్లూయెంజా వ్యాక్సిన్ ఇవ్వడము, మద్యపానము, ధూమపానము నిషేదము, వ్యాధి వచ్చిన వారికి దూరంగా ఉండటం, జలుబు లేదా ఇతర వ్యాధులు తగ్గేందుకు చికిత్స తీసుకోవడం, ఆస్తమా బ్రాంకైటిస్ ఉన్నవారిలో ఉన్నవారు వాటిని నియంత్రించడం, తేలికపాటి వ్యాయామాలు చేయడం, పోషకాలు ఉండేలా సమతుల ఆహారం తీసుకొనడం ద్వారా వ్యాధినిరోధకశక్తి పెరుగును, పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత, ప్రాథమిక దశలోనే ఈ వ్యాధిని గుర్తించి వైద్యుని సంప్రదించాలి, కొవిడ్ కారణంగా వచ్చిన సెకండరీ ఇన్ఫెక్షన్‌గా వచ్చిన నిమోనియా అనేకమందిని మరణించినట్లు చేసింది. నిమోనియా వచ్చినప్పుడు కొన్ని కాంప్లికేషన్స్ వస్తాయి. అవి ఏవనగా పక్షవాతము, రక్తపోటు పడిపోవడం, రక్తానికి ఇన్ఫెక్షన్ సోకి అది విషపూరితంగా మారడం, మెదడు పై దుష్ప్రభావం, మూత్రపిండాల పనితీరులో తేడా రావడం , మొదలగునవి.

## పాడి పశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పాటు

### మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి

హుకుంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



పాడి పశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పాటు కలుగుతుందని మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి అన్నారు. శనివారం మఠం కొత్తురు గ్రామంలో వెటర్నరీ అసిస్టెంట్ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు విజ్ఞాన బడీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం గిరిజన రైతులతో ఆమె మాట్లాడుతూ పాడి పశువులు, మేకలు, కోళ్లు పెంపకం వలన ఆర్థికంగా మంచి లాభాలు ఉంటుందని పేర్కొన్నారు. అనారోగ్యం తో లేదా పిడుగు పాటు వలన మేకలు మృతి చెందితే ప్రభుత్వం ఒక్కో మేకకి 15 వేల రూపాయలు ఇన్సూరెన్స్ ఇస్తుందని అన్నారు. కావున మేకలు పెంచే రైతులందరు కేవలం ముప్పై రూపాయలు కడితే, దానికి రూ.15 వేల ఇన్సూరెన్స్ వస్తుంది కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 20 మంది రైతులకు పశు హెల్త్ కార్డులను అందజేశారు, పశువులు, మేకలకు సరైన సమయంలో సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ సక్రమంగా మందులు అంద జేస్తున్నారా లేదా అని రైతులను అడగగా సమయానికి అన్నీ విధాలుగా మందులు పంపిణిచేస్తున్నారని పశువులకు వ్యాధులు వచ్చిన వెంటనే స్పందిస్తున్నారని రైతులు చెప్పగా వెటర్నరీ అసిస్టెంట్ సేవల పై ఆమె సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమం లో స్థానిక వార్డు సభ్యులు పాంగి మత్స్య కొండ బాబు, గెమ్మెలి అప్పారావు, వాలింటర్ మహేష్ బాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన రైతులు పండించిన పంటలకు ప్రత్యేక గుర్తింపు

హుకుంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



గిరిజన సహకార సంస్థ ద్వారా తమ ఉత్పత్తుల అమ్మకాలకు కొత్త మార్గాలు అన్వేషిస్తుందని జిసిసి డిఎం డి సింహాచలం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గిరిజన రైతులు పండించిన పంటల అటవీ ఉత్పత్తులకు మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు పొందేందుకుగాను వాటితో పాటు సామర్థ్యం పెంచడంతోపాటు అతి తక్కువ ధరలకు న్యాయమైన స్వచ్ఛమైన ఉత్పత్తుల అందించేందుకుగాను ఏజెన్సీ గిరిజ సంత ప్రాంతాలలో స్టాల్‌గా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. వీటి ద్వారా వారపు సంతలో జరిగే ప్రాంతాలలో స్టాల్లో ఏర్పాటు చేసి ఎమ్మార్పీ ధరల కంటే తక్కువ ధరలకు అమ్మకాలు చేస్తున్నామని తెలిపారు. కావున వారపు సంతలకు వచ్చే గిరిజనులు జిసిసి స్టాల్ లో దొరికే నిత్య సరుకులు కొనుగోలు చేసి జిసిసిని ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిసిసి సేల్స్ మెన్లు బి కొండమ్మ, జై సింహాచలం, కేబి నాగరాజు, కే సుబ్బారెడ్డి, ఎస్ సందీప్ చారి,ఎం రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## వేకువజామునుంచే గ్రామాల పర్యటన : అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ


హుకుంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త



సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతీ ఇంటా సంక్షేమ పథకాల పంట అని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. పల్లె నిద్ర, పల్లెకుపోదం కార్యక్రమంలో భాగంగా గూడ గ్రామంలో నాయ కులతో కలిసి రాత్రి బస చేసిన అనంతరం వేకువ జామునే గూడ గ్రామంతో పాటు కోడేలి, గొచ్చురి, మఠం గ్రామల్లో చలిని సైతం లెక్క చేయకుండా ఇంటింట తిరుగుతు, అమ్మ, నాన్న బాగున్నార అంటు ఆప్యాయతంగా పలకరించారు. వారికి అందుతున్న పథకాలపై వివరించారు. కోడేలి గ్రామంలో పార్టీ జెండా అవిష్కారించిన అనంతరం, గ్రామంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కరపత్రాలు పంపిణి చేశారు. గ్రామ సమీపంలోని గిరిజన రైతులు సాగు చేసిన వరీ పంటను నూర్పుల్లో కాసేపు గిరిజనులతో కలిసి నూర్పి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తు గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఏ బేదం లేకుండా ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ఓ.సామ్యేల్, జిల్లా సాంస్కృతికి విభాగం అధ్యాక్షుడు దిలిపుమార్, జెసీయస్ మండల ఇంచార్జీ కే రామకృష్ణా, మండల వైస్ఎంపిపి ప్రియంక, నాయకులు కోటిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

నర్సీపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎంగా జగనే కావాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి 11వ వార్డులో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలన్ని 99 శాతం అమలు చేశారన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగనేనన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ పాలన కొనసాగిస్తున్న సీఎం జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏ శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, ముకౌన్సిలర్లు భేతిరెడ్డి రత్నం, నాయకులు బేతిరెడ్డి విజయ్ కుమార్, పాల్గొన్నారు.

## పూజ గదిలో పెట్రోల్ బాటిల్ కాలికి తగిలి వ్యక్తి మృతి



పాయకరావుపేట, నవంబర్ 11,ప్రభాతవార్త

మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన మత్స్యకారుడు మడత కొండయ్య(53) తన ఇంటిలో పూజ గదిలో దీపారాధన చేస్తుండగా పక్కనే ఉన్న పెట్రోల్ బాటిల్ కాలికి తగలడంతో పెట్రోలు దీపాలపై పడిన సంఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడు తుని పట్టణంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి మృతి చెందారు. గత నెల 23 తేదీన జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి స్థానిక ఎస్సై రమేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొండయ్య కుమారుడు తన మోటార్ సైకిల్ కోసం వాటర్ బాటిల్లో పెట్రోలు తీసుకొచ్చి ఇంట్లో ఉంచగా దీపారాధన అనంతరం పెట్రోల్ బాటిల్ కాలికి తగిలిన ప్రమాదంలో పెద్దగా మంటలు రావడంతో కొండయ్య శరీరం కాలి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే అతను బంధువులు క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం తుని పట్టణంలో గల ఒక ప్రైవేటు ఆసుపత్రికి చేర్పించగా, అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న కొండయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి మృతి చెందినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.మృతిని భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ రమేష్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కొండయ్య మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సవపరీక్ష జరిపించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

## ప్రజారక్షణ సభను జయప్రదం చేయాలని ప్రచారం



నర్సీపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

నవంబర్ 15న విజయవాడలో జరుగు ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలని శుక్రవారం నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్సులో కరపత్రాలు పంపిణీ చేశారు. సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేయాల్సిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏ ఒక్కటి అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తోందన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు ఫాక్టరీ, రామాయపట్నం మేజర్ పోర్టు, రాజధాని నిర్మాణం, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి, కేంద్ర విద్యాసంస్థల ఏర్పాటు, కడప ఉక్కు రైల్వే జోన్ వంటి విభజన హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రజల్ని నిలువునా మోసం చేసిన బిజెపి అంతటితో ఆగకుండా మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గుండెకాయ వంటి విశాఖ ఉక్కును. తెగనమ్మడానికి తయారైందన్నారు. బిజెపి పాలనలో మొత్తం దేశమే అస్తవ్యస్తంగా తయారైందన్నారు. బిజెపి బుల్డోజర్ రాజకీయాలతో అన్నదమ్ముల్లా సమైక్యంగా మెలగవలసిన ప్రజలమధ్య విద్వేషాలు. రాజేస్తోందన్నారు. కోట్లాది మంది కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను తెచ్చిందని, దేశీయ వ్యవసాయానికి, ప్రజల ఆహార భద్రతకు ముప్పు తెచ్చే నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చిందన్నారు.. రైతులు సాగించిన పోరాటం మీద తీవ్ర దమన కాండను ప్రయోగించిందన్నారు. అయినా వెన్ను చూపని రైతన్నల పోరాట తెగువకు తలగ్గి చివరికి ఆ చట్టాలను రద్దు చేసింది కాని ఆ సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి రైతన్నలకు ద్రోహం చేస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి బూర్జువా పార్టీల పాలనలో దళిత, గిరిజన బడుగు బలహీన వర్గాలు: విద్యా, వైద్యం, సామాజిక అభివృద్ధికి దూరమయ్యాయన్నారు. పైగా అసమానతలు. పెంచేవిందా బిజెపి, వైసిపి పాలనలు: సాగిస్తుందన్నారు. కావున సామాజిక న్యాయం కొరకు సిపిఎంను బలపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఎల్.గౌరి, ఈశ్వరరావు, కె. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల స్థలాల లేఅవుట్లలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను అరికట్టాలి

నర్సీపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త



జగనన్న ఇళ్ల స్థలాల లేఅవుట్లలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను అరికట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, సభ్యులు కె.ఈశ్వరరావులు నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం రెవిన్యూ పరిధిలోని శివాలయం వెనుక మూడో కొండకు అనుకొని పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిగర్ల రాజు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇచ్చేందుకు ఒట చొప్పున లేఅవుట్లు వేసి రోడ్లు, కరెంట్ స్తంబాలు వేసిందన్నారు. లేఅవుట్లలో ఉన్న సరిహద్దు రాళ్లను పీకివేసి పెద్ద ఎత్తున గ్రావెల్ తోలిన గోతులు కనబడ్డాయన్నారు. కరెంట్ స్తంబాలు మొదలకు తవ్వి గ్రావెల్ ను తరలించడం జరిగిందన్నారు. సుమారు ఎకరా పరిధిలో వందల ట్రాక్టర్లు తవ్వకాలు జరిగితే సదురు వీఆర్వో పర్యవేక్షణ లేదా అని ప్రశ్నించారు. ఈ అక్రమ తవ్వకాలపై ఉన్నత స్థాయి అధికార్లతో విచారణ జరిపి అక్రమంగా గ్రావెల్ తవ్విన వారి నుండి ఎంత మేరకు తవ్వకం జరిగిందో అంతా వసూలు చేయాలన్నారు. అలాగే తవ్వకందారులతోనే ఇళ్ల స్థలాలు గోతులు పూడ్పించి పేదలకు స్థలాలు అప్పగించాలన్నారు. అలాగే దీనికి బ్యాదులైన వీఆర్వో కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మ్రోగిన కార్మికుల సమ్మె సైరన్

### -మూతబడిన టూరిజం యూనిట్లు -బోసిపోయిన టూరిజం అతిథిగృహాలు

అరకులోయ, నవంబరు 11, ప్రభాతవార్త



టూరిజం కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శనివారం నుండి సమ్మెబాట పట్టారు. ఎన్నో ఏళ్లగా టూరిజం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాకపోవడం, టూరిజం అధికారులతో జరిపిన చర్చలు విఫలం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో కార్మికులు సమ్మె సైరన్ మ్రోగించారు. దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న 6 టూరిజం యూనిట్ మూతబడ్డాయి. కాగా కార్మికుల సమ్మె కారణంగా టూరిజం అతిథి గృహాలు మూత పడడంతో అరకులోయ అందాలను తిలకించడానికి విచ్చేసిన పర్యాటకులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా టూరిజం కార్మికులు చేపట్టిన సమ్మెకు తెలుగుదేశం పార్టీ, ఆదివాసి పరిరక్షణ సమితి తమ సంపూర్ణ మద్దతును తెలియజేశాయి. దీనిలో భాగంగా టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్ను దొర, ఆదివాసీ పరి రక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరం వద్ద కు వెళ్లి తమ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా టూరిజం కార్మికుల సంఘం నాయకులు గంగరాజు, అంజలిరావు, ఆర్ ఆర్ వి నరసింహ ( రాజు), బాబురావులు మాట్లాడుతూ టూరిజం కార్మికుల డిమాండ్ల సాధనకై టూరిజం అధికారులతో పలు ధఫాలుగా జరిపిన చర్చలు విఫలం కావడంతో తప్పనిసరి పరిస్థితులలో సమ్మె బాట పట్టినట్లు వారు తెలిపారు. టూరిజం కార్మికులు న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ కోరుతూ గత నెల 7వ తేదీన సమ్మె నోటీసును యాజమాన్యానికి అందించడం జరిగిందని, అయినప్పటికీ నేటి వరకు తన సమస్య పరిష్కారం కాలేదన్నారు. తమ కోరికలు గొంతెమ్మ కోరికలు కావని, న్యాయమైన కోరికలని వారు చెప్పారు. టూరిజం కార్మికుల డిమాండ్లు నెరవేర్చే వరకు తమ సమ్మె కొనసాగుతుందని వారు చెప్పారు. టూరిజం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, 2010లో టూరిజం కార్పొరేషన్ యాజమాన్యం చేసిన ఒప్పందం అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, సర్వీస్ మరియు క్వాలిఫికేషన్ పద్ధతిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేసి, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు పదోన్నతి కల్పించాలని, డైలీ వేజ్ కార్మికులందరినీ అప్కాసులో కలపాలని, కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులందరికీ గ్రాడ్యుటి అమలు చేయాలని వారు ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. సమ్మె కార్యక్రమంలో టూరిజం కార్మికులు పాల్గొన్నారు.

## టూరిజం కార్మికుల సమ్మెకు టిడిపి, ఏపీఎస్ మద్దతు

### డిమాండ్లు పరిష్కరించే వరకు కార్మికులకు అండగా ఉంటాం


అరకులోయ, నవంబర్ 11, ప్రభాతవార్త



డిమాండ్లు సాధనకై టూరిజం కార్మికులు చేపట్టిన సమ్మెకు తెలుగుదేశం పార్టీ, ఆదివాసి పరిరక్షణ సమితి తమ సంపూర్ణ మద్దతును తెలియజేశాయి. దీనిలో భాగంగా శనివారం కార్మికులు చేపట్టిన సమ్మెకు తెలుగుదేశం పార్టీ తరఫునుండి ఆ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర, ఆదివాసీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చట్టు మోహన్ లు తమ సంఘీభావం తెలియజేసి, సమ్మె శిబిరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టూరిజంలో పనిచేస్తున్న గిరిజన కార్మికులకు న్యాయం జరిగే వరకు తాము అండగా ఉండి పోరాడుతామని చెప్పారు. కోట్లాది రూపాయలు లాభాలు ఆర్జిస్తున్న టూరిజం శాఖ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. టూరిజం కార్మికుల కోర్కెలు గొంతెమ్మ కోరికలు కావని అన్నారు. 2010 లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, జీతాలు పెంచాలని, పదోన్నతి కల్పించాలన్న తదితర డిమాండ్లను తక్షణమే టూరిజం యాజమాన్యం నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. కాగా టూరిజం కార్మికుల సమ్మెతో టూరిజం అతిథి గృహాలు మూతపడ్డాయి. దీంతో పర్యాటకులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు . అయితే టూరిజం కార్మికులు చేస్తున్న సమ్మెకు తాము కూడా మద్దతును తెలియజేస్తున్నామని, టూరిజం యాజమాన్యం కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా పలువురు పర్యాటకులు కోరారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్మిక సంఘాల నాయకులు గంగరాజు, అంజలి రావు, బాబురావు, టూరిజం కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడల ద్వారానే పరిపూర్ణమైన ఆరోగ్యం

### శ్రీ ప్రకాష్‌లో ఘనంగా ముగిసిన రిమ్ జిమ్ వేడుకలు



పాయకరావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త

పరిపూర్ణమైన ఆరోగ్యం ఆటల ద్వారానే సాధ్యమనవుతుందని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఆటలు కూడా ఒక భాగం చేసుకోవాలని అన్నారు. శారీరక దృఢత్వం ద్వారానే మానసిక దృఢత్వం లభిస్తుందన్నారు. శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల్లో ఇంతమంది విద్యార్థులకు ఇన్ని రకాల పోటీలు నిర్వహించడం అంత సాధారణమైన విషయం కాదని, ఇందులో భాగస్వామ్యులైన సంస్థ యాజమాన్యం సహ ఉపాధ్యాయులు అభినందనీయులని సిఐ అప్పలరాజు తెలిపారు. మరో ముఖ్య అతిథి అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎస్.సూర్యచంద్ర శేఖర్ ఆజాద్ తమ ప్రసంగంలో విద్యార్థులు విద్యార్థి దశ నుండే విజయాలను అలవాటు చేసుకుంటే వారి జీవితంలో విజయాలు సులభతరమవుతాయన్నారు. చిన్ననాటి పాఠశాల స్థాయిలో ఉండే స్నేహితులని ఎప్పటికీ వదలకుండా చివరి వరకు స్నేహబంధాన్ని కొనసాగించాలని అదే మన జీవితంలో నిజమైన సంపదగా నిలుస్తుందని ఆయన తన అనుభవ పాఠవాలను గుర్తు చేశారు. చదువుతో పాటు మనం నేర్చుకోవాల్సిన విషయాలు అనేకం ఉన్నాయని,సమాజం, స్నేహితుడు ఈ రెండు నేర్పే మంచి విషయాలు జీవితంలో మనల్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్తాయని దేవస్థానం కార్యనిర్వణ అధికారిఎస్.సూర్య చంద్ర శేఖర్ ఆజాద్ తెలిపారు. విద్యాసంస్థల అధినేత సిహెచ్.వికె నరసింహారావు మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో పాల్గొన్న ప్రతీ విద్యార్థి అభినందనీయులన్నారు. ఈ తరంలో విద్యార్థులకు చక్కని ప్రోత్సాహాన్ని అందజేస్తున్న తల్లిదండ్రులు అభినందనీయులని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మున్ముందు ఈ విద్యార్థులు మరిన్ని విజయాలతో జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలన్న ఆకాంక్షలు విద్యాసంస్థల అధినేత సిహెచ్.వికె నరసింహారావు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివిఎస్.మూర్తి, అకడమిక్ ఇంచార్జిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నరకా సుర వధ కార్యక్రమం

నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

ఉపమాక క్షేత్రంలో నరక చతుర్దశి సందర్భంగా శనివారం రాత్రి ఆలయ సంప్రదాయాల ప్రకారం నరకా సురవధ కార్యక్రమం జరిగింది. ఆలయంలో గడ్డితో నరకాసురుడి బొమ్మను తయారు చేశారు. అనంతరం మాఢవీధుల్లో ఊరేగించి, ఆలయ ప్రాంగణంలో నరకాసుర గడ్డి బొమ్మను దహనం చేశారు. అంతకుముందు ఆలయంలో స్వామివారిని వేల సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారుజామున కొండపై వున్న స్వామి నిజరూపానికి అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు పంచామృతాభిషేకం చేశారు. కింద ఆలయంలో ఉభయదేవేరులతో కూడిన స్వామివారికి నిత్యహోమాలు పూజలు ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నిర్వహించారు.

## శ్రీ ప్రకాష్‌లో ఘనంగా ముగిసిన రిమ్ జిమ్ వేడుకలు

### విద్యార్థులకు బహుమతుల ప్రధానం



పాయకరావుపేట, నవంబర్ 11,ప్రభాతవార్త

స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలలో గత 5 రోజులుగా నిర్వహిస్తున్న రిమ్ జిమ్-2023 ముగింపు వేడుకలు ఆ విద్యాసంస్థల అధినేత సిహెచ్.వికె నరసింహారావు అధ్యక్షతన శనివారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యన్నారాయణ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి, ఎస్.సూర్య చంద్ర శేఖర్ ఆజాద్,పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాలిన అప్పలరాజులకు విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ సాదర స్వాగతంతో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందులో తుని, పాయకరావుపేట, అన్నవరంలో గల శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల విద్యార్థులు సుమారు 4500 మందికి సాహిత్యం, సంగీతం, ఆటలు, క్రీడలు, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్, సైన్స్ కీలక అంశాలపై జూనియర్, సబ్ జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలలో 29 రకాల పోటీలు నిర్వహించారు. ఇందులో సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలలో గెలుపొందిన విజేతలకు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యన్నారాయణ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి, ఎస్.సూర్య చంద్రశేఖర్ ఆజాద్, సబ్ జూనియర్, జూనియర్ విభాగాలలో గెలుపొందిన విజేతలకు పాయకరావుపేట పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాలిన అప్పలరాజు ప్రభృతులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ యేదాది ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల అతిధులకు ఏర్పాటు చేసిన చర్చావేదిక, ఉపాధ్యాయుల బోధన ద్వారా విద్యార్థి అభ్యాసన సులభతరమా? లేదా సహచర విద్యార్థుల ద్వారా నేర్చుకొనుట సులభతరమా? అనే అంశంపై బాల అతిధులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలోనూ ప్రతిభ దాగి ఉంటుందన్నారు. దానిని వెలికి తీసిన ఉన్నత స్థానానికి తీసుకువెళ్ళడానికి వారికి కావలసిన మనోధైర్యం ఇటువంటి పోటీల ద్వారా వచ్చిన విజయాలు ప్రేరణ ఇస్తాయని, ఈ ప్రేరణ ద్వారానే తమ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలనలో ప్రతిభ చూపి విజేతలుగా నిలుస్తున్న విషయాన్ని విజయ ప్రకాష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అన్నవరం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి, ఎస్.సూర్య చంద్రశేఖర్ ఆజాద్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పాలిన అప్పలరాజు ప్రభృతులకు విద్యాసంస్థల అధినేత సిహెచ్.వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్‌లు జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత సిహెచ్.వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివిఎస్.మూర్తి, అకడమిక్ ఇంచార్జిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో యువకుడు మృతి



పాయకరావుపేట, నవంబర్ 11,ప్రభాతవార్త

మండలంలోని శ్రీరాంపురం గ్రామ శివారు అమ్మవారి గుడి వద్ద గత రాత్రి జరిగిన మోటార్ సైకిల్ ప్రమాదంలో సమీపంలోని తుని పట్టణం అంబాజీపేటకు చెందిన తిర్యాదుల దావీదు (22) మృతి చెందారు. ఈ ప్రమాదానికి సంబంధించి స్థానిక ఎస్ఐ జోగారావు అందించిన వివరాలిలా ఉన్నాయి. మోటార్ సైకిలిస్ట్ దావీదు తన స్నేహితుడు బీర అనిల్ కుమార్‌తో కలిసి ఏపీ 31 సిఎక్స్ 2973 నెంబర్ గల మోటార్ సైకిల్‌పై గత సాయంత్రం రాజవరం బీచ్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో శ్రీరాపురంలోగల అమ్మవారి గుడి వద్ద ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ స్కిడ్ అయిన సంఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇరువురు కింద పడిపోగా దావీదుకి తల వెనుక బలమైన గాయం అయింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే గుడిలో ఉన్న స్వామి అయ్యప్ప భక్తుడు 108 సహాయంతో క్షతగాత్రుడు దావీదును తుని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మోటార్ సైక్లిస్ట్ దావీదు చనిపోయినట్లు ఎస్సై జోగారావు తెలిపారు.మృతిని తండ్రి తిర్యాదుల శ్రీను ఫిర్యాదు మేరకు ఎస్సై జోగారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం దావీదు మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై జోగారావు తెలిపారు.

## ఆసియా క్రీడల్లో షార్ట్ పుట్ విజేత రొంగలిరవిని అభినందించిన డిప్యూటీ సీఎం

మాడుగుల, నవంబర్11, ప్రభాతవార్త



మాడుగుల నియోజవర్గం కేకోటపాడు మండలంలోని వారాడ శివారు సిరికివానిపాలెం గ్రామానికి చెందిన రొంగలి రవి చైనాలోని హంగ్జేలో ఇటీవల జరిగిన ఆసియా పారా పోటీలలో షాట్ పూట్ క్రీడా విభాగంలో రజత పతాకం (సిల్వర్ మెడల్) సాధించాడు. దేశం గర్వించదగ్గ స్థాయిలో పతకం సాధించి స్వగ్రామం చేరుకున్న రవిని ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు శనివారం వారి గ్రామానికి వెళ్ళి ఘనంగా సన్మానించి, మిఠాయి తినిపించారు. స్వగ్రామం పేరును దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన రవిని అభినందించారు. అయన వెంట ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

## బాణసంచా కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.పి

చోడవరం, నవంబర్ 11, ప్రభాతవార్త



దీపావళి సందర్భంగా చోడవరంలో గల బాణాసంచ కేంద్రాలను అనకాపల్లి డిఎస్పి వి.సుబ్బరాజు శనివారం సాయంత్రం పరిశీలించారు. చోడవరం శివారులో గల బాన్సంచా గోదాములను, కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బాణసంచా విక్రయ కేంద్రాలను పరిశీలించిన ఆయన తగు సూచనలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే నిబంధనలు పాటించాలని, అనధికారికంగా అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష



చోడవరం, నవంబర్ 11, ప్రభాతవార్త

చోడవరం పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లతో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అందరూ కూడా సమిష్టిగా పని చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీకి మరింత పట్టు సాధించాలని సూచించారు.

## ఆధార్ కేంద్రంలో అక్రమ వసూళ్లు.. చోద్యం చూస్తున్న అధికారులు

గూడెంకొత్తవీధి, నవంబర్11, ప్రభాతవార్త



మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మొబైల్ ఆధార్ కేంద్రంలో నిర్వాహకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఆధార్ సేవలు అందించేందుకు జిల్లా కలెక్టర్ కలెక్టర్, డిఎండిహెచ్ ఓ ప్రత్యేక చొరవతో స్థానిక ఆస్పత్రిలో మొబైల్ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కేంద్రంలో కొత్త ఆధార్ కార్డు ఉచితంగా, అప్డేట్ కోసం కేవలం రూ.60 మాత్రమే తీసుకోవాలి. అయితే నిర్వాహకుడు గిరిజనుల ఆధార్ అవసరాన్ని అవకాశంగా తీసుకొని రూ.150 నుంచి రూ.700 వరకు వసూళ్లు చేస్తున్నట్లు తెలిసింది. దూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలతో ఆధార్ సేవల కోసం వచ్చే గిరిజనులు అంత మొత్తం ఇచ్చుకొలేక ఇబ్బందులకు గురవుతున్నారు. డబ్బులు ఇస్తేనే ఆధార్ తీస్తామని లేకుంటే వేరే కేంద్రానికి వెళ్లిపోవాలని నిర్వాహకులు చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే జరుగుతుందని సంబంధిత అధికారులు స్పందించి అక్రమ వసూళ్లకు పాల్పడిన ఆధార్ నిర్వాహకులపై చర్యలు తీసుకొని సేవలు సక్రమంగా అందేలా చూడాలని గిరిజనులు కోరుతున్నారు.

## దారకొండ పంచాయితీలో నాలుగు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం

### కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ నడిగట్ల రాజు

గూడెంకొత్తవీధి, నవంబర్ 11 ప్రభాతవార్త



మండలంలో దారకొండ గ్రామపంచాయితీ పరిధిలోని ఏనుగుబైలు ఒడియా క్యాంపు వద్ద నాలుగు లక్షల రూపాయల వ్యయంతో సిసి రహదారి నిర్మాణం చేపడుతున్నామని దారకొండ గ్రామ పంచాయితీ సర్పంచ్ నడిగట్ల రాజు తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన ఈ నిధులు తో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ఈ సీసీ రహదారి నిర్మాణాన్ని చేపట్టామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఎంపీటీసీ కూడా రామన్న వైఎస్సార్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లా బుజ్జి తోపాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



నర్సీపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

అల్లూరి యువ గిరిజన సేవా సంఘం, హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నం కృష్ణా బజారులోని సంపత్ వినాయక ల్యాబ్ వద్ద నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ రక్తదాన శిబిరానికి అనేక మంది స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. యువత, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. సుమారు 35 మంది రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు, హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టి.మల్లేష్ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, రక్త అవసరమైన వారికి రక్తం అందించడం జరిగిందని, అలాగే కష్టాల్లో ఉన్న వారికి ఆర్థిక సాయం చేయడం వంటి కార్యక్రమాలు. దాతల సహాయంతో చేపడుతున్నామన్నారు. అందులో భాగంగానే ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రతీ నెల రెండో శనివారం అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ రెండు కార్యక్రమాలకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ హాస్పిటల్ డాక్టర్ జివి.రాజు, ఉమానారాయణ హాస్పటల్ డాక్టర్ మల్లికార్జునరావు, వివిఎస్ నర్సింగ్ హోమ్ డాక్టర్ రాజు(ఆర్థోపెడిక్), రిటైర్డ్ ప్రిన్సిపాల్ కుమార్ బాబు, చిన్నా, దౌనూరు ఎంపీటీసీ బిడిన అప్పారావు, గాంధీ, కురిజు శ్రీను, శివరాం, నర్సీపట్నం గిరిజన ఉద్యోగుల సంఘం పెద్దలు, హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు, అల్లూరి యువ గిరిజన సేవా సంఘం సభ్యులు, రక్తదాతలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

నర్సీపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త



నర్సీపట్నం వెనకబడిన తరగతుల హాస్టల్లో చదువుతున్న టువంటి 10వ తరగతి విద్యార్థులకు అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అల్లాడ సురేష్ చేతుల మీదుగా బీసీ హాస్టల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గవర్నమెంట్ స్కూల్స్, ప్రభుత్వ హాస్టల్స్ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తూ ఉంటామని, అందులో భాగంగానే ఈ ఏడాది నర్సీపట్నం టౌన్లో గల బీసీ హాస్టల్లోని విద్యార్థినులకు ఈ స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా చదువు మధ్యలో ఆపేసినటువంటి పిల్లలు కూడా వారి చదువు పూర్తి వరకు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ డివి.రాజ్యలక్ష్మి, వూడి చక్రవర్తి, విప్పల కాళీ వరప్రసాద్, రామలింగేశ్వరశర్మ, కోన శ్రీనివాస్, జెఎస్. రాజా పాల్గొన్నారు.

## 19న కాపు సంక్షేమ సేన పిక్నిక్ కార్యక్రమం

నర్సీపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త



ఈ నెల 19న అడ్డురోడ్డు జంక్షన్ నుండి నర్సీపట్నం వెళ్లే రోడ్డులో గల మామిడి తోటలో కాపు సంక్షేమ సేన కార్తీక వనసమారాధన జరుగుతుందని కాపు సంక్షేమ సేన జిల్లా సహాయ కార్యదర్శి అల్లాడ సురేష్ తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలతో పాటుగా టౌన్లో గల తూర్పు కాపు, గాజుల కాపు, బలిజ, ఒంటరి, మున్నూరు కాపు కుటుంబ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడి చక్రవర్తి, నర్సీపట్నం నియోజకవర్గ అధ్యక్షులు కొత్తకోట రామశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు విప్పల కాళీ వరప్రసాద్, నర్సీపట్నం టౌన్ ప్రెసిడెంట్ కుంచా మణి కిషోర్, నర్సీపట్నం టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుపోతుల నాగు, నర్సీపట్నం మండలం రూరల్ అధ్యక్షులు పాడ చిరంజీవి, నర్సీపట్నం మండలం ప్రధాన కార్యదర్శి బంటు ప్రసాద్, నర్సీపట్నం టౌన్ సహాయ కార్యదర్శి స్వామి, మట్ట సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ముక్తి మార్గం కోసం ఆలోచన చేయండి

### గ్రామదేవతే గ్రామ యజమాని -దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసేందుకే మతమార్పిడిలు -ప్రతి ఒక్కరు హిందువుగా గర్వపడండి -హిందూ సమ్మేళనంలో కమలానంద భారతి స్వామి దిశా నిర్దేశం

మాడుగుల, నవంబర్ 11, ప్రభాతవార్త



సాంస్కృతికి సాంప్రదాయాలకు వేల సంవత్సరాలగా నీలయంగా ఉన్న ఈ భారతదేశంలో ప్రతి ఒక్కరు హిందు వేనని హిందువుగా గర్వపడాలని, ముక్తి మార్గం కోసం ఆలోచన చేయాలని విజయవాడ గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతులు కమలానంద భారతి స్వామి ప్రజలకు మార్గదర్శనం చేశారు. శనివారం సమరసతా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాడుగుల కోట బయలు ఆవరణలో నిర్వహించిన హిందూ మహాసమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ దేశ ఆర్థిక వ్యవస్థను సాంస్కృతిని సాంప్రదాయాన్ని చిన్నాభిన్నం చేసేందుకు ఎన్నో కుట్రలు జరుగుతున్నాయని, మతమార్పిడులకు ప్రోత్సాహం ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెళ్తున్న వారంతా మన తోటి హిందువులేనని మరి అలాంటి వారిని మనం వెనక్కి రప్పించలేమా అంటూ ప్రజలను ప్రశ్నించారు. నువ్వు హిందువేనా అలాంటప్పుడు తోటి హిందువు పక్కదారి పడుతుంటే చూస్తూ ఊరుకుంటావా అంటూ ప్రశ్నించారు. మాడుగుల గురించి మాట్లాడుతూ రెండు వేల సంవత్సరాల క్రితం ఈ మాడుగుల మత్స్యా దేశ రాజధానిగా విలసిల్లేదని, ఆనాడు ఎన్నో వైభోగాలు జరిగేవని ఇక్కడ ప్రజల ఆలోచన సార్లు వేరుగా ఉంటాదని, పౌరుషం పట్టుదల పోరాట పటిమ, ఆధ్యాత్మిక శోభ కలిగి ఉంటాదని చెప్పారు. ముఖ్యంగా ఇక్కడ ప్రజలు స్వేచ్ఛ భావాలు కలిగి ఉంటారని అన్నారు. కాళికాశక్తి అవతారమైన మోదకొండమ్మ ఈ గ్రామానికి ఇలవేల్పే కాదని ఈ గ్రామ యజమానురాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామదేవత ఆ గ్రామానికి యజమానురాలని ఆ గ్రామంలో ఏ కార్యం తలపెట్టిన ముందుగా గ్రామ దేవత అనుమతి పొందాలని ఇది దైవ నిర్ణయం అని స్వామీజీ తెలిపారు. ద్వాపర యుగంలో మహావిష్ణువు తన సోదరి కాళికాదేవికి వరమిస్తూ కలియుగంలో గ్రామ గ్రామాన వివిధ పేర్లతో వివిధ రూపాలతో గ్రామ దేవతగా విలసిల్లుతావంటు వరమిచ్చారని అదే ఈ కలియుగంలో అమ్మగా ప్రతి గ్రామంలో అవతరించి గ్రామాలను గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్నారని వివరించారు. ప్రతి ఒక్కరు విధిగా నలుగురు దేవతలను పూజించాలని వారిలో గ్రామ దేవత, కులదేవత, ఇలవేల్పు, దేవాలయం లో కొలువున్న దేవతలను విధిగా పూజించాలన్నారు. మనదేశంలో 7000 కులాలు ఉన్నాయని వారందరికీ జీవనశైలి వేరని కులదేవతలు వేరని, జీవన విధానాలు కూడా వేరని చెప్పారు. మరి అందరు కలియికే భారతదేశమని, అలాంటి దేశ ఆర్థిక వ్యవస్థను సాంప్రదాయాలను అణచివేసేందుకే, సండే ఫ్రైడే ముఠాలు కుట్ర పండుతున్నాయని ప్రతి హిందువు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి మనిషి సంఘజీవని కలిసి జీవించాలని చెప్పారు. ఆనాడు ప్రతి కులానికి మాన్యాలు అందజేశారని అవి వారి జీవన అభివృద్ధికి నిర్దేశించబడినవని వాటిని అమ్ముకోరాదని చెప్పారు. అలాగే దేవాలయాల నిర్వహణకు వేలాది ఎకరాలు ధారా దత్తం చేశారన్నారు. దేవతల నిత్య ధూప దీప నైవేద్యల కోసం నిర్దేశించబడిన భూములను నేడు దుర్వినియోగం చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ గ్రామంలో దేవాలయం నిశ్చ నూతనంగా ఉంటుందో ప్రజలు దేవాలయాన్ని సందర్శిస్తారు ఆ గ్రామం ఆ ఇల్లు పాడిపంటలతో ధన ధాన్యాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉంటాదన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఏదో ఒక దేవాలయాన్ని సందర్శించి దేవతలను దర్శించు కోవాలని ఆయన డిసెంబర్ నిర్దేశం చేశారు. ఇతర దేశాల్లో హిందుత్వం పెరుగుతుంటే, హిందుత్వానికి ప్రతిరూపమైన మనదేశంలో పర్మతాల వైపు మొగ్గు చూపుతున్నారని ఇది చాలా బాధాకరమని భవిష్యత్తు ప్రమాదకరమని ఆయన భయాందోళన వ్యక్తం చేశారు. లక్షల సంవత్సరాల చరిత్ర కలిగి ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచిన ఈ దేశం ఏమవుతుందో అన్న ఆందోళన కలుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు స్థిరమైన గృహస్తు ఆశ్రమం కలిగి దైవం పే నమ్మకం పెంచుకుంటూ ముక్తి మార్గం కోసం ఆలోచన చేయాలని సాంప్రదాయాన్ని పెంపొందించుకుంటూ మన హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భార్యాభర్తల అనుబంధం గురించి చక్కగా వివరించారు, అలాగే సుమారు 30 సంవత్సరాల నుంచి దేశంలో చొరబడిన చరవాణిమూలంగా ఎదురవుతున్న ఇబ్బందులు కష్టనష్టాల గురించి వివరించారు. వివిధ సందర్భాల్లో స్వామీజీ చేసిన చలోక్తులు సభలో నవ్వులు కురిపించింది. చివరగా స్వామీజీ ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, సప్త వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నన్నయ్య విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ముర్రు ముత్యాల నాయుడు స్వామీజీని శాలువతో సత్కరించి గజమాలవేసి జ్ఞాపికను గ్రంథాలను అందజేశారు. ఇంకా ఈ సమావేశంలో సమరశత సేవ ఫౌండేషన్ ప్రతినిధులు మాలకొండయ్య గంగాధర్ శివాజీ రాజు లలిత తదితరులు పాల్గొన్నారు. సేవ ఫౌండేషన్ ప్రతినిధులు తమ కార్యకలాపాలు వివరిస్తూ రాష్ట్రంలో 473 మండలాల్లో హిందూ సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయించమన్నారు. ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ మత్స్యకార కాలనీలో 832 దేవాలయాలు నిర్మించి 362 బాలవికాస సంస్కార్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే అనేక మందికి అర్చక శిక్షణ ఇవ్వడం జరిగిందని వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ డి సూర్యారావు, మాజీ ఎంపీపీ అప్పలరాజు, నాగేశ్వరరావు నూకరాజు సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రచార కార్యదర్శి తవ్వ సన్యాసి శెట్టి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలిత స్వామివారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి శోభాయాత్రతో సభ స్థాయికి తీసుకువచ్చారు. వివిధ గ్రామాల చెందిన వందలాది మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ కోలాట బృందాలను సత్కరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విధులకు డుమ్మా కొట్టిన వైద్యాధికారి

### అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురైన వైనం

గూడెంకొత్తవీధి, నవంబర్ 11, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించాల్సిన డా.వినయ్ సకాలంలో విధులకు రాకపోవడంతో పలువురు రోగులు సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత కొద్దికాలంగా డాక్టర్ తరుచుగా విధులకు గైర్హాజరు అవుతున్నారని దీనివల్ల తాము సకాలంలో వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని రోగులు పలువురు తెలిపారు. దీంతో ఈ విషయం తెలిసి స్థానిక పత్రిక విలేకరులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించగా సమయం మించిన డాక్టర్ వినయ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాకపోవడంతో ఈ విషయంపై సిబ్బందిని ప్రశ్నించడం జరిగింది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు వైద్యాధికారులను నియమించడం జరిగింది. వైద్యాధికారి ఒకరు సెలవులో ఉండగా డాక్టర్ వినయ్ ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండా ల్సిన అవసరం ఉంది అధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడం తనకు అనుకూలంగా ఉండడం తో డాక్టర్ వినయ్ తరచుగా విధులకు డుమ్మా కొడుతున్నారు.మండల కేంద్రంలో ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులకు గైర్హాజరు కావడంపై పలువురు మండిపడుతున్నారు. మండల కేంద్రంలో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండడం వలన వివిధ ప్రాంతాల నుండి అత్యవసర కేసులు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తూ ఉంటాయి వచ్చిన కేసులకు సకాలంలో వైద్యం అందించడం లేదా ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయడం వంటి పనులను డాక్టర్ చేయాల్సిన అవసరం ఉంది అయితే ప్రతి రోజు ఉదయం 11గం.కు వచ్చి నాలుగు గంటలకు డాక్టర్ చింతపల్లి ప్రాంతానికి వెళ్లిపోతుండడంతో రోగులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లోనే ఇలాంటి పరిస్థితి నెలకొంటే ఇక మారుమూల ప్రాంతాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించుకోవచ్చు ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్ అల్లూరి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ చర్యలు తీసుకుని జీకేవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనే డాక్టర్లు నివాసం ఉం డేలా చర్యలు తీసుకోవాలని పలువురు రోగులు ప్రజా ప్రతినిధులు పలు సంఘాల నాయకులు కోరు తున్నారు. ఈ విషయంపై అల్లూరి జిల్లా డిఎండిహెచ్ఓకి డాక్టర్ విధులకు డుమ్మా కొట్టిన విషయంపై సమాచారం తెలియజేయగా దీనిపై చర్య తీసుకుంటానని సెలవు దినం అయిన డాక్టర్ విధిగా మధ్యాహ్నం వరకు విధులకు హాజరై ఓపి చూడాల్సిన బాధ్యత ఉందని అసలు డాక్టర్ ఎందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాలేదు అన్న విషయంపై ఆరా తీసి తదుపరి చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

## మొండిగడ్డలో ఐదు లక్షల 50 వేల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణం

### కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ ప్రియాంక

గూడెంకొత్తవీధి, నవంబర్ 11, ప్రభాతవార్త



మండలంలో మొండిగడ్డ గ్రామ పంచాయతీలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మంజూరు చేసిన ఐదు లక్షల రూ.50 వేలతో డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ ప్రియాంక తెలిపారు ఇటీవల ఈ పంచాయతీకి గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినప్పుడు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దృష్టికి డ్రైనేజీ సంబంధించి తెలియజేయడం జరిగిందని దీంతో స్పందించిన ఆమె వెంటనే 5,50,000 మంజూరు చేయడం జరిగిందని సర్పంచ్ ప్రియాంక తెలిపారు మంజూరైన నిధులతో వెంటనే డ్రైనేజీ నిర్మాణాన్ని ప్రారంభించామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కన్వీనర్లు వెంకట్ లక్ష్మణ్ వైసిపి మండల నాయకుడు అరుణ్ కుమార్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## విశాఖలో మద్యం లారీ బోల్తా

విశాఖ క్రైం, నవంబర్ 11, ప్రభాతవార్త

విశాఖలోని మధురవాడ కొమ్మాదిలో జనానికి ఉచితంగా మద్యం దొరికింది.రోడ్డుపై బాటిళ్లు కనిపించడంతో ఎగబడి మరీ ఎత్తుకెళ్లారు. దొరికినోడికి దొరికినంత పట్టుకెళ్లారు. రోడ్డుపై మద్యం బాటిళ్లు దొరకడమేంటని అనుకుంటున్నారా వాస్తవానికి మధురవాడ, కొమ్మాదిలో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. మద్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. అందులో నుంచి సీసాలు పడిపోవడడంతో మందు బాబులు పండగ చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఆనందపురం నుంచి విశాఖ నగరంవైపు వెళ్తున్న మద్యం లారీ మధురవాడ వద్దకు రాగానే బోల్తా పడింది. ఎదురుగా వెళ్తున్న మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో లారీ డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న మద్యం సీసాలన్నీ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఇది గమనించిన స్థానికులు పలువురు వాహనదారులు ఒక్కసారిగా ఎగబడ్డారు. ఎవరికి నచ్చినట్లు వారు మద్యం బాటిళ్లను తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో అక్కడే అందుబాటులో ఉన్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించారు. జనం గుమిగూడకుండా చర్యలు తీసుకున్నారు. వెంటనే మధురవాడ పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి

7వ పేజీ తరువాయి..

ధృఢ సంకల్పంతో ప్రతి విద్యార్థికి విద్యను అందించే విధంగా కార్యాచరణ చేపడుతున్నారని ఆ దిశగా నవంబర్ 11న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొనిమైనారిటీల సంక్షేమ దినోత్సవం రాష్ట్ర కార్యక్రమంగా జరుపుకోవాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు పిలుపునివ్వడం ఒక మంచి పరిణామమని మేయర్ అన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జివిఎంసీ నందు జరుపుకోవడం చాలా ఆనందంగా వుందని సంతోషాన్ని వ్యక్తం చేసారు. కార్యక్రమంలో జివిఎంసీ ప్రధాన ఇంజనీర్ పి రవికృష్ణరాజు, అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు ఎస్ఎస్ వర్మ ఇతర అధికారులు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ డివాళీ ఈవెంట్ సన్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎకో-ఫ్రెండ్లీ, గ్రీన్ ఫ్రీ దీపావళి

విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త

ఎకో-ఫ్రెండ్లీ , గ్రీన్ ఫ్రీ దీపావళి నవంబర్ 11న విశాఖప ట్నం లోని సన్ ఇనిస్టిట్యూట్ వద్ద గొప్పగా జరుపుకు న్నారు. వారి విద్యార్థులు , శ్రేయోభిలాషులందరితో పాటు ఈసంవత్సరం ప్రతి సంవత్సరం మాదిరగా అవార్డు గెలుచుకున్న సంస్థ కూఆ సాంప్రదాయ మార్గంలో లక్ష్మి పూజను ప్రదర్శించింది. ఇనిస్టిట్యూట్ విద్యార్థులచే ఎంచుకున్న సాంప్రదాయ పాటల నృత్యప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాన్ని విద్యార్థులకు వారు ప్రతి సంవత్సరం తమ సంస్థలో అన్ని భారతీయ ఉత్సవాలను నిర్వహింస్తున్నట్లు అర్థం చేసుకోవ డానికి అనుసరించడానికి విద్యార్థులకు ఈసందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఆనాటి హైలైట్ అన్ని ఇతర ప్రదర్శనలలో కోలాటం ఒకటి, విద్యార్థులు సిబ్బంది అందరూ సంప్రదాయ ప్రదర్శనలను ఆస్వాదించారు. సంస్థ ప్రసాదమ్ రకాలను సిద్ధం చేసింది హాజరైన వారందరికీ పంపిణీ చేశారు.

## శిల్పారామంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, నవంబర్ 11 , ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు దీపావళి పండుగా సందర్భంగా నిర్వహించు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 12న ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ సిద్ధేంద్రయోగి నాట్యాలయం విశాఖపట్నం వారిచే ప్రత్యేక శాస్త్రీయ, జానపద నృత్యాల ప్రదర్శించబడునని పరిపాలన అధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్ ప్రణాళికపై సదస్సు

పీఎం పాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త




గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ , పీజీ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఇందులో భవిష్యత్తు ప్రణాళికలు ఎలా ప్రయోగించాలి నిర్వహణ విధాన సవాళ్లు ఎలా డాలి అస్థిరత అనిశ్చత సంక్లిష్ట అస్పష్టమైన భవిష్యత్తులో ప్రణాళిక నిర్వహణ విధాన సవాళ్లు ఎలా ఎదుర్కొవాలిపై చర్చ జరిగిందని ఇందులో స్టీల్‌ప్లాంట్ ప్రధాన అధికారి అతుల్ భట్ పాల్గొని భవిష్యత్తు ఇంకా కష్టంగా ఉంటుందని దానికి విద్యార్థులు సిద్ధగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు ప్రొ. పిఎస్ రావు, ఉపాధ్యక్షులు డి.దక్షిణామూర్తి, ఆచార్య పివిశర్మ, ఆచార్య పి.రాజగణపతిరావు, డి.కామేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రజనీ, కో కన్వీనర్లు, డి.ఎ.సాయిరూప్, ప్రొ.ఎంఎస్సార్ శేషగిరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్దసంఖ్యాట పాల్గొన్నారు.

### ఆదివాసులకు, దేశ ప్రజలందరకూ వ్యతిరేకమైన కేంద్ర ప్రభుత్వం చేసిన

## అటవీ సంరక్షణ(సవరణ) చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలి



పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం చేసిన అటవీ సంరక్షణ, జీవ వైవిధ్య, పర్యావరణ చట్ట సవరణలను రద్దు చేయాలని అఖిల భారత కేత్ మజ్దూర్ కిసాన్ సభ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో అఖిలభారత ఆదివాసి సదస్సు జరిగింది. వేలాది మంది ఆదివాసీలతో జరిగిన ఈ సభల్లో రైతుకూలీ, ఆదివాసీ నాయకులు, పర్యావరణ వేత్తలు, ప్రజాతంత్ర వాదులు మాట్లాడిన అనేక విషయాలు, రిపోర్టులు, ఫోటోలతో రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) సావనీర్-2023ను ప్రచురించిందన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్), ఏజెన్సీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక గిరిజన భవనంలో సావనీర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దంతులూరి వర్మ, దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ నాయకులు చెండా ఏలియా మాట్లాడుతూ దేశ పర్యావరణానికి నష్టం కలిగించే, ఆదివాసీ హక్కులను హరించే 1980 అటవీ సంరక్షణ చట్టానికి సవరణలను చేసి అడవిలో ఉండే సహజ సంపదలను, ఖనిజాలను సామ్రాజ్య వాదులకు, బహుళ జాతి కంపెనీలకు, బడా కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పాలకులు పూనుకుంటున్నారు. దీనిలో భాగంగానే జీవవైవిధ్య చట్టానికి కూడా సవరణలు చేశారని ఆయన ఆరోపించారు. ఇది ప్రకృతి వనరులకు, పర్యావరణానికి నష్టం కలిగించే విధంగా ఉంది. ఈ రెండు చట్టాలకు వ్యతిరేకంగా ఆదివాసీల హక్కుల కోసం, దేశంలో పర్యావరణ పరిరక్షణ కోసం దేశ వ్యాప్తంగా ఆదివాసి, రైతు కూలీ ప్రజానీకమంతా పోరాటం చేయాలన్నారు. ఈ కృషిలో భాగంగానే రైతు కూలీ సంఘం(ఆంధ్రప్రదేశ్) సావనీర్ ప్రచురించిందని దీనిలోని విషయాలను విస్తృతంగా ఆదివాసీ ప్రజల్లోకి తీసుకెళ్లి ఉద్యమ సంఘీభావాన్ని కూడగట్టాలని ఏలీయా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ సంఘం నాయకులు వంజం జోగారావు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ జగన్ మోహన్ రావు, రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోనమోహన్రావు, గిరిజన, బహుజన ఉద్యోగ సంఘాల నాయకులు కే.కాంతారావు, పి.రమేష్, పి.కర్రన్న, డిఎస్ఓ నాయకులు ఎన్.జాన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు డిగ్రీ కళాశాలలో మైనారిటీ వెల్ఫేర్ డే

పాడేరు,నవంబర్11,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. వనం చిట్టి అబ్బాయి ఆదేశాల మేరకు భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని మైనారిటీ వెల్ఫేర్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి మాట్లాడుతూ ఈ దినోత్సవంను జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటారని, ఈయన హయాంలో అనేక రకాల విద్యాసంస్థలు యూనివర్సిటీలు వెలిశాయని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్ మాట్లాడుతూ దేశంలో విద్యా వ్యవస్థను బాగా అభివృద్ధి పథంలో నడిపించారు. అని యువత ఈ నాదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్పసంఖ్యాకవర్గముల సంక్షేమ దినం

పాడేరు, నవంబర్ 11, ప్రభాతవార్త



శనివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినాన్ని పురష్కరించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ విద్యా దినోత్సవం గాను, అల్పసంఖ్యాకవర్గముల సంక్షేమ దినోత్సవం గాను నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆజాద్ చిత్ర పటానికి పూల మాలవేసి ఘన0గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశానికి మొట్ట మొదటి విద్యాశాఖా మంత్రిగా ఆజాద్ విద్య వ్యవస్థలో అనేక మార్పులకు కృషి చేసారని పేర్కొన్నారు. ఆజాద్ బహు బాషా కోవిదులని, సృజనాత్మక మేధావని కొనియాడారు. అనంతరం ముస్లీం సోదరులకు కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.అంబేద్కర్, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎ.రహీం, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఎఒ వివిఎస్ఎన్ శర్మ, డిపిఓ జయప్రకాశ్, అరకు వేలి మషీద్ అధ్యక్షులు గులాం హైదర్ ఆలి, పద్మాపురం వార్డ్ సభ్యులు షేక్ యాషిన్, అబ్దుల్ రహమాన్, హాఫీజ్ మొహమ్మద్ సాహిల్, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసోత్సవాల పోస్టర్‌ను అవిస్కరించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమనీలకంఠేశ్వరస్వామివారి దేవాలయంలో జరుగు కార్తీక మాసోత్సవాల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు, ఆలయ ఛైర్పర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ వర్తక సంఘపెద్దలు, ఆధ్యాత్మిక కార్యక్రమంలో సేవాసంఘం సభ్యులు, ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలం నాయుడు, ఆలయం ప్రధాన అర్చకులు రాము, వైస్ ఎం.పీ.పీ గంగాపూజారి శివకుమార్, ముఠ్ఠం సహాయకులు మజ్జి విశ్వనాద్, హెరిటేజ్ మిల్క్ పాడేరు వర్తకసంఘం అధ్యక్షులు అమ్మిరెడ్డి శెట్టి అనిల్, బి.ఆర్.ఓ ఉప్పల వెంకట రత్నం, కొట్టగుళ్లి రామారావు, పాలిక్ సభ్యులు, శివరాత్రి శ్రీనివాస్, సిద్దనాల కొండలరావు, బొజ్జ త్రినాద్ బోబురు ముకుందరావు వేంగడ బలరాం మజ్జి, డి.బాబూరావు, కొట్టగుళ్లి పితురాజు, వంటిపాకె రాజాబాబు కోనే శివ, ఆదారి వరుణ్ కుమార్, కొల్లాబ గోవిందరావు రొబ్బి మధు, నాగు, లకి దేవపాత్రుడు, జంపరంగిశరదా, సిహెచ్ రమాదేవి, గాయత్రి, కొట్టగుళ్ళి పోతురాజు, పాత్రికేయ మిత్రులు, భక్తులు పాల్గొన్నారు.

## బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, పాటించాలి

### నిబంధనలు పాటించని వారిపై చర్యలు -దీపావళి సామాగ్రి విక్రయాలకు అనుమతులు తప్పనిసరి : అల్లూరి జిల్లాఎస్పీ తుహిన్ సిన్హా



పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దీపావళి సందర్భంగా ప్రజలకు ముందస్తు శుభాకాంక్షలు శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భద్రత ప్రమాణాలు దృష్టిలో ఉంచుకొని పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు. బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టపాసులు ఎక్కువగా అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా డయల్ 100 గాని, స్థానిక పోలీసు స్టేషన్‌లో గాని సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రత ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు ఆయన సూచించారు. పోలీసు శాఖ నిర్ణయించిన బహిరంగ ప్రదేశాలలో మాత్రమే నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్లులలో దుకాణాలు ఏర్పాటు చేసుకొని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచరాదన్నారు. దీపావళి రోజున రాత్రి 7 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే టపాసులు పేల్చాలని ఎస్పీ స్పష్టం చేశారు. పరిమితికి మించి శబ్దం వచ్చే టపాసులు కాల్చరాదన్నారు.. దీని వల్ల వాయు, శబ్ద కాలుష్యం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రీన్ కాకర్స్‌తో పండుగ జరుపుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ మార్గదర్శకాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, తుహిన్ సిన్హా హెచ్చరించారు.

## మళ్లీ జగన్ సీఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి : మండల వైసీపీ అధ్యక్షుడు అచ్చియ్యనాయుడు

మునగపాక, నవంబర్ 11, ప్రభాతవార్త



ఏపీకి మళ్లీ జగన్ సీఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని మండల వైసిపి అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు అన్నారు. మండలంలోని సిరసపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి మండల వైసిపి అధ్యక్షుడు ఆడారి అచ్చియ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అంతు చిక్కని వ్యాధులకు కూడా మెరుగైన వైద్య సౌకర్యం కల్పిస్తూ ఆరోగ్యశ్రీలో లేని వాటికి మించి కార్పొరేట్ వైద్యం పేద ప్రజలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, గ్రామ సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి నాగప్పారావు, ఎంపీటీసీ మద్దాల వీరు నాయుడు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు పోలమరశెట్టి జగ్గారావు, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## 13న స్పందన ఉండదు : జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి

మునగపాక, నవంబర్ 11, ప్రభాతవార్త

13వ తేదీ సోమవారం దీపావళి పండుగ సందర్భంగా సెలవు దినం కనుక ఆరోజు కలెక్టర్ కార్యాలయంలో స్పందన ఉండదని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని గమనించి ప్రజలెవరు దరఖాస్తులు తీసుకొని కలెక్టర్ కార్యాలయానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

## 15న గవర్నర్ పర్యటన విజయవంతం చేయండి : ఐటీడీఏ పీఓ అభిషేక్

పాడేరు,నవంబర్ 11, ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అరకు పర్యటన విజయవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ, ఆరోజు బిర్సా ముండ జయంతి ఉత్సవంలో భాగంగా జన జాతీయ గౌరవ దినోత్సవ్, విక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాలను గవర్నర్ ప్రారంభిస్తారని తెలిపారు. అదే రోజు భారత ప్రధానమంత్రి జార్ఖండ్ నుంచి ఈ కార్యక్రమాలను వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని, అందులో భాగంగా గవర్నర్ అరకు నుంచి ప్రారంభిస్తారని వివరించారు. పెద్దలబుడు గ్రామం వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని, క్రీడా పాఠశాల మైదానంలో సభ వేదిక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా వీడీవీకే, జిసిసి, సికిల్ సెల్ అనీమియా, ఫోటో ఎగ్జిబిషన్ మొదలగు నాలుగు స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విక్షిత్ భారత్ సంకల్పయాత్ర వాహనాలను గవర్నర్ జండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లను గవర్నర్ పంపిణీ చేస్తారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి వర్చువల్ కార్యక్రమానికి అవసరమైన ఇంటర్నెట్, వైఫై, లైవ్ టెలికాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని, కార్నివాల్ ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ అధికారులు, అరకు తహశీల్దార్ మ్యూజియం క్యూరేటర్, డిపిఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఒ దీపావళి శుభాకాంక్షలు

పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హిందువులు అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్ధలతో, అత్యంత ఇష్టంగా జరుపుకునే పండుగలలో దీపావళి ఒకటని, అటువంటి దీపావళి జిల్లాలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆశిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక్కొక్క దీపాన్ని వెలిగిస్తూ చీకట్లని పారోదోలినట్టు ఒక్కొక్క మార్పు సాధించుకుంటూ గొప్ప జీవితాన్ని నిర్మించుకోవాలని, చీకట్లను తరిమేసే దీపావళి ప్రజల జీవితంలో కొత్త వెలుగులు తీసుకు రావాలని ఆకాంక్షిస్తూ ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్.టి.సి టెండర్ రద్దు చేయాలి

పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త



పాడేరు అర్.టి.సి కాంప్లెక్స్‌లో 1/70 చట్టానికి విరుద్ధంగా టెండర్ నిర్వహించారని, వాటిని రద్దు చేయాలని, నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని కోరుతూ గిరిజన సంఘం పాడేరు అర్.టి.సి కాంప్లెక్స్ డిపో దగ్గర ఆదివాసీ గిరిజన సంఘం ఆందోళన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాలల్లో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.ప్రభుదాస్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం ఆర్.టి.సి కాంప్లెక్స్ డిపో నిర్మాణ నికి ఆదివాసీలు నాడు స్థలం ఇచ్చారు. నేను జిల్లా కేంద్రంగా పాడేరు మారిందని భవిష్యత్‌లో ప్రయాణ నికులకు చాలా అవసరం ఉందని, వాటిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే నిర్మాణ పనులు నిలుపు దల చేయాలనీ కోరారు. 1/ 70 చట్టానికి విరుద్ధంగా ఆర్.టి.సి టెండర్ నిర్వహించారని అర్.టి.సి కేవలం కార్పొరేషన్ మాత్రమే. ఇటువంటి కార్పొరేషన్ ఏజెన్సీ ప్రాంతంలో భూమి లీజ్ ఇవ్వడం చట్ట విరుద్ధం అని 1997లో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని, ఏజెన్సీ ప్రాంతంలో చట్టం అమలు చేయవలసిన అదుకర్లే దిక్కరించడం, సరికాదు. పాడేరు ఎదురుగానే ఆదివాసీ చట్టాలు ఉల్లంఘన జరుగుతున్న అధికార్లు సీరియస్‌గా తీసుకోవడం లేదనీ, అర్.టి.సి అధికార్లు టెండర్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ప్రలోబలకు గురై తమకు కావలసిన వారికి టెండర్ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగమర్తి, మాణిక్యం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి సంబరాలను జరుపుకుందాం: గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్

పాడేరు, నవంబర్ 11, ప్రభాతవార్త



మన ప్రాచీన పద్ధతులు, ఆచారలలో ఉన్న సూక్ష్మాలను అర్థం చేసుకుంటే వాటి విశిష్టత మనకు అర్థం అవుతుంది. ఏ పండుగ ఎప్పుడు చేసుకోవాలి ఎలా చేసుకోవాలి అనే విషయంలో కూడా ఎంతో విజ్ఞానం దాగి ఉంది. దీపావళి పండుగ కార్తీక మాసంలో మాత్రమే ఎందుకు చేసుకుంటాం, దీపాలు ఎందుకు పెడతాము అనే విషయంలో ఎంతో వైజ్ఞానికి స్పృహ దాగి ఉంది. దీపాలు పెట్టడం ముఖ్య కారణం ఏమంటే, ఈ సమయంలో సూర్యుడి దక్షిణాయణాన్ని పూర్తి చేసి తక్కువ వెలుతురు ఇచ్చే సమయం కాబట్టి ఈ సమయం చాలా చీకటిగా ఉండే సమయం. అలాగే దీపాలు వెలిగించడం కూడా ఒక సంకేతం. బుద్ద భగవానుడు అపో దీపోభవ అంటే మీరే ఒక దీపంగా మారండి అనే సందేశాన్ని ఇచ్చారు. ఒక జ్యోతి మాత్రమే అంధకారాన్ని ప్రాలదోలడానికి సరిపోదు మనం అందరం ఒక దీపం లాగా మారి వెలుగుని పంచాలి. బుద్ద భగవానుడు సంఘాన్ని ఎందుకు ఏర్పరిచాడు? ఎందుకంటే ఎందరినో జాగృత పరిచే అవసరం ఉందని ఆయనకు తెలుసు. ఆనందంగా ఉన్న వ్యక్తుల వల్ల మాత్రమే ఆనందంగా ఉండే సమాజాన్ని నిర్మించడం సాధ్యపడుతుంది. ప్రతీ వ్యక్తి ఒక దీపం లాగా వెలుగుని ఇవ్వాలంటే దాని అర్థం తన చుట్టు ఉన్న వారి జీవితాలలో ఆనందాన్ని నింపాలని ఆయన ఉద్దేశ్యం.

### కాళీ చౌదస్ .. దీపావళి ఘనత

మనదేశంలోని చాలా ప్రాంతాలలో దీపావళిని కాళీ చౌదస్ అనే పేరు మీద పండుగ జరుపుకుంటారు. ఈ పండుగను కాళీ మాతకు అంకితం చేయడం ద్వారా మనం ఆ పండుగను ఘనతను నలుగురికి తెలియ చెబుతున్నాం. ఈ రాత్రి, ఈ చీకటి వల్ల మనకు ఈ విశ్వం వ్యాప్తి ఎంతనో తెలుస్తుంది. ఈ చీకటి వల్లే మనకు వేరే గ్రహాలు ఉన్నాయి అనే విషయం తెలుస్తోంది. పగటి సమయంలో మనం ఎక్కువగా చూస్తాము అనే అపోహ ఉంటుంది నిజానికి మనం రాత్రి సమయంలో బ్రహ్మాండాన్ని చూస్తాము. మన స్వల్పమైన విషయాల నుంచీ దృష్టి మళ్ళిస్తే పెద్ద విషయాలను చూడగలం. మన కళ్ళల్లోని కనుపాప నల్లగా ఉంటుంది దాన్ని కాళి అని కూడా అంటారు. ఆ కనుపాప లేకుంటే మనం ఏమీ చూడలేకపోయే వాళ్ళం. కాళి అంటే జ్ఞానికి సూచిక. కాళి మాత జ్ఞానాన్ని అందించే తల్లి. ఆమె కేవలం నాలుక బయటపెట్టి మనల్ని భయపెట్టే రూపం కాదు. ఇవన్నీ కేవలం చిత్రీకరణలు మాత్రమే. ఆమె శక్తిని మనం మాటల్లో, మన భావాలతో వర్ణించలేము. ఆ అనుభూతిని పొందినవారికి మాత్రమే అర్థం అవుతుంది. అదే కాళీమాత శివుడి మీద కూర్చునట్టుగా ఉంటుంది. శివుడు మౌనంగా ఉండే విశ్వానికి ప్రతీక. మనం లోతైన, అద్వైత మయమైన శివతత్వాన్ని అర్థం చేసుకుంటే అది మనమే అని తెలుస్తుంది. అప్పుడు మనం కాళీ శక్తిని అనుభూతి చెందగలం, అప్పుడే మనం ఘనమైన విజ్ఞానానికి దారి ఇవ్వగలం.

### దీపావళి రోజు లక్ష్మీ పూజ...

దీపావళి పండుగ రోజు లక్ష్మీపూజ చేసుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. లక్ష్మీ దేవి మనకు ఉత్సాహాన్ని ఇస్తుంది. వైభవాన్ని పొందుతాము అనే ఆలోచనే చాలామందిలో ఉత్సాహాన్ని నింపుతుంది. కాబట్టి ఉత్సాహం లక్ష్మీదేవికి రెండో ప్రతీక. మూడో సూచన అందం మరియూ వెలుగు. లక్ష్మీదేవికి నిబద్ధతతో కూడిన భక్తి కావాలి. ఈ విషయం గురించి చెప్పే ఒక గొప్ప కథ ప్రచారంలో ఉంది. ఆదిశంకరులు ఎనిమిదేళ్ళ వయసులో కనకధార స్తోత్రాన్ని రచించారు. శంకరులు బిక్షాటన చేస్తూ ఉండగా ఒక ముసలి అవ్వ దగ్గర కేవలం ఒక ఉసిరి కాయ మాత్రమే ఉంది. దాన్ని ఆమే శంకరుల వారికి బిక్షగా ఇచ్చారు. ఆమె భక్తిని చూసి తన్మయత్వం చెందిన శంకరులు కనకధార స్తోత్రం ద్వారా లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకుని ఆ అవ్వ పేదరికాన్ని పోగొట్టారు.

## రైతు రాజు అవ్వాలంటే టిడిపి అధికారంలోకి రావాలి

### రైతుకు ప్రతి ఏటా 20వేలు ఆర్థిక సహాయం : యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ప్రగడ


మునగపాక నవంబర్ 11 ప్రభాతవార్త



రైతు రాజు అవ్వాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు.మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో పాటి మీద బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ అను కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనలో రైతులకు ఎంతో మేలు చేశారని ఈ ప్రభుత్వం వచ్చాక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని,కానీ ఈ ప్రభుత్వం రైతులపై ముసలకన్నీరు కారుస్తూ రైతులను పట్టించుకోవడంలేదని అన్నారు.చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలఆర్థిక సహాయం చేస్తారని అన్నారు. మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తారని, బీసీ రక్షణ చట్టం తీసుకొస్తారని, నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తారని అన్నారు.2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలిపి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహ కార్యదర్శి దాడి ముసలి నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, యూనిట్ ఇంఛార్జి నూక నర్సింగరావు, ఆడారి జనార్ధన రావు(జెకె), దొడ్డి రమేష్,మళ్ళ వరహా నర్సింగరావు, అబ్బయ్య నాయుడు, బొడ్డేడ మహేష్, మళ్ళ శేషు, దాడి అప్పల నాయుడు, మళ్ళ నాయుడు, దొడ్డి శివ, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ ప్రాముఖ్యతకు విద్యార్థులకు అవగాహన

నర్సీపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త



గొలుగొండ మండలం జోగంపేట జడ్పీ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు ఎడ్యుకేషనల్ టూరులో భాగంగా శనివారం నర్సీపట్నం శాఖ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి పి.దమయంతి గ్రంథాలయ పాముఖ్యతను వివరించారు. పుస్తక విభజన, పుస్తకాలు చదవడం వల్ల కలిగే లాభాలు వివరించారు. విజ్ఞానాన్ని పెంచుకునేందుకు లైబ్రరీ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## అనాధ పిల్లల్లో దీపావళి వెలుగులు : బీజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, నవంబర్ 11,ప్రభాతవార్త



తల్లిదండ్రుల ప్రేమకు దూరంగా అనాధ ఆశ్రమాల్లో చదువుతోన్న చిన్నారుల మధ్య కెఎన్నార్ ఫౌండేషన్ చైర్మన్, గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు దీపావళి వేడుకను జరిపించి వారి కళ్ళల్లో వెలుగులు నింపారు. గాజువాక పాత కర్నవానిపాలెంలోని స్ఫూర్తి అనాధ ఆశ్రమంలో శనివారం పిల్లలకు మిఠాయిలు పంచి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతటా దీపావళి జరుపుకుంటున్న వేళ అభాగ్యులను కలిసుకొని వారితో పండగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ పండుగ వారిలో కొత్త వెలుగును నింపాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రోహిణి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భువనేశ్వరి, జిల్లా కార్యదర్శి బోండా ఏళ్ళాజీ రావు, మండల అధ్యక్షులు గూటూరు శంకర రావు, నాగేశ్వర రావు, జీలకర్ర రమణ, మహిళ నాయకులు జ్యోతి, రాజశేఖర్, రామస్వామి, రామూనాయుడు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అబద్ధాలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే బ్రాండ్ అంబాసిడర్ : పల్లా

గాజువాక, నవంబర్ 11,ప్రభాతవార్త



అవినీతి అబద్ధాలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తుందని. టిడిపి, జనసేన మేనిఫెస్టో చూసి వైసిపి నాయకులు మతిభ్రమించిందని గాజువాక మాజీ ఎమ్మెల్యే విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 66,67,68,69,71,88 వార్డుల కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు జరిగిన గాజువాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతాదన్నారు. వైసిపి కుట్రలు, అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాక్షేత్రంలో పోరాడాలని కార్యకర్తలను కోరారు. కార్పొరేటర్లు మొల్లి ముత్యాలు, పల్లా శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, నాయకులు అడుసు మిల్లు దీప్తి, ఎస్.అనంతలక్ష్మి, అక్కిరెడ్డి శ్రీనివాసరావు పులి వెంకట రమణారెడ్డి, పప్పు శంకర్రావు పాల్గొన్నారు.

## బిజేపి సన్నాహక సమావేశం



గాజువాక, నవంబర్ 11,ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి ముఖ్య అతిధిగా త్వరలో జరగనున్న పోలింగ్ బూత్ అధక్షులు,శక్తి కేంద్రాల ఇన్‌చార్జిల సమావేశానికి సన్నాహక సమావేశం శనివారం క్రొత్త గాజువాక మండలంలో జరిగింది. మండల పార్టీ అధ్యకుడు గుటూరు శంకరరావు అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమమునకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మండల ఇంచ్చార్జ్ దేనంకొండ కృష్ణంరాజు పాల్గుని మాట్లాడుతు పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో భూత్ కమిటీలు,శక్తి కేంద్ర ప్రముఖులను నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రమణ, బి.సూరిబాబు,విశ్వనాధం, కె.నాగరాజు, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద దీపావళితో సుఖ సంతోషాలు



గాజువాక, నవంబర్ 11,ప్రభాతవార్త

ప్రతి ఇంటా దీపాలు వెలిగి సుఖ సంతోషాలతో జీవితం ముందుకు సాగాలని ప్రముఖ సినీ డైరెక్టర్ దుగ్గువలస దివాకర్ అన్నారు. కూర్మన్నపాలెం శిష్ట కరణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీపావళి ప్రమిదల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ఆనంద దీపావళి జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా వెలుగులు నింపాలని వేడుకు న్నారు. కూర్మన్నపాలెం శిష్టకరణాలు శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు విశేషమైనవని, ఇతర శాఖలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి డి.సత్యారావు, అధ్యక్షుడు పీఎస్ వీఎన్.గోపాల్, ప్రతినిధులు డబ్బీరు గురునాధం, గర్భం నాగేశ్వరరావు, ప్రసాద్, శేఖర, మంత్రి శ్రీనివాసరావు, బలివాడ బుచ్చిబాబు, మానాపురం శివాజీ, పీవీఎం. కృష్ణ, కంటిమహంతి రామచంద్రరావు, ప్రసాదరావు, పార్వతీశ్వరరావు, కిషోర్, బీటీ,ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

## కెటిబి సంఘం క్రియాశీలక సభ్యత్వం నుంచి జెర్రిపోతుల ముత్యాలు తొలగింపు

గాజువాక, నవంబర్ 11, ప్రభాతవార్త

కెటిబి సంఘం క్రియాశీలక సభ్యత్వం నుంచి జెర్రిపోతుల ముత్యాలను తోలగిస్తూ తీర్మానం చేసినట్లు కెటిబి అసోసియేషన్, సౌత్ బెల్ట్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్న తెలిపారు. గాజువాక కెటిబి కల్యాణమండపంలో కెటిబి సౌత్ బెల్ట్, శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సంఘం ముఖ్య ప్రతినిధుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో కెటిబి అసోసియేషన్, సౌత్ బెల్ట్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్న పాల్గొని మాట్లాడుతూ సంఘం క్రియాశీలక సభ్యులు జెర్రిపోతుల ముత్యాలు కెటిబి సంఘానికి పోటీ సంఘం పెట్టి నాదే అసలైన సంఘం అని, నేనొక్కడినే నిజాయితీ పరుడునని కృష్ణ దేవరాయ సంక్షేమ సంఘం (దక్షిణ విభాగం) ప్రతిష్ట దెబ్బతీసే విధంగా ప్రచారం చేస్తూ సభ్యులు దగ్గర వేలాది రూపాయలు కలెక్షన్స్ చేస్తు తన పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. సంఘం ఎర్పాటై సుమారు 45సం.లు పైగా అయ్యిందని ఈ సంఘానికి అనేక మంది గౌరవ సభ్యులు నాయకత్వం వహించారని అన్నారు. సంఘం లో ఎ సమస్యలు వున్న ఐక్యతగా పరిష్కరించుకోవడం మన సంప్రదాయంగా వస్తుందని అన్నారు. ఎంతో మంది శ్రమ, సభ్యుల ఆర్థిక సహకారం తో మూడు కోట్ల బడ్జెట్ తో నూతనంగా ఎ సి కళ్యాణ్ మండపం నిర్మాణం చేసుకోని 2023 నవంబర్ 23వ తేదీన కల్యాణమండపం ప్రారంభోత్సవం చేసుకుంటున్నామని అన్నారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలకే తలమాణికంగా గర్వపడుతున్నాం అని అన్నారు. ఈ 45సంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, వనభోజనాలు పెట్టిన ఘన చరిత్ర వుందని అన్నారు. ఇలాంటి ఘన చరిత్ర కలిగిన మన సంఘాని ఒక వ్యక్తి స్వలాభం కోసం ఇలాంటి కుల వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇటువంటి వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న జెర్రిపోతుల ముత్యాలను సంఘ క్రియాశీలక సభ్యత్వం రద్దుచేస్తూ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించిందని అన్నారు. ఆయనకు కెటీబి అసోసియేషన్‌తో ఎటువంటి సంబంధం లేదని వారికి ఎవరైనా డొనేషన్స ఇస్తే మన సంఘంనకు బాధ్యత లేదని అన్నారు. దయచేసి అందరూ ఈ విషయాన్ని గమనించాలి కోరారు. సంఘం ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వాంబే కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఘనంగా అన్నసమారాధన

గాజువాక, నవంబర్ 11, ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో 76వ వార్డ్ వైసీపీ ఇన్చార్జి, శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దొడ్డి రమణ నేతృతంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో శనివారం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిట్టా ప్రకేష్ రెడ్డి, పందురి రామారావు, పండూరి సత్యవతి, బొబ్బిలి స్వాతి, పద్మ, రత్నం, చిన్నమ్మలు, పద్మ, ఆర్.వై.అప్పలనారాయణ, వేణుగోపాలరావు, శరగడంసావిత్రి, లక్ష్మి, నాగమణి, కవిత, స్వాతి, అరుణ, సరోజినీ, సొంతశ్, వరలక్ష్మి, బాధి లక్ష్మి, సాజన్ సింగ్, దశరథ్ సింగ్, అనార్కాళీ, చాందిని, వెంకటలక్ష్మి, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భద్రతాప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

### -బాణాచంచా దుకాణాలను పరిశీలించిన ఏసీపీ మోసెస్ పాల్

ములగాడ, నవంబర్ 11,ప్రభాతవార్త



మల్కాపురం పోలిస్టేషన్ పరిధి శ్రీహరి పురం క్రీడామైదానం ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన బాణాచంచా అమ్మకపు దుకాణాలను హార్బర్ డివిజన్ ఏసీపీ మోజెస్ పాల్ మల్కాపురం సి ఐ జీడీ బాబుతో కలిసి పరిశీలించారు. ప్రతీ దుకాణం వద్ద భద్రత ప్రమాణాలు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా ప్రమాణాలు పాటించని వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదిలావుంటే....... భద్రతాప్రమాణాలు పాటించడంలో లోపాలు కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. జనావాసలమధ్య బాణాచంచా అమ్మకపు దుకాణాలు ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరం అని, గతం కంటే రెట్టింపు దుకాణాలు ఏర్పాటు చేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫైర్ బకెట్ స్థానంలో ఇసుక బస్తాలు ఏర్పాటు, కనుచూపు మేర అగ్నిమాపక శకటం లేకపోవడం, ఇలా ఎన్నో భద్రత ప్రమాణాలు పాటించకపోవడం పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూతవేటులోనే పెట్రోల్ కంపెనీ హెచ్‌పిసిఎల్, కరో మాండల్ ఎరువుల కర్మాగారంతో పాటు చుట్టు ప్రక్కల భారీ జనచంచారం ఉండడం ఈ నేపథ్యంలో అగ్ని ప్రమాదం జరిగితే ఎవరు భాద్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తి నట్లు వ్యాహరిస్తున్నారని స్థానికులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ప్రమాదం ముంచికొస్తుందోనని స్థానికులు బిక్కుబిక్కు మంటున్నారు. ఇప్పటికైనా అగ్నిమాపక శాఖ, స్థానిక ఏసీపీ దృష్టి సారించి ప్రమాదపు అంచుల్లో ఉన్న పారిశ్రామిక ప్రాంతానికి రక్షణ కల్పించాలని పలు ప్రజా సంఘాలు కోరుతూతున్నాయి.

## డీవీఎల్ స్కూల్లో ఘనంగా దీపావళి సంబరాలు

శృంగవరపుకోట, నవంబర్ 11 ప్రభాతవార్త



నేటి తరం విద్యార్థులకు పండగలు వాటి విశిష్టతను తెలియజేయడానికి మండలంలో భవానీనగర్‌లోని డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో అధినేత డాక్టర్ వరలక్ష్మి సూచనల మేరకు స్కూల్ ప్రిన్సిపల్ కండిపల్లి రమేష్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినీ విద్యార్థుల అందరిచేత ముందుగా దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం గురించి దీపావళి ప్రాముఖ్యత గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచి నడవడికతో కూడిన విద్యను నేర్చుకోవాలని సమాజంలో అందరికీ ఉపయోగపడే మంచి పౌరులుగా నిలవాలని విద్యార్థుల ఉద్దేశిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ఆటపాటలు రంగవల్లికలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడి అరెస్టు

విజయనగరం అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త



చోరీకి పాల్పడిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ బొందిలి దిలీప్‌కుమార్ (40) ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి చోరీ చేసిన ఎనిమిది తులాల బంగారు ఆభరణాలను తిరిగి రికవరీ చేసినట్లుగా విజయనగరం రూరల్ సి.ఐ టి.వి తిరుపతిరావు తెలిపారు. శనివారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. విజయనగరం మండలం ద్వారపూడి గ్రామపంచాయతీ వినాయక్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఈర్ల హేమమణి, ఆమె భర్త సూర్యప్రకాష్ ప్రభుత్వ టీచర్లుగా పని చేస్తూ ఈ నెల 6వ తేదీన యధావిధిగా స్కూల్‌కు వెళ్ళారని తెలిపారు. మద్యాహ్నం భోజనం సమయంలో హేమమణి ఇంటికి వచ్చి ఇంటిలోగల 8 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయినట్లు గుర్తించారు. ఈమేరకు ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేపట్టారు. రూరల్ సి.ఐ టి.వి తిరుపతిరావు ఆధ్వర్యంలో రూరల్ ఎస్.ఐ గణేష్, ఇతర పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి, దర్యాప్తు చేపట్టారు. విచారణలో హేమమణి ఇంటి ఎలక్ట్రికల్ పనులను గతంలో చేసిన కాలిఘాట్ కాలనీకి చెందిన బొందిలి దిలీప్‌కుమార్ ఫిర్యాదిదారులు లేని సమయంలో నవంబర్ 6న ఇంటికి వచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు. నవంబర్ 11వ తేదీనదిలీప్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించారు. తానే ఇంటి తాళాలు తెరచి, బీరువాలో గల 8 తులాల బంగారు ఆబరణాలు చోరీ చేసినట్లుగా దిలీప్ కుమార్ విచారణలో అంగీకరించినట్లు సిఐ టి.వి తిరుపతిరావు తెలిపారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన రూరల్ ఎస్.ఐ గణేష్, కానిస్టేబుళ్ళు కె.రామ్మోహన్, బి.గౌరీ, వి.రామకృష్ణ, ఇతర సిబ్బంది రూరల్ సి.ఐ టి.వి తిరుపతిరావు అభినందించారు. వీరందరికీ రివార్డు మంజూరు చేసేందుకు గాను జిల్లా ఎస్పీకి ప్రతిపాదనలు పంపుతామని ఆయన పేర్కొన్నారు.

## కదలని ఏనుగులు

గరుగుబిల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని తులసినాయుడువలస పంటపొలాల్లో సంచరిస్తున్న ఏనుగులు గుంపు మండలాన్ని గజరాజులు వెళ్ళడం లేదు. గత కొద్ది రోజులుగా పరిసర గ్రామాలలో సంచరిస్తూ గ్రామస్తులను హడలెత్తిస్తున్నాయి. గొల్లవారివలస, తులసిరావేనాయుడువలస, దలైవలస ప్రాంతాల్లో హల్‌చల్ చేస్తున్న గజరాజులు పలు పంటలు వ్యవసాయ పరికరాలు ధ్వంసం చేశాయి. ఉదయం పంట పొలాల్లో సాయంత్రం గ్రామాల్లో సంచరిస్తుండగా ప్రజలు భీతిల్లుతున్నారు. శనివారం తులసిరావేనాయుడువలస గ్రామంలోకి రావడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గ్రామాలలో ఏనుగులు గుంపు వస్తున్న వాటి తరలింపునకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఆయా ప్రాంతాల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా సాయంకాలంకి దలైవలస చెరువు వద్ద ప్రత్యక్షమై తిరిగి కొండపైకి చేరుతున్నాయి. ఇప్పటికైనా అటవీ అధికారులు దృష్టి సారించి ఏడు ఏనుగులు గుంపును తరలించేందుకు చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## నిరుపేద కుటుంబానికి చిన్నశ్రీను సోల్జర్స్ ఆసరా

విజయనగరం అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త



పట్టణంలోని లంకాపట్నానికి చెందిన నిమ్మల గోవింద,కామేశ్వరి దంపతులది నిరుపేద కుటుంబం. తమకి జీవనోపాధి కల్పించాలని, ఆర్థిక సాయం చేయాలని చిన్నశ్రీను సోల్జర్స్‌ను అభ్యర్థించారు. వెంటనే స్పందించిన చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర ఆ కుటుంబానికి చేయూనిచ్చారు. టిఫిన్ వ్యాపారం చేసుకొనుటకు కావాల్సిన సామాగ్రిని, తోపుడు బండిని సమకూర్చి ఆ కుటుంబానికి అందజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తామని మజ్జి సిరి సహస్ర ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, కార్యదర్శి జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీనివాస్, అప్పలనాయుడు, శివ, అబిరామ్ జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను దగా చేసిన సీఎం జగన్

విజయనగరం అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త



రాష్ట్రంలో నిరుద్యోగ యువతను జగన్మోహన్‌రెడ్డి దగా చేశారంటూ శనివారం విజయనగరం కోట జంక్షన్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు వేమలి చైతన్య బాబు మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌ఎడ్డి ఊరూరా తిరుగుతూ రాష్ట్రంలో 2.30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, అధికారంలోకి రాగానే భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే, కనీసం ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీయేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చారని, కనీసం ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలక్షేపం చేసేశారని విమర్శించారు. ఉద్యోగాలు భర్తీ చేస్తానని జాబ్ క్యాలెండర్ పేరుతో డూప్ క్యాలెండర్ విడుదల చేశారని ఆక్షేపించారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించడానికి కొత్త పరిశ్రమలు తీసుకుని రాకపోగా ఉన్న వాటిని తరిమే ప్రయత్నం చేశారని అందుకే యువత రోడ్డున పడ్డారని అన్నారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా గంజాయి, డ్రగ్స్‌ను పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిల ప్రవీణ్, నియోజకవర్గాల అధ్యక్షులు గంటా రవి, పెద్దిరెడ్ల సతీష్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మాతా బుజ్జి, పార్లమెంటు నియోజకవర్గ కమిటీ నాయకులు చిప్పాడ స్వామి, పాలూరి రాజునాయుడు, కర్రోతురాజు, బమ్మిడి లక్ష్మణ్, గంగిరెడ్ల సురేష్, కొట్యాడ శ్రీను, జామి గణేష్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం అజాద్ 135వ జయంతి

విజయనగరం అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సరగడ రమేష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో, జాతీయోద్యమంలో మౌలానా ప్రముఖ పాత్ర పోషించారన్నారు. 1920 జనవరిలో మహాత్మాగాంధీని కలుసుకున్నాక తన విప్లవ బాటను వీడి అహింసా మార్గం చేపట్టారన్నారు. ఖిలాపత్ సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనటం ద్వారా జాతీయోద్యంలో ప్రవేశించారని, అబుల్ కలాం పలు గ్రంథాలను రాసి ప్రచురించి మహాకవిగా, పండితునిగా అద్భుత మేధాశక్తిగల దార్శికవేత్తగా ఎనలేని ఖ్యాతిని అర్జించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అద్యక్షుడు రెహమన్, అలాగే స్టేట్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షరీఫ్, అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరీం తదితరులు పాల్గొన్నారు.

## 16న కల్యాణ్‌రామ్‌కు పత్రికాదినోత్సవ పురస్కారం

విజయనగరం అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగే జాతీయ పత్రికా దినోత్సవ వేడుకల్లో అనకాపల్లికి చెందిన సీనియర్ పాత్రికేయులు కాండ్రేగుల కల్యాణ్‌రామ్‌కు జాతీయ పత్రికా దినోత్సవం పురస్కారం ప్రదానం చేయనున్నట్లు సంఘం జిల్లా అద్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు. 1964 డిసెంబర్ 22వ తేదీన జన్మించిన కల్యాణ్‌రామ్ 40 ఏళ్ళుగా పాత్రికేయునిగా సంపాదకునిగా సేవలందిస్తున్నారని తెలిపారు.

## ఏడాదికి ఒక దూడతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి

వేపాడ, నవంబర్ 11 ప్రభాతవార్త



పాడి పశువులకు ఏడాదికి ఒక దూడ పుట్టినప్పుడే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మండల పశువైద్యాధికారి బి.సింహాచలంనాయుడు తెలిపారు. శనివారం నీలకంఠరాజపురం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం, పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 16 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స 15 పశువులకు డీవార్మింగ్, ఐదు పశువులకు సాధారణ చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని పశువైద్యాధికారి తెలిపారు. అనంతరం జరిగిన పశువిజ్ఞాన బడి కార్యక్రమంలో పాడి పశువుల పెంపకం, ఏడాదికి ఒక దూడ జననం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పశు ఆరోగ్య సంరక్షణ కార్డులను రైతులకు అందజేశారు. రైతులందరూ పాల దిగుబడి తగ్గుతుందని ఆలోచనలతో పడి పశువులను సకాలంలో కృత్రిమ గర్భాదారణ చేయించడం లేదని అది మంచి పద్ధతి కాదని సూచించారు. పాడిపశువు ఈనీన 45 నుంచి మూడు నెలలోపు కృత్రిమ గర్భాదారణ చేయించినట్లయితే ఏడాదికి ఒక దూడ పుట్టి రైతుల ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆ దిశగా రైతులందరూ ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక గోపాలమిత్ర బి.సింహద్రప్పుడు, రైతులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం సీసాలతో ఇద్దరు అరెస్టు

శృంగవరపుకోట, నవంబర్ 11 ప్రభాతవార్త



ఎస్.కోట, జామి మండల కేంద్రాలలో శనివారం నిర్వహించిన దాడులలో అక్రమ మద్యం సీసాలతో ఇద్దరిని అరెస్టు చేశామని ఎస్‌కోట ఎస్‌ఈబి సిఐ ఎస్.దర్మారావు తెలిపారు. కొత్తల సూర్యనారాయణ వద్ద అక్రమంగా 25 మద్యం సీసాలు కలిగి ఉండటంతో అతనిని అరెస్టు చేశామని తెలిపారు. అలాగే ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వద్ద స్థానిక శ్రీనివాస కాలనీలకు చెందిన సిమ్మ ఆదినారాయణ వద్ద అక్రమంగా కలిగి ఉన్న ఆరు మద్యం సీసాలతో అతనిని అరెస్టు చేశామని సిఐ దర్మారావు తెలిపారు. ఈ దాడులలో ఎస్‌ఈబి ఎస్.ఐ ఎస్.రమ్యశ్రీ, డీటిఎఫ్ ఎస్.ఐ ఎం.ఇబ్రహీం, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల సభకు మోడీ వెళ్ళడం సిగ్గుచేటు : గొంప

సాలూరు, నవంబర్ 11 ప్రభాతవార్త



దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దర్మసనం ఇచ్చే తీర్పుపై మోడికి గౌరవం లేదని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప ప్రకాశరావు ఘాటుగా విమర్శించారు. శనివారం ఉదయం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఒక్క మాదిగల్లో మాత్రమే 18 ఉప కులాలు ఉండి లబ్ధి పొందుతున్నాయని, అలాగే మిగతా కులాల వర్గీకరణ చేయమంటే చేస్తారా అని ప్రశ్నించారు. అంతేకాకుండా మాదిగల్లో నూటికి 95 శాతం క్రైస్తవులుగా మారారని వారందరినీ బీసీ సి జాబితాలోకి మారుస్తారా అని ప్రదాని మోడీకి పంపుతున్న లేఖలో తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే కోట్ల రూపాయల ప్యాకేజిల కోసం మంద కృష్ణ మాదిగ అన్ని పార్టీలను బ్లాక్ మెయిల్ చేసి కోట్లకు పడగలెత్తాడని, ఇకనైనా ఆయన్ని పెంచి పోషించిన తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు, వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు జగన్, జనసేన పవన్ కళ్యాణ్, బిఆర్ఎస్ కె.సిఆర్ మాదిగ కృష్ణ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు బలికావద్దని కోరారు.

## గంట్యాడ మండలంలో భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం

విజయనగరం, నవంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి



గంట్యాడ మండల టీడీపీ అధ్యక్షుడు కొండపల్లి బాస్కరనాయుడు ఆద్వర్యంలో శనివారం బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని బురదపాడు, రేగుబల్లి, కొండతామరాపల్లి గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి టీడీపీ మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, జగన్ మోసపూరిత మాటలు నమ్మే రోజులు పోయాయని ఆయన అన్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు జి.శ్రీనివాసరావు, ఆర్.సన్యాసినాయుడు, కె.గణపతిరావు, ఎరుకునాయుడు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డాక్టర్ గోపీనాద్‌కు అబినందనలు

బొబ్బిలి, నవంబర్ 11 ప్రభాతవార్త



బొబ్బిలికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ అర్నిపల్లి గోపి నాద్ జన్మదిన శుభ సందర్భంగా బాడంగి, బొబ్బిలి, రామభద్రపురానికి చెంఇన అనేక మంది వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ జడ్పీటీసీ చిన్నా ఆధ్వర్యంలో ప్రత్యేక సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల బంగారు భవిష్యత్‌కు చంద్రబాబు గ్యారంటీ

గజపతినగరం, నవంబర్ 11 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్‌కు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గ్యారంటీ అని తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని జిన్నాం గ్రామంలో బాబుషూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. అర్హులకు రావాల్సిన సంక్షేమ పథకాలను నిబంధనలు పేరుతో దూరం చేశారని అన్నారు. అలాగే భవిష్యత్‌కు గ్యారంటీ ప్రచారంలో భాగంగా తెలుగుదేశంపార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్ళి భవిష్యత్‌కు గ్యారంటీలో గల పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేసి తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాల్సిందిగా అభ్యర్థించారు. రాష్ట్రంలో అసమర్థ అవినీతి ప్రభుత్వం నడుస్తోందని, అభివృద్ధి చేయలేక చేతులు ఎత్తేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్మంలో జిన్నాం మాజీ సర్పంచ్ కిలారి పైడితల్లి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పైడిరాజు, మాజీ ఎంపిటిసి కరుమజిజ కృష్ణ, తాడ్డి బాస్కరరావు, మీసాల సన్యాసినాయుడు, నగేష్, కృష్ణ, కె.వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి : ఎస్.ఐ

గజపతినగరం, నవంబర్ 11 ప్రభాతవార్త



ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని ఎస్.ఐ సి.హెచ్.గంగరాజు హెచ్చరించారు. శనివారం స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఓవర్‌లోడ్‌తో ప్రయాణాలు చేయవద్దన్నారు. ఎక్కడబడితే అక్కడ ఆటోలు నిలిపివేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

పార్వతీపురం, నవంబర్ 11 ప్రభాతవార్త



శనివారం నాడు పార్వతీపురం మన్యం జిల్లాలోని, నీలకంఠరాజపురం, సీతంపేట పోలీస్‌స్టేషన్లకు, పాలకొండ సర్కిల్ ఆఫీసు వార్షిక తనిఖీ నిమిత్తం విచ్చేసిన విశాఖ రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ ముందుగా ఆయా స్టేషన్ల సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి పోలీస్‌స్టేషన్‌లోని ఎస్‌హెచ్‌ఒ, రైటర్, కంప్యూటర్ సిబ్బంది గదులను కేసు ప్రాపర్టీ భద్రపరిచిన గదులు, స్టేషన్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను భద్రతా ఏర్పాటులను పరిశీలించారు. నీలకంఠరాజపురం స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గత మూడు సంవత్సరాలు నుంచి పెండింగ్‌లో ఉన్న కేసులను క్రైం రికార్డులను, కేసు నమోదు తదితర కోర్టు డిస్పోజల్ వరకు క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్ కేసుల దర్యాప్తు మావోయిస్టు సంబంధిత కేసుల వివరాలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్ ఇతర కేసులు సిడిఫైల్స్ పెండింగ్ ట్రయల్ కేసులు ఫైళ్ళు స్టేషన్‌పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్, పాలకొండ సబ్‌డివిజన్ డిఎస్పీ జి.వి కృష్ణారావు, ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళి, నీలకంఠరాజుపురం ఎస్.ఐ అనిల్, పాలకొండ ఎస్.ఐ శివప్రసాద్, సీతంపేట ఎస్.ఐ నీలకంఠం , పోలీస్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## భూములు తీసుకుంటే ఊరుకునేది లేదు

దత్తిరాజేరు, నవంబర్ 11 ప్రభాతవార్త



కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు చిన్న చామలాపల్లి గొర్రెలు, మేకల, పెంపకంపై ఆధారపడి కొండ భూమిని లాక్కోవడం జీవాలను చంపడమే అలాగే వృత్తిదారుల జీవనం తుంగలో తొక్కేయడమేనని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మినే సూర్యనారాయణ అన్నారు. శనివారం సంతతోట వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ సమస్యల మీద కలెక్టర్ ఆర్డీఓ తహశీల్దార్‌కి వినతులు సమర్పించిన మొండిగా భూసేకరణ సిద్ధమవడం చాలా దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం సేకరించిన ఆ భూముల కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రశ్నించారు. చుట్టూ ఉన్న అనేక ప్రాంతాలలో సహకరించిన ప్రబుత్వ భూములు కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు సిద్ధం కావాలి తప్ప చినచామాపల్లి కొండ భూమికి వస్తే వృత్తిదారులు ఊరుకునేది లేదన్నారు.సిపిఎం పార్టీ నాయకులు జి.శ్రీను, రాకోటి రాములు, దుర్గా ప్రసాద్, హర్ష తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటుగా వృత్తిదారులు రైతులు గ్రామ పెద్ద ఎరుకునాయుడు పాల్గొన్నారు.

## మన్యంలో పర్యటించిన డిఐజి

కురుపాం, నవంబర్ 11 ప్రభాతవార్త



మన్యం జిల్లా కురుపాం మండల నీలకంఠరాజపురం పోలీసుస్టేషన్‌ను డిఐజి పరిశీలించారు. శనివారం నేరుగా విశాఖపట్నం నుంచి నీలకంఠపురం స్టేషన్‌కి చేరుకుని పోలీస్‌స్టేషన్ పరిస్థితిని గమనించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మన్యం జిల్లా ఎస్పీ విక్రం పాటిల్, పాలకొండ ఎస్‌డిపిఒ జి.వి కృష్ణారావు, ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, పలువురు సబ్ ఇన్‌స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పరిధిలో దాడులు

కొత్తవలస, నవంబర్ 11 ప్రభాతవార్త



స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పరిధిలో ఎక్సైజ్ నేరాలకై ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.రాజేశ్వరి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా ఎల్.కోట మండలంలో గల గనివాడ గ్రామంలో యు.శ్రీరాములు అనే వ్యక్తి వద్ద ఆరు అక్రమ మద్యం సీసాలు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి మద్యం సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్.ఐ నరేంద్రకుమార్, ఇ.సి సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కత్తెర పురుగు నివారణకు అగ్ని అస్త్రం

పాచిపెంట, నవంబర్ 11 ప్రభాతవార్త



మొక్కజొన్న పంట నాటిన పది రోజులు నుంచి కత్తెర పురుగు సోకడంతో దీని నివారనకు ఎకరానికి యాభై రూపాయలతో అగ్ని అస్త్రం తయారు చేసుకుని పిచికారి చేసుకోవాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. పంచాలి గ్రామంలో గ్రామ వ్యవసాయ సహయకులు శ్రీనుతో కలిసి మొక్కజొన్న పంటను పరిశీలించారు. అనంతరం సిఆర్‌పి తిరుపతినాయుడు ఆధ్వర్యంలో కత్తెర పురుగు నివారణకు అగ్ని అస్త్రం తయారీని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న నాటిని పది రోజుల నుంచి కత్తెర పురుగు ఆశిస్తుందని ప్రస్తుతం రబీ సీజన్లో ఈ పురుగు చాలా ఉధృతంగా ఉందని మండలంలో పంట మార్పిడి లేకుండా ప్రతి సీజన్లో కూడా మొక్కజొన్న పంటను వేస్తున్న క్షేత్రాల్లో ఈ పురుగు ఉదృతి మరింత ఎక్కువగా ఉందని దీని నివారణకు ఇమోమెక్టిన్ బెంజోయేట్, వేప నూనెతో పాటుగా అతి ఖరీదైన డెలిగేట్, కొరాజన్ వంటి మందులను రైతులు వినియోగిస్తున్నారని దీనివల్ల ఒకసారి పిచికారికి ఒక ఎకరానికి 1500 రూపాయలు వరకు ఖర్చు అవుతుందని కత్తెర పురుగును ముందుగానే గుర్తించి ప్రకృతికి సేద్య పద్దతులో అగ్ని అస్తం పిచికారి ద్వారా అరికట్టవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

దత్తిరాజేరు, నవంబర్ 11 ప్రభాతవార్త



టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని గజపతినగరం నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. పెదకాద గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని మాజీ వైస్ ఎంపిపి పెద్దింటి మోహన్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ఎ.నాయుడుతో పలువురు టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి ప్రజలు వైపిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బొండపల్లి మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, మహేష్, కువైట్ రాము, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్

నెల్లిమర్ల, నవంబరు 11 ప్రభాతవార్త



టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ఇచ్చాపురం నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. మండలంలోని రామతీర్థం గ్రామంలో శనివారం రాత్రి 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవిశేఖర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామతీర్థం వీదుల్లో పర్యటించి టిడిపి ముద్రించిప భవిష్యత్తుకు గ్యారంటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా రవిశేఖర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడ్డాయని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం శీతకన్ను వేసిందని అన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారని రవిశేఖర్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, మాజీ సర ్పంచ్‌లు కోటపాటి తిరుపతిరావు, తాడ్డి సత్యనారాయణ,డి.వీరాచారి , పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరచాలి

### జనసేన నాయకురాలు మాధవి

నెల్లిమర్ల, నవంబరు 11 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు జనసేన నేత పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపర్చాలని ఆ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ నాయకురాలు లోకం మాధవి కోరారు. మండలంలోని కొత్తపేటలో శుక్రవారం రాత్రి ఆమె జనసైనికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్బంగా ఆమె ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపర్చాలని అన్నారు. పవన్‌కళ్యాణ్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాధవి అన్నారు. రాష్ట్రాభివృద్ధి సాధించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. దోచుకోవడం,దాచుకోవడానికి వైసిపి పాలకులు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అన్నారు. నెల్లిమర్ల నియోజక వర్గాన్ని అభివృద్ధిలో పరుగులు తీయిస్తామని, సమస్యలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం చేస్తామని మాధవి వివరించారు. ఈ కార్యక్రమంలో సువ్వాని రమణ, గోవింద్, లోకేష్, మోహన్, నారాయణరావు, సత్తిబాబు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు

# సందడి చేయబోతున్న 'టైగర్3'

బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్, కత్రినా కైఫ్ జంటగా పలు చిత్రాల్లో నటించి ఇండియన్ సిల్వర్‌స్క్రీన్‌పై మోస్ట్ సక్సెస్‌ఫుల్ జోడీగా పేరు సంపాదించుకున్నారు. అయితే వీరిద్దరూ కలిసి నటించిన సినిమా ఏది.. దీపావళి ఇప్పటి వరకు రిలీజ్ కాలేదు.. తొలిసారి ఈ జోడీ నటించిన టైగర్ 3 దీపావళికి సందడి చేయనుంది.. తమ అభిమానులు, సినీ ప్రేక్షకులనే కాదు. యావత్ ప్రపంచానికి వీరు తమఅద్భుతమైన ప్రదర్శనతో మెప్పించబోతున్నారు. ఈసందర్భంగా సల్మాన్‌ఖాన్ మాట్లాడారు. దీపావళి పండగకి సినిమా రిలీజ్ కావటం అనేదిఎంతో ప్రత్యేకమైందన్నారు.. ఎందుకంటే ఆరోజుల్లో విడుదలయ్యే చిత్రాలను ప్రేక్షకులు ఆస్వాదించటానికి ఎక్కువగా



ఇష్టపడతారు.. అలా దీపావళి రోజున విడుదలైన నా చిత్రాలు తీపి గుర్తులుగా మిగిలిపోయాయని అన్నారు.. అయితే నాకు, కత్రినాకు ఈ దీపావళి పండుగ మరెంతో ప్రత్యేకం అన్నారు. ఎందుకంటే ఇప్పటి వరకు మేం కలిసి నటించిన ఏసినిమా కూడ దీపాశలికి రిలీజ్ కాలేదన్నారు.. తొలిసారి టైగర్ 3 రిలీజ్ కానుంది.. కాబట్టి మేం ఎంతో ఆనందంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నామన్నారు.. దీపావళి అంటే వ్యక్తులే కాదు. కుటుంబాలు కూడ ఒక చోటికి చేరుతాయి.. నాకు కావాల్సిన వారితో దీపావళి పండుగను సెలబ్రేట్ చేసుకోవటానికి ఇష్టపడతానని అన్నారు. అలాగే నా కుటుంబ సభ్యులందరితో కలిసి టైగర్ 3 సినిమాను చూస్తానని, అందరూ ఈ సినిమాను బిగ్‌స్క్రీన్‌పై చూసి అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్‌నుపొందుతారని భావిస్తున్నానని అన్నారు. కత్రినా కైఫ్ మాట్లాడుతూ, దీపావళి పండుగ అంటే అందరికీ ప్రత్యేకమైందని, అయితే ఏఈడా నాకు మరింత ప్రత్యేకం అన్నారు. టైగర్ 3 రిలజ్ అవుతుందని అన్నారు. చెడుపై మంచి ఎలా విజయం సాధించిందనే విషయాన్ని ఇందులో చూపించామని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి రోజునే టైగర్ 3 రిలీజ్ కావటం ఆనందంగా ఉందన్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై మనీష్ శర్మ దర్శకత్వంలో ఆదిత్య చోప్రా నిర్మించిన ఈ భారీ చిత్రం దీపావళి సందర్భంగా నవంబర్ 12న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.

# ధనుష్ ప్రధాన పాత్రలో ఇళయరాజా బయోపిక్

వైవిధ్యమైన పాత్రలు, సినిమాలతో ఇటు దక్షిణాది ప్రేక్షకులనే కాదు. ఉత్తరాది ప్రేక్షకులకు సైతం సుపరిచితుడయ్యారు ధనుష్... ఈ వెర్సటైల్ స్టార్ మరో సెన్సేషనల్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఆమూవీ ఏదో కాదు. మాస్ట్రో ఇళయరాజా బయోపిక్.. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో సంగీత జ్ఞానిగా తనదైన ముద్ర వేసుకున్న ఈయనపై సినిమా రానుండటం అనేది సంగీతాభిమానులతో పాటు ఇళయరాజా అభిమానులను, సినీ ప్రేక్షకులను ఆనందోత్సాహాల్లో ముంచెత్తింది... ఈచిత్రాన్ని కనెక్ట్ మీడియా, మెర్క్యురీ గ్రూప్ సంస్థలు కలిసి రూపొందించనున్నాయి... ఈనిర్మాణ సంస్థల కలయికలో తొలి చిత్రంగా రూపొందనున్న ఈ బయోపిక్ షూటింగ్ అక్టోబర్ 2024లో ప్రారంభమై 2025 మధ్యలో విడుదల కానుంది.. రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రేక్షకులను ఆకట్టుకునేలా అనేక మెగా బడ్జెట్ చిత్రాలను కనెక్ట్ మీడియా , మెర్క్యురీ గ్రూప్ కలిసి సంయుక్తంగా నిర్మించబోతున్నాయి.. సౌత్ సినీ ఇండస్ట్రీని దృష్టిలో పెట్టుకుని కనెక్ట్ మీడియా సహకారంతో మెర్క్యురీ మూవీస్ అనేక ప్రత్యేక యూనిట్‌ను మెర్క్యురీ గ్రూప్ ఇండియా ఆవిష్కరించింది.. ఇకపై సరికొత్త సినిమాలను, కంటెంట్‌ను అందించేందుకు సిద్ధమైంది.. దక్షిణాదిలోని సినిమా,



ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీకి క్లాస్ గ్లోబల్ ప్రాక్టీస్‌లు, స్ట్రక్చర్డ్ స్టూడియో ప్రొడక్షన్‌లో అత్యుత్తమంగా తీసుకురావటంతో కొత్త శకానికి నాంది పలికినట్టు అవుతుంది. వీరి కలయిక రాబోయే దశాబ్దంలో గణనీయమైన వ్యాపార వృద్ధిని అందిస్తుంది.. దీన్ని ఇలంపరితి గజేంద్రన్ ముందుండి నడిపించనున్నారు. మెర్క్యురీ గ్రూప్ సిఇఒ, ఎండి శ్రీరామ్ భక్తిశరణ్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రాంతీయ కథలకు ఎక్కువంగా డిమాండ్ ఉందని, ప్రాంతీయ కథలతో సినిమాలు తీసేనత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందన్నారు. మాకు ఇంటర్నేషనల్ వైడ్‌గా వ్యాపారం చేసిన అనుభవం ఉందని, ఇక ముందు లోకల్, ప్రాంతీయ కథలను అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కిస్తామని తెలిపారు. కనెక్ట్ మీడియాతోఏర్పాటు చేసిన ఈ వెంచరన మీద మాకు ఎంతో నమ్మకం ఉందని, కనెక్ట్ మీడియా మాకు విశ్వసనీయ భాగస్వామి మాత్రమే కాకుండా వినోద పరిశ్రమపై స్పష్టమైన బలమైన అవగాహన కలిగిఉందన్నారు.. పరిశ్రమలోని ఇతర విభాగాలవారితోనూ వివిధ వాటాదారులతో మంచి సంబంధాలు కూడ ఉన్నాయన్నారు.

# కొత్త నటీనటులతో నూతన చిత్రం

నిహారిక కొణిదెల సమర్పణలో సందీప్ సరోజ్ , యశ్వంత్ పెండ్యాల , త్రినాథ్ వర్మ, ప్రసాద్ బెహరా ,ఈశ్వర్ రచిరాజు తదితరులు నటీనటులుగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి , శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతున్న చిత్రం పూజా కార్య



క్రమాలను హైదరాబాద్‌లో అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరిగింది.. తొలి సన్నివేశానికి హీరో వరుణ్‌తేజ్ క్లాప్ ఇచ్చారు. నాగబాబు కెమెరా స్విచ్చాన్ చేశారు. వెంకీ కుడుముల గౌరవ దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ స్క్రిప్టును నిహారిక కొణిదెల, డైరెక్టర్ యధువంశీ సహా యూనిట్ సభ్యులకు అందజేశారు. నిర్మాత నిహారిక కొణిదెల మాట్లాడుతూ, మా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఇప్పటి వరకు వెబ్‌సిరీస్‌లు, షార్ట్‌ఫిలింస్ మాత్రమే చేస్తూ వచ్చామని, తొలిసారి ఫీచర్ ఫిల్మ్ స్టార్ట్‌చేశామని తెలిపారు. మాతోపాటు శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ వారు కలిసి ఈసినిమాను నిర్మిస్తున్నారని తెలిపారు. చాలా హ్యాపీగా ఉందన్నారు.

# కొత్త భామల లక్కీహీరో!

ఇండస్ట్రీలో కొత్త భామలకు లక్కీహీరోగా ఆయన పేరొందారు.. తెలుగు సినిమా రంగంలో ఎన్నోవిలక్షణమైన పాత్రలు పోషించిన నటుడు, కథానాయకుడు మల్లంపల్లి చంద్రశేఖరరావు ఉరఫ్ చంద్రమోహన్...175 చిత్రాల్లో హీరోగా, ఇతర పాత్రలతో మొత్తంగా 932 చిత్రాల్లో ఆయన నటించి తెలుగుప్రేక్షకుల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నసీనియర్ నటుడు.. 1966లో రంగులరాట్నం చిత్రంతో సినీ కెరీర్ ఆరంభమైంది.అప్పటినుంచి సహనాయకుడిగా కథానాయకుడిగా, హాస్యనటుడిగా, క్యారెక్టర్ నటుడుగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలకు జీవం పోశారు. ప్రధానంగా కామెడీ పాత్రల ద్వారా చంద్రమోహన్ చిరకాలం గుర్తుంటారు. సిరిసిరిమువ్వలో జయప్రద, పదహారేళ్ల వయసు చిత్రంలో శ్రీదేవి, తమ నటన జీవితం ప్రారంభంలో సుఖదు:ఖాలు, పదహారేళ్ల వయసు, సిరిసిరిమువ్వ, సీతామాలక్ష్మి మొదలైనవి హిట్ అందుకున్నాయి..ఆ కాలంలో ఆయనతోఎందరో కథానాయికగా నటించి అగ్రస్థానాన్ని చేరుకునాననరు. శ్రీదేవి, మంజుల, రాధిక, జయప్రద, జయసుధ, ప్రభ, విజయశాంతి, తాళ్లూరి రామేశ్వరి మొదలైన వారు ఈ కోవకు చెందినవారే.. చంద్రమోహన్ భార్య జలంధర రచయిత్రి. కొన్నికథా సంకలనాలను ఆమె వెలువరించారు.

**పురస్కారాలు:** 2005లో అతొనొక్కడే సినిమాతో ఉత్తమ క్యారెక్టర్ నటుడుగా నందిపురస్కారం అందుకున్నారు. 2021 తెలుగు బుక్ఆఫ్‌రికార్డ్స్ గుర్తింపుపొందారు. తొలిసారిగా 14దేశాల నుంచి రచయితలు చంద్రమోహన్ నటించిన సుమారు 108 చిత్రాలపై విశ్లేషణ చేయగటం గమనార్హం. చంద్ర మోహన్ తెలుగు చిత్రసీమలో గొప్ప నటుడైతే.. ఆయన భార్య జలంధర ప్రముఖ రచయిత్రి.. దాదాపు100కి పైగా కథలు,పలు నవలలు రాశారు. సాహిత్య పురస్కారాలను కూడ ఆమె అందుకున్నారు. వివాహం తర్వాత కూడ ఇద్దరి ప్రయాణాలు ఎంతో సాఫీగా సాగాయి... రంగాలు వేరైనా ఒకే తాటికిందకి వచ్చేవి కావటంతో ఏనాడూ ఎలాంటి మనస్పర్ధలు చోటు తావులేదు.. ఆలు మగల జీవితం ఎంతో సంతోషంగా సాగింది. అంతేకాదు ఆదర్శ దంపతులుగా జీవిత సాఫల్య పురస్కారం కూడ అందుకున్నారు. జలంధర బిఎ ఎకనామిక్స్ చేశారు. ఈ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు. మధుర మీనాక్షి, మాధవి ఉన్నారు.. సాహిత్య,నటనా రంగంలో భార్యభర్తలు ఉన్నా పిల్లల్ని మాత్రం సినిమా రంగంవైపు తీసుకురాలేదు.. సినిమా అనేది కుటుంబంలో తనతోపాటు ముగిసిపోవాలని చంద్రమోహన్ అనేవారు.. పిల్లల్ని తీసుకు రావటం ఇష్టం లేదని ఓ సందర్భంలో ఆయన వ్యాఖ్యానించారు. దీంతో ఇద్దరు పిల్లలు చదువుల తర్వాత మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. మీనాక్షి అమెరికాలో సైకాలజిస్టు కాగా, మాధవి చెన్నైలో వైద్యవృత్తిలో ఉన్నారు. కళాతపస్వి కె.విశ్వనాథ్ చంద్రమోహన్‌కు దగ్గర బంధువు అవుతారు.. చంద్రమో హన్ సినిమాల్లోకి రావటానికి ఒకవిధంగా విశ్వనాథ్ కార ణం.. ఆ తర్వాత ఆయన ఎదుగుదలలో విశ్వనాథ్ ఉన్న సంగతి తెలిసిందే.





**కళాతపస్వి కె.విశ్వనాథ్ చంద్రమోహన్‌కు దగ్గర బంధువు అవుతారు.. చంద్రమో హన్ సినిమాల్లోకి రావటానికి ఒకవిధంగా విశ్వనాథ్ కారణం.. ఆ తర్వాత ఆయన ఎదుగుదలలో విశ్వనాథ్ ఉన్న**





చంద్రమోహన్‌తో నటించి తర్వాత తారాపథంలో ఉన్నతస్థాయికి చేరుకున్నారు. ఆయన నటించిన ఆఖరి చిత్రం 2017లో వచ్చిన ఆక్సిజన్ సినిమాలో నటించారు.

చంద్రమోహన్ కృష్ణాజిల్లాకు చెందిన పమిడిముక్కల గ్రామంలో 1942 మే 23న మల్లంపల్లి వీరభద్రశాస్త్రి, శాంభవి దంపతులకు జన్మించారు. ఆయన అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్‌రావు, ఆయన వ్యవసాయ కళాశాల, బాపట్లలో బిఎస్సీ పూర్తిచేసి, కొంతకాలం ఏలూరులో పనిచేశారు. సినిమాల్లో నటించాలనే ఉత్సాహంతో మద్రాసుకు పయనమయ్యారు. హీరోగా రంగుల రాట్నం (1966) చిత్రంతో మొదలుపెట్టి, హాస్యనటుడిగా మారి తర్వాత కాలంలో క్యారెక్టర్ నటుడిగా తెలుగు చిత్రసీమలో స్థిరపడ్డారు,. చంద్రమోహన్ నటించిన కొన్ని చిత్రాలు ప్రత్యేకించి మొదట్లో విశ్వనాథ్ సినిమాలతోనే చంద్రమోహన్‌కు మంచి గుర్తింపు వచ్చింది. ఇదేవిషయాన్ని చంద్రమోహన్ చాలా సార్లు గుర్తుచేసుకునేవారు. అలాగే ప్రస్తుతం నిర్మాతగా రాణిస్తున్న శివలంక కృష్ణప్రసాద్ చంద్రమోహన్‌కు స్వయానా మేనల్లుడు..

**సినీ ప్రముఖుల సంతాపం**

చంద్రమోహన్ మృతిపట్ల ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ సంతాపం తెలిపారు. పౌరాణిక చిత్రాలు, కుటుంబ కథాచిత్రాలు, తన హాస్యనటనతో తెలుగు ప్రేక్షకులను చంద్రమోహన్ ఆకట్టుకున్నారని గుర్తుచేసు కున్నారు. చంద్రమోహన్‌తో పాటు పలు చిత్రాల్లో నటించానని, ఆయన మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు లోటు అని పేర్కొనానరు. చంద్రమోహన్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.మెగాస్టార్ చిరంజీవి, మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్, రవితేజ, నాని, విక్టరీ వెంకటేష్, కె.రాఘు వేంద్రరావు తదితరులు చంద్ర మోహన్‌తో ఉన్న అను బంధాన్ని గుర్తుచేసుకుని ఆయన పవిత్రాత్మకు శాంతి చేకూరాలని కోరారు. అలాగే పలువురు నటీనటులు చంద్రమోహన్ ఇంటికి చేరుకుని ఆయన పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. సోమవారం చంద్ర మోహన్ అంత్య క్రియలు జరుగుతాయని ఆయన కుటుంబసభ్యులు తెలిపారు.

— కె.సురేష్‌బాబు

**చంద్రమోహన్ నటన సజీవం: ఎపి మా వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా**

చంద్రమోహన్ నటనసినీ చరిత్రలో ఎప్పటికీ సజీవమేనని, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకుడు, దర్శకుడు దిలీప్‌రాజా అన్నారు. లెజండరీ నటుడుచంద్రమోహన్ సంతాప సభను తెనాలిలోని ఎపి మాకార్యాలయంలో నిర్వహించారు. నటుడు వేమూరు విజయభాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోదిలీజ్ రాజా మాట్లాడుతూ, పదహారేళ్ల వయసు చిత్రంతో శ్రీదేవి నటిగా ఎదగటానికి చంద్రమోహన్ నటించిన అమాయకుడు పాత్ర ఎంతగానో దోహదపడిందన్నారు.. చంద్ర మోహన్ మరణంపట్ల ఎపి మా తీవ్రం సంతాపం వ్యక్తం



చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమలో మాఎపి సంయుక్త కార్యదర్శి మిలటరీ ప్రసాద్, నటుడు అమీర్‌చౌదరి, రాయుడు, మా ఎపి సభ్యులు బెల్లంకొండ వెంకట్, షేక్ రఫీ, ఆలియా, సెల్వ అరుణకుమారి,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ట్రెడిషనల్ దుస్తుల్లోనూ. సెగలు

'అతిలోకసుందరి' శ్రీదేవి తనయురాలు జాన్వీకపూర్ ప్రత్యేకతల గురించి చెప్పాల్సినపనిలేదు. నటిగా మంచి మార్కులను అనతికాలంలోనే అందుకుంది.. ఇక అల్ట్రామోడ్రన్ డిజైన్స్ అయినా, ట్రెడిషనల్ దుస్తుల్లోనైనా అమ్మడు సెగలు పుట్టిస్తుంది... అందులోనూ వీరందరిలో కొలువుదీరిందంటే? ఆ బ్యూటీని మాటల్లో వర్ణించటం సాధ్యం కానిది.. తాజాగా ఈ భామ వంగపువ్వు రంగు చీరలో తళకులీనింది.చీర, రవికలో జాన్వీ అందాల విందు పీక్స్‌లో ఉంది. వంగపువ్వు రంగు చీర, రవికలో వయ్యారి భామ ఒదిగిపోయింది. 360 డిగ్రీల్లో అమ్మడుఅందాల ఆవిష్కరణ చూస్తే చీరలోనే ఇంత సాధ్యమా? అన్పించేలాంది.. ఇక అమ్మడు వీపునిండుగా పుట్టుమచ్చలు అంతే హైలెట్ అయ్యాయి.

# 'సత్యభామ' టీజర్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్‌నరోల్‌లో నటిస్తున్న సినిమా సత్యభామ.. ఈచిత్రంలో ఆమె పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్ క్యారెక్టర్‌లోనటిస్తున్నారు. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబి తిక్క ,శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈసినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. దీపావళి కానుకగా సత్యభామ టీజర్‌ను రిలీజ్ చేశారు.. టీజర్ చాలా ఆసక్తికరంగా సాగింది. ఓ యువతిని రక్షించే క్రమంలో ఆమె ప్రాణాలు కాపాడలేక పోతుంది పోలీసు ఆఫీసర్ సత్యభామ... అప్పటి నుంచి ఆమె గిల్టీ ఫీలింగ్‌తో బాధపడుతూ ఉంటుంది. పై అధికారులు సత్య ఈ కేసు నీచేతుల్లోలేదు అని చెబితే. కానీ ఆ ప్రాణం నా



చేతుల్లోనే పోయింది.సార్ అంటుంది.. సత్య అమాయకురాలైన యువతిని చంపిన హంతకుల వేట మొదలుపెడుతుంది సత్యభామ.. ఈ వేటను మన ఇతిహాసాల్లో నరకాసుర వధ కోసంయుద్ధ రంగంలో అడుగుపెట్టిన సత్యభామ సాహసంతో పోల్చుతూ ప్లే అయ్యే బ్యాక్‌గ్రౌండిన సాంగ్ ఆకట్టుకుంది.. ఈ కేసును క్లోజ్ చేసేది లేదన్న సత్యభామ.. యువతి హత్యకు కారణమైన హంతకులను చట్టం ముందు నిలబెట్టిందా? లేదా? అనే అంశాలతో టీజర్ సాగింది..

# 'అజాగ్రత్త' పోస్టర్, 'భైరా దేవీ' టీజర్

కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి సతీమణి, కన్నడ పాపుల్ నటి రాధికా కుమారస్వామి పుట్టినరోజు సందర్భంగా ఆమె నటిస్తున్న కొన్ని సినిమాల అప్‌డేట్స్ వచ్చాయి.. అజాగ్రత్త, భైరాదేవీ చిత్రాల నుంచి అప్‌డేట్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.. అజాగ్రత్త సినిమాను శశిధర్



తెరకెక్కిస్తున్నారు. శ్రీ దుర్గా పరమేశ్వరి ప్రొడక్షన్‌లో రవిరాజ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. భారీ బడ్జెట్‌తో ఈ మూవీని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీస్తున్నారు.. ది షాడోస్ బిహైండ్ ది కర్మ అనేది ఈచిత్రానికి ట్యాగ్‌లైన్.. యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో రాబోతున్న ఈచిత్రంలో బాలీవుడ్ స్టార్లు సైతం నటిస్తున్నారు.. వారి పేర్లు త్వరలోనే ప్రకటించబోతున్నారు. రాధికా కుమారస్వామి బర్త్‌డే సందర్భంగా ఆమెపాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఏడు భాషల్లో రిలీజ్ చేవారు. దీపావళికి తగ్గట్టుగానే ఈ పోస్టర్ ఉంది.. చీర కట్టులో రాధిక, వెనకాల ఆ దీపాలు పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉంది. ఇక భైరాదేవీ విషయానికొస్తే., టీజర్ ఆసక్తికరంగా ఉంది.. కష్టాల్లో ఉన్న ప్రజలనుకాపాడే అఘోరాగా రాధిక కన్పించారు. పోలీసు క్యారెక్టర్‌లోరమేష్ అరవింద్ నటించారు. ఈమూవీని రాధిక తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. శ్రీ జై ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. రవిరాజ్, యాదవ్‌లు ఈసినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. రంగయాణ రఘు, రవి శంకర్, స్కంద అశోక్, అను ముఖర్జీ, మాళవిక అవినాష్, సుచేంద్ర ప్రసాద్ వంటివారు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.. కేకే సెంథిల్ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. అత్యంత భారీఎత్తున ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

## వ్యాపారవేత్త ప్రత్తిరాజేష్ మృతిపై విచారణ చేయాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 11 ప్రభాతవార్త

ప్రముఖ వ్యాపారవేత్త ప్రత్తి రాజేష్ మృతిపై విచారణ చేపట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన షాపు నుంచి ఎర్రన్నాయుడు విగ్రహం వరకు ట్యాక్సీ, ఆటో, లగేజ్ ఆటో యూనియన్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టి నినాదాలు చేశారు. రాజేష్ మృతి పట్ల పలు అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ సోదరుడు ప్రత్తి నరేష్, మాజీ కౌన్సిలర్ కొర్రాయి ధర్మరాజు, సుభాష్ రౌళో, బిజెపి జిల్లా మహిళా మోర్చ కార్యదర్శి మంగి లక్ష్మి, నందిగాం కోటేశ్వరరావు, ఉలాసి ఎర్రయ్యరెడ్డి, టంకాల బాబూరావు, బబుల మహాపాత్రో, జనసేన నాయకులు కలియా గౌడో, సుగ్గు చత్రపతిరెడ్డి, ఉమ్మిడి ఢిల్లీ, భువనేశ్వర్‌సాహు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఖాళీల భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానం

ఇచ్ఛాపురం, నవంబర్ 11 ప్రభాతవార్త

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి కోరారు. నాలుగు అంగన్వాడీ సహాయకురాలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కంద్ర కాలనీనకు బిసి డి, బెల్లుపడ కాలనీకి బిసి బి, కవిటి ఒంటూరునకు బిసి ఈ, కె.శాసనాంనకు ఎస్సీ రిజర్వేషన్ ఖాళీ ఉన్నట్లు చెప్పారు. ఈనెల 17లోగా కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## డీవీఎల్ స్కూల్లో ఘనంగా దీపావళి సంబరాలు

శృంగవరపుకోట, నవంబర్ 11 ప్రభాతవార్త



నేటి తరం విద్యార్థులకు పండగలు వాటి విశిష్టతను తెలియజేయడానికి మండలంలో భవానీనగర్‌లోని డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో అధినేత డాక్టర్ వరలక్ష్మి సూచనల మేరకు స్కూల్ ప్రిన్సిపల్ కండిపల్లి రమేష్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినీ విద్యార్థుల అందరిచేత ముందుగా దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం గురించి దీపావళి ప్రాముఖ్యత గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచి నడవడికతో కూడిన విద్యను నేర్చుకోవాలని సమాజంలో అందరికీ ఉపయోగపడే మంచి పౌరులుగా నిలవాలని విద్యార్థుల ఉద్దేశిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ఆటపాటలు రంగవల్లికలతో అందరినీ అలరించారు. స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి 'లోతుగెడ్డ' పరామర్శ

పాతపట్నం, నవంబర్ 11 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం హెడ్‌క్వార్టర్‌లో ఇటీవల గ్యాస్ సిలెండర్ పేలి అగ్నిప్రమాదం సంభవించిందని బాధితులు తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగలేదు కాని ఆస్తినష్టం జరిగిందని ప్రభుత్వం తరపున ఆదుకోవాలని వైఎస్సార్ సీపీ కోశాధికారి లోతుగెడ్డ తులసి వరప్రసాదరావుని కోరారు. దానికి ఆయన స్పందిస్తూ ఖచ్చితంగా మీకు వీలైనంత వరకు సహాయం అందిస్తానని అండగా ఉంటానని ఆయన బాధితులతో అన్నారు. బాధితులకు బియ్యం ప్యాకెట్ మరియు నిత్యావసర సరుకులు కొంత ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం సర్పంచ్ సిర్ల జోగారావు, వైఎస్సార్ సీపీ నాయకులు సిర్ల ప్రభాకర్, కోయిలాపు సంజీవరావు, కొత్తూరు ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్, లోతుగెడ్డ ఇందిరరామ్, రేగాన తిరుపతిరావు, తదితరులు ఉన్నారు.

## సత్యన్నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన మామిడి శ్రీకాంత్



పాతపట్నం, నవంబర్ 11 ప్రభాతవార్త

పాతపట్నంలోని హరిజనవీధిలో నివాసం ఉంటున్న బెనియా సత్యన్నారాయణ ఇంటిలో గ్యాస్ లీకై అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలుసుకుని ఆ కుటుంబాన్ని తూర్పుకాపు కార్పోరేషన్ ఛైర్మన్ మామిడి శ్రీకాంత్ పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా అగ్నికి ఆహుతి అయిన ఇంటిని పరిశీలించారు. మీ కుటుంబ సభ్యులను అన్ని రకాలుగా ఆదుకుంటామని ధైర్యం చెప్పి వెంటనే తహశీల్దార్‌కు ఫోన్ చేసి ప్రభుత్వం తరపున ఎంత మేరకు సహాయం అందించగలమో ఆయనకి అన్ని రకాలుగా ఆదుకోవాలని తెలిపారు. అలాగే కలెక్టర్‌తో కూడా మాట్లాడతానని మీకు అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు బియ్యం ప్యాకెట్ మరియు నిత్యావసర సరుకులను అందించారు. ఆయన వెంట నారాయణరెడ్డి, కె.మన్మధరావు, తిరుపతిరావు, నాగరాజు, శ్రీరామ్, గోపాల్, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి సీదిరిని కలిసిన వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ

పాతపట్నం, నవంబర్ 11 ప్రభాతవార్త



హిరమండలం వంశధార రిజర్వాయర్ సందర్శించి రిజర్వాయర్‌లో చేప పిల్లల్ని విడిచి పెట్టడానికి వస్తున్న ఆంధ్ర రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజును లక్ష్మినర్సుపేట వద్ద శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ సీపీ కోశాధికారి మరియు పాతపట్నం సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు, పాతపట్నం జెడ్పీటీసీ లింగాల ఉషారాణి మంత్రికి స్వాగతం పలుకుతూ పూలమాల వేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి. అప్పలరాజు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోయిలాపు సంజీవరావు, పాతపట్నం ఎంపీటీసీ యరకయ్య, సర్పంచ్ సిర్ల జోగారావు, గేదెల ఉమామహేశ్వరరావు, కొత్తూరు ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్, సర్పంచ్‌లు కోయిలాపు శ్రీనివాసరావు, టంకాల రమణరావు, బిల్లింగి సంజీవరావు, పెద్దింటి కృష్ణమూర్తి, పుచ్చ అప్పారావు, సవర ఫల్గుణరావు, అగతముడి రంజిత్‌కుమార్, వలురౌతు ఆఫీస్‌రావు, గుజ్జ రామారావు, సనపల కోటి, మెండ సుదర్శనరావు, సరస్వతి ఫౌండేషన్ ఛైర్మన్ పొట్నూరు మధు, స్కూల్ కమిటీ ఛైర్మన్ వడమ శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకులు, గేదెల శ్రీను, పారసిల్లి గణపతి, యోగి, సిర్ల ప్రభాకర్, చిరంజీవులు, రాము,పల్ల రామకృష్ణ, టొంపల గోపి, జగనన్న సోషల్ మీడియా రేగానా తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సీదిరి

పాతపట్నం, నవంబర్ 11 ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారును ఆదివారం మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు దర్శించుకున్నారు. అలాగే ముందుగా ఆలయ కార్యనిర్వహణ అధికారి టి.వాసుదేవరావు, ఆలయ అర్చకులు మంత్రిని పూజా సామాగ్రితో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు ఆలయ అర్చకులు తోణంగి రాజేష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, నవంబర్ 11 ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యురాలు రెడ్డి శాంతి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకున్నారు. దీపావళి సందర్భంగా ప్రతి ఒక్కరి ఇళ్లలో దీపావళి లక్ష్మి కాంతులు విరజిల్లాలని ఆమె ఆకాంక్షించారు. దీపావళి పండుగను జాగ్రత్తగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాతపట్నం ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆమె ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. సమృద్ధికి సంకేతమైన లక్ష్మీదేవిని ఆరాధించడం, కేదారీశ్వరవ్రతాలు చేయడం కూడా దీపావళి పండగ విశిష్టత అన్నారు. ప్రజలందరు పండుగను సంతోషంగా జరుపుకోవాలని పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## డిఎల్‌డిఎ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అప్పలనాయుడు

ఆమదాలవలస, నవంబర్ 11 ప్రభాతవార్త

జిల్లా లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ (డిఎల్‌డిఎ) మెంబర్‌గా ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామానికి చెందిన గురుగుబెల్లి అప్పలనాయుడు నియమితులయ్యారు. జిల్లాలో పశువులకు అందించే లైవ్‌స్టాక్ అర్హులకు అందించేందుకు ఈ నామినేట్ పోస్టు ఎంతో దోహదపడుతుంది. పాడి రైతులు అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అప్పలనాయుడు తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంకు కృతజ్ఞతలు తెలియజేశారు. డిఎల్‌డిఎగా నియమితులైన అప్పలనాయుడును సర్పంచ్ మెట్ట ఆనందరావు, ఎంపీటీసీ కూటికుప్పల సన్యాసిరావుతో పాటు గ్రామస్తులు అభినందించారు.

## 9 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్



రేగిడి, నవంబర్ 11 ప్రభాతవార్త

మండలం బూరాడ గ్రామ సమీపంలో గల తోటలో 9 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే బూరడ గ్రామ సమీపంలో గల తోటలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు పోలీసులు చేరుకుని తొమ్మిది మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అలాగే వారి వద్ద 59,990 రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ 9 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజాం కోర్టుకు తరలించినట్లు ఎస్సై ఈ.శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సైతో పాటు సిబ్బంది ఉన్నారు.




## అధికారంలోకి వస్తాం...ఏ జగన్ వచ్చి కాపాడతాడో చూస్తాం...! : శ్రీకాకుళం టీడీపీ అధ్యక్షుడు కూన రవి

శ్రీకాకుళం, నవంబరు 11 (ప్రభాతవార్త ప్రతినిధి)

జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి తేడా లేకుండా పోయిందని శ్రీకాకుళం టీడీపీ అధ్యక్షుడు కూన రవి విమర్శించారు. రాజకీయ పార్టీ కార్యక్రమాలను కూడా జగన్ ప్రభుత్వం అధికార యంత్రాంగంతోటి, ప్రజా ధనంతోటి నిర్వహిస్తోందని ఆరోపించారు. శ్రీకాకుళంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కూన రవి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ముందుగా వైసీపీ కార్యకర్తలతో వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. కులాలు, మతాలు, వర్గాలు, ప్రాంతాలు, పార్టీలు చూడనంటూ వేదికల మీద ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్న జగన్...వలంటీర్లు అనబడే వైసీపీ కార్యకర్తల ద్వారా టీడీపీ అభిమానులు, కార్యకర్తలకు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ఫలాలు అందకుండా చేశారని, చివరికి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఎన్నికల ప్రక్రియలో భాగమైన ఓటర్ల జాబితాల విషయంలో కూడా వలంటీర్లను జొప్పించారని ఆరోపించారు. తాజాగా వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు, సిబ్బంది చేత సచివాలయాల వద్ద చేయిస్తున్నారని విమర్శించారు. సచివాలయాల వద్ద ప్రభుత్వ అధికారులు, సిబ్బంది వైసీపీ జెండాలు పట్టుకుంటున్నారని, ఇది దేనికి సంకేతమని కూన రవి ప్రశ్నించారు. అధికారులు, సిబ్బంది రాజకీయ కార్యకలాపాలు, కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ వాటికి తిలోదకాలిస్తూ సచివాలయాల వద్ద అధికారులు, సిబ్బంది వై ఏపీ నీడ్స్ కార్యక్రమం చెయ్యాలని ఎలా ఆదేశాలిస్తారని, ఇచ్చారని కూన రవి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని ప్రశ్నించారు. వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది ఫొటోలు సేకరిస్తున్నామని వాళ్ళందరి మీదా చర్యలు



తీసుకోవడంతో పాటు కోర్టులకీడుస్తామని హెచ్చరించారు. తాము అధికారంలోకి వస్తామని, ఏ జగన్ వచ్చి కాపాడతాడో చూస్తామని కూడా ఆయన సవాల్ చేశారు. అసలు, దేనికోసం జగన్ ఈ రాష్ట్రానికి మళ్ళీ కావాలో చెప్పాలని ఆయన వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల ప్రజలనూ ఇబ్బంది పెట్టినందుకా, లక్ష కోట్లు అప్పు తెచ్చినందుకా అని ప్రశ్నిస్తూ ప్రస్తుతం "ఏపీ హేట్స్ జగన్ " అనే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అవహేళన చేశారు. శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు, పార్టీ నాయకులు సింతు సుధాకర్, రామారావు, రాము తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## తమ సభ్యులందరికీ అర్థమయ్యే విధంగా రాయాలి

ఆమదాలవలస, నవంబర్ 11 ప్రభాతవార్త



మహిళా స్వయంశక్తి సంఘాలు వారు బ్యాంకులో దాచుకున్న డబ్బులకు, పొదుపుల నుంచి ఇచ్చుకున్న అప్పులు తిరిగి వసూలు అయ్యి వచ్చిన వడ్డీలకు, ప్రభుత్వం నుంచి వచ్చిన వివిధ రకాల పథకాల రాయితీలకు, సంఘం పుస్తకాల్లో స్పష్టంగా తమ సభ్యులందరు అర్థమయ్యే విధంగా రాయించుకోవాలని వైఎస్సార్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. మండలంలో స్వయంశక్తి సంఘాల పనితీరు ఆధారంగా వచ్చిన గ్రేడింగును పరిశీలించే నిమిత్తం అక్కివరం పంచాయతీ మాసయ్యపేట గ్రామంలో సంఘాల రికార్డుల నిర్వహణను పరిశీలించి పలు సూచనలు చేశారు. శ్రీనిధి రుణాలు రీపేమెంట్ విధానం పరిశీలించారు. ప్రతి సంఘంలో సభ్యుల సొంత నిధులు నిరుపయోగంగా ఉండడాన్ని పరిశీలించి పొదుపు నుంచి సంఘ సభ్యులు అవసరం మేరకు అప్పులు ఇచ్చుకుని తిరిగి ఒక్క రూపాయి వడ్డీతో తమ సంఘానికి జమ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ ఈ.వి.రమణ, వి.ఓ.ఏ రాజేశ్వరి, గ్రామ సంఘం అధ్యక్షులు రేణుకతో పాటు మిగతా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వసప వద్ద గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు

కొత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వంశధార నదీ తీర గ్రామమైన వసప గ్రామం వద్ద గుర్తు తెలియని మృతదేహం కొట్టుకొచ్చి లభ్యం కావడంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురై ఉలిక్కిపడ్డ ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొత్తూరు ఎస్సై ఎం.ఎ. అహ్మద్ స్థానిక విలేకర్లకు తెలిపిన వివరాలు ప్రకారం శనివారం వసప గ్రామ రెవెన్యూ అధికార వసప గ్రామం వద్ద గల వంశధార నదిలో ఉదయం 8 గంటలకు గుర్తు తెలియని మృతదేహం కొట్టుకు వచ్చినట్లు గ్రామ వలంటీర్ ద్వారా తనకు సమాచారం వచ్చినట్లు స్థానిక పోలీసులకు ఆయన తెలియజేశారని ఎస్సై అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం అందడంతో విషయాన్ని తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. అయితే గుర్తు తెలియని మృతదేహం పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని స్థానిక ఎస్సై అహ్మద్ తెలిపారు. ఈ మేరకు గుర్తు తెలియని మృతదేహం ఆనవాళ్లను ఆయన తెలుపుతూ సుమారు 50ఏళ్ల కలిగిన పురుషుని మృతదేహమని, మృతుని ఎడమ చేతిపై పువ్వు గుర్తుతో పాటు నబా లతిఖా అని ఆంగ్ల అక్షరముతో కూడిన పచ్చబొట్టు ఉందని, నీలం రంగు ఫుల్ హ్యాండ్స్ షర్ట్, నీలం రంగు లుంగీ ధరించి ఉన్నట్లు గుర్తించామన్నారు. వసప విఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై అహ్మద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకర్లకు ప్రకటనలో తెలియజేశారు. ఇదిలా ఉండగా గుర్తు తెలియని మృతదేహాన్ని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించి ఆచూకీ కోసం మూడు రోజులు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిసింది. మృతదేహం ఆచూకీ కోసం కొత్తూరు స్టేషన్ నందు గల 6309990882 కొత్తూరు ఎస్సై, 6309990828 సిఐ నెంబర్లకు సంప్రదించాలని ఎస్సై మరో ప్రకటనలో పేర్కొన్నారు.

## మహిళా రైతు పొలంలో ఏనీ టైం మనీ మోడల్‌లో కూరగాయల నమూనా

కొత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త



కొత్తూరుమ ఒడలం మహసింగిగూడ గిరిజన గ్రామంలోని సవర లక్ష్మి అనే మహిళా రైతు పొలంలో ఏటిఎం (ఏనీ టైం మనీ) మోడల్ ట్రైబల్ మండలాల ఎన్ఎఫ్ఏ ముసలయ్య కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో కూరగాయల నమూనా చేసినట్లు శనివారం ఎంటి సూర్యనారాయణ తెలిపారు ఎటిఎం నమూనా వలన రైతుకి ప్రతి రోజు సంవత్సరం పొడవునా ఆదాయం పొందవచ్చని పలువురు రైతులకు వివరించారు. దీంతో పాటు తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటలు వేసి రైతులు అధిక దిగుబడులతోపాటు అధిక ఆదాయం పొందవచ్చునని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో ఎటిఎం మోడల్ నమూనా పద్ధతిలో కూరగాయలు పండించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎ ముసలయ్య, మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, రైతు శాస్త్రవేత్త సుభాషిణి, యూనిట్ ఇన్‌చార్జ్ పెంటయ్య, చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు ముఖలింగం, శ్రీలత, రమణమ్మ, భూదేవి, రైతులు పాల్గొన్నారు.

## ప్రజారక్షణభేరి బస్సుయాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి : సిర్ల

కొత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త




ప్రజారక్షణ భేరి బస్సుయాత్ర ముగింపు సందర్భంగా నవంబర్ 15న విజయవాడలో జరగనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మండలంలోని గొట్టిపల్లి వారపు సంతలో సిపిఎం విస్తృత ప్రచారం చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుని అసమానతలు లేని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సిపిఎం నినదిస్తూ ప్రజారక్షణ భేరి బస్సుయాత్ర చేపట్టిందని ఆయన అన్నారు. విజయవాడలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు సిపిఎం అగ్రనేతలు సీతారాం ఏచూరి, బి.వి.రాఘవులు హాజరవుతున్నారని ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఛలో విజయవాడ కరపత్రాలు విస్తృతంగా పంపిణీ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు నిమ్మక అప్పన్న, జమ్మయ్య, గోపాల్, గణపతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మ సంబంధుల పండగ

వీరఘట్టం, నవంబర్ 11 ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టం తెలుగు బాప్టిస్ట్ చర్చిలో శనివారం స్త్రీల సమాజం సంఘ కార్యవర్గం వారి ఆధ్వర్యంలో స్త్రీల రిక్రూట్ (ఆత్మ సంబంధులు) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు పలు జిల్లాల నుంచి సంఘస్తులు, స్త్రీలు (పెండ్లి అయిన వారు) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏసుక్రీస్తును జ్ఞాపకం చేసుకుని బైబిల్ ఆధారంగా క్రైస్తవ భక్తి గీతాలు పాటల పోటీలు, బైబిల్ క్విజ్, స్పాట్ గేమ్స్ బైబిల్‌ను ఆధారంగా చేసుకుని ఒక దినము సంతోషంగా గడిపి బహుమతులును గెలుచుకుని వారి వారి సంఘంలోకి సుఖ సంతోషాలతో వారి గ్రామాలకు తిరిగి వెళ్లారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

వీరఘట్టం, నవంబర్ 11 ప్రభాతవార్త



స్టేట్ కౌన్సిల్‌లో ఎస్సీ, ఎస్టీ, టిఎఫ్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్‌సి, ఎస్‌టి టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. సిపిఎస్‌ని రద్దు పర్చి ఓపిఎస్ పునరుద్ధరించాలని, అర్హులైన స్కూల్ అసిస్టెంట్లుకు జెఎల్‌గా ప్రమోషన్ ఇవ్వాలని, ప్రతి హైస్కూల్‌కు జూనియర్ అసిస్టెంట్ పోస్టుని మంజూరు చేయాలని, వివిధ శాఖల్లో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు ఖాళీలను ప్రకటించి నియామకాలు జరపాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీలుగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి మెగా డిఎస్సీని నిర్వహించాలని, విలీన ఎయిడెడ్ టీచర్స్‌కు సర్వీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పక్కాగా అమలు చేయాలని, అడక్వసీ విధానంపై స్పష్టత ఇవ్వాలని, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావల్సిన డిఎ, పిఎఫ్, జిపిఎఫ్ ఏపీజిఎల్ఐసి, సరండర్ లీవు,పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు కోరారు. అలాగే జూలై 2023 నుంచి 12వ పిఆర్‌సికు సంబంధించి మధ్యంతర భృతి ప్రకటించాలని, ఇది వరలో ఫేషియల్ అటెండెన్స్ యాప్‌లో ప్రయాణ ఆకస్మిక, ఇతర కారణాలు వలన వెసులుబాటు కల్పించిన పది నిమిషాల గ్రేస్ పిరియడ్‌ను కొనసాగించాలని సమావేశంలో తీర్మానించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పోతల దుర్గారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల డేనియల్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ఆవల అప్పన్న, ప్రధాన కార్యదర్శి కింజరాపు నూకరాజు, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు అన్ను వెంకటరావు, సైల రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి విజయనగరం ఎన్.కృష్ణ, ఎం.వి.అప్పారావు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.ఈశ్వరరావు, కె.ఎస్.ప్రకాశరావు, వైజాగ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.సత్యన్నారాయణరెడ్డి, ఎన్.మాలతి, ఈస్ట్ గోదావరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటుగా గవర్నమెంట్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు ఎన్ బర్త భూషణ్‌రాజ్, లాయర్స్ అసోసియేషన్ గంజి హిజ్రా, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అంపోలు ప్రతాప్త తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గారావు, డేనియల్‌ను ఘనంగా సన్మానించారు.

## అదుపు తప్పి చెరువులోకి దూసుకుపోయిన ఆటో

సంతకవిటి, నవంబర్ 11 ప్రభాతవార్త



మండలంలో శనివారం సంతకవిటి నుంచి పొందూరు వైపు వెళ్తున్న ఆటో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి చెరువులోకి దూసుకుపోయింది. చుట్టుప్రక్కల ఉన్న వాళ్లు ఆటోలో ఉన్న పిల్లల్ని రక్షించడం జరిగింది. ఆటో డ్రైవర్‌కి చిన్న చిన్న గాయాలయ్యాయి. హమ్మయ్య అని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## కౌసల్యపురంలో కలమట సాగర్ 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ'

కొత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని కౌసల్యపురం గ్రామ పంచాయతీలో రాష్ట్ర తెదేపా కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులు తిరిగి ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ప్రజలకు వివరించారు. అలాగే కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మిని మేనిఫెస్టోను తెలుగుదేశంపార్టీ రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు యువతకు, మహిళలకు ఇచ్చిన హామీలను ప్రతి వీధికి వెళ్లి హామీలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ వెంట మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, ముఖ్యనేతలు, కొత్తూరు మండల క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్‌కన్వీనర్లు, గ్రామస్తులు, యువత మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


## అంగన్వాడీ ఆయా పోస్టులకు ధరఖాస్తులు

బూర్జ, నవంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న మామిడివలస, అన్నంపేట గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో సహాయకురాలు (ఆయా) పోస్టులు కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని బూర్జ ఐసిడిఎస్ పిఓ ఎస్.గీతారాణి తెలిపారు. స్థానికంగా నివాసం ఉండి వివాహమైన మహిళకు మాత్రమే ధరఖాస్తు చేసుకోవడానికి అర్హత కలిగి ఉన్నదని ఆమె తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత చెంది 21 నుంచి 35 సంవత్సరాల్లోపు వయస్సు వున్న వారు ఈ నెల 17వ తేదీలోగా నేరుగా బూర్జ కార్యాలయానికి లేదా పోస్టల్ ద్వారా ధరఖాస్తు అందించాలని ఆమె కోరారు. అన్నంపేట సహాయకురాలు పోస్టు కోసం జనరల్ కేటగిరి (ఓసి), మామిడిపల్లిలో (ఎస్సీ) కేటగిరికి చెందిన వారై ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ధరఖాస్తుకు గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేసిన విద్యార్హత వయస్సు, కుల, నివాస ధృవపత్రాలు (జిరాక్స్ కాపీలు) జత చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలు ఉన్నవారికి మాత్రమే ఇంటర్వ్యూలకు పిలవడం జరుగుతుందని తెలిపారు.

## గడప గడపకు ప్రజాదరణ : స్పీకర్

బూర్జ, నవంబర్ 11 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంచి ప్రజాదరణ లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం బూర్జ మండలంలోని కాకద్యాం, పెద్దలంకం గ్రామాల్లో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ధృడ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల సంక్షేమ ఫలాలు అందుతున్నాయో లేదా అని ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమంతో పాటు అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు, టిడ్కో రాష్ట్ర డైరెక్టర్ కండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమనాయుడు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు, స్థానిక ఎంపిటీసీ గుమ్మడి రాంబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు సూరపు ఉదయ్‌కుమార్, స్థానిక సర్పంచ్‌లు కోబాగన రామకృష్ణ, కాగితాపల్లి గోవిందరావు, సీర రంగారావు, వైస్ సర్పంచ్ సాంబమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వాణిజ్యం

## ముహురత్ ట్రేడింగ్‌కు మూడు స్టాక్స్

**ముంబై, నవంబరు 11:** సంవత్ 2079లో భారత స్టాక్ మార్కెట్లు గ్లోబల్ మార్కెట్లను అధిగమించి మెరుగైన పనితీరున కనబరిచాయి. ఇదే ధోరణి సంవత్ 2080లో కూడా కొనసాగాలని ఇన్వెస్టర్లు కోరుకుంటున్నారు. ఈ క్రమంలో భారతీయుల సెంటిమెంట్లకు అనుగుణంగా ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇ నవంబరు 12 అంటే ఆదివారం రోజున ఒక గంట పాటు ప్రత్యేకంగా ముహురత్ ట్రేడింగ్ నిర్వహిస్తుంది. ఈ సమయంలో షేర్ల క్రయవిక్రయాలు చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి లభిస్తుందని హిందువులు ప్రధానంగా నమ్ముతారు. అందుకే ఈ సమయంలో ఎంతో కొంత మొత్తంతో తమ పెట్టుబడు లను ప్రారంభిస్తుంటారు. కొత్త సంవత్సరానికి ఏ కంపెనీ లను తమ పెట్టుబడి కోసం ఎంచుకోవాలో తెలియక చాలా మంది సతమతమవుతున్నారు. ఈ క్రమంలో జియోజిత్ ఫైనాన్షియల్‌సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సతీష్ మీనన్ మధ్యస్థ, దీర్ఘకాలిక పెట్టుబడిదారులను దృష్టిలో పెట్టుకుని రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లను కొనుగోలుకు అనుకూలమైనవిగా పేర్కొన్నారు. రిలయన్స్ విషయానికి వస్తే జియో ప్లాట్‌ఫారమ్‌లకు పెరుగుతున్న చందాదారులు, డేటా ట్రాఫిక్, వ్యయ సామర్థ్యాలు, దేశవ్యాప్తంగా 5జి సేవలు, జియో ఎయిర్ ఫైబర్, పెరిగిన గ్యాస్ ఉత్పత్తి సానుకూల అంశాలుగాఉన్నాయి. దీంతో ఒక యేడాదిలో షేరుకు రూ.2,641ని టార్గెట్ ధరగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జిఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌లో సీనియర్ విపి-రీసెర్చ్ అయిన నిఖిల్ కపూర్ కూడా రిల్‌ని సిఫార్సు చేస్తూ రూ.2,900 టార్గెట్ ధరగా పేర్కొన్నారు. బ్రోకరేజ్ తన రెండవ పేరుగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును ఎంచుకుంది. ప్రస్తుతం నికర వడ్డీ మార్జిన్ దిగజారినప్పటికీ సమీప కాలంలో క్రమంగా రికవరీ బాటపడుతుందని అంచనా వేస్తున్నట్లు మీనన్ పేర్కొన్నారు. గృహ రుణాలను అందించే వ్యాపారాన్ని హెచ్‌డిఎఫ్‌సిలో విలీనం మధ్యస్థ, దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. దీంతో హెచ్‌డిఎఫ్‌సి షేరుకు రూ.1,964ను టార్గెట్ ధరగా పేర్కొన్నారు. ఇక చివరగా జెఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌లో సీనియర్ విపి-రీసెర్చ్ అయిన నిఖిల్ కపూర్ ఎల్‌అండ్‌టి షేర్లపై సానుకూలతను వ్యక్తం చేశారు. దేశీయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మధ్యప్రాచ్యం నుంచి ఆర్డర్ ఇన్‌ఫ్లో స్థిరమైన ఊపందుకోవడం వల్ల ప్రయోజనాలను అందిస్తుందని అంచనావేశారు. దీంతో కంపెనీ షేర్లకు రానున్నయేడాదిలో రూ.3,430 టార్గెట్‌ధరగా పేర్కొన్నారు.




## దేశంలో ఉద్యోగ కల్పన పెరగాలి: రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, నవంబరు 11:** భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధికి సంబంధించిన సంకేతాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశానికి తగినంత ఉద్యోగాలను సృష్టించడానికి 8శాతం కంటే ఎక్కువ వేగంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. 'జనాభా అవసరాలు, ఉద్యోగాల ఆవశ్యకతను బట్టి మనం 8శాతం నుంచి 8.5శాతం వేగంతో ముందుకు వెళ్లాలి. ఇతర దేశాలతో పోలిస్తే 6శాతం నుంచి 6.5శాతం వద్ద ఆర్థిక వృద్ధి బలంగా ఉంది. కానీ మన ఉద్యోగాల అవసరానికి సంబంధించి ఇది ఇప్పటికీ కొంత నెమ్మదిగా ఉందని నేను భావిస్తున్నాను ఎందుకంటే మన దగ్గర చాలా మంది యువకులు ఉపాధి పొందవలసి ఉంది' అని రఘురామ్ రాజన్ చెప్పారు. భారత్ విస్తరణ ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థల కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, దేశం ప్రతి సంవత్సరం శ్రామికశక్తిలో చేరే మిలియన్ల మంది ప్రజలకు తగినంత ఉద్యోగాలను సృష్టించడం లేదన్నారు. ముంబైకి చెందిన రీసెర్చర్ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం, మొత్తం నిరుద్యోగిత రేటు అక్టోబర్‌లో 10.05శాతానికి పెరిగిందని ఇది రెండేళ్ల కంటే ఎక్కువ అని తెలిపారు. హెచ్‌ఎస్‌బిసి అంచనా ప్రకారం దేశం రాబోయే 10 సంవత్సరాలలో 70 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టించవలసి ఉంటుందని గుర్తు చేశారు. 7.5శాతం వృద్ధితో ఉద్యోగాల సమస్యలో మూడింట రెండు వంతుల సమస్య మాత్రమే పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. వచ్చే యేడాది జరిగే ఎన్నికలలో మూడోసారి అధికారంలోకి రావాలని కోరుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అధిక నిరుద్యోగం కూడా ఆందోళన కలిగించే అంశంగా రాజన్ అభిప్రాయపడ్డారు. చైనా, వియత్నాంతో సహా ఇతర సమర్థవంతమైన ఉత్పాదక దేశాలతో పోటీపడేలా దేశం తన శ్రామికశక్తికి శిక్షణ ఇవ్వాలని రాజన్ అన్నారు.



## చెల్లాచెదురైన టెక్కీల ప్లాన్స్..

**ముంబై, నవంబరు 11:** గడచిన యేడాది కాలంగా మారిపోయిన అంతర్జాతీయ పరిస్థితులు అన్ని వర్గాలు, వ్యాపారాలు చేస్తున్న వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం టెక్ ఉద్యోగుల విషయంలో ఏ రోజు ఎలా ఉంటుందో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. యేడాది క్రితం వరకు మంచి జీతం, కంపెనీ బెనిఫిట్స్, జాయినింగ్ బోనస్ అంటూ రకరకాల మొత్తంగా ఆఫర్లతో చాలా మంది తక్కువ కాలంలోనే ఎక్కువ కంపెనీలకు మారుతుండేవారు. దీంతో కంపెనీల్లోని మానవ వనరుల విభాగం అవసరం మేరకు సకాలంలో ఉద్యోగులను నియమించుకోవడం కోసం నానా తంటాలు పడేవి. వాస్తవానికి కరోనా మహమ్మారి సమయంలో ఈ సమస్య పీక్స్‌కి వెళ్లింది. అధిక ఉద్యోగ అవకాశాలు తక్కువ మంది నిపుణులు అందుబాటులో ఉండడంతో చాలా మంది ఆఫర్లను బట్టి కంపెనీలను మారుతూ పోయారు. మరికొందరైతే దొరికిందే ఛాన్స్ అన్నట్లుగా రెండు, మూడు కంపెనీలకు ఏకకాలంలో పనిచేస్తూ చివరికి యాజమాన్యాలకు దొరికిపోయారు. ఈ క్రమంలో గత ఆర్థిక సంవత్సరం 2021-22లో దేశంలోని టాప్ 4 ఐటి సేవల కంపెనీ ఉద్యోగుల నమోదు దాదాపు మూడు రెట్లు పెరిగి 2.4 లక్షల మంది ఉద్యోగులకు చేరుకుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో టిసిఎస్ ఒక్కటే లక్ష మందికి ఉపాధి కల్పించింది. ఆ కాలంలో ఉద్యోగి టర్నోవర్ రేటు అధికంగా ఉంది. ఈ రేటు మరింత పెరుగుతుందన్న అంచనాతో పెద్ద టెక్ కంపెనీలు వీలైనంత ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకున్నాయి. అయితే అకస్మాత్తుగా వచ్చిన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ప్రపంచ ఆర్థిక మాంద్యం టెక్ కంపెనీల కలలను చెల్లాచెదురు చేశాయి. దీంతో ప్రాజెక్టులు తగ్గిపోవడంతో కంపెనీలు ఖర్చులను తగ్గించుకునేందుకు ఉద్యోగుల నియామకాలను నిలిపివేశాయి. పైగా ఎక్కువ మంది బెంచ్‌పై కొనసాగుతున్నారు. అనేక ప్రపంచ స్థాయి కంపెనీలు లక్షల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపేశాయి. ఇటీవలి త్రైమాసికాల్లో కొన్ని కంపెనీలు మొత్తం ఉద్యోగుల సంఖ్య తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆఫర్ లెటర్లు ఇచ్చి వారినే ఆన్ బోర్డు చేయకుండా అనేక నెలల నుంచి కంపెనీలు వారిని వేచి ఉండేలా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల కారణంగానే పారిశ్రామిక వృద్ధి మందగించడంతో ఉద్యోగుల అట్రిషన్ రేటు బాగా తగ్గిందని కార్పొరేట్ అట్రిషన్ రేటు తగ్గుదల గురించి ఐటి గ్రోత్ కన్సల్టెన్సీ కాటలిన్స్ట్ భాగస్వామి రామ్ కుమార్ రామమూర్తి పేర్కొన్నారు. గతాన్ని పరిశీలిస్తే దేశంలోని కొన్ని ఐటి కంపెనీల్లో 8 త్రైమాసికాల్లో ఉద్యోగుల టర్నోవర్ 25 నుంచి 40 శాతంగా నమోదైంది. అంటే దాదాపు 40-50శాతం మంది ఉద్యోగులు కంపెనీలు మారారు.



## కోల్ ఇండియాకు లాభాల పంట

**ముంబై, నవంబరు 11:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ ఇంధన దిగ్గజం కోల్ ఇండియా పటిష్ట ఫలితాలు సాధించింది. జులై-సెప్టెంబరు రెండవ త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం 13శాతం పెరిగి రూ.6,800 కోట్లకు చేరింది. అధిక అమ్మకాలు ఇందుకు సహకరించాయి. గతేడాది ఇదే కాలంలో రూ.6,044 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు షేరుకి రూ.14.25 చొప్పున తొలి మధ్యంతర డివిడెండ్‌ను బోర్డు ప్రకటించింది. కాగా మొత్తం అమ్మకాలు కూడా రూ.27,539 కోట్ల నుంచి రూ.29,978 కోట్లకు చేరింది. అయితే మొత్తం వ్యయాలు 9శాతం పెరిగి రూ.26వేల కోట్లను దాటాయి. ఈ కాలంలో ఇంధన కొనుగోలు ఒప్పందంలో భాగంగా ఒక్కో టన్ను బొగ్గుకు సగటున దాదాపు రూ.1,542 చొప్పున లభించినట్లు కంపెనీ వెల్లడించింది. దేశీయ బొగ్గు ఉత్పత్తిలో 80శాతం వాటాను ఆక్రమిస్తున్న కంపెనీ తాజా సమీక్షా కాలంలో 157.42 మిలియన్ టన్నులను ఉత్పత్తి చేసింది. గతేడాది రెండవ త్రైమాసికంలో 139.23 ఎంటీ బొగ్గు మాత్రమే ఉత్పత్తయింది. ఇక అమ్మకాలు కూడా 154.53 ఎంటీ నుంచి 173.73 ఎంటీకి జంప్ చేశాయి. ఈ యేడాది 780 ఎంటీ విక్రయాలను కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్న విషయం విదితమే.

## పెరుగుతున్న సైబర్ మోసాలు..

**ముంబై, నవంబరు 11:** టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతున్నామని సంతోషించాలో, దాని వినియోగంతో ప్రజలను మోసగిస్తున్న విధానాలను చూసి బాధపడాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. భారత్‌లో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నట్లు మోకాఫీ స్కామ్ మెసేజెస్ రీసెర్చ్ తెలిపింది. ఇ-మెయిల్, సాధారణ మెసేజ్‌లు, సోషల్ మీడియా ద్వారా ప్రతిరోజూ దాదాపు 12 నకిలీ, మోసపూరిత సందేశాలు ప్రజలు అందుకుంటున్నట్లు వెల్లడించింది. ఫేక్ జాబ్ నోటిఫికేషన్లు, ఆఫర్లు, బ్యాంకు అలర్ట్స్ వంటి వివిధ రూపాల్లో మోసగాళ్లు చెలరేగిపోతున్నట్లు పేర్కొంది. తద్వారా కోట్లాది రూపాయలను దోచేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో సర్వే చేయబడిన వ్యక్తుల్లో 64శాతం మంది జాబ్ స్కామ్‌ల బారినపడగా, 52శాతం మంది బ్యాంకు అలర్ట్స్ పేరిట మోసాలకు బాధితులుగా మారినట్లు మోకాఫీ గుర్తించింది. అయితే 60శాతం మంది తమకు వచ్చిన మెసేజ్‌లను స్కామ్ సందేశాలుగా గుర్తించకపోయామని తెలిపినట్లు చెప్పింది. హ్యాకర్లు, మోసగాళ్లు ఏఐ టెక్నాలజీని ఉపయోగించడమే ఈ ధోరణికి కారణమని అధ్యయనం తేల్చింది. 'అందివచ్చిన సాంకేతికతను వినియోగించి ఎటువంటి అక్షరదోషాలు, లోపాలు లేకుండా అత్యంత నమ్మశక్యంగా మెసేజ్‌లు పంపిస్తున్నట్లు అధ్యయనంలో పాల్గొన్న వ్యక్తులు చెప్పారు. స్కామ్ సందేశాన్ని గుర్తించడం కంటే రూబిక్స్ క్యూబ్‌ను పరిష్కరించడం తమకు సులభమని 73శాతం మంది భారతీయులు నమ్ముతున్నారు' అని కూడా అన్నారు. అంతేకాకుండా సగటు భారతీయుడు వారానికి 105 నిమిషాలు మెసేజ్‌లు, ఇ-మెయిల్, సోషల్ మీడియా ద్వారా పంపిన సందేశాలు నిజమా లేదా నకిలీవా అని సమీక్షించడానికి, ధృవీకరించడానికి వెచ్చిస్తున్నట్లు అధ్యయనం వెల్లడించింది.



## 11.5 కోట్ల పాన్ కార్డులు డీయాక్టివేట్

**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశంలో పన్నుల వసూళ్లను పెంచేందుకు, ఆర్థిక నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆధార్‌తో పాన్‌కార్డును లింక్ చేయాలనే నిబంధన తీసుకొచ్చింది. అలా చేయకపోతే పాన్‌కార్డులను బ్లాక్ చేస్తామని హెచ్చరించింది. ఆధార్-పాన్ లింకింగ్‌కు కొంత గడువు ఇచ్చిన కేంద్రం, దానిని పలుమార్లు పెంచుతూపోయింది. అయినప్పటికీ కొందరు అశ్రద్ధ చేశారు. దీంతో దాదాపు 11.5 కోట్ల పాన్‌కార్డులను డీయాక్టివేట్లు చేసినట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సిబిడిటి) తెలి పింది. ఆర్‌టిఐ చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానం ఇచ్చింది. ఇటీవల భారీ మొత్తంలో ఫేక్ జిఎస్‌టి క్లెయిమ్స్ బయట పడిన నేపథ్యంలో ఈ 11.5 కోట్ల కార్డుల ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో మొత్తం 70.24 కోట్ల మందికి పాన్‌కార్డులు ఉన్నాయి. వారిలో 57.25 మంది తమ పాన్ కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారు. ఈ యేడాది జూన్ 30తో ఇందుకు చివరి గడువు ముగిసింది. కాగా మిలిగిన 12 కోట్లకు పైగా పాన్‌కార్డులు ఆధార్‌తో లింక్ కాలేదు. దీంతో వాటిలో 11.5 కోట్ల కార్డులు డీయాక్టివేట్ చేయబడినట్లు సిబిడిటి స్పష్టం చేసింది.



## పాక్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

### 93 పరుగుల తేడాతో గెలుపు

### ఇంటిదారి పట్టిన పాక్ జట్టు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త** వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ గెలుపుతో ముగించింది. కోల్‌కతా వేదికగా శనివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 93 పరుగుల తేడాతో ఇంగ్లడ్ ఘన విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశ్ణించిన 338 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పాక్ 43.3 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. అఘా సల్మాన్ 45 బంతులకు 51 పరుగులతో అర్ధ సెంచరీ, 6 ఫోర్లు, 1 సిక్స్ చేశాడు. కెప్టెన్ బాబర్ అజామ్ 45 బంతుల్లో 38 పరుగులు, 6 ఫోర్లు, మహ్మద్ రిజ్వాన్ 51 బంతుల్లో 36 పరుగులు, 2 ఫోర్లు తో భారీ స్కోరు చేయడంలో విఫలమయ్యారు. చివర్లో హారిస్ రౌవూఫ్ 23 బంతుల్లో 35 పరుగులు, 3 ఫోర్లు, 3 సిక్సర్లుతో పోరాడి ఓటమి అంతరాన్ని తగ్గించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో డేవిడ్ విల్లే 3, మొయిన్ అలీ 2, ఆదిల్ రషీద్ 2, అట్కిసన్ 2, క్రిస్ వోక్స్ 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో పాకిస్థాన్‌కు రెండో బంతికే షాక్ తగిలింది. అబ్దుల్ షఫిక్ ఒక్క పరుగు కూడా చేయకుండా 2 బంతులతో డకౌటయ్యాడు. మూడో ఓవర్లో మరో ఓపెనర్ ఫఖార్ జమానా 9 బంతుల్లో ఒక్క పరుగుతో పెవిలియన్ చేరాడు. బాబర్ అజం, రిజ్వాన్‌లు కాసేపు పోరాడినా పెద్దగా రాణించ లేకపోయారు. వీరిద్దరూ 51 పరుగుల పార్ట్‌నర్‌షిప్ చేశారు. ఇక వీరూ భారీ స్కోరు చేయడంలో విఫలమయ్యాడు. బాబర్‌ను అట్కిసన్ వెనక్కి పంపగా, రిజ్వాన్‌ను మొయిన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. సౌద్ షకీల్ 29 పరుగులు చేసి ఫర్యాలేదనిపించాడు. చివర్లో రౌఫ్ 35 పరుగులు, షహీన్ అఫ్రిదీ 25 పరుగులు చేయగా, వోక్స్, రౌఫ్ వికెట్ తీయడం వల్ల పాకిస్థాన్ జట్టు ఓటమి ఖరారైంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 337 పరుగులు చేసింది. టాపార్డర్ నుండి మిడిలార్డర్ బ్యాటర్ల వరకూ అందరూ ఈ మ్యాచ్‌లో సమిష్టిగా రాణించారు. ఓపెనర్లు డేవిడ్ మలన్ 39 బంతుల్లో 31 పరుగులు, 5 ఫోర్లు చేయగా, జాని బెయిర్ స్టో 61 బంతుల్లో 59 పరుగులు, 7 ఫోర్లు, 1 సిక్స్, జో రూట్ 72 బంతుల్లో 60 పరుగులు, 4 ఫోర్లు, బెన్ స్టోక్స్ 76 బంతుల్లో 84 పరుగులు, 11 ఫోర్లు, 2 సిక్స్‌లు, జోస్ బట్లర్ 18 బంతుల్లో 27 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, హ్యారీ బ్రూక్ 17 బంతుల్లో 30 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి రాణించారు. ఆఖర్లో డేవిడ్ విల్లే 5 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో సహా 15 పరుగులు చేశాడు. పాక్ బౌలర్లలో హారిస్ రౌఫ్ 3, మహ్మద్ వసీమ్ 2, షహీన్ అఫ్రిది 2, ఇఫ్తికార్ 1 వికెట్ పడగొట్టారు.



## వన్డేలో ఆస్ట్రేలియా ఘన విజయం

### వరల్డ్ కప్‌లో ఏడో సారి బంగ్లాదేశ్ పరాజయం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. బంగ్లాదేశ్‌పై 8 వికెట్ల తేడాతే 307 పరుగులు చేసి వన్డేలో వరుసగా ఏడో విజయాన్ని నమోదు చేసింది. మహారాష్ట్రలోని పుణే వేదికగా శనివారం జరిగిన ప్రపంచ కప్ చివరి డబుల్ హెడర్ తోలి మ్యాచ్‌లో తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా జట్టు ఆస్ట్రేలియా ముందు 306/8 పరుగుల లక్ష్యాన్ని నిర్దశించింది. దీన్ని ఆసిస్ 44.4 ఓవర్లలోనే ఛేదించింది. ఇటీవల ఆఫ్ఘనిస్తాన్‌పై గ్లెన్ మ్యాక్స్‌వెల్ విధ్వంసాలు మరచిపోకముందే ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ మిచెల్ మార్ష్ 132 బంతుల్లోనే 17 బౌండరీలు, 9 భారీ సిక్సర్ల సాయంతో 177 పరుగులు చేసి అజేయంగా నిలిచి అభిమానులను అలరించాడు. డేవిడ్ వార్నర్ 61 బంతుల్లోన 53 పరుగులు, 6 ఫోర్లు చేయగా, స్టీవ్ స్మిత్ 64 బంతుల్లో 63 పరుగులతో 4 ఫోర్లు, 1 సిక్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. భారీ ఛేదనలో ఆసీస్ మూడో ఓవర్లోనే ఓపెనర్ ట్రావిస్ హ ఎడ్ 10 పరుగులు చేసేటప్పటికే వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత వార్నర్, మార్ష్‌లు రెండో వికెట్‌కు 122 పరుగులు జోడించారు. వార్నర్ నిష్క్రమించినా మార్ష్ బంగ్లాదేశ్ బౌలర్లను చితకొట్టాడు. 37 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేసిన మార్ష్ 87 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. సెంచరీ తర్వాత మార్ష్ వీర విహారం మరో స్థాయికి వెళ్లింది. దొరికిన బంతిని దొరికినట్లు బౌండరీ లైన్ దాటించిన మార్ష్ 117 బంతుల్లోనే 150 పరుగుల మార్కు దాటాడు. మరో ఎండ్‌లో స్మిత్ కూడా రెచ్చిపోవడంతో ఆసిస్ స్కోరు బోర్డు రాకెట్ వేగాన్ని తలపించింది. ఈ ఇద్దరూ బాదడంతో ఆస్ట్రేలియా లక్ష్యానిన 44.4 ఓవర్లలోనే ఛేదించింది. కాగా వరల్డ్ కప్‌లో దారుణ ప్రదర్శన చేస్తున్న బంగ్లాదేశ్ ఎట్టకేలకు చివర్లో గాడితో పడినట్లు కన్పించినా ఈ మెగా టోర్నీలో వరుసగా 7 పరాజయాలన్ని చవి చూసింది. అయితే ఆస్ట్రేలియాతో జరిగిన తమ చివరి మ్యాచ్‌లో సత్తా చాటి భారీ స్కోర్ చేసింది. ఈ మెగా టోర్నీలో బంగ్లాపులులు 300 పరుగుల మార్కును అందుకోవడం ఇదే మొదటిసారి. బంగ్లా ఓపెనర్లు తంజిద్ హసన్ 34 బంతుల్లో 36 పరుగులు, 6 ఫోర్లు చేయగా, లిట్టన్ దాస్ 45 బంతుల్లో 36 పరుగులు, 5 ఫోర్లతో శుభారంభం చేశారు. తొలి వికెట్‌కు 76 పరుగులు జోడించి గట్టి పునాది వేశారు. అయితే స్వల్ప వ్యవధిలోనే ఈ ఇద్దరూ పెవిలియన్ చేరడంతో బంగ్లా స్కోర్ నెమ్మదించింది. ఆ తర్వాత హృదయ్‌తో కలిసి శాంటో ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశాడు. బంగ్లా యంగ్‌స్టర్ తౌహిక్ హృదయ్ 79 బంతులకు 74 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి హాఫ్ సెంచరీతో రాణించగా, కెప్టెన్ నజ్ముల్ హొసేన్ శాంటో 57 బంతులకు 45 పరుగులు, 6 ఫోర్లు, మహ్మదుల్లా 28 బంతులకు 32 పరుగులు, 1 ఫోరు, 3 సిక్స్‌లు చేసి ఫర్వాలేదనిపించారు. చివర్లో మెయిదీ హసన్ మిరాజ్ 20 బంతులకు 29 పరుగులు, 4 ఫోర్లతో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడటంతో బంగ్లా 8 వికెట్ల నష్టానికి 306 పరుగులు కొట్టింది. ఆసిస్ బౌలర్లలో సియాన్ అబాట్, ఆడం జంపా తలా రెండేసి వికెట్లు తీశారు.





2146.2018C

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.